www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

శనివారం | 6-1-2018 | పేజీలు: 20 + 16 | వెల: రూ. 5.00 | సంపుటి: 14 సంచిక: 176 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, బహుళపక్షం; తిథి: పంచమి సా. 5.10 వరకు తదుపరి షష్ఠి; నక్షత్రం: పుబ్బ రా. 1.20 వరకు తదుపరి ఉత్తర; వర్జ్యం: ఉ. 9.57-11.29; దుర్ముహూర్తం: ఉ. 6.51-7.35; అమృతఘడియలు: రా. 7.11-8.44; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.51; సూర్యాస్తమయం: 5.52 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai

సాయిలు వీఆర్‌యే కాదు

ఢీకొంది ఇసుక ట్రాక్టర్ కాదు, ఇటుక ట్రాక్టర్

కారేగాంలో ఇసుక రవాణా లేదు: కేటీఆర్

8

వీఆర్‌యే విధుల్లోనే సాయిలు

మండలంలో ఇలాంటి కాందార్లు 70 మంది

ఆ రాత్రి ఇసుక అక్రమ రవాణా పచ్చి నిజం

ట్రాక్టర్ డ్రైవర్ల పంచాయతీ.. ఇది జనవాక్యం



8

పెట్టుబడి మద్దతుపై మంత్రివర్గ ఉపసంఘం

పోచారం నేతృత్వం.. ఈటల, తుమ్మల, హరీశ్, జగదీశ్, మహేందర్ సభ్యులు

ఈ ఏడాది సాగుకు ప్రత్యేక బడ్జెట్.. పెట్టుబడి, ధర మద్దతు అందులోనే

రైతు సమితుల నుంచే పంట కొనుగోలు .. నష్టం వస్తే ప్రభుత్వమే భరిస్తుంది

ప్రతి పంటకూ మద్దతు ధర ఉండాలి.. దీనిపై కేంద్రంతో మాట్లాడతాం

ముఖ్యమంత్రి కేసీఆర్ వెల్లడి.. వ్యవసాయంపై సుదీర్ఘ సమీక్ష

కన్నతల్లిని బంగళాపై నుంచి

తోసేశాడు

గుజరాత్‌లో ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ అమానుషం

ఆమె పక్షవాతం రోగి.. విసిగిపోయిన కుమారుడు

ఆత్మహత్యగా చిత్రీకరణ.. 3 నెలలకు తెలిసిన నిజం

12

ఆంధ్రజ్యోతి

పాఠకులకు గమనిక



రేపటి సంచికతో పాటు ఆదివారం అనుబంధానికి బదులుగా 2018 పంచాంగం క్యాలండర్ ఉచితంగా అందుకోండి

\- మేనేజింగ్ డైరెక్టర్



రాజ్‌భవన్‌లో గవర్నర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉత్తమ్; చిత్రంలో జానా, డీకే అరుణ, షబ్బీర్, సర్వే, మల్లు రవి, సంపత్, శ్రవణ్ తదితరులు

గవర్నర్‌వేనా?

టీఆర్ఎస్ ఏజెంటులా మాట్లాడుతున్నావ్

ముఖ్యమంత్రికి వత్తాసు పలుకుతున్నావ్

మేం చిన్న పిల్లలం అనుకుంటున్నావా?

మేమేం చేయాలో మీరు నిర్దేశించజాలరు

'ఫెలో' అంటావా? మేమూ చదువుకున్నాం

మొక్కి, దండాలు పెట్టి కొనసాగుతున్నావ్

గుర్తులేదా.. మేం చేస్తే గవర్నర్ అయ్యావ్!

నరసింహన్‌పై కాంగ్రెస్ నేతల ఫైర్

'మీ దగ్గరికి రావడమే వేస్ట్' అని ఆగ్రహం



గంటపాటు వాగ్వాదం

నన్ను టీఆర్ఎస్ ఏజెంట్ అంటారా?

ప్రతి దానికీ కేసీఆర్, ఆయన కొడుకేనా?

వారిద్దరిపై ఆరోపణలు చేయకూడదు

ఇంతకు ముందు ఇసుక మాఫియా లేదా?

అయినా మీ నాయకులకు అక్కడేం పని?

మంద కృష్ణ దీక్షతో శాంతి భద్రతల సమస్య


ఉద్యమం అప్పుడు అసెంబ్లీలో కొందరు

నామీదికి వచ్చినా మీరు స్పందించలేదు

కాంగ్రెస్ నేతలపై గవర్నర్ వ్యాఖ్యలు

హైదరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇసుక మాఫియా, మంద కృష్ణ అరెస్టు అంశాలపై ఫిర్యాదు చేయడానికి కాంగ్రెస్ నేతలు రాజ్‌భవన్‌కు వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు గవర్నర్ నరసింహన్‌ను కలిశారు. ఫిర్యాదు కాపీతోపాటు 'రైతు కంట్లో ఇసుక' పేరిట 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన వరుస కథనాలను జోడించి

మిగతా 3వ పేజీలో...



కృష్ణుడు రథాన్ని అక్కడే ఎందుకు నిలిపాడంటే..

పరంజ్యోతి

వ్యక్తికి తన బలం, బలహీనతల పట్ల సరైన అవగాహన ఉండాలి. కనీస అవగాహన లేకుండా, 'లేడికి లేచిందే పరుగు' అన్నట్లు పరుగులు తీస్తే వైఫల్యాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే భారత యుద్ధం ఆరంభించడానికి ముందు అర్జునుడి అర్హతను పరిశీలించే సన్నివేశాన్ని చూడవచ్చు. అతిరథమహారథులెందరో మోహరించి ఉన్న కురుక్షేత్రంలో ప్రప్రథమంగా ఇరు సేనలనూ చూడాలనుకున్నాడు అర్జునుడు. అందుకే శ్రీకృష్ణుడు రథాన్ని ఎక్కడ నిలిపితే అర్జునుడి అంతరంగంలో దాగున్న బలహీనతలు వ్యక్తమవుతాయో సరిగ్గా అక్కడే నిలిపాడు. కర్తవ్య నిర్వహణలో అర్జునుడు తడబడిన విధానాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే ఏ రంగంలోని వారికైనా ఇది కనువిప్పు.

వర్తమానాన్ని విడిచి, కేవలం గతంలో బతికే వారు కొందరు. కర్తవ్యాన్ని మరచి భవిష్యత్తుపై ఊహాలోకంలో విహరిస్తుంటారు మరికొందరు. ఈ రెండు రకాల మనస్తత్వాలూ వ్యక్తిని వాస్తవానికి దూరం చేస్తాయి. అందుకే భగవద్గీత అటువంటి ప్రమాదాలను మనకు తెలియజేసి సరళమైన పరిష్కారాలను చూపుతుంది.

గతాన్ని గుర్తుంచుకోవాలి గానీ అందులో కూరుకుపోతే భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరిస్తుంది. పేరొందిన వైద్యుడి కొడుకు ప్రమాదానికి గురైనప్పుడు.. అత్యవసర పరిస్థితిలో తానే చికిత్స చేయవలసి వస్తే తండ్రిగా బాధపడుతూ కూర్చోకుండా నైపుణ్యంతో తన కర్తవ్యాన్ని నిర్వహించాలి. అప్పుడే తన కొడుకుని ప్రమాదం నుంచి కాపాడుకోవచ్చు. అయితే, ఇది చెప్పినంత తేలిక కాదు. ఇందుకు గుండె నిబ్బరం కావాలి. తనలో పొంగుకొచ్చే పుత్రవ్యామోహంతో గుండె బరువెక్కుతుంది. కర్తవ్యానికి ఇది తప్పక అడ్డు తగులుతుంది. ఇక్కడే గీత సరళమైన ఉపాయాన్ని బోధించి వ్యక్తిలో కర్తవ్యనిష్ఠను పెంచుతుంది.

స్వామి పరిపూర్ణానంద





ప్రియుడు శ్రీనివాస్ చొక్కా పట్టుకొని విలపిస్తున్న బాధితురాలు సమ్మక్క

ప్రియుడిని చితకబాదిన ప్రేయసి

▸▸ గర్భవతిని చేసి పెళ్లికి ముఖం చాటేశాడని ఆగ్రహం

పాల్వంచ రూరల్, జనవరి 5: ప్రేమించానన్నాడు.. పెళ్లిచేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేశాడు. పెళ్లెప్పుడు చేసుకుందాం అని ప్రియురాలు నిలదిస్తే ఎప్పటికప్పుడు దాటవేస్తూ వచ్చాడు. పైగా మరో యువతితో చెట్టాపట్టాలేసుకు తిరుగుతున్నాడు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు తల్లిదండ్రులతో కలిసి ప్రియుడిని చితకబాది పోలీసులకు అప్పగించింది. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో జరిగిందీ ఘటన. పాల్వంచ మండలం దంతెలబోరకు చెందిన కౌవులోరి సమ్మక్కకు నాలుగేళ్ల క్రితం పశ్చిమగోదావరి జిల్లా కుక్కునూరు మండలం మిట్టగూడెం గ్రామానికి చెందిన నాగరాజుతో వివాహం జరిగింది. కొన్నాళ్లకు ఇద్దరు విడిపోయారు. తర్వాత సమ్మక్కకు మిట్టగూడేనికి గాడిద శ్రీనివాస్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఇది ప్రేమకు దారి తీసింది. శ్రీనివాస్ భద్రాచలం ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తుండేవాడు. సమ్మక్కను శ్రీనివాస్ పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఆమె తల్లిదండ్రులతోనూ మాట్లాడాడు. ఇద్దరూ శారీరకంగా దగ్గరయ్యారు. ప్రస్తుతం సమ్మక్క ఆరు నెలల గర్భవతి. అయితే, శ్రీనివాస్‌పై సమ్మక్క ఆశలు పెట్టుకుంటే.. ఆమె నుంచి శ్రీనివాస్ ఎప్పటికప్పుడు తప్పించుకు తిరుగుతున్నాడు. దీంతో సమ్మక్క కుటుంబ సభ్యులు పాల్వంచ రూరల్ స్టేషన్‌లో గత నెల 18న ఫిర్యాదు చేశారు. శ్రీనివాస్‌ను పోలీసులు పిలిపించి మందలించగా.. సమ్మక్కను పెళ్లిచేసుకుంటానని చెప్పాడు. అయితే, ఆ తర్వాత నుంచి శ్రీనివాస్ పరారీలో ఉన్నాడు. ఈ క్రమంలో శ్రీనివాస్ పాల్వంచలో మరో యువతితో తిరుగుతుండగా సమ్మక్క, వారి తల్లిదండ్రులకు కనిపించాడు. ఇదే అదునుగా సమ్మక్క తల్లిదండ్రులు శ్రీనివాస్‌ను పట్టుకొని చితకబాది పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రియుడి మోజులో భర్తనే చంపేసింది

నిద్రమాత్రలిచ్చి.. దిండుతో ఊపిరాడకుండా చేసి అంతం.. నాగరాజు హత్య కేసును ఛేదించిన పోలీసులు

▸▸ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భార్య ఘాతుకం

▸▸ భార్య జ్యోతి, ప్రియుడు కార్తీక్ సహా ఐదుగురి అరెస్టు



జ్యోతి, ప్రియుడు కార్తీక్

చౌటుప్పల్ టౌన్, జనవరి 5: ఆ భర్తకు భార్య, పిల్లలే లోకం!! ఆమెకేమో ఎప్పుడూ ప్రియుడి ధ్యాసే. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను ఎలాగైనా వదిలించుకోవాలనే ఆలోచనే! ప్రియుడితో కలిసి భర్త చంపాలని పథకం వేసింది. ప్రియుడు, మరో ముగ్గురి సాయంతో భర్తను దారుణంగా హత్యచేసింది. వారం క్రితం చోటుచేసుకున్న హైదరాబాద్ నాచారానికి చెందిన కమ్మరి నాగరాజు(40) హత్య ఘటనను పోలీసులు ఛేదించారు. ఈ హత్యలో అతడి భార్య జ్యోతి(20) ప్రధాన నిందితురాలు అని తేలింది. ఈ కేసులో జ్యోతి, ఆమె ప్రియుడు మహంకాళి కార్తీక్ సహా ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నాగరాజు-జ్యోతి దంపతులది హైదరాబాద్‌లోని నాచారం. ఐదేళ్ల క్రితం వివాహమైంది. నాగరాజు కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. కర్మాన్‌ఘాట్ తపోవన్ కాలనీలో నివాసం ఉంటున్న ఈ దంపతులకు పాప(4), బాబు(1) ఉన్నారు. జ్యోతికి పెళ్లికి ముందే నాచారానికే చెందిన కార్తీక్ అనే వ్యక్తి పరిచయం. కొన్నాళ్లకు ఇది ప్రేమగా మారింది. కుటుంబ సభ్యులు మాత్రం జ్యోతికి నాగరాజుతో పెళ్లి చేశారు. 2 నెలల క్రితం కార్తీక్ సెల్ నంబరును జ్యోతి సంపాదించింది. అక్కడి నుంచి ఇద్దరూ చనువుగా ఉంటున్నారు. కార్తీక్‌తో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్న జ్యోతి తన భర్త నాగరాజును అడ్డు తొలగించుకోవాలని భావించింది. ఇద్దరూ కలిసి నాగరాజు హత్యకు పథకం రూపొందించుకున్నారు. గత నెల 30న రాత్రి భోజనం చేసిన తర్వాత నాగరాజుకు జ్యోతి మత్తు మాత్రలు కలిపిన పాలను ఇచ్చింది. జ్యోతి ఫోన్‌ద్వారా ఇచ్చిన సమాచారంతో ఆమె ప్రియుడు కార్తీక్ తన స్నేహితులైన బిస్మిల్లా ఖాన్(నాచారం), నదియాల్ గౌరవ్ (నాచారం), సిర్రప్ప నరేశ్ (లాలాపేట)ను తీసుకొని కారులో నాగరాజు ఇంటికి చేరుకున్నారు. అందరూ కలిసి అప్పటికే గాఢనిద్రలో ఉన్న నాగరాజును ముఖంపై దిండుతో గట్టిగా అదిమి చంపేశారు. అర్ధ రాత్రి అదే కారులో నాగరాజు శవాన్ని తీసుకువచ్చి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం శివారులో పడేసి వెళ్లిపోయారు. మరుసటి రోజు స్థానికులు ఇచ్చిన సమాచారంతో అక్కడి వెళ్లిన పోలీసులు నాగరాజు మృతదేహం వద్ద లభించిన సెల్‌ఫోన్ ద్వారా కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, భార్య జోతిపై నిఘాపెట్టారు. ఆమె ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండడంతో విచారించగా నేరాన్ని అంగీకరించింది. భర్తను ప్రియుడు కార్తీక్, అతడి స్నేహితులతో కలిసి హత్యచేసినట్టు వెల్లడించింది. నిందితులను శుక్రవారం రామన్నపేట కోర్టులో హాజరుపరిచినట్లు యాదాద్రి భువనగిరి డీసీపీ రామచంద్రారెడ్డి చెప్పారు.

వివాహేతర సంబంధాన్ని ప్రశ్నించిందని భార్య హత్య



పద్మ మృతదేహం

ఇల్లెందు, జనవరి 5: వివాహేతర సంబంధాన్ని ప్రశ్నించినందుకు భార్యను కిడ్నాప్ చేసి కడతేర్చాడు ఓ కసాయి భర్త. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో చోటు చేసుకుందీ దారుణం. పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన పులిగండ్ల మల్లయ్య దంపతుల ఏకైక కుమార్తె పద్మ(29)ను ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం తొడిసెలగూడేనికి చెందిన బండారి ప్రభాకర్‌కు 12ఏళ్ల క్రితం ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె. పద్మ.. ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా పని చేస్తోంది. దీంతో ప్రభాకర్ దంపతులు ఖమ్మంలో కాపురం ఉండేవారు. ఏ ఉద్యోగం లేకుండా జులాయిగా తిరిగే ప్రభాకర్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయాన్ని ప్రశ్నించిన పద్మను ప్రభాకర్ కొడుతూ వేధించేవాడు. దీంతో ఆమె పిల్లలతో కలిసి 2 నెలల క్రితం పుట్టింటికి వచ్చింది. ఇక్కడి నుంచే ఉద్యోగానికి వెళ్తూవస్తుండేది. గురువారం సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న పద్మను భర్త ప్రభాకర్ మరో ఇద్దరు మిత్రుల సాయంతో ఆటోలో కిడ్నాప్ చేసి ఆమె చున్నీతోనే గొంతుకు బిగించి హత్య చేశారు. చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత మృతదేహాన్ని మొట్లగూడెం మార్గంలోని చెట్లపొదల్లో పడేశారు. విషయం తెలుసుకున్న పద్మ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభాకర్ శుక్రవారం పోలీసులకు లొంగిపోయాడు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు పద్మ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ఫలించనున్న 'నిరీక్షణ'

▸▸ ఖైదీల క్షమాభిక్షకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

▸▸ మార్గదర్శకాలు రూపొందిస్తున్న జైళ్ల శాఖ

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా జైళ్లలో మగ్గుతున్న ఖైదీల నిరీక్షణ ఫలించనుంది. ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖైదీలకు క్షమాభిక్ష పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి జైళ్ల శాఖ మార్గదర్శకాలను రూపొందించి 3 రోజుల్లో ప్రభుత్వానికి నివేదికను సమర్పించబోతుంది. మార్గదర్శకాల రూపకల్పన కోసం సచివాలయంలో శుక్రవారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో హోంశాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేది, జైళ్ల శాఖ డీజీ వీకే సింగ్, ఐజీ ఆకుల నర్సింహులు ఖైదీల క్షమాభిక్ష విధివిధానాలు, మార్గదర్శకాల గురించి చర్చించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమే ఖైదీలకు క్షమాభిక్ష పెట్టింది. 2016 జనవరి 26న 251మంది సత్ప్రవర్తన ఖైదీలను విడుదల చేసింది. రెండో దఫాలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎన్నో ఏళ్లుగా శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను విడుదల చేయాలని సీఎం హోంశాఖను ఆదేశించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఖైదీల విడుదల జాబితాను అందజేయాలని నిర్దేశించారు.

ప్రాక్టికల్ ఫీజు వసూలు చేస్తే కఠిన చర్యలు

▸▸ కాలేజీలకు ఇంటర్‌బోర్డు హెచ్చరిక

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

హైదరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల నుంచి ప్రాక్టికల్ ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్‌బోర్డు కార్యదర్శి అశోక్.. ప్రైవేటు కాలేజీలను హెచ్చరించారు. కాలేజీలు ఫీజు డిమాండ్ చేస్తే జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులకుగానీ బోర్డులో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబరు 040-246001100కు గానీ ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సూచించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్‌పై ఆంధ్రజ్యోతి ప్రచురించిన రెండు వరుస కథనాలపై బోర్డు అధికారులు స్పందించారు. ముఖ్యంగా శుక్రవారం 'ప్రయోగాలు... పైసా వసూల్' పేరుతో ప్రచురించిన కథనంపై స్పందించిన కార్యదర్శి ఈ మేరకు కాలేజీలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రైవేటు కాలేజీల్లో ప్రాక్టికల్స్ జరుగుతున్న తీరుపై, పర్యవేక్షకులకు మామూళ్లు అందజేయడంపై ఆంధ్రజ్యోతి కథనాలను ప్రచురించింది. అయితే ఇందుకయ్యే ఖర్చును మొత్తం విద్యార్థుల నుంచే వసూలు చేస్తున్న విషయాన్ని ఆంధ్రజ్యోతి తెలిపింది. దీంతో విద్యార్థులపై ఆర్థిక భారం పడకుండా బోర్డు అధికారులు చర్యలు చేపట్టారు.

నెలలో ఒకరోజు 'నో బ్యాగ్ డే'

▸▸ పాఠశాల విద్యాశాఖ కసరత్తు

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యార్థుల బ్యాగుల మోతకు చెక్ పెట్టేందుకు పాఠశాల విద్యాశాఖ అడుగులు వేస్తోంది. ప్రతి నెలలో ఒకరోజు 'నో బ్యాగ్ డే'ను అమలు చేసే దిశగా ఆలోచన చేస్తోంది. కర్ణాటక తరహాలో ఇక్కడ కూడా అమలు చేయాలని భావిస్తోంది. నో బ్యాగ్ డేపై పూర్తి స్థాయిలో పరిశీలన చేసి ఆ తర్వాత అమలు చేయాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతోనూ చర్చించనున్నారు. వీలైతే ఒక బృందాన్ని కర్ణాటక రాష్ట్రానికి పంపి అక్కడ అమలవుతున్న తీరును కూడా పరిశీలించాలని నిర్ణయించింది. అన్నీ అనుకూలిస్తే.. 2018-19 లేదా.. 2019-20 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నారు. అయితే ఇప్పటికే స్కూల్ బ్యాగుల బరువును తగ్గించేందుకు గతేడాది జులై 18వ తేదీన జీవో నం. 22ను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ ఆదేశాలను ప్రైవేటు పాఠశాలలు పట్టించుకోవడం లేదు. ఇందుకు కారణం క్షేత్రస్థాయిలో సరైన చర్యలు తీసుకోకపోవడమే పరిశీలకులు భావిస్తున్నారు. బ్యాగుల బరువు అటుంచి నెలలో ఒకరోజైనా బ్యాగుల మోతను తగ్గించేందుకు పాఠశాల విద్యాశాఖ చేస్తున్న కసరత్తును 'ప్రైవేటు' సహకరిస్తోందో లేదో వేచి చూడాల్సిందే.

చెన్నమనేనికి హైకోర్టులో ఊరట

▸▸ పౌరసత్వ రద్దు ఉత్తర్వుల అమలుపై 6 వారాల స్టే



హైదరాబాద్, వేములవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌కు ఉమ్మడి హైకోర్టులో ఊరట లభించింది. రమేశ్ భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఉత్తర్వుల అమలును ఆరు వారాలపాటు నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తన పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ రమేశ్ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి శుక్రవారం విచారణ జరిపారు. 2008లో రమేశ్ భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారని, అప్పట్లో అమలులో ఉన్న పౌరసత్వ చట్టం ప్రకారం 365 రోజుల పాటు దేశంలోనే ఉండాలన్న నిబంధన లేదని రమేష్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. పౌరసత్వ చట్టానికి 2009లో కొన్ని సవరణలు చేశారని, ఏడాది పాటు దేశంలో ఉండాలనే నిబంధనను పొందుపర్చాని వివరించారు. భారత పౌరసత్వం తీసుకునే ముందు జర్మనీ పౌరసత్వాన్ని రమేశ్ రద్దు చేసుకున్నారని తెలిపారు. అయితే, ఏడాది పాటు భారత్‌లోనే ఉన్నట్టుగా దరఖాస్తులో పేర్కొని పౌరసత్వం పొందారని ఆరోపిస్తూ.. రమేశ్‌పై పోటీ చేసి ఓడిపోయిన ఆది శ్రీనివాస్ చేసిన ఫిర్యాదు మేరకు హోంశాఖ ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఆయన రాజకీయ దురుద్దేశంతో చేసిన ఫిర్యాదుపై విచారణ కమిటీ మొక్కుబడి విచారణ చేసి రమేశ్ పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. పునర్విచారణ చేయాలని రమేశ్ దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను కూడా కొట్టివేశారన్నారు. కాగా.. పౌరసత్వం దరఖాస్తులో రమేశ్ తప్పుడు సమాచారం ఇచ్చారని, ఈ వ్యవహారంలో హైకోర్టు జోక్యం చేసుకోవడం సరికాదని ఆది శ్రీనివాస్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఏడాది పాటు భారత్‌లో ఉన్నట్లుగా పేర్కొంటూ రమేశ్ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్ లక్ష్మణ్ నివేదించారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. కేంద్ర హోంశాఖ ఉత్తర్వులను ఆరు వారాలపాటు నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ విచారణను 24వ తేదీకి వాయిదా వేశారు.

దేవాదాయశాఖలో సూపర్ న్యూమరరీ పోస్టులు

▸▸ కేడర్‌స్ట్రెంత్‌లో లేనివారందరికీ సర్దుబాటు

▸▸ ప్రభుత్వానికి అధికారుల నివేదిక

▸▸ వచ్చేనెల నుంచి వేతనాల చెల్లింపునకు సుగమం

హైదరాబాద్, ఖమ్మం సాంస్కృతికం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): దేవాదాయశాఖలో సూపర్ న్యూమరరీ పోస్టులను ఏర్పాటు చేస్తున్నారు. అయితే కొత్త నియామకాలకు సంబంధించి కాకుండా ఇప్పటికే విధుల్లో ఉన్నవారిని ఈ మేరకు అధికారులు సర్దుబాటు చేస్తున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అర్చక, ఉద్యోగుల వేతనాల సమస్యను పరిష్కరిస్తూ సీఎం కేసీఆర్ ఇదివరకే నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు గత డిసెంబరు నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో పనిచేస్తున్న అర్హత ఉన్న 5625 మంది అర్చక, ఉద్యోగులకు వేతనాలు చెల్లించాల్సి ఉంది. అయితే, 784 మంది మినహా మిగతా వారు ఇప్పటి వరకు కేడర్ స్ట్రెంత్‌లో లేకపోవడంతో జీవోలో పేర్కొన్న ప్రకారం అందరికీ పే స్కేల్ వేతనాలు చెల్లించడం ఇబ్బందికరంగా మారింది. కేడర్ స్ట్రెంత్‌లో ఉన్న వారికి మాత్రమే గత డిసెంబరు నుంచి పే స్కేల్ వేతనాలు చెలిస్తున్నారు. పే స్కేల్ ప్రకారం పెరిగిన మొత్తాన్ని నేరుగా అర్చక, ఉద్యోగుల ఖాతాలో జమచేస్తుండగా.. మిగతా మొత్తం ఎప్పటిలాగే ఆలయం నుంచి చెల్లిస్తున్నారు. సీఎం ఆదేశాలు, జీవోలో పేర్కొన్న ప్రకారం 5625 మంది అర్చక, ఉద్యోగులకు కొత్త సంవత్సరంలోనైనా వేతనాలు అందుతాయనుకుంటే చట్టపరమైన సమస్యల వల్ల జనవరి వేతనాలు కూడా అందలేదు. ఈ సమస్య పరిష్కారంపై ఉన్నతాధికారులు శుక్రవారం సమావేశమై చర్చించి సూపర్ న్యూమరరీ విధానాన్ని తెరపైకి తెచ్చారు. ఇంతకాలం ఎలాగోలా నడిచినా పే స్కేల్ చెల్లింపులు, ఆర్థికశాఖ ఆమోదం నేపథ్యంలో కేడర్ స్ట్రెంత్ అనివార్యం కావడంతో దాని పరిధిలోకి తెచ్చేందుకు సూపర్ న్యూమరరీ విధానానికి అధికారులు మొగ్గు చూపారు. దీనికి సంబంధించిన ప్రక్రియ వచ్చే వారం పూర్తి కానుంది. దీంతో సమస్యాత్మకంగా ఉన్న కొద్దిమంది మినహా జీవోలో పేర్కొన్న ప్రకారం మిగతా వారందరికీ ఫిబ్రవరి నుంచి వేతనాలు అందుతాయని అధికారులు తెలిపారు.

ద్వంద్వ చెల్లింపులపై తీవ్ర వ్యతిరేకత

అర్చక, ఉద్యోగుల పేస్కేల్ వేతనాలు ద్వంద్వ పద్ధతిలో చెల్లింపుపై తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. ఒక పనికి రెండు రకాలుగా వేతనాలు చెల్లించడం ఏమిటని అర్చక, ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. సీఎం హామీని నిర్ణీత సమయంలో అమలు చేయకపోవడమే కాకుండా పే స్కేల్ ప్రకారం పెరిగిన మొత్తం నేరుగా చెల్లించి మిగతా మొత్తాన్ని ఎప్పటిలాగే ఆలయం నుంచి చెల్లించే విధానాన్ని అర్చక, ఉద్యోగులు తప్పుబడుతున్నారు. ఒకేసారి మొత్తం వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

నేడు ఖమ్మంలో జేఏసీ సమావేశం

సీఎం హామీ అమలు చేయడంలో జరుగుతున్న జాప్యం, అర్చక, ఉద్యోగులకు ద్వంద్వ పద్ధతిలో వేతనాల చెల్లింపు, సమస్య పరిష్కారానికి తదుపరి కార్యచరణపై చర్చించేందుకు తెలంగాణ అర్చక, ఉద్యోగులు జేఏసీ నేతలు ఖమ్మంలో శనివారం సమావేశం అవుతున్నారు. ఈ సమావేశంలో తీసుకునే నిర్ణయాల మేరకు తదుపరి కార్యచరణ రూపొందిస్తామని, కొంతమంది అధికారుల వల్లే సీఎం ఇచ్చిన హామీ అమలు జరగడం లేదని అర్చక, ఉద్యోగుల జేఏసీ నేతలు ఆరోపిస్తున్నారు. ఖమ్మంలో జరిగే సమావేశానికి అర్చక, ఉద్యోగులు హాజరుకావాలని కోరారు.

పరిహారంలో కేటగిరీలు వద్దు!

▸▸ పంట నష్టానికి ఒకే కేటగిరీలో పరిహారం ఇవ్వాలి

▸▸ 90 శాతంగా పరిహారాన్ని ఖరారు చేయాలి

▸▸ ప్రీమియం సబ్సిడీలో 75% కేంద్రమే భరించాలి

▸▸ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయశాఖ సూచనలు

హైదరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) పథకంలో.. పంటకు జరిగిన నష్టానికి పరిహారం నిర్ణయంలో ఒకే కేటగిరీ ఉండాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయశాఖ సూచించింది. ఆ కేటగిరీని 90 శాతంగా ఖరారు చేయాలని కోరింది. ప్రస్తుతం పీఎంఎఫ్‌బీవై కింద నమోదైన పంటలకు.. పంట కోత ప్రయోగాల ఆధారంగా నష్టాన్ని మూడు కేటగిరీలుగా నిర్ణయిస్తున్నారని, ఆయా కేటగిరీల వారీగా రైతులకు పరిహారాన్ని చెల్లిస్తున్నారని గుర్తు చేసింది. ఈ విధానాన్ని తొలగించాలని పేర్కొంది. పంటకు జరిగిన నష్టాన్ని కూడా యూనిట్‌గా కాకుండా రైతువారీగా గణించేలా మార్పులు తేవాలని సూచించింది. పీఎంఎఫ్‌బీవై పథకం మార్గదర్శకాల్లో మార్పులు తీసుకురావాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం.. ముసాయిదా రూపకల్పన కోసం అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలను అభిప్రాయాలు కోరింది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయశాఖ పలు సూచనలు చేస్తూ కేంద్రానికి నివేదిక పంపించింది. అందులో ప్రధానంగా ప్రీమియం సబ్సిడీని 75 శాతం కేంద్ర ప్రభుత్వమే భరించాలని సూచించింది. ప్రస్తుతం పీఎంఎఫ్‌బీవై, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాల్లో రైతు చెల్లించాల్సిన వాటా పోను.. మిగిలిన ప్రీమియంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం భరిస్తున్నాయి. కానీ, కేంద్రం 75 శాతం, రాష్ట్రం 25 శాతం మేరకు ప్రీమియం సబ్సిడీని భరించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ పేర్కొంది. రైతు చెల్లిస్తున్న వాటా.. బీమా మొత్తంలో ఖరీఫ్‌లోనైతే 2శాతం, రబీలోనైతే 1.5 శాతంగా ఉన్న సంగతి తెలిసిందే.

పెస్ట్‌లతో పంటనష్టం జరిగినా పరిహారమివ్వాలి..

పత్తికి బీమా పరిహారంపైనా కీలక మార్పులు తేవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచించింది. రాష్ట్రంలో ప్రస్తుతం పత్తికి వాతావరణ ఆధారిత పంటల బీమా అమలవుతున్న సంగతి తెలిసిందే. అయితే రాష్ట్రంలో దాదాపు అందరు రైతులూ బీటీ రకం పత్తినే సాగు చేస్తుండడంతో పత్తి పంటకు నష్టం.. వాతావరణ పరిస్థితుల్లో మార్పుల వల్లనే ఎక్కువగా వాటిల్లుతోంది. కానీ, ఈ ఏడాది గులాబీ రంగు పురుగు కారణంగా పత్తిపంటలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. అయితే వాతావరణ ఆధారిత పంటల బీమాలో గులాబీ రంగు పురుగు తదితర పెస్ట్‌ల కారణంగా జరిగిన నష్టానికి పరిహారం లభించే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో పెస్ట్‌ల కారణంగా పంటకు నష్టం వాటిల్లినా పరిహారం లభించేలా మార్పు తేవాలని కోరింది. ఇందుకోసం పీఎంఎఫ్‌బీవై, వాతావరణ ఆధారిత పంటల బీమాలను కలిపి కొత్త బీమా పథకాన్ని తేవాలని సూచించింది. దీంతోపాటు పంటల బీమా ప్రీమియం చెల్లింపునకు తుది గడువునూ స్థానికంగా ఉన్న పంటల కేలండర్ ఆధారంగానే నిర్ణయించే అవకాశం కల్పించాలని కోరింది. ప్రైవేటు బీమా సంస్థలు ఏయేటికాయేడు ప్రీమియం రేటును అధికంగా కోట్ చేస్తూ.. పెంచుతూ పోతున్నాయని కేంద్రం దృష్టికి తీసుకువచ్చింది. బీమా ప్రీమియంను ఆయా బీమా సంస్థలకు చెల్లించిన తర్వాత కూడా వివిధ కారణాలతో నెలల తరబడి పరిహారం చెల్లింపుల్లో జాప్యం చేస్తున్నాయని పేర్కొంది. నిబంధనల ప్రకారం మూడు వారాల్లో పరిహారం చెల్లించాల్సి ఉన్న విషయాన్ని గుర్తు చేసింది.

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	06.0	31.0
రామగుండం	12.0	29.6
వరంగల్	13.0	29.0
ఖమ్మం	15.0	31.0
హైదరాబాద్	13.3	29.4

నేడు, రేపు శీతల గాలులు

హైదరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా శని, ఆదివారాల్లో శీతలగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా, శనివారం అతి శీతల గాలులు చోటుచేసుకుంటాయని హెచ్చరించింది. మరో వైపు, రాష్ట్రంలో చలి తీవ్రత కొనసాగుతూనే ఉంది. శుక్రవారం ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో పలు చోట్ల అతి శీతల గాలులు వీచాయి. ఖమ్మం, భద్రాచలంలో సాధారణం కంటే 7 డిగ్రీలు తక్కువగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మెదక్, రామగుండంలలో 3 డిగ్రీలు, హకీంపేట, హన్మకొండ, హైదరాబాద్, నల్లగొండలో 2 డిగ్రీల మేర సాధారణం కంటే తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో రాత్రి ఉష్ణోగ్రత 6 డిగ్రీలుగా నమోదయ్యాయి.

నాలుగేళ్లయినా.. లోక్‌పాల్ జాడేది?



2013 లోక్‌పాల్ చట్టంలో మార్పులు అనివార్యం. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతను లోక్‌పాల్ ఎంపిక కమిటీలో సభ్యుడిగా చేర్చాల్సి ఉంది. దీనిపై సవరణలు తప్పనిసరి. లోక్‌పాల్ చట్టం రూపొంది నాలుగేళ్లవుతున్నా.. ఇంకా ఎందుకు చైర్మన్‌ను నియమించలేదు? ఇంకెంతకాలం సమయం తీసుకుంటారు.

- రాహుల్ గాంధీ

రజనీకి సీఎం యోగం లేదు

తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు సర్పదోషం ఉన్నందువల్ల సీఎం అయ్యే యోగం లేదు. మకరరాశికి చెందిన రజనీ సింహలగ్నంలో జన్మించడం వల్ల ప్రత్యర్థులెవ్వరూ పోటీ పడి ఆయనను ఓడించలేరు. అయితే, రజనీ.. తన సన్నిహితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వారివల్ల చెడు జరిగే అవకాశముంది. ఈ పరిస్థితుల్లో రజనీ తనను సీఎం అభ్యర్థిగా ప్రకటించుకోకుండా, పార్టీ నాయకుడిగా ఉండి 'కింగ్‌మేకర్'గా వ్యవహరించాలి.

ప్రకాశ్ అమ్మునాయ్, కర్ణాటక జ్యోతిష్యుడు

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.74.11	పాత ధర 65.12
కొత్త ధర రూ.74.26	కొత్త ధర 65.31
పెరుగుదల : 15 పైసలు	పెరుగుదల : 19 పైసలు



ఆ గర్భ నిరోధక ఔషధంతో హెచ్ఐవీ!

జోహన్నెస్‌బర్గ్: సాధారణంగా వాడే గర్భ నిరోధక ఔషధం 'డిపో-మెడ్రోక్సిప్రొజెస్టిరాన్ ఎసిటేట్(డీఎంపీఏ)'తో హెచ్ఐవీ వచ్చే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ ఔషధం రోగ నిరోధక శక్తిని తగ్గించడమే కాకుండా, స్త్రీ జననేంద్రియ వ్యవస్థ పనితీరుకు రక్షణగా నిలిచే కవచాన్ని దెబ్బతీస్తుందని దక్షిణాఫ్రికాలోని యూనివర్సిటీ ఆఫ్ కేప్‌టౌన్ పరిశోధకులు తెలిపారు. రోగ నిరోధక శక్తి తగ్గడం వల్ల హెచ్ఐవీ సంక్రమించే ప్రమాదం ఉందని వివరించారు. అయితే, గర్భనిరోధానికి వాడే వేరే ఔషధాలూ ఇదే ప్రభావాన్ని చూపుతాయా? అన్నది తేలీదని వెల్లడించారు.

రాత్రి పూట నిద్రలేమితో కుంగుబాటు!

న్యూయార్క్: రాత్రి పూట నిద్రలేమితో బాధపడే వాళ్లు కుంగుబాటుకు లోనయ్యే ప్రమాదం ఉందని, వాళ్లలో ఆరాటం, బెంగ ఎక్కువయ్యే అవకాశం ఉందని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. రాత్రి వేళల్లో ఎనిమిది గంటల పాటు కచ్చితంగా నిద్రపోవాలని అమెరికాలోని బింఘంటన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు. నిద్రకు, నిద్రపోయే వ్యవధికి, సమయానికి సంబంధం ఉన్నట్లు తమ పరిశోధనల్లో తేలిందని వెల్లడించారు.

ఫీజులు తప్పనిసరిగా పెంచుతాం

- లేకుంటే నాణ్యమైన విద్య అందించలేం
- ట్రెస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్‌రావు

సిద్దిపేట మునిసిపాలిటీ, జనవరి 5 : పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యా పాఠశాలల్లో ఫీజులను ఈ ఏడాదీ తప్పనిసరిగా పెంచుతామని ట్రెస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్‌రావు స్పష్టం చేశారు. తిరుపతి రావు కమిటీ సిఫార్సులను పట్టించుకోకుండా ఫీజులు పెంచొద్దంటూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. సిద్దిపేటలోని అంబిటాస్ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది శాతం ఫీజుల పెంపు నిబంధనతో పాఠశాలల నిర్వహణ కష్టంగా ఉందని, కనీసం ఇరవై శాతం చొప్పున ఫీజులు పెంచాలని తిరుపతిరావు కమిటీకి తాము విన్నవించామని తెలిపారు. హైదరాబాద్‌లోని 60 కార్పొరేట్ పాఠశాలలు మినహా గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో ఫీజులు నామమాత్రంగానే ఉన్నాయని వెల్లడించారు. తల్లిదండ్రుల కమిటీ డిమాండ్, హైదరాబాద్‌లోని కార్పొరేట్ పాఠశాలలను మాత్రమే దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవటం సరికాదన్నారు. వాస్తవంగా తిరుపతిరావు కమిటీ నివేదిక తల్లిదండ్రులకే అనుకూలంగా ఉందని వ్యాఖ్యానించారు. ఫీజులు, ఖర్చులను ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేయాలనే నిబంధనతో అడ్డగోలు వసూళ్లకు తెరపడిందని, ఖర్చులు పోనూ తమకూ పెద్దగా ఏమీ మిగలడం లేదని వెల్లడించారు. పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యా ఫీజులను పెంచకుంటే పిల్లలకు నాణ్యమైన విద్య అందించలేమన్నారు. లేదంటే స్కూల్ భవనాలకు స్థలాలు, విద్యుత్‌పై ప్రభుత్వమే రాయితీ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తిరుపతిరావు కమిటీ సిఫార్సులు అమలు చేయకుంటే ధర్నాలు, పాఠశాలల బంద్‌లతో నిరసన తెలుపుతామని, అవసరమైతే కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. స్వయం ఉపాధి కోసం పాఠశాలలు నెలకొల్పి సమాజసేవ చేస్తున్న తమపై ప్రభుత్వం కక్షగట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. సమావేశంలో ట్రెస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు సుభాష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సోమేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్‌రెడ్డి, సికిందర్, రావూస్ ప్రసాద్, సురేందర్ పాల్గొన్నారు.


సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడుతున్న ట్రెస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్‌రావు, నాయకులు

అల్పాహారం ధరకే 'లంచ్‌బాక్స్'!

- ఖమ్మం డీఆర్‌డీఏ అధికారి వినూత్న ఆలోచన
- తొలిరోజే 50 భోజనాలు అమ్మిన మహిళా సంఘం సభ్యులు
- ప్రయోగం సక్సెస్.. నేడు ధర నిర్ణయం

ఖమ్మం సంక్షేమ విభాగం, జనవరి 5: ఆకాశాన్నంటిన నిత్యావసరాలు, కూరగాయల ధరలతో హోటళ్లలో భోజనం కాస్త ఖరీదుగానే ఉంటోంది. కానీ, అల్పాహారం ధరకే భోజనం అందజేస్తే ఎలా ఉంటుందని ఖమ్మం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు ఆలోచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు 'లంచ్‌బాక్స్' పేరుతో భోజనం అందజేస్తే బాగుంటుందని మూడు రోజుల క్రితం జిల్లా డీఆర్‌డీఏ అధికారి మురళీధరరావు సూచించారు. ఖమ్మం నగరంలోని పెద్ద తండాకు చెందిన ఇందిర మహిళా స్వయం సహాయక సంఘం ఆ సూచనను వెంటనే అమల్లోకి తెచ్చింది. సన్నబియ్యంతో వండిన అన్నం, పప్పు, వంకాయ కూర, టమాట చట్నీ, పెరుగుతో ఇంటి తరహా భోజనం అందించారు. కాగా, 'లంచ్‌బాక్స్' ధరను రూ.30నుంచి రూ.40వరకు ఉంచాలని డీఆర్‌డీఏ అధికారులు నిర్ణయించారు. ఫోన్ చేస్తే ఎక్కడికైనా లంచ్‌బాక్స్‌లను పంపేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.


మహిళా సంఘం సభ్యులు 'లంచ్‌బాక్స్' రూపంలో అందించిన భోజనం

'ట్రిపుల్ తలాక్'పై టీఆర్‌ఎస్ వైఖరేంటి?: షబ్బీర్

- చేసింది కాంగ్రెస్.. చెప్పుకునేది కేసీఆర్!: వీహెచ్

హైదరాబాద్/సంగారెడ్డి రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : ట్రిపుల్ తలాక్ బిల్లు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టంగా ప్రకటించాయని, టీఆర్‌ఎస్ మాత్రం తన అభిప్రాయం చెప్పకుండా దోబూచులాడుతోందని శాసన మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ ఆరోపించారు. రాజ్‌భవన్ ఎదుట ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ బీజేపీకి మద్దతిస్తున్న టీడీపీ, అన్నాడీఎంకే, బిజూ జనతాదళ్ సైతం రాజ్యసభలో బిల్లును వ్యతిరేకించగా, టీఆర్‌ఎస్ ఎలాంటి అభిప్రాయం ప్రకటించకుండా వాకౌట్ చేసి ఊరుకుందని ఎద్దేవా చేశారు. కాగా, కాంగ్రెస్ చేసిన పనులను సీఎం కేసీఆర్ తన గొప్పదనంగా చెప్పుకుంటున్నారని మాజీ ఎంపీ వి.హనుమంతరావు విమర్శించారు. సంగారెడ్డిలోని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి నివాసంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కృషి వల్లే 24 గంటలు నిరంతర విద్యుత్తు అందుతున్న విషయాన్ని మరిచి తన ఘనతేనని చెప్పుకుంటున్నారన్నారు. రైతుల పొలాల్లో హైటెన్షన్ విద్యుత్తు స్థంబాలు వేస్తే రూ.4.5లక్షల వరకూ పరిహారం ఇవ్వాలన్న ఆదేశాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఈ విషయమై కేంద్రవిద్యుత్ మంత్రిని కలుస్తామని 8వ తేదీన తెలిపారు.

గవర్నర్‌వేనా?

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్‌కు అందజేశారు. కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరుగా రాష్ట్రంలోని పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు, గవర్నర్ మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. గవర్నర్ స్పందించిన తీరుతో కాంగ్రెస్ నేతలు సహనాన్ని కోల్పోగా, వారి మాటలకు గవర్నర్ కూడా సంయమనం కోల్పోయారని తెలిసింది. గంటపాటు వాడివేడిగా భేటీ జరిగినట్లు సమాచారం. కాంగ్రెస్ నేతలు తెలిపిన వివరాల ప్రకారం అక్కడ జరిగిన సంభాషణలు ఇవీ!

గవర్నర్: వెల్‌కమ్. కొత్త సంవత్సర శుభాకాంక్షలు. ఈ సంవత్సరమైనా అందరం కలిసి పని చేద్దాం. అన్ని పార్టీలను ఇదే రిక్వెస్ట్ చేస్తున్నా.

(ఉత్తమ్ తదితరులు కూడా గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఫిర్యాదు పత్రం అందజేశారు)

ఉత్తమ్: రాష్ట్రంలో ఇసుక మాఫియా బాగా చెలరేగిపోతోంది. ప్రభుత్వం దీన్ని కంట్రోల్ చేయడం లేదు. కామారెడ్డి జిల్లాలో ఒక వీఆర్‌ఏను ట్రాక్టర్లతో తొక్కించి హత్య చేశారు. ఊరంతా పోలీసులను పెట్టి నిర్బంధించారు. పత్రికల్లో కూడా వరుసగా కథనాలు వస్తున్నాయి. ('ఆంధ్రజ్యోతి'లో వచ్చిన వరుస కథనాలను అందజేశారు). ఆదాయం వస్తోందని అంటున్నారు. కానీ, అంతకన్నా ఎక్కువ నష్టం జరుగుతోంది. వ్యవసాయం దెబ్బతింటోంది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలతో పర్యావరణం దెబ్బతింటోంది. ఇసుక తోడుతున్న తీరు కేంద్ర పర్యావరణ చట్టాలకు విరుద్ధంగా ఉంది. మైనింగ్ మంత్రి కేటీఆర్. ఆయన నియోజకవర్గం సిరిసిల్లలోని నేరెళ్లలో కూడా ఇసుక మాఫియా పోలీసులతో ఆ గ్రామస్తులను చిత్రహింసలు పెట్టించింది. బాధితులను పరామర్శించడానికి మీరాకుమార్ వస్తే ఆమెను చులకన చేశారు. ఇప్పటి వరకు నేరెళ్ల ఘటనలో ఒక్కరిపై కూడా చర్యలు తీసుకోలేదు. ఇసుక మాఫియాతో సీఎం, కేటీఆర్ బంధువులకు సంబంధం ఉంది. లేకపోతే ఎందుకు చర్యలు తీసుకోలేదు? వర్గీకరణపై మంద కృష్ణ గాంధేయ పద్ధతిలో దీక్ష చేస్తే అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారు. వీటిపై మీరు దృష్టి సారించాలి. చర్యలు చేపట్టేలా చూడాలి.

(ఇదే విషయంపై షబ్బీర్ అలీ, డీకే అరుణ, పొంగులేటి కూడా తమ దృష్టిలో ఉన్న అంశాలపై ఫిర్యాదు చేశారు)

గవర్నర్: అన్నింటికన్నా ముందు చనిపోయిన వ్యక్తి వీఆర్‌ఏ కాదు. ప్రభుత్వ ఉద్యోగి కూడా కాదు. ఆయన వేరే కారణాలతో చనిపోయినట్లు నాకు తెలిసింది. ట్రాక్టర్‌తో గుద్దించి చంపింది వాస్తవం కాదు. అయినా, మీ రాజకీయ నాయకులకు అక్కడేం పని? రాజకీయ నాయకులు అక్కడికి ఎందుకు వెళుతున్నారు? ఇసుక మాఫియా ఇంతకు ముందు లేదా? ఇప్పుడే కొత్తగా వచ్చిందా?

ఉత్తమ్: పొలిటీషియన్స్ పోవద్దంటారేంది? ప్రజల సమస్యలపై స్పందించడం మా పని. మేం ఎక్కడికైనా పోతాం. మేం ప్రజల వద్దకు వెళ్లాల్సిందే. మీరు శాంతి భద్రతలను చూడాల్సిందే.

గవర్నర్: సీఎం, ఆయన కుమారుడిపై మీరు ఆరోపణలు చేయకూడదు

ఉత్తమ్: అయాం సారీ. మేమేం చేయాలో మీరు మాకు చెప్పలేరు. మేం మాట్లాడతాం. మీరు వినాలి. అది మీ బాధ్యత.

(ఈ సందర్భంలో సర్వే సత్యనారాయణ జోక్యం చేసుకొని మాట్లాడబోగా గవర్నర్ వారించారు. దాంతో సర్వే ఆగ్రహం చెందారు)

సర్వే: మేం పిల్లలం అనుకుంటున్నారా? మేం పిల్లలం.. మీరు టీచరా? హెడ్ మాస్టర్‌లా బిహేవ్ చేస్తున్నారు. మీరు గవర్నర్. మీ హోదాకు ఈ మాటలు తగవు. సీఎంను, ఆయన కొడుకును ఎట్లా వెనకేసుకొస్తారు? టీఆర్‌ఎస్ ఏజెంటులా మాట్లాడుతున్నారు? సీఎంకు పక్షపాతిలా వ్యవహరిస్తున్నారు?

గవర్నర్: నన్ను సీఎం పక్షపాతి అంటారా? మరి ఇక్కడ నేనెందుకు!? వెళ్లిపోతున్నా (అంటూ గవర్నర్ లేవబోయారు)

సర్వే: ఏం అనుకొని పోతానంటున్నావ్? మంద కృష్ణను అరెస్టు చేస్తే ఏం చేస్తున్నారు? ఏం విషయాలు చెప్పుకోవద్దా?

ఉత్తమ్: మంద కృష్ణ తన సొంత ఆఫీసులో గాంధేయ పద్ధతిలో నిరసన చేయడం తప్పా? ఇంతకన్నా ప్రజాస్వామ్య పద్ధతి ఇంకేమన్నా ఉంటుందా? అయినా అరెస్టు చేస్తారా? జైల్లో పెడతారా? దళితుల అంశాలపై ప్రభుత్వానికి ఇంత చిన్న చూపా?

గవర్నర్: మంద కృష్ణ దీక్షతో శాంతి భద్రతల సమస్య వస్తుందని రిపోర్టులున్నాయి. అందుకే అరెస్టు చేసి ఉంటారు. అయినా ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా దీక్ష చేస్తున్నాడు కదా? ఓకే.. నేను రిపోర్టు తెప్పించుకుంటా. ఉద్యమ సమయంలో మీరు కూడా నేను అసెంబ్లీలో మాట్లాడుతుంటే నా మీదికి వచ్చిన వారిని కంట్రోల్ చేయలేదు. మీరు సరిగా స్పందించలేదు.

ఉత్తమ్: ఎప్పుడో జరిగిపోయిన విషయాలు ఇప్పుడెందుకు? వాటిని మనసులో పెట్టుకొనే మా పట్ల ఇప్పుడు ఇలా వ్యవహరిస్తున్నారా!?

సర్వే: గవర్నర్ సాబ్! మర్చిపోతున్నారు. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్‌లు నిన్ను ఈ కుర్చీలో కూర్చోబెట్టిండ్రు. మా గురించే అట్ల మాట్లాడుతున్నావ్. మొక్కి మొక్కి దండాలు పెట్టి కుర్చీలో కొనసాగుతున్నవ్. ఇంకెందుకు.. నీ దగ్గరికి వచ్చుడు కూడా వేస్ట్!!

గవర్నర్: మీరెందుకు ఆయన్ను అదుపులో పెట్టడం లేదు?

(దానం నాగేందర్ వెంటనే సర్వేను తీసుకొని పక్కకు వెళ్లారు. కానీ మల్లు రవి ఆవేశంగా లేచి..)

మల్లు రవి: ఆయనను 'ఫెలో' అని మీరు ఎలా అంటారు? మేం కూడా చదువుకున్న వాళ్లమే. అడ్డగోలుగా మాట్లాడతారేంది? దళితులంటే అంత చిన్న చూపా?

(దాంతో మల్లు రవిని కూడా కొందరు నేతలు పక్కకు తీసుకెళ్లి సముదాయించారు. తర్వాత గవర్నర్ అక్కడి నుంచి నిష్క్రమించారు)

మాది ప్రజాపక్షమే

- తెలుగు రాష్ట్రాల ప్రజల సంక్షేమమే ముఖ్యం
- రాజ్‌భవన్ వర్గాల స్పష్టీకరణ

కాంగ్రెస్ ప్రతినిధి బృందంతో గవర్నర్ సమావేశం తర్వాత రాజ్‌భవన్ ఒక ప్రకటన విడుదల చేసింది. గవర్నర్ పత్రికా కార్యదర్శి పేరిట ఇది విడుదలైంది. అందులో ఏముందంటే "గవర్నర్‌కు వినతి పత్రం సమర్పించడం కోసం కాంగ్రెస్ ప్రతినిధి బృందం రాజ్‌భవన్‌కు వచ్చింది. అది ఒక సుహృద్భావ సమావేశం. వినతి పత్రంలోని అంశాలపై పరిశీలిస్తామని గవర్నర్ చెప్పారు. రాజ్‌భవన్ ఒక హోదాను, తటస్థతను ఎల్లప్పుడూ పరిరక్షించడం జరుగుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల సంక్షేమం గురించే గవర్నర్ ఆలోచిస్తున్నారు."


గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఉత్తమ్

కాంగ్రెస్‌దే ఇసుక మాఫియా

సాగు నీళ్లొస్తే తమ భవిష్యత్తు కిందకు నీళ్లొస్తాయని భయం

- కరెంటు, ఎకరాకు 4 వేలు వాళ్లెందుకు ఇవ్వలేదు: కేటీఆర్
- సీఎం రైతు బాంధవుడు : పోచారం
- టీఆర్‌ఎస్‌లోకి బాన్సువాడ టీడీపీ నేతలు

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఇసుక మాఫియా కాంగ్రెస్ నాయకులదేనని మంత్రి కేటీఆర్ విమర్శించారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పదేళ్ల పాలనలో ఇసుక అమ్మకం ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.39 కోట్ల ఆదాయం వస్తే.. టీఆర్‌ఎస్ హయాంలో రూ.1000 కోట్లు వచ్చాయన్నారు. దీన్ని బట్టే ఇసుక మాఫియా ఎవరిదో స్పష్టమవుతుందన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కేటీఆర్ సమక్షంలో బాన్సువాడ టీడీపీ సీనియర్ నేత బజ్యానాయక్, గాంధారీ మార్కెట్ మాజీ చైర్మన్ తాన్‌సింగ్ తదితరులు శుక్రవారం తెలంగాణ భవన్‌లో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రజలను ఆగం చేయడంలో ఆ పార్టీ నేతలు పీహెచ్‌డీ చేశారని, 70 ఏళ్లలో తాము చేయలేనిది మూడున్నరేళ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపిస్తున్నారన్న కోపం, అక్కసుతోనే ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. తెలంగాణ పొలాల్లో సాగు నీరు పారితే తమ రాజకీయ భవిష్యత్తు కిందకు నీళ్లొస్తాయని వాళ్లు భయపడుతున్నారన్నారు. కూట్లో రాయి తీయలేని వాడు ఏట్లో రాయి తీస్తానన్న చందంగా కాంగ్రెస్ నేతల తీరు ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో నిరంతర విద్యుత్, ఎకరానికి రూ.4 వేలు ఇవ్వాలన్న ఆలోచన మాత్రం ఎవరికీ రాలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదాకా గడ్డం తీయనన్న టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి సన్యాసుల్లో కలిసిపోతారని ఎద్దేవా చేశారు. ఎకరానికి రూ.4 వేల పథకం ద్వారా రైతులు రుణదాతల స్థాయికి ఎదుగుతారన్నారు. సేవాలాల్ జయంతి, మేడారం జాతరకు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని ఆహ్వానించామని, ఇది తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని చాటుతోందన్నారు. ఉత్సాహంగా పని చేసే మంత్రుల్లో పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముందుంటారని కేటీఆర్ కొనియాడారు. పోచారం మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని, పేదల పెన్నిధి అన్నారు. తన జీవితంలో 14 మంది ముఖ్యమంత్రులను చూశానని, కేసీఆర్‌లా ఎకరాకు రూ.4 వేలు ఇచ్చిన సీఎం లేడన్నారు. కేటీఆర్ తండ్రికి తగిన తనయుడన్నారు. నిజామాబాద్ రాజకీయాల్లో తనను రెడ్డి వర్గం దూరం పెట్టినప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆదరించారని చెప్పారు. రాజకీయాలంటే బిజినెస్ కాదని, పేదలకు సేవ చేసేందుకు దేవుడిచ్చిన బ్రహ్మాస్త్రం అన్నారు.


మంత్రులు కేటీఆర్, పోచారం సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరుతున్న బాన్సువాడ టీడీపీ నేతలు

న్యాయవాదుల సంక్షేమ నిధిపై తకరారు!

- విభజన చట్టంలో విస్మరించిన ఫలితం
- ప్రత్యేక బిల్లును ఆమోదించిన ఆంధ్రప్రదేశ్

హైదరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): న్యాయవాదుల సంక్షేమ నిధి విషయమై వివాదం నెలకొంది. విభజన చట్టంలో ఈ విషయాన్ని చేర్చకపోవడంతో పీటముడి పడింది. దిగువ కోర్టు నుంచి హైకోర్టు వరకూ దాఖలు చేసే ప్రతి కేసు షీటుపైన వెల్ఫేర్ (సంక్షేమ) స్టాంపులను అతికిస్తారు. ప్రతి స్టాంపు విలువ రూ.50. ఇందులో రూ.43 న్యాయవాదుల సంక్షేమానికి, రూ.7 న్యాయస్థానాల్లోని గుమస్తాల సంక్షేమానికి నిర్దేశించారు. ఈ రకంగా బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన ఈ మొత్తం కోట్ల రూపాయల్లో ఉంటుంది. డిపాజిట్‌పైన వచ్చిన వడ్డీనే న్యాయవాదుల సంక్షేమానికి ఇప్పటి వరకూ ఉపయోగిస్తున్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఉమ్మడి హైకోర్టులోని బార్‌కౌన్సిల్ రెండు రాష్ట్రాలకు వేర్వేరుగా రిజిస్ట్రర్లు నిర్వహిస్తున్నట్లు సమాచారం. జనాభా దామాషా (58:42) ప్రకారం ఈ నిధిని పంచాలనే అభిప్రాయం ఉన్నప్పటికీ రెండు రాష్ట్రాలు ఇంత వరకు అవగాహనకు రాలేకపోయాయి. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఇప్పటికే బిల్లును ఆమోదించింది. బార్ కౌన్సిల్ ఒకటే అయిన సందర్భంలో (విడి విడిగా రిజిస్ట్రర్లు నిర్వహిసున్నా) అమలు గందరగోళమే అవుతుందనే భావన ఉంది.

భూముల రేట్లను నిర్ధారించే అధికారం అధికారులకుంది: హైకోర్టు

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): భూముల మార్కెట్ విలువను సవరిస్తూ సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాలను సస్పెండ్ చేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను ధర్మాసనం పాక్షికంగా రద్దు చేసింది. భూముల మార్కెట్ విలువను నిర్ధారించే అధికారం అధికారులకు ఉందని స్పష్టం చేసింది. సిద్దిపేట జిల్లాలో భూముల మార్కెట్ విలువ సవరణ నిబంధనల మేరకు జరగలేదంటూ కొందరు రైతులు గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన సింగిల్ జడ్జి ఉత్తర్వులను సస్పెండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించగా మార్కెట్ విలువ సవరణ ఉత్తర్వులను సస్పెండ్ చేయడం సరికాదని అభిప్రాయపడింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులపై అభ్యంతరాలుంటే అక్కడే ఆ ఉత్తర్వులను ఎత్తివేయాలంటూ పిటిషన్ దాఖలు చేసుకోవాలని ఏజీకి సూచించింది.

వైద్య బిల్లు

వైద్య విద్యను నియంత్రించే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) సర్వభ్రష్టంగా భ్రష్టు పట్టిపోయింది కనుక, దాని స్థానంలో ప్రభుత్వం కొత్త వ్యవస్థ ఏర్పాటు చేయాలని అనుకున్నది. ఇలా ముందడుగు వేసినప్పుడు సహజంగానే గతంలో ఉన్న లోటుపాట్లను సవరించుకుంటూ మరింత ప్రామాణికమైన విధివిధానాలతో జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) ఏర్పాటు కావాలి. సోమవారం ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు దేశవ్యాప్తంగా వైద్యులు సమ్మెకు దిగడంతోపాటు, చర్చ పెద్దగా జరగకుండానే విపక్షాల నుండి అభ్యంతరాలు వచ్చాయి. గత ఏడాది ఈ బిల్లు ముసాయిదా చూసినప్పుడే దీనిపై వైద్యులు, నిపుణులు, పలు సంఘాలు అభ్యంతరం వ్యక్తంచేశాయి. ప్రతిపాదిత ఎన్ఎంసీ వైద్య రంగం మరింత దిగజారిపోవడానికి దోహదపడుతుందని నిపుణుల అభ్యంతరం. ప్రభుత్వం ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి నివేదించి మంచిపని చేసింది.

ఎంసీఐ పనితీరు ఎలా ఉన్నదో కొత్తగా చెప్పనక్కరలేదు, సామాన్యులకు కూడా తెలుసు. కళాశాలల ఏర్పాటు, గుర్తింపు, కొత్త కోర్సుల మంజూరు, విద్యార్థుల సంఖ్య ఇత్యాది సర్వవిషయాలూ దాని అనుమతిమీదే ఆధారపడ్డాయి. కళాశాలల్లో ఉన్న సదుపాయాలు, బోధనాసిబ్బంది నైపుణ్యాన్ని బట్టి కాక, ముడుపుల ఆధారంగానే అన్ని అనుమతులూ దక్కుతున్నాయన్న అప్రదిష్ఠను ఈ సంస్థ మూటగట్టుకుంది. ఏడేళ్ల క్రితం ఈ సంస్థ అధ్యక్షుడిగా ఉన్న కేతన్ దేశాయ్ లంచం తీసుకొని దొరికిపోయినప్పుడు అంతటా సామాన్య ప్రజానీకం కూడా విస్తుపోయింది. ఇంట్లో పెద్దగా పట్టని ఈ దుర్మార్గం దుమారాన్ని రేపింది. ప్రమాణాలు లేకున్నా, సిబ్బంది కనిపించకున్నా వైద్యకళాశాలలు డాక్టర్లను తయారుచేసి దేశంమీదకు వదిలేస్తున్న దారుణాన్ని చూసి సుప్రీంకోర్టు బాధపడి ఎంసీఐని గాడిలో పెట్టడానికి రిటైరయిన న్యాయమూర్తితో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ప్రతిపాదనలు ఆచరణలోకి రాకుండా పోయి చివరకు ఈ సంస్థను ప్రక్షాళించడం అసాధ్యమన్న భావన మిగిలింది. అనంతరం నీతి ఆయోగ్ ఈ బాధ్యతను నెత్తికెత్తుకోవడం, అది తెచ్చిన బిల్లు ముసాయిదా చూసి నిపుణులు అభ్యంతరాలు వెలిబుచ్చడం జరిగిపోయింది. చివరకు ఎన్ని మార్పు చేర్పులతో ఈ బిల్లు రూపకల్పన జరిగిందో తెలియదు కానీ, ఇలా కనుక కొత్త సంస్థ ఏర్పడితే అది గత కాలపు ఎంసీఐ కంటే మరింత అప్రదిష్ఠపాలు కావడం ఖాయమని నిపుణుల వాదన. ఎన్ఎంసీలో ఉండే మొత్తం పాతికమంది సభ్యులలో 20మందిని ప్రభుత్వమే నియమించబూనడం అనేకులకు ప్రధాన అభ్యంతరం. ఇక అన్నీ రాజకీయ నియామకాలే తప్ప అసలు సిసలు నిపుణులకు చోటుండదన్నది వారి బాధ. వైద్యులు ఎన్నుకున్న ప్రతినిధులు ఐదుగురు మాత్రమే ఉంటూ, మిగతా 20మందిలో 15మంది ఈ రంగంతో సంబంధం లేని వారు కావచ్చన్న ప్రతిపాదన అభ్యంతరాలకు కారణమైంది. పూర్తిగా వైద్యులు నిర్వహణలో ఉండవలసిన సంస్థలో ప్రభుత్వం ఇలా వృత్తికి సంబంధంలేని వారిని కూడా ప్రవేశపెట్టి తన పెత్తనాన్ని పెంచుకుంటున్నదని వైద్యసంఘాల ఆరోపణ.

సామాన్యులను అత్యధికంగా భయపెడుతున్నది ప్రైవేటు కళాశాలలకు ఈ కొత్త బిల్లు ఇచ్చిన స్వేచ్ఛ. వైద్యకళాశాలలు ప్రస్తుతం 15శాతం సీట్లకు మాత్రమే లక్షల్లో ఫీజు గుంజగలుగుతున్నాయి. వైద్యకళాశాల ఏర్పాటుకు వందలకోట్ల పెట్టుబడి అవసరం కనుక, ఆ పెట్టుబడి తిరిగిరాని స్థితిలో కళాశాలలు ఉన్నందున ఈ బిల్లు యాజమాన్యాలను నచ్చింది చేసుకోమని వదిలేసింది. సీట్లు పెంచుకోవడానికి, కొత్త కోర్సులను ఆరంభించడానికి అనుమతి తీసుకోనవసరం లేదు. 60శాతం సీట్లకు నచ్చిన ధర నిర్ణయించుకోవచ్చు. వైద్యవిద్యను ఇలా అమ్మకానికి పెట్టేసి కొనగలిగే శక్తి ఉన్నవారికి మాత్రమే దానిని పరిమితం చేయడంతో పాటు, సీట్లసంఖ్య, కోర్సుల విషయంలో ఎటువంటి నియంత్రణలు లేకపోవడం విద్యను భ్రష్టుపట్టించడానికి దోహదపడుతుందని నిపుణుల బాధ. ఇంతటి స్వేచ్ఛ ఉన్న తరువాత కళాశాలలు అక్రమాలకు పాల్పడే అవకాశాలుండవని కూడా ప్రభుత్వం అనుకుంటున్నట్టుంది. కాలేజీలను దారికితెచ్చేందుకు ఉద్దేశించిన పెనాల్టీల విషయంలో చూసీచూడనట్టుగా పోయింది. ఈ కారణంగానే, ఈ బిల్లు ఇప్పటికే అధోగతిలో ఉన్న వైద్యవిద్యను పూర్తిగా ప్రైవేటు శక్తుల పరం చేయడానికి తయారైందని పలువురు నమ్ముతున్నారు. సంప్రదాయ, ఆధునిక వైద్యవిధానాలను మేళవించే ప్రయత్నమంటూ చేసిన కొన్ని ప్రతిపాదనలు కూడా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నాయి. ఒక రోగాన్ని వివిధ వైద్యవిధానాలు ఒకే తీరున చూడవన్నప్పుడు, ఒక బ్రిడ్జికోర్సు ద్వారా ఆయుర్వేద, యునానీ, హోమియో వైద్యులకు శిక్షణనిచ్చి వారు కూడా ఎల్లోపతీ మందులు రాసేందుకు అనుమతిస్తానని బిల్లు అంటున్నది. ఇది ఎల్లోపతి వైద్యులకు ఆగ్రహం కలిగిస్తున్నది. ఎంతో ఖర్చుచేసి చదివితే కానీ సులువుగా అబ్బని విద్య బ్రిడ్జికోర్సుతో ఎలా వస్తుందని వారి ప్రశ్న. ఈ ప్రతిపాదన వల్ల నేరుగా ఎల్లోపతి చదవలేని వారు మిగతా కోర్సుల్లో చేరి ఇంగ్లీష్‌వైద్యులుగా చెలామణి అవుతారని వారి వాదన. ఎంబీబీఎస్ చేసిన వారిలోనే ప్రమాణాలు లేనందున పట్టా ఇచ్చే ముందు మరోపరీక్ష పెట్టాలని అనుకుంటున్నప్పుడు ఈ అడ్డతోవలు సరికాదన్న మాట నిజమే. దేశంలో వైద్యవిద్య ప్రమాణాలు దిగజారిపోయి, చక్కని వైద్యుల కొరత అత్యధికంగా ఉన్న తరుణంలో కొత్త బిల్లు వైద్యరంగాన్ని ప్రక్షాళించాల్సింది పోయి మరింత సంక్షోభంలో నెట్టేందుకు దోహదపడుతున్నది. మూడులక్షల మంది వైద్యులు, నిపుణులు, వివిధ సంఘాలు సమ్మెకు దిగడం వల్లనో, విపక్షాల ఆరోపణల వల్లనో ప్రభుత్వం వెనక్కు తగ్గి మంచిపని చేసింది.

కరపత్రం

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్: editpage@andhrajyothy.com

యానాం ప్రజా ఉత్సవాలు

యానాం 16వ ప్రజాఉత్సవాలు నేడు మధ్యాహ్నం 3–30కి జి.ఎం.సి బాలయోగి క్రీడా ప్రాంగణంలో పుదుచ్చేరి పర్యాటక శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అధ్యక్షతన పలుపుల ప్రదర్శనతో ప్రారంభమవుతాయి. ముఖ్యమంత్రి వి. నారాయణస్వామి ముఖ్యఅతిథిగా హాజరవుతారు. సాయంత్రం 4 గంటలకు సినీ గాయకులు ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె. శ్రీనివాస్, భరతనాట్య కళాకారిణి పార్వతి రవి ఘంటశాల, చలనచిత్ర దర్శకులు [illegible] తనాట్యం, ఒరిస్సా కళాకారులచే శాస్త్రీయ నృత్యం, అక్తర్‌చే మ్యాజిక్ షో తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

నిర్వాహక కమిటీ

కన్నడిగులూ కాషాయవాదులూ

■ రామచంద్ర గుహ
గతానుగతం

ఈ ఏడాది శాసనసభా ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలలో (నా సొంత రాష్ట్రం) కర్ణాటక ఒకటి. కాంగ్రెస్, బీజేపీలు రెండిటికీ ఈ ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. తమ పాలనలో ఉన్న రాష్ట్రాలలో కర్ణాటకే పెద్ద రాష్ట్రం గనుక కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. దక్షిణాదిన తమకు చెప్పుకోదగిన ఉనికి ఉన్న రాష్ట్రం కర్ణాటకే గనుక బీజేపీ సైతం రాబోయే ఎన్నికలకు అమిత ప్రాధాన్య మిస్తోంది. ఈ పార్టీకి కేరళలో ఒకరు, ఆంధ్రలో నలుగురు, తెలంగాణలో ఐదుగురు ఎమ్మెల్యేలు ఉండగా తమిళనాడులో ఒక్కరు కూడా లేరు. అయితే కర్ణాటకలో నలభైమందికి పైగా ఎమ్మెల్యేలు ఉన్నారు. అంతేగాక 2008–13 సంవత్సరాల మధ్య ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున ఈ ఏడాది మళ్ళీ అధికారానికి రాగలనని బీజేపీ ఆశిస్తోంది.

2017 సంవత్సరాంతంలో బీజేపీ కర్ణాటక విభాగం 'పరివర్తన్ యాత్ర' ప్రారంభించింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఓటర్లను సమీకరించడం ఈ యాత్ర లక్ష్యం. బీజేపీలో ప్రధాని మోదీ తర్వాత పలుకుబడి గల నాయకుడుగా ఆవిర్భవిస్తోన్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఈ 'పరివర్తన్ యాత్ర'ను ప్రారంభించారు. ఆ సందర్భంగా ఆదిత్యనాథ్ మాట్లాడుతూ 'సీఎం సిద్దరామయ్య నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం హనుమంతుడిని, విజయనగర సామ్రాజ్యాన్ని ఆరాధించడానికి బదులుగా టిప్పు సుల్తాన్‌ను పూజిస్తుందని' విమర్శించారు. 'కాంగ్రెస్‌ను కర్ణాటక ప్రజలు తిరస్కరిస్తే టిప్పుసుల్తాన్‌ను గౌరవించేవారు ఎవరూ ఉండరని' ఆయన పేర్కొన్నారు. గొడ్డు మాంసాన్ని తినడానికి కన్నడ ప్రజలను అనుమతిస్తున్నారని, తద్వారా హిందువుల మనోభావాలను కాంగ్రెస్ ప్రభుత్వం మరింతగా గాయపరుస్తుందని ఆదిత్యనాథ్ ఆరోపించారు.

కర్ణాటకలో కాంగ్రెస్‌ను విమర్శించడంలో ఆదిత్యనాథ్ స్పష్టంగా మతతత్వ నుడికారాన్ని ఉపయోగించడం గమనార్హం. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో అత్యధిక భాగాన్ని సమకూరుస్తున్న రాష్ట్ర రాజధాని బెంగళూరులో పౌర సదుపాయాలను సిద్దరామయ్య ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న తీరుతెన్నుల గురించి ఆదిత్యనాథ్ మాట్లాడి వుండవలసింది. ఆయన అసలు ఆ విషయాన్నే పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ' కన్నడమే ముందు' ' విధానం వల్ల ఐటి, ఉన్నత విద్యారంగాలకు జరుగుతున్న హాని గురించి ఆదిత్యనాథ్ మాట్లాడారా? లేదు. మరి కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి సిద్దరామయ్యతో పాటు, పలువురు మంత్రుల వంశపారంపర్య రాజకీయాలను విమర్శించారా? ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇటీవలి దశాబ్దాలలో ముఖ్యమంత్రులందరూ నిర్లక్ష్యం చేస్తున్న గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలని ఆదిత్యనాథ్ విజ్ఞప్తి చేశారా?సమాధానం స్పష్టమే. ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రభుత్వ పాలనపై సహేతుకమైన విమర్శలు చేయడానికి బదులు ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టడానికే ఆదిత్యనాథ్ ప్రయత్నించారు.

ఈ ఏడాది కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ తరపున యూపీ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఎటువంటి పాత్ర వహిస్తారన్నది ఆసక్తికరమైన విషయం. సమున్నత సాంస్కృతిక వారసత్వానికి విశ్వవ్యాప్తంగా పేరు పొందిన కర్ణాటక హిందూత్వ ద్వేష భావాలు, మత సంకుచితత్వంతో అప్రతిష్ఠపాలు కాకూడదు. ఆదిత్యనాథ్, కర్ణాటకలో ఆయనను అనుసరించేవారి రాజకీయాలను కన్నడ ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించాలి.

'పరివర్తన్ యాత్ర' ప్రారంభోత్సవ సభలో బీజేపీ భావి ముఖ్యమంత్రి అభ్యర్థి బి.ఎస్, యెడ్యూరప్ప, ఆదిత్యనాథ్‌కు పక్కనే కూర్చున్నారు. యెడ్యూరప్ప ఆ సభలో ఏమీ మాట్లాడలేదు. అయితే కొద్ది రోజుల అనంతరం ఒక ప్రముఖ జాతీయ ఆంగ్ల దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అభివృద్ధి నినాదంతో బీజేపీ అసెంబ్లీ ఎన్నికలలో పోరాడుతుందని చెప్పారు. బీజేపీకి చెందిన ఇద్దరు ఎంపీలు ఇటీవల మైనారిటీలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే ప్రకటనలు చేశారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ 'కలహశీల తరహా హిందూత్వను అనుసరించవద్దని, మైనారిటీ వర్గాల మనోభావాలను దెబ్బతీసే ప్రకటనలు చేయవద్దని కేంద్ర మంత్రి అనంత్‌కుమార్ హెగ్డే, మైసూరు ఎంపి ప్రతాప్ సింహాలతో సహా పార్టీలోని యువ నాయకులందరీ తాను పలుమార్లు సలహా ఇచ్చానని' ఆ ఇంటర్వ్యూలో యెడ్యూరప్ప పేర్కొన్నారు.

యెడ్యూరప్ప పేరు పెట్టి ప్రస్తావించని ఎంపీలు ఇరువురూ కర్ణాటక ఆదిత్యనాథ్‌లే సుమా! యూపీ ముఖ్యమంత్రి వలే వీరిరువురు కూడా పురుషాహంకార ధోరణితో , వివాదాత్మకంగా , అంతేగాక దుర్నీతితో కూడా మాట్లాడడం కద్దు. చట్టబద్ధ పాలనకు ఇవ్వవలసిన గౌరవం ఇవ్వకపోవడంకూడా వీరికి అలవాటే. రాజ్యాంగాన్ని మార్చడానికే ఢిల్లీలో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందని అనంతకుమార్ ఇటీవల వ్యాఖ్యానించారు (దీనిపై పార్లమెంటు, సామాజిక మాధ్యమాలలో తీవ్ర విమర్శలు రావడంతో ఆయన ఆ వ్యాఖ్యను ఉపసంహరించుకున్నారు). నేటి దిగజారిన ప్రమాణాల ప్రకారం చూసినా హెగ్డే, సింహాల ప్రవర్తన ప్రజాప్రతినిధులకు తగని రీతిలో ఉంటుంది.

ఆదిత్యనాథ్ ఇంతకంటే హుందాగా ప్రవర్తించే నాయకుడా? ఊహూఁ. దాడులు, దౌర్జన్యాలకు పాల్పడినట్టు ఆయనపై పలు ఆరోపణలున్నాయి. విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తుంటారు. ఒక ప్రైవేట్ నిఘా సైన్యాన్ని కూడా నిర్వహిస్తున్నారు. మరి వేర్పాటువాద, విచ్ఛిన్నకర రాజకీయాలకు వ్యతిరేకంగామాట్లాడినప్పుడు ఆదిత్యనాథ్ గురించి యెడ్యూరప్ప ఎందుకు ప్రస్తావించలేదు? బీజేపీ నాయకత్వ శ్రేణులలో ఆదిత్యనాథ్ తనకంటే ఉన్నతస్థాయిలో ఉండడమే అందుకు కారణం కావచ్చు. దేశంలోనే అతి పెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన ఆదిత్యనాథ్‌కు వ్యతిరేకంగా మాట్లాడడానికి యెడ్యూరప్ప సాహసించలేదు. అయితే రాష్ట్ర రాజకీయాలలో తన కంటే జూనియర్లు అయిన ఎంపీలను మాత్రం మందలించారు.

దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీ ప్రభావ ప్రాబల్యాలను విస్తృతం చేసే ప్రయత్నాలలో భాగంగా కేరళలో గత ఏడాది పార్టీ నిర్వహించిన ఒక యాత్రకు ఆదిత్యనాథ్‌తో పాటు జాతీయ అధ్యక్షుడు అమిత్ షా నేతృత్వం వహించారు. అయితే మలయాళీలు బీజేపీ యాత్రను ఏమాత్రం పట్టించుకోలేదు. దేశంలోనే అత్యుత్తమ ఆరోగ్యభద్రతా సదుపాయాలున్న రాష్ట్రంగా పేరుపొందిన కేరళ, ఆదిత్యనాథ్ నుంచి పాఠాలు నేర్చుకోదలచుకోలేదు మరి.

సమీప భవిష్యత్తులో ఆదిత్యనాథ్ మళ్ళీ కేరళలో పర్యటించే అవకాశంలేదనే చెప్పవచ్చు. అలాగే తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణలలో కూడా పర్యటించి ప్రసంగాలు చేసే అవకాశం లేదు. అయితే కర్ణాటకలో మళ్ళీ పర్యటించే అవకాశం ఎంతైనా ఉన్నది. ఎందుకంటే రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్, బీజేపీలకు ఈ రాష్ట్రంలో సుస్థాపిత సంస్థాగత బలం ఉన్నది. మతతత్వ ఉద్రిక్తతలు, అల్లర్లను రెచ్చగొట్టి లబ్ధి పొందడానికి వీలయ్యే వివాదాలూ ఉన్నాయి. ఆర్థికాభివృద్ధి, సామాజిక సామరస్యం, విద్యా, వైద్య సదుపాయాలు, మహిళా సాధికారత విషయాలలో ఉత్తరప్రదేశ్ దేశంలోనే అత్యంత వెనుకబడిన రాష్ట్రాలలో ఒకటి . ఆదిత్యనాథ్ తన పాలనతో ఆ రాష్ట్రాన్ని మరింత వెనుకకు తీసుకువెళ్ళడానికి ప్రయత్నిస్తున్నారు! మరి కర్ణాటకవాసులు– ఏ భాష మాట్లాడేవారయినా, ఏ మతాన్ని అనుసరించేవారయినా– తమ సొంత వ్యవహారాలను ఎలా నిర్వహించుకోవాలనే విషయమ్మై ఆదిత్యనాథ్ లాంటి నాయకుడి నుంచి పాఠాలు నేర్చుకోవాలా?

ఈ ఏడాది కర్ణాటక శాసనసభా ఎన్నికలకు తుది సన్నాహాలు ఆరంభమయ్యాయి. ఈ ఎన్నికలలో బీజేపీ తరపున ప్రచారంలో ఆదిత్యనాథ్ ఎటువంటి పాత్ర నిర్వహిస్తారనే విషయం చాలా ఆసక్తికరమైనది. రాష్ట్ర బీజేపీలోని ఆదిత్యనాథ్‌లకు ఎటువంటి బాధ్యతలు అప్పగిస్తారన్నది కూడా వేచి చూడవల్సిందే. ఎన్నికల ప్రచారంలో వారు తమ అలవాటు ప్రకారం మాట్లాడితే యెడ్యూరప్ప ఎలా స్పందిస్తారు? ఈ ప్రశ్నకు యెడ్యూరప్పే సమాధానం చెప్పవలసివున్నది. అయితే వివేకశీలురూ, శాంతిప్రియులు అయిన కర్ణాటక ప్రజలు బీజేపీ ప్రచార వ్యూహాలకు సముచితరీతిలో స్పందించాల్సిన అవసరమున్నది. పక్షపాతరహిత ఆలోచనా ధోరణులకు, ఏ నేపథ్యం నుంచి వచ్చినా కష్టపడి పనిచేసే వారిని ఆదరించే ఉదార గుణానికి , నవకల్పనా స్ఫూర్తికి, వ్యవస్థాపనా సామర్థ్యం, సమున్నత సాంస్కృతిక వారసత్వానికి , గొప్ప సాహిత్య సంపదకు ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన కర్ణాటక హిందూత్వ ద్వేష భావాలు, మత సంకుచితత్వంతో అప్రతిష్ఠ పాలుకాకూడదు. ఆదిత్యనాథ్ , కర్ణాటకలోని ఆయన అనుయాయుల రాజకీయాలను కర్ణాటక ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించాలి. ■

పరీక్షల చుట్టూ చదువులు



సూర్యుని చుట్టూ భూమి తిరుగుతున్నట్టు పరీక్షల చుట్టూ చదువులు తిరుగుతున్నాయి. పరీక్షలు లేని చదువులను ఊహించడానికి గొప్ప సాహసమే కావాలిప్పుడు. పాఠశాల విద్య మొత్తంలో ఏ తరగతికీ లేని ప్రాధాన్యత పదవ తరగతికి ఉంటున్నదిప్పుడు. ఏ తరగతిపై లేని ప్రత్యేక శ్రద్ధ పదోతరగతి పరీక్షా ఫలితాలపై ఉంటున్నది. ఈ ఫలితాలు పాఠశాలల, విద్యాశాఖాధికారుల , కలెక్టర్ల పరువునిలిపేవిగా, తీసేవిగా ఉంటున్నాయి. పిల్లల విద్యా ప్రగతికి సూచికలవుతున్నాయి.

'పాఠ్య పుస్తకాలను పరీక్షలకోసంగా భావించినంతకాలం పాఠశాలల్లో ఆహ్లాదకరమైన బోధన అసాధ్యం. సమాచారాన్ని కంఠస్థంచేసి కక్కేసే పరీక్షా విధానం మారాలి. పరీక్షలకోసం నేర్చుకోవడమనేది బాల్యానందాన్ని హరిస్తుంది' అని జాతీయ పాఠ్య ప్రణాళిక (ఎన్‌సీఎఫ్) 2005 చెప్పిన మాటలు గుర్తున్నాయో, లేవోగాని, పదోతరగతి ఫలితాలకోసం కలెక్టర్లు, విద్యాశాఖాధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. సూచనల పేరుతో ఆదేశాలు జారీ చేస్తున్నారు. నవంబర్ 14, 2017 నాటి కలెక్టర్ సూచన మేరకు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆ మరుసటిరోజే పదోతరగతి ఫలితాలకోసం ఏమేమి చేయాలో ఆదేశిస్తూ ఒక సర్క్యులర్‌ను జారీచేశారు. దానిప్రకారం– అన్ని సబ్జెక్టులలో సిలబస్‌ను డిసెంబర్ 15, 2017 నాటికి పూర్తిచేయాలి. ఆ తరువాత ప్రతిరోజూ రివిజన్ తరగతులు నిర్వహించాలి. పాఠశాల సమయాలకు అదనంగా ఉదయం 8 గంటలకు, సాయంత్రం 4 గంటల తరువాత ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. ఇళ్లవద్ద పిల్లలను పొద్దున్నే లేపి చదివించడానికి ఉపాధ్యాయులు ఫోన్ చేయాలి. పిల్లలు చదువుకునేటప్పుడు ఫోన్లు, టెలివిజన్లు బంద్ చేయమని తల్లిదండ్రులకు చెప్పాలి. డిసెంబర్ 15, 2017 లోపల సిలబస్ పూర్తయ్యిందో లేదోగాని డిసెంబర్ 18, 2017న హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి డిసెంబర్ 28 నంచి జనవరి 4, 2018 వరకూ ప్రత్యేక పరీక్షలు నిర్వహించాలని సర్క్యులర్ జారీ చేశారు. అందులో టైమ్ టేబుల్‌తోపాటు, పరీక్షల రోజుల్లో ఉదయం – సాయంత్రం ఏం చేయాలో, పరీక్షలకు పిల్లలను ఎలా సంసిద్ధం చేయాలో సూచించారు. ఈ పరీక్షల ఫలితాలను ఉపవిద్యాశాఖాధికారికి, విద్యాశాఖాధికారికి, కలెక్టర్‌కు పంపించబడతాయని తెలిపారు. గతంలో కూడా ఆగస్టు 19, 2017 నాటి కలెక్టర్ సూచన మేరకు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఒక సర్క్యులర్‌ను జారీ చేశారు. దాని ప్రకారం ఆగస్టు 28, 2017 నుంచి ప్రతి సోమవారం ఒక్కో సబ్జెక్టులో 1–9 తరగతులకు పరీక్ష నిర్వహించి వాటి గ్రేడులను పై అధికారులకు పంపాలి.

ఒకవైపు పాఠశాలల్లో రెగ్యులర్‌గా నిర్వహించాల్సిన బోధనాభ్యాసన, నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలు ఉండనే ఉంటాయి. వీటికి తోడు ప్రతి రోజు చివరి మూడు పీరియడ్లలో కనీస సామర్థ్యాల సాధనకోసం ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ డిసెంబర్ 2017 వరకూ జరిగింది. ఇందంతా గమనిస్తుంటే పాఠశాలలలో ఏం పనిజరగాలో విద్యాశాఖ కంటే కూడా కలెక్టర్లే నిర్ణయిస్తున్నట్టుగా , పరీక్షల చుట్టూ చదువులను తిప్పుతున్నట్టుగా అనిపిస్తున్నది.

పిల్లల్లో అభ్యాసనానికి సంబంధించి ' పెడగాజి' అనేది ఒక ప్రత్యే కార్యక్రమంగా ఉంది. అందులో విద్యా తాత్వికత, విద్యకు సంబంధించిన సామాజికార్థిక, రాజకీయ, సాంస్కృతిక, మనోవైజ్ఞానిక ఆధారాలు, బోధనా సంబంధిత ప్రత్యేక నమూనాలు వంటివెన్నో ఉంటాయి. ఈ నేపథ్యంలో జాతీయ, అంతర్జాతీయంగా బోధనాభ్యాసన ప్రక్రియపై ఎన్నో పరిశోధనలు , అధ్యయనాలు, పరిశీలనలు, అనుభవాలు ఉన్నాయి. వీటిపై అవగాహన కలిగి ఉండడంతోపాటు స్వీయ అనుభవాలను వాస్తవ పరిస్థితులకు జోడిస్తూ బోధనాభ్యాసనాలను సుసంపన్నం చేసే బాధ్య ప్రతి ఉపాధ్యాయునిపై ఉంటుంది. ఈ క్రమంలో ఉపాధ్యాయులకు సహాయకారులుగా రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ (ఎస్‌సిఇఆర్‌టి), జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్), ఉపాధ్యాయ శిక్షణా కళాశాలు, యూనివర్శిటీల్లోని ఉపాధ్యాయ శిక్షణా సంస్థలు, రీజినల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, జాతీయ ఉపాధ్యాయ విద్యా సంస్థ, జాతీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థల అధ్యయనాలు, పరిశీలనలు, పరిశోధనలు, అనుభవాలూ దోహదపడతాయి. ఈ సంస్థలు నిజ తరగతులలో జరుగుతున్న విద్యా వ్యాసంగాన్ని పరిశీలిస్తూ వాటిలో గుణాత్మకతను మెరుగుపరచేందుకు పరిశోధించవలసి ఉంటుంది. పరిష్కార మార్గాలను సూచించవలసి ఉంటుంది. పాఠశాలల్లో ప్రతి సంవత్సరం కొంతకాలమ్మైనా ప్రత్యక్ష బోధనలో పాల్గొంటేకాని వాటికి సమగ్రమైన అనుభవం, జ్ఞానం లభించడం అసంభవం. ఆ స్థాయిలో ఇవి ఉన్నాయా? అంటే అది వేరే విషయం. కాని అలా పనిచేయాల్సిన ఆవశ్యకత, సామాజిక అవసరం, బాధ్యత వాటిపైనైతే ఉంటుందనేది కాదనలేని విషయం.

ప్రత్యక్ష అనుభవాలకు, క్షేత్రస్థాయి అవగాహనకు చోటుండేలా పాఠ్యపుస్తకాలు కాని, నిరంతర సమగ్ర మూల్యాంకనం గాని ఎంతోకొంతమేరకైతే ఉన్నాయి. ఆ స్ఫూర్తి నిజంగా ప్రతి తరగతి గదిలో అమలవుతున్నదా? అలా అమలుచేసే పరిస్థితులు పాఠశాలల్లో ఉన్నాయా? పదో తరగతికోసం ఆరాటపడుతున్న అధికారులెప్పుడైనా ఈ పరిస్థితులను మెరుగుపరచే ప్రయత్నం చేశారా? అక్కడ లేని శ్రద్ధ, పట్టుదల, ఆత్రుత, ఆరాటం, అంకితభావం పదవతరగతి వరకే చూపించాలనుకోవడం ఏమ్మై ఉంటుంది? ఇది నేల విడిచి సాము చేసినట్లు కాకుండా మరేమవుతుంది?

పదవ తరగతి సిలబస్‌ను డిసెంబర్ 15 లోగా పూర్తి చేయించి డిసెంబర్ 28 నుంచి జనవరి 4 వరకూ ప్రత్యేక పరీక్షలు నిర్వహించడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందా? జాతీయ, రాష్ట్ర పాఠ్యప్రణాళికా చట్రాలు ఈ నిర్ణయాన్ని సమర్థిస్తాయా? బోధనాభ్యాసన పద్ధతులు, మూల్యాంకనా పద్ధతులు ఈ నిర్ణయాన్ని ఒప్పుకుంటాయా? పైన చెప్పుకున్న సంస్థలు ఏమనా ఆధునిక పరిశోధనలు చేసి సిలబస్‌ను త్వరత్వరగా అయిపోయిందనిపించేసి రివిజన్ మొదలుపెట్టి పరీక్షల మీద పరీక్షలు పెట్టడం ద్వారా ఫైనల్ పరీక్షల్లో ఫలితాలు సాధించడం సరైందేనని నిరూపించాయా? లేక జిల్లా విద్యాశాఖాధికారులు, కలెక్టర్లు స్వతహాగా పరిశోధించి ఈ నిర్ణయం తీసుకున్నారా? వారే స్పష్టం చేయాలి. తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యా శాఖ నిర్దేశించిన అకడమిక్ క్యాలెండర్ (2017–18)లో ఏ నెలలో ఏమి చేయాలో సూచించారు. 2017–18 విద్యా సంవత్సరం కోసం ప్రచురించిన పాఠ్యపుస్తకాలలో ఏ నెలలో ఏ పాఠం ఎన్ని పీరియడ్లలో పూర్తి చేయాలో తెలిపారు. దీని ప్రకారం మార్చ్– ఏప్రిల్ 2017 నుంచి జనవరి 2018 వరకు సిలబస్ బోధన జరగాలి. ఫిబ్రవరి ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించాలి. 2016 17 విద్యాసంవత్సరం మార్చ్ 20, 2017తో ముగిసింది. ఈ విద్యాసంవత్సరం (2017–18) మార్చ్ 21, 2017న ప్రారంభమయ్యింది. కనుక పాఠాల బోధన మార్చి 21, 2017 నుంచి మొదలవ్వాలి. మార్చ్– ఏప్రిల్ 2017నెలల్లో ఉన్నత పాఠశాలల్లో పదవతరగతే కాదు మరే తరగతికైనా పాఠాల బోధన జరగడం కానిపని. ఎందుకంటే ఈ నెలల్లో చాలా వరకు ఉపాధ్యాయులు పదవతరగతి పరీక్షల నిర్వహణ, పరీక్ష పత్రాల మూల్యాంకన విధుల్లో పాల్గొంటారు. పాఠశాలల్లో మిగిలిఉండేది చాలా తక్కువ మందే. ఈ ఉపాధ్యాయులు పదవతరగతితో సహా అన్ని తరగతులకు అన్ని సబ్జెక్టులను బోధిస్తూ నిర్దేశిత సిలబస్‌ను పూర్తిచేయడం అయ్యే పని కాదు.

మార్చ్– ఏప్రిల్ 2017లో పూర్తికాని పదవ తరగతి సిలబస్‌ను కలుపుకుంటే కనుక పాఠ్యపుస్తకంలో సూచించినట్టుగా జనవరి, 2018 వరకు కూడా సిలబస్ పూర్తి కాదు. ఫిబ్రవరి 3– 4 వారాల వరకు పాఠాల బోధన కొనసాగాల్సి ఉంటుంది. నిజానికి నిరంతరం సమగ్రమూల్యాంకనాన్ని సరిగ్గా అమలు చేస్తూ ప్రతి విద్యార్థిపై తగినంత శ్రద్ధపెట్టి విద్యార్థులకు అనుగుణంగా బోధనాభ్యాసనా ప్రక్రియ సజావుగా జరగాలంటే ప్రభుత్వం నిర్దేశించిన పనిదినాలు సరిపోవు. సిలబస్ భారమూ ఎక్కువగానే ఉంటున్నది. అలాంటిది డిసెంబర్ 15, 2017లోలాగే సిలబస్‌ను పూర్తయిందనిపించేందుకు , తక్కువ దినాలలో ఆదరాబాదరాగా, హడావిడిగా జరిపించేయడం అనేది ఎవరు నేర్పిన పాఠం? ఏదో సముద్రం చిలికితే అమృతం వచ్చినట్టు ఏ మేధో శ్రమ ఫలితం? ఏ విద్యా పరిశోధన తేల్చిన సత్యం?

ప్యూపాదశలోని సీతాకోకచిలుక త్వరగా బయటకు రావడానికి సహాయపడదామని ఓ సహృదయునికి గొప్ప ఆలోచన వచ్చింది. వెంటనే ప్యూపాపై పొరలను తొలగిస్తూ పోయాడు. అప్పుడప్పుడే రెక్కలు తొడుక్కుంటున్న పసి సీతాకోక చిలుక బయటకు వచ్చింది. ఈ సహృదయుడు తెగసంబరపడిపోయాడు. ఘనకార్యం చేసినట్టుగా మహా సంతృప్తిని పొందాడు. పాపం పూర్తిగా రెక్కలు ఏర్పరచుకోకముందే బయటకు పంపబడి, వాటిని తనలో అభివృద్ధి చేసుకోలేక , ఎటూకాని స్థితిలో చచ్చిపోయింది. ఇలాగే ఉపాధ్యాయులను పరుగులు పెట్టిస్తున్నారు. ఆ పరుగులో విద్యార్థుల్లో ముంచుకొచ్చే విపరీతమైన ఆయాసాన్ని పట్టించుకునేదెవరు?

ప్రస్తుత పరీక్షల్లో అడిగే ప్రశ్నల సరళిని చూస్తే ముఖ్యమైన ప్రశ్నలను ఊహించడం, వాటిని బట్టీ పట్టించడం ద్వారా పరీక్షలను ఎదుర్కోవడం సాధ్యంకాని పని. పాఠ్యాంశాలపై అవగాహన ఏర్పరచుకుని, స్వతహాగా జవాబులను వ్యక్తీకరించాల్సి ఉంటుంది. భాషపై పట్టుండి, పాఠ్యాంశాలపై స్థూలంగా అవగాహన ఉంటే తప్ప నెగ్గుకు రావడం కుదరదు. ప్రత్యక్ష అనుభవాలకు, క్షేత్రస్థాయి అవగాహనకు చోటుండేలా పాఠ్యపుస్తకాలు కాని, నిరంతర సమగ్ర మూల్యాంకనం గాని ఎంతోకొంతమేరకైతే ఉన్నాయి. ఆ స్ఫూర్తి నిజంగా ప్రతి తరగతి గదిలో అమలవుతున్నదా? అలా అమలుచేసే పరిస్థితులు పాఠశాలల్లో ఉన్నాయా? పదో తరగతికోసం ఆరాటపడుతున్న అధికారులెప్పుడైనా ఈ పరిస్థితులను మెరుగుపరచే ప్రయత్నం చేశారా? అక్కడ లేని శ్రద్ధ, పట్టుదల, ఆత్రుత, ఆరాటం, అంకితభావం పదవతరగతి వరకే చూపించాలనుకోవడం ఏమ్మై ఉంటుంది? ఇది నేల విడిచి సాము చేసినట్లుగా కాకుండా మరేమవుతుంది?

■ బి. రామకృష్ణ

విధానమే లేని 'తెలుగు' బతుకు

గ్రాంథిక, వ్యావహారిక భాషావాదుల మధ్య శతాబ్దం క్రితం జరిగిన వాదులాట గురించి ఇప్పుడు చాలా కొద్దిమందికే తెలుసు. అలాంటిదే ఈ మధ్య తెలుగు ప్రాంతాల్లో మరో భాషా వివాదం చెలరేగుతోంది. కొందరు తెలుగు పెద్దలు తెలుగు మాధ్యమమా, ఆంగ్ల మాధ్యమమా అనే వివాదంతో రెండు వర్గాలుగా చీలి పరస్పరం వ్యాసాలు రాస్తున్నారు. ఈ చర్చల్లో చాలా వరకూ ఆవేశమే కన్పిస్తోంది. కేవలం భావోద్వేగాలు కొంతవరకూ పనికొస్తాయేమోగానీ, నేటి ఆధునిక యుగంలో ఇది ఒక్కటే సరిపోదు.

కొంచెం కటువుగా ఉన్నా మనం నిజాన్నే మాట్లాడుకోవాలి. భాష విషయంలో భావోద్వేగాలతో వాదులాడుకుంటే ప్రయోజనం లేదు. తెలుగువారికి భాషావిధానం (Language Policy) అనేది ఎప్పుడూ లేదు. ఇటీవల తెలుగు ప్రాంతాల్లో ఆంగ్ల మాధ్యమాన్ని నేరుగా ప్రభుత్వమే అమలు చేస్తుండటంతో కొంతమంది తెలుగు అస్తిత్వం, అభివృద్ధి గురించి మాట్లాడడం మొదలు పెట్టారు. కారణం ఏదైనా తెలుగు భాష గురించి కనీసం తెలుగు ప్రజలు స్పందించడం ఆనందించాల్సిన విషయమే.

ఇవాళ తెలుగు, ఆంగ్ల మాధ్యమాల గురించి మాట్లాడే సమయంలో భాషాభిమానంతో పాటు చాలా విషయాలు పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తోంది. ఒక భాష, ఆ భాషను మాట్లాడే జాతి అభివృద్ధి కేవలం 'సెంటిమెంట్'కు బలి కాకూడదు. అది ప్రాంతీయ సెంటిమెంట్ కావొచ్చు, జాతీయ సెంటిమెంట్ కావొచ్చు. జాతీయోద్యమ కాలంలో హిందీ భాషాభారాన్ని చాలామంది తెలుగు నాయకులు నెత్తిన పెట్టుకొని ఊరేగారు. దీనికి అభ్యంతరం లేదుగానీ తెలుగు ప్రజలపై హిందీ భాషా భారాన్ని రుద్దారు. దీనికి చాలా మూల్యమే చెల్లించుకోవాల్సి వచ్చింది. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి లాంటి కొందరు పెద్దలు హిందీ భాషా భారాన్ని తీవ్రంగా వ్యతిరేకించినా జాతీయోద్యమ హిందీ సేవకుల ఘోషలో అది వినిపించలేదు. ఈ దురదృష్టకర సంఘటనలకు సాక్ష్యాలుగా ఆనాటి పాత పత్రికలు ఎన్నో సంఘటనల్ని రికార్డు చేశాయి.

ఒకవైపు తెలుగు భాషా శాస్త్రవేత్తలెవరూ ప్రజల్లోకెళ్ళి తెలుగు భాష కోసం పని చెయ్యడం లేదు. పూర్వం ఏ కొద్ది మందో అలా చేసినా అవన్నీ పేపర్లలో, పుస్తకాల్లో మూలుగుతున్నాయి. తెలుగు భాష గురించి స్పష్టంగా తెలుగులో మాట్లాడగలిగిన భాషాశాస్త్రవేత్తలు వేళ్ళమీద లెక్క పెట్టగలిగినంత మంది కూడా నేడు అందుబాటులో లేరు! భాషాశాస్త్రం చదువుకున్న తెలుగు వాళ్ళు సైతం నేడు తెలుగు భాష గురించి ఆంగ్లంలో లెక్చర్లిస్తూ తెలుగులో మాట్లాడకపోవడం పట్ల ఒకింత బాధ కూడా పడడం లేదు. పైగా అదో పెద్ద ఫ్యాషన్ అయింది. మరోవైపు ప్రభుత్వాలు భాష గురించి పని చేయడానికి ఏ భాషాశాస్త్రవేత్తల్ని సంప్రదించడంలేదు. రామారావు ప్రభుత్వ హయాంలో కొంతమంది భాషావేత్తల్ని కలుపుకున్నా, భాషావేత్తల కంటే సాహితీవేత్తలే ఎక్కువ. ఇవాళ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు రెండూ ఏ ఒక్క భాషా శాస్త్రవేత్తనూ సంప్రదించడం లేదు.

స్వాతంత్ర్యానంతరం భారతదేశం ఆంగ్లాన్ని పక్కన పెట్టలేకపోయింది. అదే సమయంలో దేశీయ భాషా విధానాన్ని అనుసరించలేకపోయారు. దాని దౌర్భాగ్యమే నేటి హిందీ భాషా భారం. చివరకు రష్యన్ భాషా విధానం (Russian Language Policy) పాటించాలనుకున్నారు భారత దేశ నాయకులు. కానీ రష్యాలో రష్యన్ భాషా వ్యవహర్తలు అధికంగా ఉన్నారు; రష్యన్ భాషకు బలమైన వ్యవహారమూ ఉంది. కానీ భారతదేశంలో హిందీ అలాంటి భాష కాదు. అలాంటి విస్తృతమైన దేశీయ భాష ఏదీ భారతదేశంలో లేదు. ఆంగ్లాన్ని తప్పించలేని స్థితిలో ఉన్న మన నాయకులు 'త్రిభాషా సూత్రాన్ని' భారతీయులపై రుద్దారు. ఇది హిందీయేతర స్థానిక భాష ఉన్న రాష్ట్రాల్లోని ప్రజలకు అదనపు భారమైంది. హిందీ రాష్ట్రాల్లో హిందీతోబాటు, ఆంగ్లాన్ని అంటే కేవలం మరొక భాషను నేర్చుకోవడంపై బాగా దృష్టి పెట్టవచ్చు. కానీ హిందీయేతర రాష్ట్రాల్లో ఆంగ్లంతోబాటు భవిష్యత్తులో పెద్దగా ప్రయోజనం లేని హిందీ భారాన్ని మోయాల్సి వచ్చింది.

తెలుగువాళ్లకు హిందీతో ఇవాళ ఒనగూరే ప్రత్యేక ప్రయోజనం ఏమీ లేదు. అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యకలాపాల్లో హిందీతోబాటు ఆంగ్లం అందుబాటులో ఉంటోంది. ఒక్కోసారి హిందీ ఉన్నా లేకపోయినా ఆంగ్లం ఖచ్చితంగా ఉంటోంది. హిందీ కంటే ఆంగ్లంలోనే కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అంటే ఆంగ్లం వస్తే వ్యవహారం సజావుగా సాగిపోతుందన్న మాట. పైగా కేంద్ర స్థాయిలో ఏ పరీక్ష అయినా హిందీ/ఆంగ్లంలో ఉంటోంది. హిందీ రాకపోయినా అక్కడ మనకు నష్టం లేదు. రాదు. హిందీ నేర్చుకోవడం వల్ల మనకు అదనపు మేలు ఏమీలేదు. పైగా ఆ భాష నేర్చుకుంటున్నామన్న భ్రమ తప్ప. ఆ హిందీ నేర్పుతున్నామన్న భ్రమ కంటే మన మాతృభాష తెలుగు కోసం మరో పేపరు, పాఠ్యాంశంగా పెట్టి బోధిస్తే తెలుగువాళ్లకు మరింత ప్రయోజనం ఉంటుంది.



మన రాష్ట్రాల కోసం, మన ప్రజల కోసం మనదైన భాషా విధానాన్ని రూపొందించుకోవాలి. భాష మనుగడ సాగించలేకపోతే, జాతి మనుగడ సాగించడం కష్టం. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని తెలుగు భాషా పరిరక్షణ బాధ్యతను చురుగ్గా నిర్వర్తించడానికి ప్రభుత్వాలు పూనుకోవాలి.

ఇప్పటికీ హిందీ పేపరు గట్టెక్కాలంటే హిందీ ప్రశ్నాపత్రంలోని ప్రశ్నల్ని కుడి నుండి ఎడమకు, ఎడమ నుండి కుడికి రాయమని సలహా ఇచ్చే హిందీ అధ్యాపకులే ఎక్కువ. పైగా తెలుగు సినిమా పాటలు, సొంత కథలు హిందీ అక్షరాల్లో పెడితే గట్టెక్కెయొచ్చు. ఇలా చేయక హిందీ భారంతో వెనుదిరిగే తెలుగు విద్యార్థులు ఇటీవల ఎక్కువగానే ఉన్నారు. ఇలాంటి దౌర్భాగ్య స్థితిలోనే మన తెలుగు రాష్ట్రాల్లో హిందీ నేటికీ తెల్లారుతోంది. హిందీ విషయం పక్కకు పెట్టినా, పిల్లలకు ఒక భాష నేర్పే విషయంలో అజాగ్రత్త చూపుతున్నాం. ఇది పాసైతే చాలు అన్న నిర్లిప్త పరిస్థితుల్ని వాళ్ళ మెదళ్లకు ఎక్కిస్తున్నాం. ఈ దౌర్భాగ్యస్థితి ఇంకెన్నాళ్ళు? ఇలా మనకు పనికి రాని, మనది కాని భాష ఇంకెంత కాలం భరించాలి? తెలుగువాళ్లు తెలుగు, ఆంగ్ల భాషల్ని మాత్రమే పాఠశాలల్లో నేర్చుకుంటే దేశానికి వచ్చే నష్టమేమిటి?

ఒకవైపు ఆంగ్లం నేర్చుకుంటే దేశం దాటినా ఉపాధి అవకాశాలు ఉండడం చాలా మందిని ఆంగ్ల మాధ్యమం వైపు దృష్టి సారించేలా చేస్తున్నాయి. మన దేశం దాటినా ఉపాధికి ఢోకా ఉండదన్న భరోసా లేకపోయినా, ఉపాధి సాధించడానికి ఆంగ్లం ఒక ప్రధానమైన మెట్టు అన్నది అందరూ ఒప్పుకోవాల్సిందే. ఆంగ్లం ప్రపంచ వ్యాప్తంగా అమలులో లేకపోవచ్చు. కానీ తెలుగు వాళ్ళకు (భారతీయులక్కూడా) విద్య, ఉపాధి రంగాల్లో ఎక్కువగా అవసరమ్మై అనుసంధానం చేస్తున్నది ఆంగ్ల భాషే. నిజానికి జాతీయ స్థాయిలో అధికారికంగా, అనధికారికంగా ఆంగ్లానిదే ఆధిపత్యం. భారతదేశ అనధికారిక జాతీయ భాష ఆంగ్లం. ఇవాళ దేశంలో హిందీ కంటే ఆంగ్ల వినియోగమే ఎక్కువ.

మరోవైపు రోజురోజుకూ అవసరమవుతున్న శాస్త్ర విజ్ఞానం ఎక్కువగా ఆంగ్లంలో ఉంటోంది. దాన్ని తెలుగు మేధావులు తెలుగు వాళ్ళకు తెలుగులో అందించలేకపోయారు. ఇప్పటికీ ఏ శాస్త్రం గురించైనా తెలుసుకోవాలంటే అవి తెలుగులో దొరకడం లేదు. ఇది వ్యక్తిగతంగానూ, సంస్థలూ చేసిన తీవ్రమైన భాషా తప్పిదం. కాబట్టి నేడు అవసరమైన విజ్ఞాన శాస్త్రాల అధ్యయనానికి ఆంగ్లంవైపు చూడాల్సి వస్తోంది. స్థానిక భాషల్లోనే విజ్ఞానాన్ని పొందే రష్యా, జపాన్‌లలా మనం ఎదగలేక పోయాం. స్వతహాగా ఏ భాష ఎక్కువదీ కాదు. తక్కువా కాదు. కానీ వ్యవహారం, వినియోగం ప్రయోజనాలను బట్టి భాషను ఎక్కువ, తక్కువగా చూడడం లోకంలో ఉన్నదే. ఆ లెక్కన ప్రపంచంలో చాలా దేశాల్లో చెలామణీ అవ్వడానికి పని కొచ్చే భాష ఆంగ్లం. ఈ రీత్యా ఆంగ్లానికి ప్రయోగ బాహుళ్యత, ప్రయోజన సామర్థ్యం ఎక్కువగా ఉంది. కాబట్టి ప్రస్తుత పరిస్థితుల్లో, సమీప భవిష్యత్తులో కూడా ఆంగ్లానికి వచ్చిన లోటేమీ లేదు. ఇతర భాషా దేశాల్లోనూ ఆంగ్ల వినియోగం ఎక్కువవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆంగ్లాన్ని వదిలేయమని తెలుగు ప్రజలకు ఎవ్వరూ చెప్పరు. కానీ మాతృభాష ద్వారానే ఇతర భాషలు సమర్థంగా నేర్చుకోగలం అని ప్రపంచవ్యాప్తంగా రిపోర్టులు చెబుతున్న నిజం. రిపోర్టులు చెప్పినా, చెప్పకున్నా మన అస్తిత్వం, జీవితం, జీవం అయిన మాతృభాషను వదిలి ఇతర భాషలకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకూ సబబు?

తెలుగువాళ్లకు ఇప్పటి వరకూ భాషా విధానం లేక అయోమయంలో కొట్టుకొని, అనవసర భారాన్ని మోసింది చాలు. భవిష్యత్ తరాల కోసమ్మైనా తెలుగువాళ్ల అస్తిత్వం, జీవం, జీవనం కోసం వివిధ రంగాల మేధావులతో అందులో భాషావేత్తలు అధికంగా ఉండేలా భాషా సంఘాన్ని నియమించి, చర్చలు జరిపి, మనకోసం, మన రాష్ట్రాల కోసం, మన ప్రజల కోసం మనదైన భాషా విధానాన్ని (Language Policy) ఏర్పాటు చేసుకోవాలి. భాష మనుగడ సాగించలేకపోతే, జాతి మనుగడ సాగించడం కష్టమన్న విషయం గమనంలో ఉంచుకుని ఈ బృహత్తరమైన కార్యాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. తెలుగు జాతి కోసం, వారి అభివృద్ధి కోసం తెలుగు ముఖ్యమంత్రులు తెలుగు వారికి అవసరమైన భాషా విధానాన్ని అనుసరించాలని కోరుకుందాం.

■ టి. సతీశ్

● పేట మార్కెట్ యార్డుకు కందుల వరద



కంది ధాన్యంతో పేట యార్డుకు వచ్చిన ట్రాక్టర్లు, యార్డులో నిండిపోయిన ధాన్యం బస్తాలు

మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులోని హాకా గోదాంకు శుక్రవారం కంది బస్తాలు పోటెత్తాయి. మార్కెట్‌లో విక్రయించేందుకు రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్లలో 1,500 బస్తాల కందులను తీసుకొచ్చారు. గోదాంలో 2,589 క్వింటాళ్ల కందులు పేరుకుపోగా, ఏడు లారీల్లో 1,210 క్వింటాళ్ల బస్తాలను జడ్చర్లకు తరలించారు. పెద్ద ఎత్తున కందులు రావడంతో మధ్యాహ్నం వరకు గోదాం తెరవకపోగా రైతుల ఆందోళనకు దిగారు. దీంతో యార్డులోని ఓపెన్ ప్లాట్‌ఫాం ఆరుబైటనే 10 కాంటాలతో హాకా కొనుగోళ్లకు చర్యలు తీసుకోవడంతో రైతులు శాంతించారు. - నారాయణపేట

● నాగోబా అభిషేకానికి గంగా జలం



కాలినడకన కలమడుగు గోదావరి తీరానికి చేరుకుంటున్న మెస్రం వంశీయులు (ఇన్‌సెట్‌లో) గోదావరి జలాన్ని సేకరించిన దృశ్యం

»» కాలినడకన తరలివచ్చిన మెస్రం వంశీయులు

ఆదివాసీ గిరిజనుల అతిపెద్ద వేడుక కేస్లాపూర్ జాతర త్వరలో ప్రారంభం కానుండగా, వారి ఆరాధ్యదైవం నాగోబాను గంగా జలాలతో అభిషేకించడం ఆనవాయితీ. ఏటా మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని గోదావరి నదిలోగల హస్తినమడుగు నుంచి జలాలను ప్రత్యేక కలశంలో సేకరించి తీసుకెళ్తారు.మెస్రం వంశీయులు 125 మంది కాలినడకన కలమడుగు గోదావరి తీరానికి శుక్రవారం తెల్లవారు జామున చేరుకున్నారు. నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. జరి (కలశం)లో గోదావరి జలాన్ని సేకరించి పూజలు చేశారు.

విద్యుదాఘాతంతో అన్నదాత మృతి

గణపురం, జనవరి 5: జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం ధర్మారావుపేటలో రైతు కేశెట్టి గిరిబాబు(40) విద్యుదాఘాతంతో శుక్రవారం మృతిచెందాడు. పొలంలో బోరు బావి వద్ద విద్యుత్ సరఫరా వైరును సరిచేస్తున్న క్రమంలో ఆయన విద్యుతాఘాతానికి గురయ్యాడు.

సర్కార్ బడికి సై



సూర్యాపేట మండలం యర్కారం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మితండా ప్రాథమిక పాఠశాల

- »» ముగ్గురు విద్యార్థుల నుంచి 38 మంది దాకా..
- »» ఆదర్శంగా లక్ష్మితండా ప్రాథమిక పాఠశాల
- »» ఇద్దరు టీచర్ల అంకితభావం..
- »» ప్రతిభ చూపుతున్న విద్యార్థులు

సూర్యాపేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సర్కార్ బడిలో చదువు చక్కగా చెప్పరు.. పిల్లల్ని పట్టించుకోరు.. అందుకే తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలకు పింపిస్తున్నాం అని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు చెప్పే మాటలివి. వేలకు వేలు జీతాలు తీసుకుంటూ.. చుట్టపు చూపులా సర్కార్ బడికి వచ్చిపోయే నయాతరం పంతుళ్లు ఉండడమే ఇందుకు కారణం. కానీ, వృత్తి పట్ల అంకితభావం కలిగిన ఇద్దరు ఉపాధ్యాయులు తమ విధుల్ని సక్రమంగా నిర్వహిస్తూ.. సర్కార్ బడి అంటే ఇలా ఉండాలంటూ.. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు కేవలం ముగ్గురు విద్యార్థులే ఉన్న ఆ పాఠశాలలో ఇప్పుడు 38 మంది చదువుకుంటున్నారు. సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం ఎర్కారం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మితండా ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు లింగమ్మ, ఉపాధ్యాయుడు రమణారావు 2011లో విధుల్లో చేరారు. స్కూల్ భవనం శిథిలావస్థకు చేరడంతో.. వరండాలోనే పిల్లలకు పాఠాలు బోధిస్తున్నారు. ఏ మాత్రం వసతులు లేని పాఠశాలలో అన్నీ సమకూర్చారు. పాఠశాల అభివృద్ధికి ఈ ఇద్దరు టీచర్లు తమ సొంత నిధులు ఖర్చు చేస్తున్నారు. 5 సంవత్సరాలలో ఇద్దరు కలిసి రూ.50 వేల దాకా ఖర్చు పెట్టారు. గోడల పైన రకరకాల బొమ్మలు వేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పాఠశాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారు. విద్యార్థినుల కోసం అధునాతనమైన మరుగుదొడ్లు నిర్మించారు. మంచినీటి సౌకర్యం కల్పించారు. మినరల్ వాటర్‌ను అందిస్తున్నారు. ప్లేట్లు, చేతులు కడుక్కునేందుకు ప్రత్యేకంగా నల్లాలు ఏర్పాటు చేసి సబ్బులు కూడా అందజేస్తున్నారు. ప్రాథమిక చికిత్స అందించేందుకు మెడికల్ కిట్‌ను అందుబాటులో ఉంచారు. టీఎల్ఎం పరికరాలు, గణిత బోధనకు వివిధ రకాల పరికరాలను సమకూర్చారు. విద్యార్థులు కూడా ఇష్టపడి పాఠశాలకు వస్తున్నారు. 2016 డిసెంబరులో పెన్‌పహాడ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత మేళాలో ఈ పాఠశాల విద్యార్థులు రెండో బహుమతి సాధించారు.



ప్లేట్లు కడుగుతున్న విద్యార్థులు

కొత్త భవనం నిర్మించాలి



పాఠశాల భవనం కూలే స్థితిలో ఉంది. వరండాలో చదువు చెప్తున్నాం. ప్రభుత్వం కొత్త భవనాన్ని నిర్మిస్తే విద్యార్థులకు భయాందోళన ఉండదు.

- రమణరావు, ఉపాధ్యాయుడు

బాగా చదువుతున్నారు

పాఠశాలలో విద్యార్థులు బాగా చదువుకుంటున్నారు. కొత్త భవనం నిర్మించాలని అధికారులను కోరాం. ఉపాధ్యాయులు ప్రతి రోజూ రావడం, నాణ్యమైన బోధన అందుతుండటంతో విద్యార్థులు ఇష్టపడి పాఠశాలకు వెళ్తున్నారు.

- శ్రీలత, పాఠశాల కమిటీ చెర్ పర్సన్



గిట్టుబాటు కోసం రోడ్డెక్కిన రైతులు

పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో రైతులు రోడ్డెక్కారు. వేరుశనగ ధాన్యానికి తక్కువలో తక్కువగా రూ. 2609 ధర లభించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్దతు ధర రూ. 4450 కల్పించాలని డిమాండ్ చేస్తూ మార్కెట్‌యార్డు ముందు ధర్నాకు దిగారు. పోలీసులు రైతులను శాంతింపచేసే ప్రయత్నం చేసినా వినలేదు. ఎమ్మెల్యే చిన్నారెడ్డి, వివిధ పార్టీల నాయకులు రైతులకు మద్దతుగా రోడ్డుపైనే బైఠాయించారు. ఎమ్మెల్యే తదితరులు పోలీసులు స్టేషన్‌కు తరలించారు. - వనపర్తి

24 గంటలు కరెంటు వద్దు

సాగుకు 24 గంటల కరెంటు వద్దని కోరుతూ శుక్రవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం కందగట్ల విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను రైతులు ముట్టడించారు. 24 గంటల కరెంటు సరఫరా వల్ల భూగర్భ జలాలు అడుగంటి, మోటార్లు చెడిపోతున్నాయని సబ్‌స్టేషన్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. తమ విన్నపాన్ని పట్టించుకోకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

- ఆత్మకూర్(ఎస్)





స్వచ్ఛ శబరిమల కోసం కృషి

నాగర్‌కర్నూల్ పట్టణం, పరిసర గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు ప్లాస్టిక్ రహిత వస్తువులతో శబరిమలకు బయలుదేరారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి పిలుపు మేరకు.. స్వచ్ఛ శబరిమల కోసం కృషి చేస్తామని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. గురుస్వాములు రంగయ్య, జగన్మోహన్‌ల ఆధ్వర్యంలో శబరికి వెళ్లారు.

- నాగర్‌కర్నూల్

బంగారు తెలంగాణలో భాగస్వాములుకండి!

»» గ్రూప్-1 అధికారులకు కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గ్రూప్-1 ఉద్యోగులు అదే స్ఫూర్తితో బంగారు తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలోనూ భాగస్వాములు కావాలని పురపాలన, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కోరారు. సచివాలయంలో గ్రూప్-1 అధికారుల సంఘం డైరీని కేటీఆర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పథకాల రూపకల్పన, అమలులో గ్రూప్-1 అధికారులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్.లక్ష్మణరావు, గ్రూప్-1 అధికారుల సంఘం నాయకులు డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సంఘం డైరీని ఆవిష్కరిస్తున్న కేటీఆర్

రూ.10 నాణేలు చెల్లవన్న అపోహ తగదు

»» ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ మేఘనాథ్ జోగి



వరంగల్ అర్బన్ స్పోర్ట్స్, జనవరి 5: పది రూపాయలు చెల్లవన్న అపోహను విడనాడాలని కూరగాయల వ్యాపారులు, చిల్లర వర్తకులు, ఆటోడ్రైవర్లను భారత రిజర్వు బ్యాంక్ జనరల్ మేనేజర్ మేఘనాథ్ జోగి కోరారు. శుక్రవారం హన్మకొండలో ఆంధ్రాబ్యాంక్ ఏర్పాటు చేసిన కాయిన్‌మేళాను ప్రారంభించి మాట్లాడుతూ రిజర్వు బ్యాంక్ తప్ప ఇతరులెవరూ నాణాలు ముద్రించే అవకాశమే లేదనీ, కనుక ఇవి చెల్లవనే అపోహ సరికాదన్నారు. కాగితం నోట్లు చినగడం, ముడతలు పడడం, పాడయిపోవడం జరిగే అవకాశం ఉందనీ, కానీ నాణాలు దీర్ఘకాలం నిలిచి ఉంటాయనీ, కనుక వాటిని ఎలాంటి సంకోచం లేకుండా ప్రజలందరూ వాడవచ్చని తెలిపారు. అంతకు ముందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ శిక్షణా సంస్థ హసన్‌పర్తిలో నిర్వహించిన బ్యాంకర్ల సదస్సులో మేఘనాథ్‌జోగి పాల్గొన్నారు.

జనగామ జిల్లా రద్దు కాదు: కలెక్టర్ శ్రీదేవసేన



జనగామ టౌన్, జనవరి 5: జనగామ జిల్లాకు ఎటువంటి ఢోకా లేదని, జిల్లాను రద్దు చేసే అవకాశం లేదని కలెక్టర్ శ్రీదేవసేన అన్నారు. ఈ జిల్లాకు తొలి కలెక్టర్‌గా పనిచేసిన అనుభవం జీవితంలో మధురానుభూతిని కలిగించిందని, ఈ ప్రాంత ప్రజల ఆదరణ, చైతన్యం మరువలేనిదని అన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన శ్రీదేవసేనను జిల్లా జేఏసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించి మెమొంటోలు అందించారు. జేఏసీ చైర్మన్ ఆరుట్ల దశమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన సభలో కలెక్టర్ శ్రీదేవసేన మాట్లాడారు.

బాసరలో త్రిపుర మాజీ డీజీపీ పూజలు

బాసర, జనవరి 5 : త్రిపుర రాష్ట్ర మాజీ డీజీపీ కె.నాగరాజు శుక్రవారం బాసర సరస్వతీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. త్రిపుర ఐజీగా పని చేస్తున్న సమయంలో 2005లో సీబీఐ ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసింది. హైదరాబాద్‌లోని స్పెషల్ జడ్జి కోర్టులో నాగరాజుతో పాటు ఆయన తండ్రి, సోదరుడిపై చార్జిషీటు దాఖలు చేసింది. నాగరాజు ఆదాయానికి మించి 500 రెట్లు ఆస్తులు కూడబెట్టారని అభియోగం మోపింది. తర్వాత కాలంలో ఈ కేసు నుంచి ఆయన బయటపడ్డారు.



ఆలయంలో త్రిపుర మాజీ డీజీపీ నాగరాజు

ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి

»» మహా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

పంజాగుట్ట/హైదరాబాద్, జనవరి 5: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాదిగ సంఘాలు మాదిగ జాతిని మోసం చేస్తున్నాయని తెలంగాణ మహా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆరోపించింది. ఎస్సీ వర్గీకరణ, ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లు సాధించడానికే ఈ సంస్థను ఏర్పాటు చేసినట్టు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యపాగ నరసింహ తెలిపారు. సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చేస్తున్న దీక్షకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, ప్రభుత్వం ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నేడు సాగర్‌లో ఎమ్మార్పీఎస్ శిక్షణతరగతులు


హైదరాబాద్, జనవరి5 (ఆంధ్రజ్యోతి): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి టీఎస్ ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాలకు సంబంధించి రాజకీయ శిక్షణా తరగుతులు నాగార్జున సాగర్‌లో నిర్వహించనున్నట్లు ఆ సంఘం ప్రకటించింది. శని, ఆదివారం శిక్షణ ఉంటుందని వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ తెలిపారు.

జీవో 31ని రద్దు చేయాలి

»» విశ్వబ్రాహ్మణ సంఘాల డిమాండ్

బర్కత్‌పుర/హైదరాబాద్, జనవరి 5: రాష్ట్రంలో వేప, తుమ్మ చెట్ల వినియోగంపై అటవీశాఖ అనుమతి తీసుకోవాలని ప్రభుత్వం జారీ చేసిన జీవో 31ని తక్షణమే ఉపసంహరించుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఈ రెండు చెట్లను అనుమతిలేకుండా వినియోగించుకోవచ్చునని ఆదేశాలు జారీ చేసిందని దానికి విరుద్ధంగా జీవో తీసుకురావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి జోగు రామన్నకు వినతి పత్రం సమర్పించినట్లు వారు వెల్లడించారు. శుక్రవారం బషీర్‌బాగ్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఉత్సవాల కమిటీ చైర్మన్ కుందారం గణేషాచారి, తెలంగాణ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం వ్యవస్థాపకులు నేరెళ్ళ గురుచరణం మాట్లాడుతూ, 2002లో ఏర్పాటు చేసిన కట్టెకోత మిషన్లను అనుమతి లేవన్న సాకుతో అటవీ శాఖ అధికారులు సీజ్ చేస్తున్నారని చెప్పారు. విశ్వకర్మ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు 250 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అమ్మో మొసలి



నిజామాబాద్ జిల్లా మెండోర మండలం సోన్‌పేట్ ఊర చెరువులో శుక్రవారం ఉదయం మొసలి కనిపించింది. చెరువులో ఇంకా మొసళ్లు ఉండవచ్చని ప్రజలు భయపడుతున్నారు. అధికారులు మొసలిని పెద్ద జలాశయానికి తరలించాలని వారు కోరుతున్నారు. - మెండోర

బాబోయ్ చలి..!



భద్రాచలం ఏజెన్సీని మళ్లీ చలి వణికిస్తోంది. రెండు రోజులుగా భద్రాచలంలో కనిష్ఠ ఉష్ణోగ్రత పది డిగ్రీల లోపు నమోదవుతోంది. గురువారం 9, శుక్రవారం 9.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే వారం రోజుల వరకు ఇదే పరిస్థితి ఉండొచ్చని తెలుస్తోంది.

- భద్రాచలం

జాతీయ వైద్య కమిషన్ బిల్లు - 2017ను బిల్లును కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టింది. వైద్య విద్యలో ప్రమాణాలు పెంచడంతోపాటు దేశంలో వైద్య విద్యను నియంత్రించే భారతీయ వైద్య మండలి (ఎంసీఐ) స్థానంలో 'జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ)'ను ఏర్పాటు చేయడానికి ఈ బిల్లును ఉద్దేశించారు. వైద్య విద్యలో ప్రవేశాలు, పరీక్షలతోపాటు, ఆరోగ్య రంగంలో ఎన్నో కీలక అంశాలను ఈ బిల్లులో పొందుపరిచారు. వైద్యరంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే ఈ బిల్లుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎంబీబీఎస్, పీజీ మెడికల్ కోర్సుల మీద కూడా దీని ప్రభావం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎన్ఎంసీకి సంబంధించిన ముఖ్యమైన విషయాలను తెలుసుకుందాం..



కరెంట్ టాపిక్

వైద్య విద్యకు పరీక్ష

నేషనల్ మెడికల్ కమిషన్

జాతీయ మెడికల్ కమిషన్ బిల్లు ప్రకారం పరీక్షలు, ప్రమాణాల పర్యవేక్షణకు స్వతంత్ర మండళ్లు ఏర్పాటవు తాయి. ఇవి రెండు స్థాయుల్లో వైద్య విద్యార్థుల పరీక్షల నిర్వహణను, సంబంధిత విద్యాసంస్థల ప్రమాణాల మదింపును, వైద్యుల నమోదును పర్యవేక్షిస్తాయి. వైద్య విద్యలో ప్రవేశానికి దేశ వ్యాప్తంగా ఒకే ఉమ్మడి పరీక్షను నిర్వహించడం, వైద్య పట్టభద్రులు వైద్యం చేయడానికి ముందు లైసెన్సు పొందడానికి మరో పరీక్షలో ఉత్తీర్ణులు కావడం ఇతర కీలక అంశాలు. మెడికల్ కాలేజీలు కొత్తగా సీట్లు పెంచుకోవాలన్నా, పీజీ కోర్సులు ప్రారం భించాలన్నా అనుమతి పొందాల్సిన అవసరం లేకపోవడం ఈ బిల్లులోని మరో ముఖ్య అంశం.

సంస్కరణల్లో భాగంగా ఎన్ఎంసీ

దేశంలో వైద్య విద్యను నియంత్రించే భారతీయ వైద్య మండలి (ఎంసీఐ) అనేక వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. వైద్య విద్యా సంస్థలకు గుర్తింపు ఇవ్వటంలో పారదర్శకతను పాటించకపోడం, సరైన ప్రమాణాలు లేకుండానే గుర్తింపు ఇవ్వడం, కొన్ని సందర్భాల్లో సత్వర గుర్తింపు కోసం ఎంసీఐ సభ్యులు లంచాలు తీసుకుంటారనే ఆరోపణలు సర్వసాధారణంగా మారాయి. అంతేకాకుండా దేశంలో నాణ్యమైన వైద్యుల కొరత, వైద్య విద్యలో ప్రమాణాలు లోపిస్తుండటం కూడా ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఈ నేపథ్యంలో దేశంలో వైద్య విద్య నాణ్యతను పెంచడంతోపాటు ఈ రంగంలో అనేక సంస్కరణలు తీసుకురావల్సిన అవసరాన్ని నీతి ఆయోగ్ గుర్తించింది. అందులో భాగంగానే జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) తెరపైకి వచ్చింది.

బిల్లులోని ముఖ్యాంశాలు

- హోమియో, ఆయుర్వేద, యునాని, సిద్ధ (ఆయుష్) కోర్సులు చేసిన డాక్టర్లను ఓ బ్రిడ్జి కోర్సు చేశాక ఆధునిక వైద్యం చేపట్టేందుకు అనుమతించాలన్న నిబంధనను ఈ బిల్లులో చేర్చారు.
- నేషనల్ మెడికల్ కమిషన్‌కు ఛైర్మన్‌తోపాటు సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేస్తుంది.
- ఈ బిల్లు ద్వారా గ్రాడ్యుయేషన్ వైద్య విద్యకు ఒక బోర్డు, పీజీ వైద్య విద్యకు మరో బోర్డు, వైద్య విద్యా సంస్థల గుర్తింపు, సమీక్షకు ఒక బోర్డు, వైద్యుల రిజిస్ట్రేషన్ కోసం మరో బోర్డు ఏర్పాటవుతాయి.
- వైద్య కళాశాలలు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రారంభించుకునేందుకు, సీట్లను పెంచుకునేందుకు ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఇకపై ఉండదు. దీనివల్ల మరిన్ని పీజీ మెడికల్ సీట్లు అందుబాటులోకి రావచ్చు.
- వైద్య విద్యలో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు.

ఎన్ఎంసీ స్వరూపం

ప్రతిపాదిత బిల్లు ప్రకారం జాతీయ వైద్య కమిషన్‌లో 25 మంది సభ్యులు ఉంటారు. వీరిలో ఛైర్‌పర్సన్, 12 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు, 11 మంది పార్ట్ టైమ్ సభ్యులు, ఎక్స్ అఫిషియో మెంబర్ సెక్రటరీ ఉంటారు. ఇందులో ప్రెసిడెంట్ - అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు, ప్రెసిడెంట్ - పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు, డైరెక్టర్ జనరల్- హెల్త్ సర్వీసెస్, డైరెక్టర్ జనరల్ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ తదితరులు ఎక్స్ అఫిషియో సభ్యులుగా వ్యవహరిస్తారు. వీరి పదవీ కాలం నాలుగేళ్లు. ఈ సభ్యులను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. దీనికోసం ఏడుగురు సభ్యులతో కూడిన సెర్చ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఈ కమిటీలో క్యాబినెట్ సెక్రటరీ, వైద్య రంగంలోని నిపుణులు ముగ్గురు సభ్యులుగా ఉంటారు. వైద్య విద్యా సంస్థలు, మెడికల్ ప్రొఫెషనల్స్‌కు సంబంధించిన విధానాల రూపకల్పన, పర్యవేక్షణ ఆరోగ్య రంగానికి సంబంధించి కావల్సిన నిపుణులు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను మదింపు చేయడం, ప్రైవేట్, డీమ్డ్ యూనివర్సిటీల్లో 40 శాతం సీట్ల ఫీజు వసూలుకు సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించడం వంటివి ఎన్ఎంసీ ప్రధాన బాధ్యతలు.

నేషనల్ లైసెన్సియేట్ ఎగ్జామినేషన్

వైద్య పట్టభద్రులు ప్రాక్టీస్ చేయడానికి ముందు లైసెన్సు పొందడానికి మరో పరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుంది. దీన్ని నేషనల్ లైసెన్సియేట్ ఎగ్జామినేషన్‌గా వ్యవహరిస్తారు. అంటే ఎంబీబీఎస్ తరవాత ప్రాక్టీస్ చేయాలంటే మరో పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది. పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి కూడా నేషనల్ లైసెన్సియేట్ ఎగ్జామినేషన్ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. ఇందుకోసం నిర్వహించే ఉమ్మడి కౌన్సిలింగ్ మార్గదర్శకాలను కూడా ఎన్ఎంసీ రూపొందిస్తుంది. అంటే ఎంబీబీఎస్ తరవాత పీజీలో ప్రవేశం కోసం ప్రత్యేకంగా ఎటువంటి పరీక్షలు రాయాల్సిన అవసరం లేదు. లైసెన్సియేట్ ఎగ్జామినేషన్‌ను ఒక ప్రత్యేక సంస్థ ద్వారా నిర్వహిస్తారు. ఈ బిల్లు అమల్లోకి వచ్చిన మూడేళ్లలోపు ఈ పరీక్ష నిర్వహణ ప్రారంభమవుతుంది.

కరిక్యులమ్ కూడా

ఎంబీబీఎస్ కరిక్యులమ్ కూడా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రాక్టికల్స్ ద్వారా అవసరమైన నైపుణ్యాలను పెంచుకునే విధంగా కరిక్యులమ్‌ను సరళంగా రూపొందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మొదటి సంవత్సరం నుంచే క్లినికల్ ప్రాక్టీస్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. క్లినికల్ ప్రాక్టీస్‌ను క్లాస్ రూమ్, హాస్పిటల్, కమ్యూనిటీ విభాగాలుగా విభజించే అవకాశం ఉంది. జనరల్ సెన్సివిటీ, మెంటల్ స్ట్రెస్, ఎథిక్స్, ప్రొఫెషనలిజం అంశాలకు సంబంధించిన మాడ్యూల్స్‌ను సిలబస్‌లో చేర్చే అవకాశం ఉంది. ఆరోగ్య రంగం, మెడికల్ ఎథిక్స్, ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి విషయాలపై అవగాహన కల్పించే రెండు నెలల ఫౌండేషన్ కోర్సును కూడా సిలబస్‌లో అంతర్భాగం చేయాలని భావిస్తున్నారు.

మెడికల్ అడ్వయిజరీ కౌన్సిల్

జాతీయ వైద్య కమిషన్‌కు సమాంతరంగా కేంద్ర ప్రభుత్వం మెడికల్ అడ్వయిజరీ కౌన్సిల్‌ను కూడా ఏర్పాటు చేస్తుంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చే అభిప్రాయాలను ఎంఎన్‌సీ ముందు ఉంచ డానికి మెడికల్ అడ్వయిజరీ కౌన్సిల్ మాధ్యమంగా పని చేస్తుంది.

స్టేట్ మెడికల్ కమిషన్లు

జాతీయ వైద్య కమిషన్ బిల్లు అమల్లోకి మూడు సంవత్సరాల్లోపు రాష్ట్రస్థాయిలో స్టేట్ మెడికల్ కమిషన్‌లను ఏర్పాటు చేయాలి. వైద్యుల వృత్తిపరంగా, నైతికంగా ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడినా వారిపై చర్య తీసుకునే అధికారం ఈ స్టేట్ మెడికల్ కమిషన్‌లకు ఉంటుంది.

స్టాండింగ్ కమిటీకి బిల్లు

జాతీయ వైద్య కమిషన్ బిల్లును స్టాండింగ్ కమిటీకి నివేదించాలని కేంద్ర ప్రభుత్వం జనవరి 2న నిర్ణయించింది. బడ్జెట్ సమావేశాలకు ముందు నివేదిక సమర్పించాలని స్టాండింగ్ కమిటీని లోక్‌సభ కోరింది. ఇందులో ఎంబీబీఎస్, పీజీ మెడికల్ కోర్సుల ప్రవేశాలు, పరీక్షల విషయంలో మార్పులు ఏమేరకు ఉంటాయనేది వేచిచూడాలి.

60 శాతం సీట్ల ఫీజు

జాతీయ వైద్య కమిషన్ బిల్లును ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వ్యతిరేకిస్తోంది. ఈ బిల్లు చట్టమైతే వైద్యరంగంతో సంబంధం లేనివారికి వైద్యులు జవాబుదారీగా ఉండాల్సి వస్తోందని ఐఎంఏ ఆరోపించింది. హోమియో, ఆయుర్వేద కోర్సులు చేసిన డాక్టర్లను బ్రిడ్జి కోర్సు చేశాక ఆధునిక వైద్యం చేపట్టేందుకు అనుమతించడం, ప్రాక్టీస్ చేయాలంటే లైసెన్సియేట్ ఎగ్జామ్ రాయాలనే నిబంధనను ప్రవేశపెట్టడాన్ని ఐఎంఏ తీవ్రంగా పరిగణినిస్తుంది.

- బిల్లు ప్రకారం 40 శాతం సీట్లకు మాత్రమే ఫీజు నిర్ణయిస్తే మిగతా 60 శాతం సీట్ల ఫీజులను ప్రైవేట్ మెడికల్ కాలేజీల యాజమాన్యాలు ఇష్టానుసారంగా పెంచేస్తాయని తద్వారా వెనుకబడిన విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందనే అభిప్రా యాన్ని వ్యక్తం చేసింది. ఈ బిల్లులో ప్రతిపాదించిన ఆర్థిక జరిమానాల కారణంగా అవినీతి మరింత పెరిగే అవకాశం ఉందని ఐఎంఏ భావన.
- **యూజీకి ఉమ్మడి పరీక్ష:** దేశ వ్యాప్తంగా అండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలో వైద్యవిద్యలో ప్రవేశానికి నీట్ పరీక్షను ఇంగ్లీష్‌తోపాటు గుర్తింపు పొందిన అన్ని భాషల్లో ఎన్ఎంసీ నిర్వహిస్తుంది. ఇందుకు అవసరమైన మార్గదర్శకాలను, కౌన్సిలింగ్ విధానాలను కూడా ఎంఎన్‌సీ రూపొందిస్తుంది.
- **హోమియోపై మరో కమిషన్:** ఎన్ఎంసీ మాదిరి గానే భారత జాతీయ వైద్యవిధానాలు, హోమియో పతి కమిషన్ ఏర్పాటుకు ఆయుష్ మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్‌లు తాజాగా ప్రతిపాదించాయి.

స్వతంత్ర మండళ్లు - బాధ్యతలు

ఎంఎన్‌సీ పర్యవేక్షణలో వివిధ స్థాయుల్లో పలు స్వతంత్ర మండళ్లు ఏర్పాటవుతాయి. వీటికి స్వయంప్రతిపత్తి హోదా ఉంటుంది. వాటి వివరాలు..

- **అండర్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు (యూజీఎంఈబీ), పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు (పీజీఎంఈబీ):** ఈ రెండు సంస్థలు అండర్‌గ్రాడ్యుయేషన్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ స్థాయుల్లో మెడికల్ కాలేజీలు ప్రమాణాలను పాటించేలా చూడటం, కరిక్యుల మ్‌ను రూపొందించటం, విద్యా సంస్థల గుర్తింపు కోసం మార్గదర్శకాలను తయారు చేయటం వంటి విధులను నిర్వహిస్తాయి.
- **మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు (ఎంఏఆర్‌బీ):** నూతన మెడికల్ కాలేజ్‌ల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం, సంబంధిత వ్యవహారాలను పర్యవేక్షించడం ఎంఏఆర్‌బీ ప్రధాన విధి. అంతే కాకుండా యూజీఎంఈబీ, పీజీఎంఈబీ ప్రమాణాలను పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకునే అధికారం ఎంఏఆర్‌బీకు ఉంటుంది.
- **ఎథిక్స్ అండ్ మెడికల్ రిజిస్ట్రేషన్ బోర్డు:** ఇది జాతీయ స్థాయిలో ఒక రిజిస్టర్‌ను నిర్వహిస్తుంది. మెడికల్ ప్రాక్టీషనర్స్ అందరూ విధిగా ఇందులో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. రిజిస్టర్‌లో నమోదు చేసుకున్న వారికే ప్రాక్టీస్ చేసే అధికారం ఉంటుంది. అంతేకాకుండా బ్రిడ్జ్ కోర్సు పూర్తి చేసిన ఆయుష్ వైద్యుల నేషనల్ రిజిస్టర్‌ను సైతం నిర్వహిస్తుంది. వైద్యుల నైతిక ప్రవర్తన విధానా లను కూడా ఈ సంస్థ రూపొందిస్తుంది.

శక్తికి మూలం.. సూర్యుడు

మడ అడవుల్లోని సైప్రస్ వంటి వృక్షాలు, మొక్కలు ఉప్పునీటి సమస్యను ఎదుర్కోవడానికి విభిన్న మార్గాలను అవలంబిస్తాయి. వీటి వేర్ల వ్యవస్థలో శ్వాస వేర్లు అభివృద్ధి చెంది శ్వాసక్రియకు తోడ్పడతాయి.

అడవి ఆవరణ వ్యవస్థ: అడవుల్లో ప్రత్యేకమైన వాతావరణం ఉంటుంది. ప్రపంచమంతా వ్యాపించిన అడవులు మనకు ఆర్థికంగా, పర్యావరణపరంగా విలువైన సేవలను అందిస్తున్నాయి.

వృక్షజాలం/ ఉత్పత్తిదారులు: అడవుల్లో ఎక్కువగా వృక్షాలే అయినప్పటికీ కొంత మేరకు పొదలు, తీగ మొక్కలు, నేలపై పాకే మొక్కలు కూడా ఉంటాయి

జంతుజాలం / వినియోగదారులు

ఇందులో శాఖాహారులు, మాంసాహారులు, సర్వభక్షకాలు, కీటకాలను తినే జీవులు, జింకలు, ఉడుతలు, గబ్బిలాలు, ముంగిసలు వంటి రకరకాల జంతువులు, తృతీయ శ్రేణి మాంసాహారులైన సింహాలు, పులులు, పాములు, పక్షులు, బల్లులు, నక్కలు కూడా ఉంటాయి.

విచ్ఛిన్నకారులు

చనిపోయి కుళ్లిన మొక్కలు జంతువుల శరీరాలపై శిలీంధ్రాలు, బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు అధికంగా పెరుగుతాయి.

ఆవరణ వ్యవస్థలో శక్తి ప్రవాహం

సజీవులన్నింటికీ సూర్యుని ద్వారా శక్తి లభిస్తుంది. కాబట్టి ఆవరణ వ్యవస్థలో శక్తికి మూలం సూర్యుడు అని చెప్పవచ్చు. వాతావరణంలోకి శోషించి అంతరిక్షంలోకి వెదజల్లే సౌరశక్తి 57 శాతం వరకు ఉంటుంది. భూమి వేడెక్కడానికి, నీటి ఆవిరి కోసం 35 శాతం మేర సౌరశక్తి వినియోగమవుతుంది. 8 శాతం వరకు సూర్యరశ్మి మొక్కలకు చేరుతుండగా దానిలో 80 నుంచి 85 శాతాన్ని మాత్రమే అవి శోషించుకుంటాయి. ఇలా శోషించుకున్న శక్తిలో 50 శాతాన్ని కిరణజన్య సంయోగ క్రియలో



టార్గెట్ టిఆర్‌టి బయాలజీ

ఉపయోగించుకుంటాయి. మొక్కలు సౌరశక్తి సహాయంతో ఆహార పదార్థాలను స్థితి శక్తి రూపంలో నిల్వ చేసుకుంటాయి. మొక్కల్లోని శక్తి 'ఆహారపు గొలుసు' రూపంలో ఆవరణ వ్యవస్థలోకి ప్రవహిస్తుంది. శక్తి బదిలీ సమయంలో శ్వాసక్రియ తదితర విధానాలతో స్థితి శక్తి 80-90 శాతం వరకు ఉష్ణ రూపంలో విడుదల వుతుంది.

నీటి ఆవరణ వ్యవస్థలో అనుకూలనాలు

జలావరణ వ్యవస్థను ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి మంచి నీటి ఆవరణ వ్యవస్థ, ఉప్పునీటి ఆవరణ వ్యవస్థ. కొలనులు, సరస్సులు, నదులు మంచి నీటికి ఆవాసాలు కాగా సముద్రాలు, మహా సముద్రాలు ఉప్పు నీటికి నిలయాలు. నీటిలో జీవించే జీవుల్లో కొన్నింటికి శరీర లోపలి భాగంలో ప్రత్యేకమైన గాలి గదులు ఉంటాయి. ఇవి నీటి ఆవాసానికి అనుగుణంగా వివిధ స్థాయుల్లో తేలడానికి, ఈదడానికి ఉపకరిస్తాయి.

- తాబేళ్లు, చేపలు నీటిలో ఈదడానికి 'తెడ్ల' వంటి వాజాలు ఉంటాయి.
- చేపలు, డాల్ఫిన్స్ వంటి జలచరాల శరీరాల్లో 'ఫ్లోటర్స్' అనే గాలి తిత్తులు (జీర్ణమండలంలోని ప్రత్యేక నిర్మాణం) ఉండటంతో ఇవి నీటిలో నివసించ గల్గుతున్నాయి.
- ప్లవకాలు కణాలతో ఉండే 'నూనె బిందువుల' సహాయంతో నీటిపై తేలుతాయి.

సముద్ర ఆవరణ వ్యవస్థ

ఇది అత్యధిక జీవరాశులకు ఆవాసమని చెప్పవచ్చు. కొన్ని జీవులు మిలియన్ల సంవత్సరాల క్రితమే సముద్రం నుంచి ఏర్పడినప్పటికీ ఇవి భూమిపై చేరి క్రమంగా స్థిరపడ్డాయి.

- భూమి మీద మూడు వంతులు నీరే ఉంటుంది.
- సముద్రంలో ఉండే అధిక లవణ శాతం పెద్ద శరీరాలు ఉన్న రాకాసి స్క్విడ్‌లు, తిమింగలాలకు అనుకూలిస్తాయి.
- సముద్రంలో ప్రతి 10 మీటర్లకు ఒక అట్మాస్ఫియర్ చొప్పున పీడనం పెరుగుతుంది. 1 అట్మాస్ఫియర్ = 10^5 న్యూటన్ / మీ^{2}
- సముద్రంలో సీల్ లాంటి జంతువులు ఒక మైలు లోపలికి ఈదుతాయి. కొన్ని తిమింగలాలు ఇంకా లోతుకు వెళతాయి. ఇవి చేపలను పోలిన క్షీరదాలు.
- కొన్ని సముద్ర జీవుల్లో శరీర ప్లవనాన్ని సమతాస్థితిలో ఉంచడానికి ఊత తిత్తులు ఉంటాయి.

ఉదా: తిమింగలాలు, సీల్.

- సముద్ర అడుగు భాగంలో కూడా విభిన్నమైన జీవులు ఉంటాయి.
- సముద్ర చరాల శరీరంలో జరిగే మంచినీటి, ఉప్పునీటి ప్రతి చర్యల నియంత్రణకు మూత్రపిండాలు, మొప్పలు ఉపయోగపడతాయి.
- చర్మం ద్వారా వాయువులను గ్రహించే జలచరాలను సీ అనిమోన్లు అంటారు.
- లవణీయత, ఉష్ణోగ్రత, వెలుతురు, పీడనం వంటి కారకాలకు సముద్ర జీవులు అనుకూలతలను ఏర్పరచుకుంటాయి.

సముద్ర జీవుల అనుకూలతలు

- సముద్ర జీవులకు ఉష్ణ బంధకంగా పని చేసే బ్లబ్బర్లు అనే కొవ్వు పొర ఉంటుంది.
- కొన్ని చేపలకు శరీరంలోని రక్తం గడ్డ కట్టకుండా ప్రవహించేలా చేసేందుకు 'యాంటి ఫ్రీజింగ్' అనే పదార్థం ఉంటుంది.
- బర్నకిల్స్, ఆల్చిప్పలు వంటివి అభివృద్ధి చెందిన అంగాలతో ఉంటాయి. వీటి సహాయంతో అవి సముద్రంలోని రాళ్లను అంటిపెట్టుకొంటాయి.
- ప్రకాశవంతమైన రంగులున్న 'క్లౌన్‌ఫిష్' సముద్ర అనిమోన్లతో సహజీవన సంబంధాలు ఏర్పరచుకొని భక్షకాల నుంచి రక్షణ పొందుతాయి.

కనుముక్కల నాగేంద్ర బాబు



జాబ్ కార్నర్

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ- అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 125
- అర్హత: సంబంధిత విభాగంలో పీజీతోపాటు నెట్/ స్లెట్/ పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 2, 2018
- వెబ్‌సైట్: www.svuniversity.edu.in

జేఎన్‌టీయూ - అనంతపురం

అనంతపురంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ), వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 97
- పోస్టింగ్ ఇచ్చే క్యాంపస్‌లు: పులివెందుల, కలికిరి, అనంతపురం.
- పోస్టులు - ఖాళీలు: అసోసియేట్ ప్రొఫెసర్స్ - 8, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ - 89
- క్యాంపస్‌ల వారీగా ఖాళీలు: అసోసియేట్ ప్రొఫెసర్ (పులివెందుల - 3, కలికిరి - 5), అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనంతపురం - 27, పులివెందుల - 21, కలికిరి - 41)
- విభాగాలవారీ ఖాళీలు: అసోసియేట్ ప్రొఫెసర్ (హ్యూమానిటీస్ - మేనేజ్‌మెంట్ - 2, సివిల్ - 2, మెకానికల్ - 2, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ - 1, ఫుడ్ టెక్నాలజీ - 1), అసిస్టెంట్ ప్రొఫెసర్ (లైబ్రరీ సైన్స్ - 2, కెమిస్ట్రీ - 3, ఫిజిక్స్ - 3, కెమికల్ - 2, సివిల్ - 14, కంప్యూటర్ సైన్స్ - 12, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ - 11, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ - 12, మెకానికల్ - 13, ఇంగ్లీష్ - 5, కామర్స్ - 2, ఎకనామిక్స్ - 2, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 1, మేథమెటిక్స్ - 2, ఫుడ్ టెక్నాలజీ - 5)
- అర్హత: సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో పీజీ లేదా పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి. నెట్/ సెట్/ స్లెట్‌లో అర్హత తప్పనిసరి.
- ఎంపిక: రాత పరీక్ష ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 29, 2018
- వెబ్‌సైట్: www.jntua.ac.in

శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ

అనంతపురంలోని శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ - అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 83
- విభాగాల వారీగా ఖాళీలు: తెలుగు - 3, కామర్స్ - 2, ఎకనామిక్స్- 7, ఇంగ్లీష్ - 4, హిస్టరీ - 2, లా 2, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ - 2, మేనేజ్‌మెంట్ - 1, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ - 7, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ వర్క్ - 5, సోషియాలజీ - 4, బయో కెమిస్ట్రీ - 2, బోటనీ - 3, కెమిస్ట్రీ - 2, కంప్యూటర్ సైన్స్ టెక్నాలజీ - 1, జాగ్రఫీ - 3, ఇన్‌స్ట్రుమెంటేషన్ - 5, మేథమెటిక్స్ - 6, మైక్రోబయాలజీ - 4, ఫార్మసీ - 1, ఫిజిక్స్ - 1, పాలిమర్ సైన్స్ - 5, స్టాటిస్టిక్స్ - 3, జువాలజీ - 3, సివిల్ - 1, కంప్యూటర్ సైన్స్ - 1, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ - 1, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ - 1, మెకానికల్ - 1.
- అర్హత: కనీసం 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీ ఉత్తీర్ణులై నెట్/ సెట్/ స్లెట్ అర్హత సాధించి ఉండాలి. పీహెచ్‌డీ/ ఎంఫిల్ అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా.
- దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 26, 2018
- దరఖాస్తు కాపీ చేరేందుకు చివరి తేదీ: జనవరి 31, 2018
- వెబ్‌సైట్: www.skuniversity.ac.in

నర్సింగ్ ఆఫీసర్లు

భోపాల్‌లోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) - గ్రూప్ బి విభాగంలో నాన్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 700
- పోస్టులు - ఖాళీలు: సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ - 100, నర్సింగ్ ఆఫీసర్ - 600
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 5, 2018
- వెబ్‌సైట్: www.aiimsbhopal.edu.in

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - యాంత్రిక్ పోస్టుల భర్తీకి పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: మెట్రిక్యులేషన్ / 10వ తరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో డిప్లొమా (ఎలక్ట్రికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్ - రేడియో/ పవర్ ఇంజనీరింగ్) పూర్తి చేసి ఉండాలి.
- వయసు: 18 - 22 ఏళ్లు
- వేతనం: నెలకు రూ.29,200 బేసిక్‌తోపాటు రూ.6,200 యాంత్రిక్ పే, నిబంధనలమేరకు డీఏ ఇస్తారు.
- ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: జనవరి 12, 2018
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 19, 2018
- వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

ఇండియన్ ఆయిల్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలోని బరౌని రిఫైనరీ వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 58
- పోస్టులు - ఖాళీలు: జూనియర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ (ప్రొడక్షన్ - 37, బాయిలర్ - 3, టర్బైన్ - 3, ఎలక్ట్రికల్ - 5, ఎఫ్ అండ్ ఎస్ - 1), జూనియర్ కంట్రోల్ రూమ్ ఆపరేటర్ - 3, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అనలిస్ట్ - 4, జూనియర్ మెటీరియల్స్ అసిస్టెంట్ - 1, జూనియర్ నర్సింగ్ అసిస్టెంట్-1
- అర్హత: సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా/ బీఎస్సీ (ఎంపిసి / నర్సింగ్)తోపాటు అప్రెంటీస్‌షిప్ పూర్తి చేసి ఉండాలి. ఏడాది అనుభవం తప్పనిసరి.
- వయసు: 18 నుంచి 26 ఏళ్లు.
- ఎంపిక: రాత పరీక్ష, స్కిల్/ ప్రొఫిషియెన్సీ/ ఫిజికల్ టెస్ట్ ఆధారంగా.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 20, 2018
- దరఖాస్తు కాపీ చేరేందుకు చివరి తేదీ: జనవరి 31, 2018
- వెబ్‌సైట్: www.iocrefrecruit.in

పాతికేళ్ల తర్వాత కుటుంబం చెంతకు..



ఇంటి నుంచి పారిపోయిన ఓ వ్యక్తి 25 ఏళ్ల తర్వాత కుటుంబం చెంతకు చేరిన సంఘటన రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నల్లవెల్లిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చున్నీమియా పాత ఇనుప సామాగ్రి వ్యాపారం చేస్తూ జీవించేవాడు. తరచూ ఇంటి నుంచి పారిపోయే అలవాటున్న అతడు ఒకరోజు ఇంటి నుంచి పారిపోయి ఎంతకూ తిరిగిరాలేదు. ఐదు నెలల క్రితం ఖమ్మంలో ఓ చెత్త కుప్పలో పాసిపోయిన అన్నం తింటుండగా చూసిన అన్నం సేవా సమితి సభ్యులు అతడ్ని చేరదీశారు. అతడి నుంచి వివరాలు తెలుసుకుని శుక్రవారం కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. - యాచారం

మూాయకుంటే ముప్పే!

మూతపడ్డ బొగ్గు గనులపై నిర్లక్ష్యం

- నిబంధనల మేరకు చర్యలు తీసుకోని వైనం
- విపత్తును గుర్తించని సింగరేణి
- రీఫిల్లింగ్ నిధులతో ఇతర పనులు..


మంచిర్యాల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): భూమి పొరల్లో ఉన్న నల్ల బంగారాన్ని భారీగా తవ్వి తీస్తున్నారు.. భూగర్భ గని, ఓపెన్ కాస్ట్ అంటూ పెద్ద ఎత్తున బొగ్గును వెలికి తీస్తున్నారు.. బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి సంస్థ సరికొత్త రికార్డులు కూడా సృష్టిస్తోంది.. కానీ, మూతపడిన బొగ్గు గనుల విషయంలో మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. నిబంధనల ప్రకారం.. మూతపడ్డ బొగ్గు గనులను శాశ్వతంగా ఇసుకతో మూసివేయాలి. అలా చేయకపోతే ఎలాంటి విపత్తు ఎదురవుతుందో ఝార్ఖండ్ రాష్ట్రంలోని ఝరియా గనులను చూస్తే తెలుస్తుంది. 101 ఏళ్ల నుంచి అక్కడి గనుల్లో అగ్ని జ్వాల మండుతోంది. మూసివేసిన గనులను ఇసుకతో నింపకపోతే వాటిలో ఎయిర్ లాక్ అవుతుంది. అది కాస్తా మీథేన్‌గా రూపాంతరం చెంది అగ్నిగా మారుతుంది. 1894లో ఝరియాలోని గనుల్లో బొగ్గు తీసిన తర్వాత వాటిని మూసివేయకపోవడంతో ఎయిర్ లాక్ అయి మంటలు వెలువడ్డాయి. అవి ఏళ్లతరబడి కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో సింగరేణిలో మూతపడ్డ కొన్ని పాత గనులను 'ఆంధ్రజ్యోతి' పరిశీలించింది. కొన్ని చోట్ల గోడలు కట్టినప్పటికీ అవి కూలిపోయాయి. ఇసుక నింపిన దాఖలాలు లేవు. ఎక్కడ చూసినా అరకొర పనులే.

బెల్లంపల్లిలో చర్యలు శూన్యం..

బెల్లంపల్లిలో 1975లో సౌత్ క్రాస్‌కట్ గనిని మూసివేశారు. 1995లో మార్గన్స్‌పిట్‌ను మూసివేశారు. 2015లో గోలేటి 1 గనిని మూసివేశారు. వీటిలో ఏ ఒక్క గని ముఖ ద్వారాన్నీ ఇప్పటి వరకు మూసివేయలేదు. వాస్తవానికి గని లోపల ఇసుక నింపాలి. గోడలు కట్టాలి. కానీ, ఇలాంటి చర్యలేవీ తీసుకోలేదు. అలాగే బెల్లంపల్లి-2 ఓపెన్‌కాస్టు గనిలోనూ సగం మాత్రమే ఇసుక నింపారు. చెన్నూరులో 1990లో మూడు గనులను ప్రారంభించి వివిధ కారణాలతో 2007లో మూసివేశారు. అక్కడ కూడా ముఖద్వారాల వద్ద గోడలు కట్టి వదిలేశారు. గని భూగర్భంలో ఏ మేరకు ఉంటుందో ఆ మేరకు ఉపరితలంపై గోడ నిర్మించాల్సి ఉంటుంది. లేదా ఫెన్సింగ్ వేసి అక్కడ కాపలా ఉంచాలి. కానీ, ఎక్కడా ఆ ఏర్పాటు లేదు. రీఫిల్లింగ్‌కు సంబంధించి డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ విభాగం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు.



2015లో మూసివేసిన గోలేటి గని. ఇంకా కనీసం ముఖద్వారంలో గోడ కట్టలేదు



1975లో బెల్లంపల్లిలో మూసివేసిన సౌత్ క్రాస్‌కట్ గని. దీనికీ గోడ కట్టలేదు

రీఫిల్లింగ్‌కు ఏటా 1000 కోట్లకు పైనే..

సింగరేణిలో ఏటా రీఫిల్లింగ్ కోసం రూ.1000 కోట్లకు పైగా నిధులను కేటాయిస్తున్నారు. గతంలో రూ.4000 కోట్ల వరకు రీఫిల్లింగ్ కోసం పక్కన పెట్టిన నిధులను సింగరేణి ఇతర విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల కోసం ఖర్చు పెట్టిందన్న ఆరోపణలున్నాయి. రీఫిల్లింగ్‌కు ఎన్ని నిధులు ఖర్చు పెడుతున్నారనేది సింగరేణి యాజమాన్యం స్పష్టం చేయలేదు. ఓపెన్‌కాస్టు అయినా, భూగర్భ గని అయినా బొగ్గును తవ్వి తీసిన తర్వాత అక్కడ యథాస్థితిని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికైనా ఆరు జిల్లాల్లో మూతపడ్డ గనులను మరోసారి పరిశీలించి భవిష్యత్‌లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఓపెన్‌కాస్టు గనులను రీఫిల్లింగ్ చేయకుండానే వదిలేస్తామని సింగరేణి యాజమాన్యం పర్యావరణ విభాగాన్ని అడుగుతోంది. దీనికి భారీగా ఖర్చవుతుందనే ఉద్దేశంతోనే ఇలా కోరుతున్నది. గని మూసివేసిన తర్వాత ఉపరితలం నుంచి 35 మీటర్లు వదిలేసి 200-250 మీటర్ల వరకు మట్టిని నింపాల్సి ఉంటుంది. ఆ 35 మీటర్లు నీటి నిల్వ కోసం వదిలేస్తారు. ఓపెన్ కాస్ట్‌ల వల్ల ఎన్నో చెరువులు, కుంటలు మాయమైపోతుండడంతో ఈ నిబంధనను తీసుకొచ్చారు. అయితే దీనికి భారీగా ఖర్చవుతున్నందున తూతూ మంత్రంగా పని పూర్తి చేసి వదిలేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

చర్యలు తీసుకుంటాం

అన్నీ పరిశీలించి రీఫిల్లింగ్‌కు సంబంధించి చర్యలు తీసుకుంటాం. ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం. ఇందుకు సంబంధించి ప్రత్యేక నిధులను కూడా కేటాయించడం జరుగుతుంది. నిబంధనల ప్రకారం ఇసుక నింపడం, గోడలు కట్టడం, ఫెన్సింగ్ వేయడం లాంటి చర్యలు తీసుకుంటున్నాం.

- ఎస్.చంద్రశేఖర్, డైరెక్టర్ ఆపరేషన్స్

ఖనిజ 'సంపద' సర్కారుకే!

- నిర్లక్ష్యానికి గురవుతున్న నిర్వాసితులు
- మినరల్ ఫౌండేషన్ ట్రస్టుల్లో నిధులు
- ఇతర శాఖలకు మళ్లిస్తున్న ప్రభుత్వం

వరంగల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఖనిజ సంపదను ప్రభుత్వం చక్కగా ఉపయోగించుకుంటోంది. ఎప్పటికప్పుడు వెలికితీస్తూ దానిని జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటోంది. కానీ, ఈ క్రమంలో నిర్వాసితులవుతున్న ప్రజల సంక్షేమం గురించి, ప్రభావితమవుతున్న ప్రాంతాల గురించి మాత్రం పట్టించుకోవడంలేదు. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధికి, ప్రజల్ని ఆదుకునేందుకు జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్టులను ఏర్పాటు చేసినా, వాటిలో కోట్లాది రూపాయలు నిల్వ ఉన్నా.. అవి అలాగే మూలుగుతున్నాయి తప్ప నిర్వాసితుల కోసం వినియోగించడంలేదు. పైగా రాష్ట్ర వ్యాప్తంగా ఆ నిధులను ఇతర శాఖలకు మళ్లిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అపార ఖనిజ సంపద ఉంది. అయితే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గోదావరి నీటి కంటే ఇసుకను అపురూప సంపదగా భావిస్తున్నారు. కంతనపల్లి ప్రాజెక్ట్.. బ్యాక్‌వాటర్ ద్వారా నీట మునుగుతుందన్న పేరుతో ఏకంగా గోదావరి నది ఇసుకను తీస్తున్నారు. దీంతోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్, స్టోన్, మెటల్, క్వార్ట్జ్, లాటరైట్, డోలమైట్ లాంటి ఖనిజ సంపదను వెలికితీస్తున్నారు. ఒక్క ఇసుక ద్వారానే ఏటా వందల కోట్ల వ్యాపారం జరుగుతోంది. ఇతర ఖనిజాల్లో ముఖ్యంగా గ్రానైట్.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతి జరుగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో లభించే కలర్ గ్రానైట్‌కు అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ ఉంది. అపారమైన ఈ ఖనిజ సంపదను వెలికితీసే క్రమంలో ప్రజలు నిర్వాసితులుగా మారే అవకాశాలు ఉన్నాయి. పర్యావరణ ముప్పు కూడా పొంచి ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఆవాస ప్రాంతాలను తరలించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో నిర్వాసితుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ లాంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. జిల్లా స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు రాయల్టీ, సీనరేజి రూపంలో ప్రభుత్వం నిర్ణీత చార్జీలను వసూలు చేస్తోంది. ఇందుకోసం జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్టులను ఏర్పాటు చేసింది.

గవర్నింగ్ బాడీ ద్వారా సంక్షేమ కార్యక్రమాలు..

ఫౌండేషన్ ట్రస్టులకు సంబంధించి 2016 జనవరి 20న ప్రభుత్వం జీవో నెం.4ను విడుదల చేసింది. దీని ప్రకారం జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేసి.. ప్రభావిత ప్రాంతాల ప్రజలు, అధికారులతో కలిసి గవర్నింగ్ బాడీని నియమించాలి. ఈ కమిటీలో 51% సభ్యులు ప్రభావిత గ్రామాల నుంచి ఉండాలి. వీరి పదవీకాలం మూడేళ్లు ఉంటుంది. ఈ కమిటీ ద్వారానే ప్రధానమంత్రి ఖనిజ క్షేత్ర కల్యాణ యోజనను అమలు చేయాల్సి ఉంటుంది. దీని ద్వారా.. ఖనిజ సంపదను వెలికితీతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాలను గుర్తించి.. ఆయా చోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది. ఆవాసం కోల్పోయే వారికి పునరావాసం కల్పించాల్సి ఉంటుంది. పరోక్షంగా నష్టపోయే వారికి కూడా ప్రత్యామ్నాయ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది. కానీ, ట్రస్టుల్లో నిధులు ఉన్నా ఇలాంటి కార్యక్రమాలు ఎక్కడా చేపట్టడంలేదు. ఉదాహరణకు వరంగల్ అర్బన్ జిల్లాలో మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధులు రూ.3,41,83,936 ఉన్నాయి. ఇందులో ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.5,07,400, పీహెచ్‌సీ హసన్‌పర్తికోసం రూ.4,54,800, జిల్లా స్త్రీ, శిశుసంక్షేమ శాఖ కోసం రూ.13,10,620 కేటాయించారు.

రుద్రమ శిల్పం లభ్యం





హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): వరంగల్ మండలం బొల్లికుంట గ్రామ శివ కేశవ ఆలయం సమీపంలో కాకతీయ సామ్రాజ్ఞి రాణి రుద్రమ దేవి జీవిత ఘట్టాలు చిత్రీకరించి ఉన్న 2 శిల్ప ఫలకాలు లభ్యమయ్యాయి. పోచాలమ్మ గుడికి చేరువలో ఓ మూల రాతి బండల నడుమ ఉన్న ఈ ఫలకాలను దేవాలయ సర్వేక్షణాధికారి కన్నబాబు కనుగొని వెలికితీశారు. "మొదటి ఫలకంపై రుద్రమ దేవి చేతిలో ఖడ్గం, శిరస్సుపై ఛత్రం వంటి రాజ లాంఛనాలతో సర్వ సైన్యాధ్యక్షురాలిగా అశ్వంపై స్వారీ చేస్తూ కదన రంగంలోకి సాగిపోవడం చిత్రీకరించి ఉంది. రెండో ఫలకంపై ఆమె అలసి సొలసినట్లు, అశ్వం కదలలేక నిల్చున్నట్లు, విషాద వదనంతో శిరస్సుపై ఛత్రం లేకుండా చెక్కి ఉంది" అని కన్నబాబు వివరించారు. రెండో ఫలకం కింద భాగంలో యముని వాహనమైన మహిషాకృతిని చెక్కడాన్ని బట్టి ఆమె యుద్ధంలో పరాజితురాలై వీరస్వర్గం పొంది దక్షిణ దిశ వైపు శివలోకానికి పయనమవడాన్ని ధ్రువీకరిస్తోందని ఆయన విశ్లేషించారు.

3 చక్రాల ఇంజన్ రిక్షా

- టీవీఎస్ ఎక్సెల్ ఇంజన్ అమరికతో పరుగులు
- వినూత్న ఒరవడికి కల్లూరు కార్మికుల శ్రీకారం

కల్లూరు: రిమ్ జిమ్.. రిమ్ జిమ్ హైదరాబాద్.. రిక్షావాలా జిందాబాద్.. మూడు చక్రములు గిరగిర తిరిగితే.. మోటరు కారు బలాదూర్ అన్నారో సినీ కవి. అయితే నేటితరం కార్మికులు అదే మూడు చక్రాల రిక్షాలకు మోటార్లు బిగించి రయ్ రయ్ మంటూ దూసుకెళ్తున్నారు. ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణానికి చెందిన రిక్షా కార్మికులు సాంకేతికతను అందిపుచ్చుకుని నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. వయస్సు మీద పడడంతో రిక్షాలు తొక్కలేక వాటికి ఇంజన్లను అమర్చి తమ బతుకు బండిని లాగిస్తున్నారు. పట్టణంలో సుమారు 40కిపైగా రిక్షాలు ఉండగా, సదరు కార్మికులు వీటిపై వచ్చే అరకొర ఆదాయంతోనే కుటుంబాలను పోషిస్తున్నారు. అయితే రిక్షాలు తొక్కే క్రమంలో మోకాళ్ల నొప్పి, నడుం నొప్పి తదితర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఒక రోజు రిక్షా నడిపిస్తే.. తర్వాతి రోజు సవారీకి వెళ్లలేని పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో రిక్షా కార్మికులు ఆధునిక హంగులపై దృష్టి సారించారు. రిక్షాలకు టీవీఎస్ ఎక్సెల్ ఇంజన్లను అమర్చి నడుపుతున్నారు. సగటున ఒక రిక్షాకు రూ.35వేల ఖర్చుతో ఇంజన్‌ను అమర్చుకుంటున్నారు. మోటార్ ఇంజన్‌తో రిక్షా నడిపేందుకు రోజూ రూ.100 వరకు పెట్రోల్ ఖర్చవుతుండగా రూ.300 నుంచి రూ.400 వరకు కూలీ గిట్టుబాటు అవుతుందని కార్మికులు చెబుతున్నారు. పెట్రోల్ ఇంజన్ల స్థానంలో డీజిల్ ఇంజన్లను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చి.. ఆర్థికంగా చేయూతనందించాలని కోరుతున్నారు.



ఇంజిన్‌తో నడిచే రిక్షాలు

ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి



మేము పేద కుటుంబాలకు చెందిన వాళ్లం. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. రిక్షాలను ఆధునిక హంగులతో నడిపేందుకు బ్యాంకులు రుణసాయం అందించాలి. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటే మా జీవితాలు బాగుపడతాయి.

- రామకృష్ణ, రిక్షా కార్మికుడు

ఇదే ఆధారం



మా తాతల కాలం నుంచి రిక్షా నడపడమే మా వృత్తి. తొక్కుడు రిక్షా నడపడంతో అనారోగ్యానికి గురవుతున్నాం. ప్రత్యామ్నాయంగా ఆధునిక హంగులతో కూడిన రిక్షాలను సమకూర్చుకునేందుకు ప్రభుత్వం సహకరించాలి.

- కె.అప్పారావు, రిక్షా కార్మికుడు

'అటవీ' గ్రామాలు!

రిజర్వు ఫారెస్టులో విస్తరించిన ప్రాంతాలు..



- 60 ఏళ్ల క్రితమే పట్టాలు జారీ చేసిన రెవెన్యూ శాఖ
- అయినా రికార్డుల్లో నమోదు కాని స్థానికుల పేర్లు
- మానుకోట జిల్లాలో ఎనిమిది మండలాల్లో ఇదే పరిస్థితి
- భూ ప్రక్షాళనతో వెలుగులోకి.. గ్రామస్థుల్లో ఆందోళన

మహబూబాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): అవి మహబూబాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామాలు. అటవీ ప్రాంతానికి శివారులో రూపుదిద్దుకున్న నివాస ప్రాంతాలు. ఎప్పుడో అరవై ఏళ్ల క్రితమే రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కాయి. అంతేకాదు.. భూములను సాగు చేసుకునే వారికి అప్పటి రెవెన్యూ అధికారులు పట్టాలు సైతం జారీ చేశారు. దాంతో ఆయా భూముల్లో రైతులు వ్యవసాయ బావులను తవ్వుకొని, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసుకుని 40 ఏళ్లుగా సాగు చేస్తున్నారు. బ్యాంకుల్లో రుణాలు కూడా పొందారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన భూ ప్రక్షాళన.. కొన్ని కఠోర వాస్తవాలను వెలుగులోకి తెచ్చింది. మొత్తం గ్రామాలకు గ్రామాలే రెవెన్యూ రికార్డుల్లో లేవని, ఆయా గ్రామాలు విస్తరించి ఉన్న భూములన్నీ అటవీ భూములేనని తేల్చింది. జిల్లాలో దాదాపు ఎనిమిది మండలాల్లోని అనేక గ్రామాలు, శివార్లు ఇదే రీతిన రిజర్వు ఫారెస్టులో ఉన్నట్లు గుర్తించింది. ఇది స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. భూ ప్రక్షాళనలో భాగంగా ఎక్కడెక్కడ, ఏయే భూములు ఎవరెవరి పేర్లపై ఉన్నాయో అవే విషయాలను రెవెన్యూ సిబ్బంది నమోదు చేస్తున్నారు. సదరు భూమి అటవీ ప్రాంతంలో ఉంటే అదేవిధంగా పొందుపరుస్తున్నారు. ఇందులో భాగంగా 7.5 లక్షల ఎకరాలకు పైగా వైశాల్యంలో ఉన్న మహబూబాబాద్ జిల్లాలో 3.44 లక్షల ఎకరాలకు పైగా అటవీ భూములున్నట్లు గుర్తించారు. అంటే 47 శాతం భూ విస్తీర్ణంలో రిజర్వు ఫారెస్టు ఉన్నట్లు పేర్కొన్నారు. కాగా జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మిళితమై ఉన్న 8 మండలాల్లోని అనేక గ్రామాలు ఈ రిజర్వు ఫారెస్టులో ఉన్నట్లు గుర్తించారు. కొత్తగూడ, గంగారం, గూడూరు, కేసముద్రం, నెల్లికుదురు, బయ్యారం, గార్ల, మహబూబాబాద్ మండలాల్లోని పలు గ్రామాలు పూర్తిగా, కొన్ని గ్రామాలు పాక్షికంగా అటవీ భూముల్లోనే ఉన్నట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే కేసముద్రం మండలంలోని నారాయణపురంతోపాటు ధన్నసరి, కాట్రపల్లి, తాళ్లపూసపల్లి, బేరువాడ, అన్నారం గ్రామాల పరిసర ప్రాంతాలు అటవీశాఖ భూములుగా రికార్డుల్లో ఉన్నట్లు పేర్కొంటున్నారు. నెల్లికుదురు మండలంలో 8 గ్రామాలు అటవీ భూముల్లోనే ఉన్నట్లు గుర్తించామని వీఆర్వోలు చెబుతున్నారు.

నారాయణపురం మొత్తం అడవే..!

కేసముద్రం మండలం నారాయణపురం గ్రామం మొత్తం అటవీభూమిలోనే ఉన్నట్లు భూ ప్రక్షాళనలో తేలింది. ఈ గ్రామంలో 18 శివారు తండాలతో కలిపి ఉంటుంది. మొత్తం జనాభా 4851 మంది ఉన్నారు. ఈ గ్రామంతోపాటు భూములనూ 1958 జనవరిలోనే రెవెన్యూ శాఖ పరిధిలోకి చేర్చినట్లు రికార్డుల్లో ఉంది. గ్రామ విస్తీర్ణం 16,068 ఎకరాల 14 గుంటలు ఉండగా ఇందులో 185 ఎకరాల 11 గుంటలు మాత్రమే పట్టా భూములుగా ఉన్నాయి. మిగిలిన 15,833 ఎకరాల 3 గుంటలు పూర్తిగా రిజర్వు ఫారెస్టులోనే ఉన్నట్లు తేలింది. దీంతో నారాయణపురం గ్రామస్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. భూ సర్వేలో తమ భూములు రికార్డుల్లో నమోదు కాకపోవడంతో భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల్లో తమకు అవకాశం ఉండదని, వ్యవసాయ పెట్టుబడి కింద ప్రభుత్వం ఇచ్చే ఎకరాకు రూ.4 వేలు కూడా రావని ఆందోళన చెందుతున్నారు.

పేర్లు తొలగించడంలేదు

ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే భూ ప్రక్షాళన సర్వే నిర్వహిస్తున్నాం. ఆ భూములు రికార్డుల్లో అడవిలో ఉంటే ఆ ప్రకారమే నమోదు చేస్తున్నాం. ఎనిమిది మండలాల్లోని గ్రామాలు అటవీభూముల్లో ఉన్నట్లు సర్వేలో తేలుతున్న మాట వాస్తవమే. మేం ఎవరి పేర్లనూ తొలగించడం లేదు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

కె.దామోదర్‌రెడ్డి,
జాయింట్ కలెక్టర్, మహబూబాబాద్



యూజీసీ చైర్మన్ ధీరేంద్రపాల్‌సింగ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీ వినోద్‌కుమార్, పాపిరెడ్డి తదితరులు

ఉర్దూ వర్సిటీ ఆఫ్ క్యాంపస్‌కు సహకరించండి: ఎంపీ వినోద్

న్యూఢిల్లీ,జనవరి 5(ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఆఫ్ క్యాంపస్ ఏర్పాటుకు సహకరించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ధీరేంద్రపాల్ సింగ్‌ను ఎంపీ వినోద్‌కుమార్ కోరారు. ఉన్నతవిద్యామండలి చైర్మన్ టి.పాపిరెడ్డితో కలిసి ఆయన శుక్రవారం ఢిల్లీలో దీరేంద్రపాల్‌ను కలిశారు. ఆఫ్ క్యాంపస్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదెకరాల భూమి, రూ.10 కోట్లు కేటాయించిందన్నారు. మరోవైపు శాతవాహన యూనివర్సిటీకి 12బి స్టేటస్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

'ఆయుత ధర్మదీక్ష'కు తొలగిన అడ్డంకి

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): 'కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానం రద్దు, పాత పింఛన్ విధానం పునరుద్ధరణ' డిమాండ్‌తో ఉద్యోగులు ఈ నెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో నిర్వహించ తలపెట్టిన 'ఆయుత ధర్మదీక్ష'కు అడ్డంకి తొలగింది. దీక్షకు హైకోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది. దీక్షకు అనుమతిని ప్రభుత్వం రద్దు చేయడంతో రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం(టీఎస్‌సీపీఎస్ఈఏ) హైకోర్టును ఆశ్రయించింది.

8 నుంచి సౌత్ ఇండియన్ సైన్స్ ఫెయిర్

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో సౌత్ ఇండియన్ సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కిషన్ తెలిపారు. ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు జరిగే ఈ సైన్స్ ఫెయిర్‌లో తెలంగాణ సహా ఏపీ, కేరళ, తమిళనాడు, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన 600 మంది విద్యార్థులు 300 ప్రయోగాలను ప్రదర్శిస్తారన్నారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖి కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

3.39 లక్షల 'ఉపాధి' పనులకు జియోట్యాగ్

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఉపాధిపనులకు జియో ట్యాగింగ్ జరుగుతున్న తీరును సమీక్షించి జనవరిలో పెద్ద ఎత్తున ట్యాగింగ్ చేయాలని రాష్ట్రాలను కేంద్రగ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశించింది. తెలంగాణకు భారీ లక్ష్యాలు విధించింది. జియోట్యాగ్ అమల్లోకి రాకముందు జరిగిన పనులకూ ఈ ఏడాది ఫిబ్రవరిలోగా జియోట్యాగింగ్ చేయాలని లక్ష్యం నిర్దేశించింది.

మంద కృష్ణ అరెస్టు అక్రమం: బీజేపీ

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ దీక్షను అడ్డుకుని, జైలుకు పంపించడం అక్రమమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర పేర్కొన్నారు. మందకృష్ణకు మద్దతుగా సోమాజిగూడలో రౌండ్‌టేబుల్ సమావేశానికి, సుందరయ్య విజ్ఞాన భవన్‌లో సమావేశానికి అనుమతి నిరాకరించడం అప్రజాస్వామికమన్నారు. కాగా, విద్యుదుత్పత్తిపై కాంగ్రెస్, టీఆర్ఎస్‌లు అబద్ధపు ప్రచారం చేయడం తగదని బీజేపీ అధికార ప్రతినిధి ఎం.రఘునందన్‌రావు అన్నారు. విద్యుదుత్పత్తిపై చర్చకు టీఆర్ఎస్ పార్టీ సిద్ధమా అని ప్రశ్నించారు.

ఇసుక దందాను అరికట్టాలి: టీడీపీ-టీఎస్

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇసుక దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ-టీఎస్ అధికారప్రతినిధి అనూషరాం డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉదాశీనత వల్లే ఇసుకమాఫియా చెలరేగిపోతోందని, ఇసుక రవాణాకు అనుమతించిన వారే వాహనాలను సీజ్ చేస్తున్నట్లు నటిస్తున్నారన్నారు. సిరిసిల్ల వెళ్లి పోలీసులతో సమావేశం నిర్వహించిన మంత్రి కేటీఆర్ ఇసుక అక్రమాలపై స్పందించలేదన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో శిక్షణ తరగతులు ప్రారంభించామని టీడీపీ-టీఎస్ అధ్యక్షుడు ఎల్.రమణ తెలిపారు. తెలంగాణ ప్రజల గుండెల్లో తెలుగుదేశం ఉందని పొలిట్‌బ్యూరో సభ్యుడు మోత్కుపల్లి నర్సింహులు అన్నారు.

ఢిల్లీలో మాల మహానాడు ధర్నా

న్యూఢిల్లీ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌ను పక్కనబెట్టాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలో శుక్రవారం మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ అనైతికంగా వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తోందన్నారు. మాదిగలను రాష్ట్ర బీజేపీ నాయకులు లక్ష్మణ్, కిషన్‌రెడ్డి రెచ్చగొడుతున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణను ఆపాలని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ కిరిత్ సోలంకిని కలిసి విజ్ఞప్తి చేశారు.

ఎస్సీ వర్గీకరణకు కట్టుబడిన కేసీఆర్: నోముల

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని టీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య తెలిపారు. వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నందునే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారన్నారు. సీఎం కేసీఆర్ కోరినా వర్గీకరణపై అపాయింట్‌మెంట్ ఇవ్వని కేంద్రానికే చిత్తశుద్ధి లేదన్నారు.

బాధ్యతలు స్వీకరించిన శాంతకుమారి

వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగా శాంతకుమారి సచివాలయంలోని డీ బ్లాక్‌లో శుక్రవారం ఆ శాఖ ఉద్యోగుల మధ్య బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మంత్రి లక్ష్మారెడ్డిని కలిసి వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల్లో పథకాలు, వాటి తీరు తెన్నులు, ప్రాధాన్యాలను తెలుసుకున్నారు.

8 నుంచి 17 వరకు హైకోర్టుకు సెలవులు

తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టుకు జనవరి 8 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. అత్యవసర కేసుల విచారణ నిమిత్తం ప్రత్యేక బెంచ్‌లు ఏర్పాటు చేశారు. జస్టిస్ ఎస్.వి. భట్, జస్టిస్ యు. దుర్గా ప్రసాదరావుతో డివిజన్ బెంచ్, జస్టిస్ ఏ. రామలింగేశ్వరరావుతో సింగిల్ బెంచ్‌లు ఈనెల 11న పనిచేస్తాయి. అత్యవసర కేసులు దాఖలు చేసే న్యాయవాదులు 9న సంబంధిత అధికారుల వద్ద వ్యాజ్యాలు దాఖలు చేయాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సీహెచ్ మానవేంద్రరాయ్ తెలిపారు.

భారత్ దర్శన్‌కు 400 మంది గురుకుల విద్యార్థులు

గురుకుల విద్యాలయాల సొసైటీ 'భారత్ దర్శన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గిరిజన, సాంఘీక సంక్షేమ గురుకులాల్లోని 400 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రాధాన్యత క్రమంలో దేశంలోని ప్రఖ్యాత ప్రాంతాలు, ప్రముఖ స్థలాలకు తీసుకెళ్తారు. 8వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న మెరిట్ విద్యార్థులను బృందాలుగా గుర్తించి నిర్దేశిత ప్రాంతానికి పంపిస్తారు.

జనం ఇసుక లారీల కింద చావాల్సిందేనా?

» ఇసుక మాఫియా నుంచి కాపాడలేరా?: ఉత్తమ్

హైదరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : కేసీఆర్ పాలనలో జనం ఇసుక లారీల కింద చావాల్సిందేనా... ఇసుక మాఫియా నుంచి ప్రజలను కాపాడలేరా అని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. ఇదే విషయమై రాజ్‌భవన్‌లో శుక్రవారం గవర్నర్ నరసింహన్‌ను కలిసి కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ ఇసుక మాఫియాతోపాటు మంద కృష్ణ అక్రమ అరెస్టుపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరామన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా కారణంగా పర్యావరణం దెబ్బతింటోందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఇసుకపై రూ.60 కోట్ల ఆదాయం వస్తే, ఇప్పుడు రూ.600కోట్లు వస్తోందని అసెంబ్లీలో ప్రభుత్వం నిసిగ్గుగా చెప్పుకుంటోందన్నారు. ఇసుక మాఫియా కామారెడ్డి జిల్లాలో ఒక వీఆర్ఏను చంపేస్తే, సహజ మరణమని.. తాగి చనిపోయాడని హేళన చేయడం బాధాకరమన్నారు. అదే నిజమైతే పోలీసులతో గ్రామాన్ని దిగ్బంధించి.. మృతుడి కుటుంబ సభ్యులతో బేరసారాలు ఎందుకు సాగిస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మంద కృష్ణ శాంతియుతంగా నిరసన చేస్తుంటే, అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారని విమర్శించారు.

సాయిలు కాందారే!

వంతులవారీగానే విధుల నిర్వహణ.. ఆయన చిన్నాన్న, నాన్న ఏడాది ఏడాది

'అతను వీఆర్ఏ కాదు. అసలు ప్రభుత్వ ఉద్యోగే కాదు. ట్రాక్టర్‌తో గుద్దించి చంపింది వాస్తవం కాదు'

.. రాజ్‌భవన్లో కాంగ్రెస్ నేతలతో శుక్రవారం గవర్నర్ నరసింహన్

'జిల్లా కలెక్టరుకు ఫోన్ చేసి వాస్తవాలు తెలుసుకున్నా. ఆ ఘటనలో చనిపోయిన సాయిలు వీఆర్ఏ కాదు'

.. తెలంగాణ భవన్లో విలేకరులతో మంత్రి కేటీఆర్

సాయిలు అసలు వీఆర్ఏనే కాదు. ఆయన చిన్నాన్న నారాయణ మార్తాండ గ్రామం వీఆర్ఏగా పని చేస్తున్నాడు.

.. ఘటనా స్థలాన్ని పరిశీలించిన తర్వాత కలెక్టర్, ఎస్పీ

» తండ్రికి అనారోగ్యంతో సాయిలు బాధ్యతలు
» ఎనిమిది నెలలుగా ఆయనే విధుల్లో
» పిట్లం మండలంలో 70 మంది ఇదే తరహాలో
» ఉన్నతాధికారుల వ్యాఖ్యలపై స్థానికుల విస్మయం
» ఇక్కడి నుంచి ఇసుక రవాణా లేదన్నదీ కాకమ్మ కథే
» పోలీసుల ఎదుటే ఇసుక, ఇటుక ట్రాక్టర్ల డ్రైవర్ల వాగ్వాదం
» తొలుత నేను కాదంటే నేను కాదంటూ స్పష్టీకరణ
» ఎస్సై విచారణ తర్వాత అంగీకరించిన ఇటుక ట్రాక్టర్ డ్రైవర్

... గవర్నర్ నుంచి ఎస్పీ వరకూ ప్రతి ఒక్కరూ సాయిలు అసలు కాందార్ (వీఆర్ఏ) కాదని చెబుతున్నారు. ఇంతకీ సాయిలు కాందారా కాదా!? ఈ ప్రశ్నకు ముమ్మాటికీ 'ఔను' అనే అంటున్నారు స్థానికులు, స్థానిక అధికారులు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారేగాం గ్రామానికి చెందిన బోయిని సాయిలు అసలు కాందారే కాదని చెప్పడంతో అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఏళ్ల తరబడి వాళ్ల కుటుంబమే కాందార్ విధులు నిర్వహిస్తోందని చెబుతున్నారు. నిజానికి, గ్రామాల్లో కాందార్లు వంతులవారీగానే విధులు నిర్వహిస్తారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉంటే, ఒక్కొక్కరు వంతుల వారీగా పని చేస్తారు. ఇందులో భాగంగానే, సాయిలు చిన్నాన్న నారాయణ తదనంతరం సాయిలు నాన్న శివయ్య వంతు వచ్చింది. ఒక్కొక్కరు ఏడాదిపాటు కాందార్ విధులు నిర్వహిస్తుంటారు. శివయ్యకు అనారోగ్యంగా ఉండడంతో గత ఎనిమిది నెలలుగా ఆయన బదులు విధుల్లో సాయిలు ఉన్నాడు. ఒక్క పిట్లం మండలంలోనే ఇలా మొత్తం 70 మంది కాందార్లు వంతులవారీగా విధులు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు సైతం ధ్రువీకరించారు. వాళ్లంతా ఇప్పుడు కాందార్లు కాకుండాపోతారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇక, సాయిలు వంతుల వారీగా విధులు నిర్వహిస్తున్నాడని స్వయానా తహసీల్దార్, గ్రామ సర్పంచ్, వీఆర్వో 'ఆంధ్రజ్యోతి'కి వెల్లడించారు. ఇదే విషయంపై 'ఆంధ్రజ్యోతి' తహసీల్దార్ కోదండ రాంరెడ్డిని వివరణ కోరగా, సాయిలు తన చిన్నాన్న నారాయణ వంతు తర్వాత విధులు నిర్వహిస్తున్న మాట వాస్తవమేనని ఒప్పుకోవడం గమనార్హం. అంతేనా, కాకివాగు ఇసుక క్వారీలు ఉన్న ప్రాంతం కాదని.. ఇక్కడి నుంచి ఇసుకను తీసుకెళ్లే ప్రసక్తే లేదని శుక్రవారం విలేకరుల సమావేశంలో కలెక్టర్, ఎస్పీ చెప్పారు. క్షేత్రస్థాయి వాస్తవాలు ఇందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ఘటన జరిగినరోజు రాత్రి కూడా ఆ మార్గంలో ఓ ఇసుక ట్రాక్టర్ వెళ్లింది. అయితే, ఈ ఇసుకను సాయిలు మృతదేహం ఉన్న ప్రదేశానికి కొద్ది దూరంలో పొలాల్లో పారబోశారు. ఆ తర్వాత దానినే ఎత్తివేయించారు. ఇదే విషయాన్ని పోలీసులకు డ్రైవర్ స్పష్టం చేశారు కూడా. ఇక, కాకి వాగు సమీపంలో ఇసుక కుప్పలు కనిపిస్తాయి. దానినిబట్టి ఈ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా సాగుతోందని స్పష్టమవుతోంది. పిట్లం మండల కేంద్రం నుంచి ఇటుక, ఇసుక ట్రాక్టర్లు కారేగాం, మార్దండ గ్రామాల మీదుగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలానికి వెళతాయి. అనుమతులు ఉన్న ట్రాక్టర్లు జాతీయయ రహదారి గుండా వెళితే, అక్రమంగా తరలించేవన్నీ ఈ గ్రామాల మీదుగా వెళతాయి. పలు వాగుల ద్వారా రాత్రిపూట తరలిస్తారు. ప్రమాదం జరిగినరోజు ఇసుక ట్రాక్టర్‌తోపాటు ఇటుక ట్రాక్టర్ కూడా ఈ మార్గంలో వెళ్లినట్లు అధికారులు ధ్రువీకరించారు. మరోవైపు, ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టి సాయిలు చనిపోయాడని ఆయన కుటుంబ సభ్యులు; ఇటుక ట్రాక్టర్ ఢీకొట్టి చనిపోయాడని అధికారులు చెబుతున్నారు. దాంతో, ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ దుర్గయ్య, ఇటుక ట్రాక్టర్ డ్రైవర్ అంబయ్యలను స్థానిక ఎస్సై పిలిపించి విచారించారు. ఈ సందర్భంగా పోలీసుల ఎదుటే ఇద్దరూ గొడవపడ్డారు. నేను కాదంటే నేను కాదని ఖండించారు. ఆ తర్వాత ఎస్సై ఇద్దరినీ ఓ గదిలోకి తీసుకెళ్లి విచారించారు. కొద్దిసేపటి తర్వాత బయటకు వచ్చిన ఇటుక ట్రాక్టర్ డ్రైవర్ అంబయ్య తానే యాక్సిడెంట్ చేశానని అంగీకరించడం గమనార్హం. – బాన్సువాడ

నా చిన్నప్పటి నుంచీ వంతుల వారీగానే

నేను చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. కాందార్లు వంతుల వారీగానే విధులు నిర్వహిస్తున్నారు. ఏళ్ల తరబడి వంశ పారంపర్యంగా కాందార్ల వ్యవస్థ కొనసాగుతోంది. సాయిలు కాందార్‌గా విధులు నిర్వహించిన మాట వాస్తవమే.

– రామకృష్ణ, సర్పంచ్, మార్ధండ

వంతులవారీగా కాందార్ వ్యవస్థ నడుస్తోంది

కాందార్ వ్యవస్థ పిట్లం మండలంలో వంతుల వారీగానే కొనసాగుతోంది. మండలంలో 70 మంది కాందార్లు వంశ పారంపర్యంగా విధులు నిర్వహిస్తున్నారు. సాయిలు కూడా ఆయన చిన్నాన్న వంతుకు కాందార్ విధులు నిర్వహించాడు.

– కోదండ రాంరెడ్డి, తహసీల్దార్, పిట్లం

మార్ధండ కాందార్ విధుల్లో సాయిలు

సాయిలు మార్ధండలో కాందార్‌గా విధులు నిర్వహించే వాడు. ఆరోజు కూడా తహసీల్దార్ కార్యాలయంలో నైట్ డ్యూటీ ఉండింది. గత కొన్ని సంవత్సరాలుగా పిట్లం మండలంలో వంతుల వారీగానే కాందార్ వ్యవస్థ కొనసాగుతోంది. – తుల శ్రీనివాస్, వీఆర్వో (మార్ధండ)

సాయిలు వీఆర్ఏ కాదు

» గుద్దింది ఇసుక ట్రాక్టర్ కానే కాదు
» రాష్ట్ర మంత్రి కేటీఆర్ వెల్లడి
» మద్యం మత్తుతో రోడ్డుపై పడక
» ఇటుక అన్‌లోడ్ చేసిన ట్రాక్టరే తొక్కింది
» కాకివాగులో దొరికేది కాకిరాయే
» జిల్లా కలెక్టర్, ఎస్పీ వివరణ

హైదరాబాద్-కామారెడ్డి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాలో ఇసుక మాఫియా ఇసుక ట్రాక్టర్‌తో గుద్దించి గ్రామ వీఆర్ఏ సాయిలును చంపించిందన్న మీడియా వార్తల్లో, కాంగ్రెస్ నేతల ఆరోపణల్లో నిజం లేదని రాష్ట్ర మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. "ఇవాళ పొద్దున్నే వార్తలు చూసి బాధ అనిపించింది. వీఆర్ఏను తొక్కేసిన ఇసుక మాఫియా... అని మీడియా రాసింది. వెంటనే కామారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి వాస్తవాలు తెలుసుకున్నా. ఆ ఘటనలో చనిపోయిన సాయిలు వీఆర్ఏ కాదు. ఆయన ఇసుక ట్రాక్టర్ గుద్దితే చనిపోలేదు. ఇటుక ట్రాక్టర్ తగిలి చనిపోయాడు' అని వివరించారు. కామారెడ్డి ఘటనలో చనిపోయిన సాయిలు వీఆర్ఏ అవునో...? కాదా..? చెప్పాలని కాంగ్రెస్ నేతలను డిమాండ్ చేశారు. మీడియా తప్పుడు వార్తలు రాసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మద్యం మత్తులో పడుకొన్నాడు: ఎస్పీ

ఇటుక ట్రాక్టర్ ఢీ కొనడంతోనే సాయిలు మృతి చెందాడని, ఇసుక ట్రాక్టర్ ఢీ కొనలేదని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఇందుకు ప్రత్యక్ష సాక్షులున్నారని చెప్పారు. కాకివాగు ఇసుక క్వారీలు ఉన్న ప్రాంతం కాదని, ఇక్కడ నుంచి ఇసుక తీసుకెళ్లే ప్రసక్తే లేదని అన్నారు. సాయిలు చిన్ననాన్న నారాయణ స్థానిక వీఆర్ఏగా పని చేస్తున్నాడని తెలిపారు. శుక్రవారం రాత్రి కామారెడ్డి కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. బుధవారం రాత్రి కారేగావ్ శివారుల్లో పంట పొలాల పక్కన ఉన్న దారిలో సాయిలు పడుకొని ఉన్నాడని తెలిపారు. అదే దారిన వెళ్లిన ఇటుక ట్రాక్టర్ తొక్కడం వల్ల మృతి చెందాడని చెప్పారు. ప్రమాదం జరగక ముందు మరో ట్రాక్టర్‌లో కాకివాగులోంచి నిర్మాణాలకు ఉపయోగపడని బటానీ సైజులో ఉండే ఇసుకనే తీసుకువెళ్లేందుకు ట్రాక్టర్ యజమాని గుట్టి హన్మాండ్లు, డ్రైవర్ సలీమ్, కూలీలు గంగాధర్, శివకుమార్, విజయ, సాయిలు ప్రయత్నించారని కలెక్టర్ తెలిపారు. ఇసుక ఇళ్ల నిర్మాణాలకు ఉపయోగపడదని గ్రహించి వీరు ఇసుకను అక్కడే వదిలేసి వెళ్లినట్లు చెప్పారు. ఎర్ర అంబయ్య అనే డ్రైవర్ ఇటుకలను అన్‌లోడ్ చేసి తిరిగి వెళ్తుండగా చీకటిలో రోడ్డుపై సాయిలు పడుకొని ఉండడంతో ట్రాక్టర్‌కు లైట్లు లేని కారణంగా అతని మీద నుంచి ఎక్కించడంతో మృతి చెందాడన్నారు. డ్రైవర్ అంబయ్య, యజమాని దుర్గయ్యలు పిట్లం పోలీసు స్టేషన్‌కు వచ్చి లొంగిపోయారని చెప్పారు. ఎస్పీ శ్వేతారెడ్డి మాట్లాడు తూ, సాయిలు మద్యం మత్తులో రహదారిలో పడుకొని ఉండడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. పోస్టుమార్టం రిపోర్ట్‌లో అదే తేలిందన్నారు.



ఘటనాస్థలిని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

'వీఆర్ఏ' ట్రాక్టర్ డ్రైవర్లు అరెస్టు

బాన్సువాడ, జనవరి 5 : కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారేగావ్ శివారులో బుధవారం రాత్రి వీఆర్ఏ సాయిలును ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లను అరెస్టు చేశారు. వీఆర్ఏను ఢీకొట్టిన ఇటుక ట్రాక్టర్ డ్రైవర్ అంబయ్యతో పాటు మరో ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ దుర్గయ్యను అదుపులోకి తీసుకున్నామని శుక్రవారం బాన్సువాడ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రాత్రి కొడప్‌గల్ వద్ద ఉన్న ఇటుకబట్టి నుంచి దామరగిద్దకు ఇటుక లోడ్ దించేసి.. తిరిగొస్తున్న సమయంలో సాయిలును ఢీకొట్టినట్టు తమ విచారణలో తేలిందన్నారు. ఐపీసీ 304 (ఎ) సెక్షన్ కింద అంబయ్యపై కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు. కాగా, వీఆర్ఏ మృతిచెందిన ఘటనాస్థలిని కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతారెడ్డి పరిశీలించారు.



వ్యవసాయ రంగంపై సమీక్షలో సీఎం కేసీఆర్, మంత్రులు

'మద్దతు'పై పోచారం కమిటీ

మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు.. ఈటల, తుమ్మల, హరీశ్, జగదీశ్, మహేందర్‌రెడ్డి సభ్యులు

» ఈ ఏడాది సాగుకు ప్రత్యేక బడ్జెట్
» పెట్టుబడి, ధర మద్దతు అందులోనే
» రైతు సమితుల నుంచే పంట కొనుగోలు
» నష్టం వస్తే ప్రభుత్వమే భరిస్తుంది
» ప్రతి పంటకూ మద్దతు ధర ఉండాలి
» దీనిపై కేంద్రంతో మాట్లాడతాం
» ముఖ్యమంత్రి కేసీఆర్ వెల్లడి



హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వ్యవసాయ పెట్టుబడి మద్దతు పథకం అమలుపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైంది. వ్యవసాయ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఈ ఉపసంఘం పని చేస్తుంది. పథకాన్ని ఎలా అమలు చేయాలి? రైతులకు డబ్బులు నేరుగా అందించాలా? బ్యాంకుల ద్వారా అందించాలా? సాగు భూముల గుర్తింపు ఎలా? ఏ ప్రాతిపదికన పెట్టుబడి అందించాలి? వంటి అంశాలను ఉపసంఘం అధ్యయనం చేస్తుంది. మంత్రులు ఈటల రాజేందర్, హరీష్‌రావు, తుమ్మల నాగేశ్వర్‌రావు, జగదీష్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి సభ్యులుగా ఉంటారు. పెట్టుబడి మద్దతు పథకం అమలుపై ప్రగతి భవన్‌లో శుక్రవారం సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. ఉపసంఘాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ, రైతుకు వ్యవసాయ పెట్టుబడి పథకం వచ్చే ఖరీఫ్ నుంచే అమలవుతుందని ప్రకటించారు. ఎకరానికి రూ.4 వేలు చొప్పున మే 15 నాటికి రైతులకు అందిస్తామన్నారు. పండించిన పంటలకు మద్దతు ధర అందించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని చెప్పారు. మార్కెట్లో మద్దతు ధర రాకుంటే ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసే విధానం తీసుకురావాలని అధికారులకు సూచించారు. వ్యవసాయరంగాన్ని లాభసాటి చేయడానికి ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామన్నారు. సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని, చెరువులు పునరుద్ధరించామని, వ్యవసాయానికి 24 గంటలు కరెంటు ఇస్తున్నామని, ఎరువులు/విత్తనాల కొరత లేకుండా చేశామని, గోదాములు నిర్మించామని, ఎకరానికి రూ.8 వేల పెట్టుబడిని ఈ ఏడాది నుంచే అందిస్తున్నామని చెప్పారు. "వ్యవసాయదారులు తీవ్ర నిరాశా నిస్పృహల్లో ఉన్నారు. తమనెవరూ పట్టించుకోరనే, తమ ఖర్మ ఇంతేనన్న బాధలో వారున్నారు. అలాంటి రైతుల్లో ధైర్యం నింపాలి. అవసరమైన చేయూత అందించి అండగా నిలవాలి. ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల వల్ల కొంత మార్పు వచ్చింది. రైతులకు మేలు జరుగుతోంది" అన్నారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర విషయంలో అత్యంత పట్టుదల, కృత నిశ్చయంతో వ్యవహరిస్తామని ప్రకటించారు. వరి, మక్కల వంటి దిగుబడులకు కనీస మద్దతు ధర లభిస్తోందని, పత్తి లాంటి పంటల విషయంలోనే అనిశ్చితి నెలకొంటున్నదని వివరించారు. సీసీఐ కొనుగోలు చేస్తున్నప్పటికీ కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ పరిస్థితిని నివారించే వ్యూహం రూపొందించాలని పిలుపునిచ్చారు. "రైతు సమన్వయ సమితిల ద్వారా ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి పంటలను కొనగోలు చేసి, తిరిగి అమ్మాలి. నష్టం వస్తే ప్రభుత్వమే భరించాలి. రాష్ట్రంలో పండిన ప్రతీ పంట మార్కెట్‌నెట్ లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి" అన్నారు. మద్దతు ధరపై అధ్యయనం చేయడానికి మహారాష్ట్ర, కర్ణాటక లాంటి రాష్ట్రాల్లో పర్యటించాలని అధికారులు సూచించారు. మార్కెటింగ్ మంత్రి హరీశ్‌రావు నాయకత్వంలో దేశవ్యాప్తంగా మద్దతు ధరలకు సంబంధించిన విధానాలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. సంప్రదాయ పంటలే కాకుండా పసుపు, మిర్చి, పత్తి లాంటి వాణిజ్య పంటలకు, మామిడి, నిమ్మ, బత్తాయి లాంటి పండ్లకు కూడా మంచి ధర రావాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు.

ఆహారపు అలవాట్లపై అధ్యయనం

రాష్ట్రంలో ప్రజల ఆహారపు అలవాట్లపై కేంద్ర ప్రభుత్వరంగ సంస్థతో అధ్యయనం చేయిస్తున్నామని సీఎం కేసీఆర్ తెలిపారు. అధ్యయన నివేదిక ఆధారంగా క్రాప్ కాలనీలు నిర్ధారించి, పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. మంచి మార్కెట్ ఉన్న పంటలకు సంబంధించి నాణ్యమైన రకాల విత్తనాలను ఎంపిక చేసుకొని సాగు చేయాలని రైతులను కోరతామన్నారు. కల్తీ విత్తనాలను అరికట్టేందుకు పీడీ చట్టాన్ని తెచ్చామని చెప్పారు. విత్తనాల తయారీదారులు, అమ్మకందారుల వివరాలు, ఫోటోలు ముందే సేకరించి పెట్టుకోవాలని, ఎక్కడ ఏ పొరపాటు జరిగినా వెంటనే స్పందించాలని సూచించారు. ఎరువుల కొరత రాకుండా స్టాకు పెట్టుకున్నప్పటికీ ఏ ఇబ్బందీ రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో 53 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యం కలిగిన గోదాములుంటాయని చెప్పారు. పంటకు చీడ, పీడలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. పంటల లెక్కలు వ్యవసాయ శాఖ వద్ద పక్కాగా ఉండాలని, రెవెన్యూ శాఖపై ఆధారపడవద్దని అనానరు. సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించే విషయంలో మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారథి నేతృత్వంలోని అధికారులు విశేష కృషి చేశారని సీఎం అభినందించారు. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులతో పాటు, పాలమూరు-రంగారెడ్డి, కాళేశ్వరం, సీతారామ, దేవాదుల ప్రాజెక్టుల పనులను వేగంగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్న మంత్రి హరీశ్‌రావును, అధికారులనూ ప్రశంసించారు. విద్యుత్ రంగంలో అత్యుత్తమ సేవలందించి కేంద్ర ప్రభుత్వం ద్వారా సిబిఐపి అవార్డు అందుకున్న జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావునూ అభినందించారు.

ఈ ఏడాది వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్

ఈ ఏడాది నుంచి వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెడతామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. పెట్టుబడి సాయం, పంటల మద్దతు నిధులను ఈ బడ్జెట్లో చూపిస్తామన్నారు. రైతుల విషయంలో నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. మద్దతు ధర విషయంలో కేంద్రం మరింత ఉదారంగా వ్యవహరించాల్సి ఉందని, వరి, మక్కలకు క్వింటాలుకు కనీసం రూ.2 వేల మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలో పండే ప్రతి పంటకూ మద్దతు ధర ప్రకటించేలా కేంద్రం విధానం ఉండాలని కోరారు. కేంద్రంతో మాట్లాడతామని, పార్లమెంటులో కూడా లేవనెత్తుతామని ప్రకటించారు. మొదటి దశ భూముల రికార్డుల ప్రక్షాళన పూర్తయిందని సీఎం కేసీఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 71,75,096 వ్యవసాయ భూమి ఖాతాలు, 1,42,12,826.17 ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్నట్లు లెక్కకొచ్చిందని తెలిపారు. వీలైనంత తొందరలో రైతులకు కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. భూముల మ్యుటేషన్ అధికారం కూడా ఎమ్మార్వోలకే అప్పగిస్తున్నామని, ఆర్డీవోల దగ్గరికి వెళ్లాల్సిన అవసరం లేదని చెప్పారు.

గంగిరెద్దులను ఆడిస్తే బిచ్చగాళ్లమా?

» అరెస్టు చేస్తున్నారంటూ సంఘం ఫిర్యాదు
» సీఎం దృష్టికి తీసుకెళ్తానన్న ఈటల



హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): గంగిరెద్దులను ఆడించుకుంటూ జీవనం సాగిస్తున్న తమను పోలీసులు బిచ్చగాళ్లుగా చిత్రీకరించి అరెస్టులు చేస్తున్నారని గంగిరెద్దుల సంఘం ఆరోపించింది. దీంతో సంక్రాంతికి గంగిరెద్దులను ఆడించడం కష్టమవుతుందని పేర్కొంది. న్యాయం చేయాలంటూ గంగిరెద్దుల సంఘం నాయకులు శుక్రవారం సచివాలయంలో ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌ను కలిశారు. ఈ సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చారు. "భిక్షాటన మంచిది కాదు. కొందరు గ్రామాల్లో గంగిరెద్దుల వాళ్లను తీసుకొచ్చి వ్యాపారం చేసే దుర్మార్గులు తయారయ్యారు. భిక్షాటన చేసే వారికి పునరావాసం కల్పిస్తాం. శరణాలయాలు పెడ్తాం." అని మంత్రి అన్నారు. గంగిరెద్దులను ఆడించడం వారి ప్రధాన వృత్తి అని, సంప్రదాయాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.

ఇది ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమ సంవత్సరం

ఈ ఏడాదిని రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమ సంవత్సరంగా అమలు చేస్తామని ఆర్థిక మంత్రి ఈటల అన్నారు. ఈ నెల మూడో వారంలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీసీలకు కొత్త పథకాలు ప్రారంభిస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందన్నారు. శుక్రవారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ కొత్త పథకాలపై మంత్రులు జోగురామన్న, చందూలాల్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, జగదీశ్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శులు అశోక్ కుమార్ తదితరులతో ఈటల సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. కొత్త ఏడాదిలో ఐదు అంశాలపై కొత్త పథకాలు అమలుకు ప్రణాళికను రూపొందించామన్నారు. జోగురామన్న నాయకత్వంలో అన్ని కుల సంఘాలు, అధికారులతో సమావేశం నిర్వహించి సిద్ధం చేసిన నివేదికను సీఎం కేసీఆర్‌కు సమర్పిస్తామన్నారు. సంచార జాతులు, రజక, నాయి బ్రాహ్మణ, విశ్వకర్మలకు వృత్తుల వారీగా రుణాలిచ్చేందుకు నివేదిక సిద్ధం చేశామన్నారు. సీఎం ఆమోదించగానే రుణాలిస్తామన్నారు.

ఉద్యోగాలు కల్పించే ఏజెన్సీగా న్యాక్

» అధికారులకు తుమ్మల ఆదేశం



హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఏజెన్సీగా న్యాక్‌ను(జాతీయ నిర్మాణ సంస్థ) తీర్చిదిద్దాలని అధికారులను రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శిక్షణ తీసుకున్న నిరుద్యోగ యువతకు దేశ, విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన న్యాక్ కార్యనిర్వాహక కమిటీ సమావేశానికి న్యాక్ కో-చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, ముఖ్య కార్యదర్శి సునీల్ శర్మ, న్యాక్ డైరెక్టర్ జనరల్ కె.భిక్షపతి, సీఈలు లింగయ్య, నాగేందర్, బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ సుగుణాకర్‌రావు, న్యాక్ డైరెక్టర్లు పాల్గొన్నారు. గత సెప్టెంబరు నాటికి సమర్పించిన ఆర్థిక గణాంకాల నివేదికకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. న్యాక్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సంస్థగా రూపొందించాలని, జిల్లాల్లో ఉన్న కేంద్రాలను మరింత బలోపేతం చేయాలన్నారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో రెండు జాతీయ సమావేశాల నిర్వహణకు, క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్‌ను బలోపేతం చేసేందుకు సామాగ్రి, యంత్రాల సేకరణకు ఆమోదం తెలిపారు. మరోవైపు 1997లో న్యాక్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు 3.76 లక్షల మంది శిక్షణ పొందారు. ఈ ఏడాది 7,959 మందికి శిక్షణ ఇచ్చారు. జీహెచ్ఎంసీలో సైట్ ఇంజినీర్లుగా పనిచేసేందుకు 350 మంది సివిల్ ఇంజినీర్లకు శిక్షణ ఇచ్చి ఔట్‌సోర్సింగ్‌లో నియమించారు. ప్రతిపాదిత 15 అంతస్తుల భవనం కోసం ఆర్కిటెక్చర్ అండ్ ఇంజినీరింగ్ సర్వీసెస్‌ను న్యాక్ అందిస్తోంది. కాగా, న్యాక్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు 12% పెంపు, ఉద్యోగి రవాణా భత్యం నెలకు రూ.250 పెంపు ఆమోదం కోసం ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు పంపించామని మంత్రి తుమ్మల తెలిపారు.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
184.85 ↑	54.05 ↑	85 ↑	25 ↑		
34153.85	10558.85	29575	38725	63.37	67.67

ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)

త్వరలో కొత్త పది రూపాయల నోటు

ముంబై : రిజర్వ్ బ్యాంక్ త్వరలో మహాత్మాగాంధీ సిరీస్‌లో చాక్లెట్ బ్రౌన్ రంగులో కొత్త పది రూపాయల నోట్లను ప్రవేశపెట్టనుంది. ఈ నోట్లకు ముందు భాగంలో ఎప్పటిలాగానే మహాత్మాగాంధీ బొమ్మ, అశోక స్తూపం ఉంటాయి. వెనుక భాగంలో భారత సంస్కృతికి దర్పణం పట్టే కోణార్క్ సూర్య దేవాలయాన్ని ముద్రించారు. ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ సంతకంతో మహాత్మా గాంధీ కొత్త సిరీస్‌లో 10 రూపాయల నోట్లు త్వరలో విడుదల చేయనున్నట్టు ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది.



వెనుక భాగంలో కోణార్క్ సూర్య దేవాలయంతో పాటు స్వచ్ఛభారత్ లోగో, నినాదం, లాంగ్వేజ్ ప్యానెల్, నోట్ల ముద్రణ సంవత్సరం ఉంటాయి. ఈ కొత్త నోట్లతో పాటుగా ఇప్పటివరకు మార్కెట్లో ఉన్న అన్ని 10 రూపాయల నోట్లు చలామణిలో ఉంటాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్ తెలిపింది.

కనీస నిల్వ, పెనాల్టీపై పునరాలోచన

రెండింటినీ తగ్గించే అవకాశం

SBI: Instantly NEW, Yet Instantly RECOGNISABLE!

ముంబై : సేవింగ్స్ (పొదుపు) ఖాతాలో నెలవారీగా ఉంచాల్సిన కనీస సగటు నిల్వను భారీగా పెంచడంతోపాటు కనీస నిల్వ లేకుంటే ముక్కుపిండి జరిమానాను వసూలు చేస్తున్నందుకు తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) పునరాలోచనలో పడింది. కనీస నిల్వ మొత్తంతోపాటు జరిమానాగా విధించే చార్జీలను తగ్గించే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు శుక్రవారం నాడు ఎస్‌బిఐ మేనేజింగ్ డైరెక్టర్ (రిటైల్, డిజిటల్ బ్యాంకింగ్) పికె గుప్తా తెలిపారు. నెలవారీ సగటు నిల్వ అంశాన్ని సమీక్షిస్తూ ఉన్నామని, గత అక్టోబరులో కొంత మేర తగ్గించామని చెప్పారు. మళ్లీ ఇప్పుడు సగటు నిల్వ అంశాన్ని సమగ్రంగా సమీక్షిస్తున్నామని తెలిపారు. ఖాతాలో కనీస నిల్వ, జరిమానాలకు సంబంధించి త్వరలోనే ప్రకటన చేస్తామన్నారు. సేవింగ్స్ ఖాతాల్లో నెలవారీ సగటు నిల్వ ఉంచనందుకు కస్టమర్లకు జరిమానా విధించడం వల్ల ఎస్‌బిఐకి 1,771 కోట్ల రూపాయలకు పైగా లాభం వచ్చింది. ఈ నేపథ్యంలో ఎస్‌బిఐపై అన్ని వైపుల నుంచి విమర్శలు వస్తున్నాయి.

ప్రస్తుతం ఎస్‌బిఐలో 40.5 కోట్లకు పైగా సేవింగ్స్ ఖాతాదారులున్నారు. సేవింగ్స్ ఖాతాల్లో నెలవారీ సగటు నిల్వను పెంచడంతోపాటు నిర్దేశిత నిల్వ లేకుంటే జరిమానా విధించే పద్ధతిని గత ఏప్రిల్ నుంచి ఎస్‌బిఐ అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లోని ఎస్‌బిఐ ఖాతాదారులు నెలవారీగా సగటు నిల్వ కింద తమ ఖాతాల్లో 3,000 రూపాయలు ఉంచాలి. లేకుంటే 30-50 రూపాయలు, పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో అయితే 1,000 రూపాయలు తప్పనిసరి. లేకుంటే (20-40 రూపాయలు, పన్ను) జరిమానా చెల్లించాల్సిందే. అయితే చాలా మంది ఖాతాదారులు నిర్దేశిత నిల్వను తమ ఖాతాల్లో ఉంచలేకపోయారు. ఫలితంగా గత ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు మధ్య కాలంలో ఎస్‌బిఐ వారికి జరిమానాలు విధించడం వల్ల 1,771.67 కోట్ల రూపాయలు వచ్చాయి. ఇది ఎస్‌బిఐ ద్వితీయ త్రైమాసికంలో ఆర్జించిన లాభంకన్నా ఎక్కువ కావడం గమనార్హం.



రెనో క్విడ్‌లో 2018 ఎడిషన్

›› గరిష్ఠ ధర రూ.3.87 లక్షలు

న్యూఢిల్లీ: దేశీయ వాహన మార్కెట్లోకి రెనో క్విడ్‌లో కొత్త వేరియంట్ విడుదలైంది. దీని ధర రూ.2.67 లక్షల నుంచి రూ.3.87 లక్షల (ఢిల్లీ షోరూమ్) స్థాయిలో ఉంది. క్విడ్ లివ్ ఫర్ మోర్ రీలోడెడ్ 2018 ఎడిషన్ పేరుతో ఎంట్రీ ఇచ్చిన ఈ కారులో రివర్స్ పార్కింగ్ సెన్సార్లతోపాటు 10 కొత్త ఫీచర్లను పొందుపర్చినట్టు రెనో ఇండియా శుక్రవారం విడుదల చేసిన స్టేట్‌మెంట్‌లో వెల్లడించింది. కొత్త ఏడాది ఎడిషన్ 0.8ఎల్, 1.0ఎల్ ఎస్‌సిఇ(స్మార్ట్‌కంట్రోల్ ఎఫిషియెన్సీ) పవర్ ట్రెయిన్స్‌తోపాటు మాన్యువల్ అండ్ ఆటోమేటెడ్ ట్రాన్స్‌మిషన్ ఫీచర్లతో లభించనుంది.

కొత్త ఏడాది తొలి ర్యాలీ

క్యు3 ఆదాయాల ఆశలతో కొత్త రికార్డులు.. సెన్సెక్స్ 184 పాయింట్లు అప్

ముంబై : అంతర్జాతీయ మార్కెట్ల నుంచి అందిన బుల్లిష్ సంకేతాలతో పాటు కార్పొరేట్ రంగం మూడో త్రైమాసికం ఫలితాలు ప్రోత్సాహకరంగానే ఉండవచ్చునన్న అంచనాలు కొద్ది రోజులుగా స్తబ్దంగా ఉన్న మార్కెట్లో ఉత్తేజం నింపాయి. అమెరికాకు చెందిన డోజోన్స్ పారిశ్రామిక ఇండెక్స్ తొలిసారిగా 25000 పాయింట్ల స్థాయిని తాకడం, బ్యాంకులకు అదనంగా 80 వేల కోట్ల రూపాయల మూలధనం అందించేందుకు ప్రభుత్వం పార్లమెంటులో తీర్మానం ప్రవేశపెట్టడం కూడా మార్కెట్ సెంటిమెంట్ పుంజుకునేందుకు దోహదపడింది. విదేశీ ఇన్వెస్టర్లు, దేశీయ ఇన్వెస్టర్లు నిలకడగా కొనుగోళ్లు సాగిస్తూ ఉండడంతో ఏర్పడిన లిక్విడిటీ కూడా మార్కెట్ ర్యాలీకి దోహదపడింది. ఈ సానుకూలతల నడుమ 2018 సంవత్సరంలో తొలిసారిగా స్టాక్ ఇండెక్స్‌లు కొత్త రికార్డులు నమోదు చేశాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ స్టాక్‌లు కూడా ఈ ర్యాలీలో భాగస్వాములయ్యాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 34188.85 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకి చివరికి 184.21 పాయింట్ల లాభంతో 34153.85 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 10566.10 పాయింట్లను తాకి చివరికి 54.05 పాయింట్ల లాభంతో 10558.85 పాయింట్ల వద్ద క్లోజయింది. ఇండెక్స్‌లు రెండూ డిసెంబరు చివరి వారంలో సాధించిన రికార్డులన్నింటినీ చెరిపేసి కొత్త రికార్డులు నెలకొల్పాయి. స్టాక్ ఇండెక్స్‌లు వరుసగా ఐదో వారం లాభాల్లో ముగిశాయి. ఈ వారంలో సెన్సెక్స్ 97.02 పాయింట్లు, నిఫ్టీ 28.15 పాయింట్లు లాభపడ్డాయి.

ఐడియా దూకుడు

వొడాఫోన్‌తో విలీనానికి ముందే 6,750 కోట్ల రూపాయలు సమీకరించనున్నట్టు ప్రకటించడంతో ఐడియా సెల్యులార్ షేరు 11 శాతం లాభపడింది. ఈ షేరు లాభాలతో ముగియడం వరుసగా ఇది రెండో రోజు. బిఎస్ఇలో ఈ షేరు 10.67 శాతం పెరిగి 115.65 రూపాయల వద్ద ముగియగా ఎన్ఎస్ఇలో 10.76 శాతం లాభపడి 115.80 రూపాయల వద్ద ముగిసింది. బిఎస్ఇలో ఇంట్రాడేలో ఈ షేరు 13 శాతం లాభపడి 118 రూపాయల వరకు దూసుకుపోయింది.



- సెన్సెక్స్ షేర్లలో యస్ బ్యాంక్ 5.03 శాతం లాభంతో ర్యాలీలో కీలక పాత్ర పోషించింది. అదానీ పోర్ట్స్ (3.71 శాతం) భారతి ఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, డాక్టర్ రెడ్డీస్, హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్, ఏషియన్ పెయింట్స్, టిసిఎస్, టాటా స్టీల్, ఐటిసి, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి, బజాజ్ ఆటో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, కోల్ ఇండియా, రిలయన్స్, కోటక్ బ్యాంక్, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్, ఎన్‌టిపిసి, మహీంద్రా షేర్లు 3 శాతానికి పైగా లాభపడిన షేర్లలో ఉన్నాయి.
- రంగాల వారీగా బిఎస్ఇ టెలికాం ఇండెక్స్ గరిష్ఠంగా 2.75 శాతం లాభపడగా కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసిజి, హెల్త్‌కేర్, ఆటో ఇండెక్స్‌లు కూడా లాభాల్లో పాలు పంచుకున్నాయి.
- ఇంత ఉత్సాహపూరిత వాతావరణంలో కూడా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఒసి షేర్లు ఒక శాతం పైగా నష్టాలతో ముగిశాయి.
- సెబి గణాంకాల ప్రకారం గురువారం విదేశీ ఇన్వెస్టర్లు 212.05 కోట్ల రూపాయలు, దేశీయ ఇన్వెస్టర్లు 325.24 కోట్ల రూపాయల విలువ గల షేర్లు కొనుగోలు చేశారు.
- ఉత్తమ్ గాల్వాలో 2.38 శాతం వాటాలను విక్రయించినట్టు ఎరిస్కా ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ప్రకటించింది. బుధవారం ఈ లావాదేవీ జరిగిందని, ఒక్కో షేరు 21.76 రూపాయలకు విక్రయించామని ఉత్తమ్ గాల్వా బిఎస్ఇకి పంపిన ప్రకటనలో

ఈ ఏడాది రూ.2.2 లక్షల కోట్లు



దేశీయ స్టాక్‌మార్కెట్లోకి ఈ ఏడాది ఎఫ్‌పిఐలు వెల్లువెత్తుతాయని ఇక్రా అంచనా వేసింది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు నాలుగు రెట్లు పెరిగి 2.2 లక్షల కోట్లు రావచ్చునని తాజా నివేదికలో తెలిపింది. 2016-17 సంవత్సరంలో దేశీయ మార్కెట్లలోకి వచ్చిన విదేశీ పెట్టుబడులు 48,400 కోట్ల రూపాయలే. ప్రధానంగా డెట్‌లోకి పెట్టుబడులు వచ్చే ఆస్కారం ఉన్నట్టు ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్తిక్ శ్రీనివాసన్ అంచనా వేశారు.

తెలిపింది.

ఎల్ అండ్ టి హైడ్రోకు రూ.1,483 కోట్ల ఆర్డర్

ఎల్ అండ్ టి అనుబంధ సంస్థ ఎల్ అండ్ టి హైడ్రోకార్బన్ ఇంజనీరింగ్‌కు ప్రభుత్వ రంగ ఆయిల్ దిగ్గజం ఒఎన్‌జిసి నుంచి 1,483 కోట్ల రూపాయల ఆర్డర్ లభించింది. ఈ కాంట్రాక్టును 2019 మే నాటికి పూర్తి చేయాల్సి ఉంటుందని ఎల్ అండ్ టి తెలిపింది.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	30,540	---	---	30,380	29,590
క్రితం ముగింపు	30,360	30,400	30,430	---	29,460
22 క్యారెట్లు	28,280	---	---	28,150	28,180
క్రితం ముగింపు	28,110	28,300	27,990	---	28,060
వెండి (కిలో)	39,900	---	---	39,800	42,000
క్రితం ముగింపు	39,600	40,200	39,800	---	41,900

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.55 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	395.00	చిత్తూరు	398.00
వరంగల్	397.00	చెన్నై	405.00
విజయవాడ	393.00	నమక్కల్	395.00
గోదావరి	393.00	బెంగళూరు	395.00
విశాఖపట్నం	400.00	ముంబై	437.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	86.00	విజయవాడ	86.00
కరీంనగర్	88.00	గుంటూరు	86.00
వరంగల్	86.00	ఒంగోలు	88.00
మహబూబ్‌నగర్	86.00	చిత్తూరు	70.00
కర్నూలు	86.00	నెల్లూరు	79.00
విశాఖపట్నం	82.00	అనంతపురం	81.00
గోదావరి	84.00		

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	57.64	66.83
పౌండ్	78.17	90.66
యూరో	69.58	80.71
ఆస్ట్రేలియా డాలర్	45.26	52.36
బహ్రెయిన్ దినార్	156.09	178.87
కువైట్ దినార్	173.71	216.25
ఒమని రియాల్	152.85	174.88
సౌదీ రియాల్	15.32	18.17
సింగపూర్ డాలర్	43.43	51.44
యుఎఇ దిరమ్	15.69	18.34



ఈ ఏడాది దేశీ ఐటి వ్యయం 2.33 లక్షల కోట్లు

న్యూఢిల్లీ : ఈ ఏడాదిలో దేశీయంగా ఐటి వ్యయం 11.6 శాతం మేర పెరిగి 2,33,273 కోట్ల రూపాయలకు చేరుకునే అవకాశం ఉందని కోలజ్ ఏజ్ కన్సల్టింగ్ అంచనా వేస్తోంది. ప్రభుత్వం డిజిటల్ సర్వీసులను ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ఐటి వ్యయం వృద్ధికి అవకాశం ఏర్పడుతోందని తెలిపింది. గత ఏడాదిలో దేశీయ ఐటి వ్యయంలో వృద్ధి 12.9 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. అయితే 10.3 శాతం మాత్రమే వృద్ధి నమోదైంది. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి అమలు ఇందుకు కారణం. అయితే వీటి ప్రభావం తాత్కాలికమేనని కోలజ్ ఏజ్ కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు, సిఇఒ కపిల్ దేవ్ సింగ్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు దీర్ఘ కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపుతాయన్నారు. ఎంటర్‌ప్రైజ్, ప్రభుత్వ విభాగాల ఐటి వ్యయంలో 25 శాతం అనలిటిక్స్, మొబిలిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, ఇంకా ఆధునిక డిజిటల్ టెక్నాలజీల కోసం నమోదు కావచ్చని అంచనా. బడా, మధ్యస్థాయి ఇండియన్ కంపెనీలకు చెందిన సిఐఒలు లేదా ఐటి హెడ్‌ల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. బిగ్ డేటా అనలిటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మెషీన్ లర్నింగ్ అండ్ బోట్స్ వంటి ఆధునిక డిజిటల్ టెక్నాలజీలను సమకూర్చుకోవాలని చూస్తున్నట్టు ఈ అధ్యయనంలో పాల్గొన్న 60 శాతం సంస్థలు ఆసక్తిని వెల్లడించాయి.

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు (BSE)

ADITYA SPIN. 8.31(8.13)2547
AGRO TECH FO 747.95(727.5)3333
AISHWARYA TE 9.25(7.71)188418
ALPHAGEO (I) 931.9(928.85)5685
ALU FLUORIDE 140.7(139.4)22803
AMAR RAJA BA 862.3(839.85)40063
ANDHRA BANK 58.65(59.45)209443
ANDHRA CEMEN 14.54(13.98)252011
ANDHRA PETRO 64.25(61.2)156981
ANJANI PORTL 266.05(247.8)14970
ASTRA MICRO 121.3(118.9)81318
AUROB.PHARMA 671.1(668.65)94188
AVANTEL LTD 530(509.05)25259

AVANTI FEEDS 2694.1(2547.85)24922
B.N.RATHI SE 53(54.05)18281
BALAJI AMINE 660.45(618.85)39958
BAMBINO AGRO 321.5(317.65)3784
BARTRONICSIN 16.71(15.92)120120
BHAGIRA.CHEM 357.85(345.95)16381
BHAGYA INL 50.7(51.85)23896
BHARATFIN 1034.35(1001.3)51878
BNR UDYOG 30.2(30.85)90
CAMBRIDGE 86.3(84.65)425
CAT TECHN. 1.24(1.22)7704
CCHHL 19.05(20.05)192560
CCL PRODUCTS 302.75(299.8)8619

CELESTIAL 21.5(21.6)34064
CIL SECURITS 39.45(37.65)5165
COROM INTER 568(576.1)7436
CUBEX TUBING 28.8(28.15)2673
CYBERMATE 3.62(3.45)108487
CYIENT 576.4(575.9)122639
DANLAW TECH. 84.65(80.65)27877
DECAN CEMENT 644.45(602.65)14391
DHAN ROTO SP 44.4(44.95)1211
DIAMONPOWER 21.1(22.25)182059
DIVI'S LAB. 1105.15(1103.15)19494
DIVYA.GRANIT 111.45(106.15)3305
DQ ENT 19.8(18.9)65360

DR.REDDY'S 2467.35(2409.5)70815
EMPEE SUGARS 5.4(5.5)38394
EVEREST ORG. 149.1(138.05)31804
FACOR ALLOYS 4.28(4.15)1206000
FIRSTOBJ 15.35(15.6)5443
FOURTH GEN. 1.7(1.62)2340
GATI LTD. 138.85(137.1)302838
GAYATRI PROJ 214.95(212.75)67975
GENNEX LAB 6.1(6.04)536901
GMR INFRASTR 21.25(21.15)3360277
GODAVARI DRU 43.4(42.25)3915
GOLDST INFRA 209.05(205.85)44704
GOLDSTONE EN 14.1(14.65)29436

GRANULES (I) 139.35(134.9)234268
GVK POWERINF 20.1(20.1)1148405
HBL P SYS 73.5(72.8)194685
HERITGFOOD 830.95(825.2)2066
HINDUSTN BIO .42(.4)2435
I.C.S.A. IND 4.98(4.9)265929
INCAP LTD. 128.95(124.85)6364
IPAPPM 346.55(332.45)72438
IVRCL LTD 6.19(6.51)785335
KAKATIYA CEM 413.25(402.1)38991
KALLAM SPG. 26.15(26.8)40494
KARAN WOO-SN 1.1(1.05)2750
KAVERI SEED 538.85(534.55)82234

KCP LTD 157.95(161.35)107166
KERNEX MICRO 46(46.85)14514
KNR CONST 313.3(309.2)20314
KREBS BIOCHM 157(160.05)3271
LANCO INFRA 1.7(1.62)1800985
LOKESH MACH 78.7(78.7)136806
MADHUCON PRJ 36.85(36.85)45733
MOLD-TEK TEC 76.65(74.5)6354
MOSCHIP SEMI 42.2(39.65)478987

MSR INDIA 35.2(36.25)25626
N C L IND. 278(282.05)26555
NACLIND 63.9(64)103163
NATCO PHARM 998.9(974.15)35668
NCC 131.9(132.6)405370
NEHA INTER. 10.56(10.81)85315
NETTLINX LTD 88.55(84.25)29862
NEULAND LAB. 845.4(869.55)12436
NIHAR INFO 13.6(14.01)560
NILE LTD. 927.95(931.25)6593
NTL 5.37(5.12)37035
OIL COUNTRY 62.25(62.3)73747
PADMALAYA TE 5.8(5.8)25104

PALRED 91.5(92.4)5717
PANYAM CEMEN 65.6(62.75)128707
PENNAR STEEL 76.7(68.45)1551380
PFL INFOTECH 9.25(8.82)3491
PHYTOCHEM I. 73.75(74.9)15159
PITTI LAMIN. 103.75(103.55)19891
POKARNA LTD 247.6(221.65)121127
PRAJAY ENGS. 17.59(16.76)112767
PREMIER EXPL 446.9(462.8)1864
PRISM CEMENT 135.4(120.95)505502
RAIN 421.2(431.85)555425
RAJ PACKAGIN 39(37.8)2550
REG.CERAMIC 8.93(9.4)11939

RESTILE CER. 10.4(10.03)24167
SAGAR CEM. 1095.8(1104.5)18847
SAMKRG PIST. 354.1(348.65)8743
SAMPRE NUTRI 87.6(87.45)43284
SANGHI IND. 138.75(137.5)168913
SATVAH.ISPAT 37.25(35.35)132393
SAVEN TECHNO 24(24.55)4566
SMPL 1.69(1.73)36810
SMS PHARMACE 100.2(101.4)23695
SREE RAYALA 227.15(225.15)6671
STEEL EXCH 43.95(46.25)17095
SUJANA INDUS .93(.89)703603
SURANATP 6.43(6.28)27789

SURYACHAKRA 1.49(1.42)283993
SURYAMBA SP 75.05(74)5756
SURYAVA SPIN 8.91(8.49)2699
SURYLAK.COTT 107.5(97.15)106824
SUVEN LIFE S 215.1(215.3)134016
TAJ GVK HOTL 181.35(180.5)6970
TANLA 41.2(41.2)192706
TRANSCORP IN 56.65(59.55)34780
TRANSGENE BI 2.44(2.36)53105
TRANSPORT CO 294.55(289.9)4878
USHER AGRO 8.75(9)22852
VICEROY HOTE 20.4(19.75)319115
VIJAY TEXTIL 44.8(44.2)8153

VIMTA LABS 173.25(172.8)5127
VIRAT CRANE 47.4(45.15)16496
VIRINCHI 139.25(132.65)79136
VISAKA IND. 755.7(774.4)60685
VISTA PHARMA 45.7(43.55)19319
VIVIMED LABS 105.95(104.45)202556
VST INDUS. 3177.55(3149.2)198
WATERBASE 386.35(381.85)432467
XLENERGY 3.81(3.85)15995
YBRANTDIGI 5.99(5.84)2513738
ZEN TECH 153.6(152.15)114668
ZENOTECH 51.25(48.9)35549

ఎన్ఎస్ఇ-500 NSE — షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 737.55(740.4)61779
AARTIIND 1170.6(1149.35)77402
ABAN 215.55(209.6)3929454
ABB 1435.1(1433.3)99155
ABFRL 177.5(171.35)1111510
ABGSHIP 13.6(13.65)20397
ACC 1809.95(1801.35)312489
ADANIENT 193.15(183.3)11521764
ADANIPORTS 423.8(409.85)5448214
ADANIPOWER 46.4(44.25)47663047
ADANITRANS 209.65(212.6)1147372
AEGISCHEM 294.85(289.2)205864
AHLUCONT 387.05(373.5)90942
AIAENG 1597.75(1572.4)124100
AJANTPHARM 1523.15(1483.35)283516
AKZOINDIA 1864.85(1856.75)9003
ALBK 73.05(73.6)2095696
ALLCARGO 215.55(212.25)923276
ALOKTEXT 3.9(4)5967459
AMARAJABAT 862(839.75)638787
AMBUJACEM 273.9(273.45)1304360
AMTEKAUTO 28.65(28.7)385909
ANANTRAJ 78.95(73.95)15773837
ANDHRABANK 58.7(59.4)2694216
APARINDS 839.55(832.75)17685
APLLTD 526.85(524.95)23478
APOLLOHOSP 1196.3(1160.1)232491
APOLLOTYRE 280.6(270.9)5282717
ARVIND 447.55(452.1)1575673
ASHIANA 191.05(186.35)606110
ASHOKA 251.9(250.15)224290
ASHOKLEY 127.45(126.95)8969607
ASIANPAINT 1185.25(1172.05)1151320
ASTRAL 824.45(811)37459
ASTRAZEN 1247.9(1233)14601
ATUL 2809.1(2836.6)13108
AUROPHARMA 671.15(668.3)1520200
AVANTIFEED 2695(2547.4)250773
AXISBANK 563.25(559.9)3249056
BAJAJ-AUTO 3279.85(3264.45)113508
BAJAJCORP 491.2(487.6)30571
BAJAJELEC 567.65(540.35)2190561
BAJAJFINSV 5127.2(5062.55)151818
BAJAJHIND 17.3(17.05)5805402
BAJAJHLDNG 2829.8(2828.5)10840
BALKRISIND 1210.7(1205.3)457154
BALLARPUR 18.3(18.45)3176005

BALMLAWRIE 279.3(273.5)194398
BALRAMCHIN 139.9(137.15)2291139
BANKBARODA 161.8(163.9)11233822
BANKINDIA 172.25(174.65)2954958
BASF 2132.15(2142.5)13711
BATAINDIA 764.8(767.35)418312
BBTC 1610.4(1613.55)109023
BEML 1550(1530.8)402933
BERGEPAINT 266.35(265.65)556172
BFUTILITIE 521.25(528.55)909116
BGRENERGY 140.4(141.25)159134
BHARATFIN 1034.9(1003.65)746721
BHARATFORG 738.85(726.95)1719262
BHARTIARTL 540(523)7218024
BHEL 102.35(100.75)19274135
BHUSANSTL 68.95(68.7)3289373
BIOCON 540.95(541.65)816697
BIRLACORPN 1244.25(1210.35)78913
BLISSGVS 210.95(210.1)755865
BLUEDART 4728(4631.65)18277
BLUESTARCO 819.75(815)22450
BOMDYEING 277.9(279.1)1755114
BOSCHLTD 19693.15(19652.65)15105
BPCL 487.7(491.5)2939239
BRFL 95.95(101)312989
BRIGADE 308.25(307.65)50061
BRITANNIA 4644.1(4626.4)132058
CADILAHC 440.2(431.5)1383248
CANBK 364.85(362.55)1993083
CAPF 727(728)319355
CARERATING 1328.35(1330)195830
CASTEXTECH 7.05(6.85)1321011
CASTROLIND 195(191.45)4128764
CCL 302(299.25)265331
CEATLTD 1977.5(1941.15)675479
CENTRALBK 76.05(76.75)844943
CENTURYPLY 344.3(349.2)184844
CENTURYTEX 1435(1436.75)592765
CERA 3793.6(3756.25)2848
CESC 1087.25(1090.05)585509
CHAMBLFERT 159.15(160.65)374070
CHENNPETRO 422.85(423.3)513644
CHOLAFIN 1308.1(1309.5)210100
CIPLA 615.15(616.75)1072254
CLNINDIA 608.3(612.9)25182
COALINDIA 278.75(277.8)3344950
COLPAL 1100.7(1094.35)311773
CONCOR 1379.3(1376.3)130239
COROMANDEL 569.85(576.2)76157
CORPBANK 41.15(41.3)294229
COX&KINGS 272.6(270)195427
CRISIL 1919.25(1895.35)30002
CUB 176(176.7)613721
CUMMINSIND 957.2(972.95)275586

CYIENT 578.05(576.1)81126
DABUR 358.2(355)1200209
DALMIABHA 3103.55(3101.05)199969
DBCORP 360.55(355.95)85174
DBREALTY 74.75(71.2)3051403
DCBBANK 196.75(194.85)820335
DCMSHRIRAM 563.4(556.8)125445
DEEPAKFERT 431.45(426.2)170213
DELTACORP 303.4(306.4)1103865
DEN 110.3(109.15)469687
DENABANK 26.7(26.95)4589290
DHANUKA 791.9(773.75)61438
DHFL 611.5(588.55)3966512
DISHTV 84.65(84.55)3580315
DIVISLAB 1107.65(1106.55)568810
DLF 259.95(257.5)7238574
DREDGECORP 872.05(884)417026
DRREDDY 2473.4(2410.8)639900
DYNAMATECH 2307(2243.45)6921
ECLERX 1537.75(1549.8)54666
EDELWEISS 292.7(285.35)2816594
EICHERMOT 29237(28570.75)52777
EIDPARRY 382.8(379.75)187512
EIHOTEL 154(151.35)162418
ELECTCAST 42.35(42.15)2692384
ELGIEQUIP 311(303.3)160756
EMAMILTD 1327.95(1328.65)51120
ENGINERSIN 200.2(199.5)1541725
EROSMEDIA 241.7(227.25)3841694
ESCORTS 795.1(788.55)1289966
ESSDEE 65.4(62.3)52943
ESSELPACK 291(289.5)24073
EVEREADY 445(440.65)63085
EXIDEIND 227.1(222.1)1687260
FCONSUMER 75.15(75.65)3399924
FDC 243.15(243.9)140307
FEDERALBNK 112.1(108.65)11491142
FINCABLES 713.6(696.6)44561
FINPIPE 664.15(663.15)45997
FLFL 384.4(388.15)114644
FORTIS 163.3(164.05)7027626
FSL 41.4(40.5)4916516
GAIL 494.4(496.7)1170141
GATI 139.25(136.8)1749010
GDL 239.5(234.55)117516
GEPIL 781.05(768.55)29514
GESHIP 411.65(407.5)75103
GET&D 460.5(456.25)73127
GILLETTE 6725(6749.8)4911
GLAXO 2488.2(2477.55)12309
GLENMARK 591.6(589.4)823697
GLOBOFFS 40.9(41.6)38891
GMDCLTD 172.25(168.55)601118
GMRINFRA 21.2(21.05)36937018

GODFRYPHLP 1019.25(988.7)245562
GODREJCP 990.05(989.45)223136
GODREJIND 616.3(612.45)407281
GODREJPROP 725.25(714.75)158709
GPPL 137.3(138.85)728835
GRANULES 139.45(135.15)2411578
GREAVESCOT 141.45(141.85)818806
GREENPLY 371.25(371.25)142847
GRINDWELL 556.75(551.9)15033
GRUH 500.4(495.15)142132
GSFC 154.3(152.05)2184348
GSKCONS 6398.45(6402.8)1933
GSPL 223(219.05)612476
GUJFLUORO 885.65(894.25)33742
GUJGASLTD 870.9(849.55)71001
GULFOILLUB 973.25(999.35)15748
GVKPIL 20.05(20)4177184
HATHWAY 40(39.75)146271
HAVELLS 566.05(562.85)1638665
HCC 41.95(41.65)8479972
HCL-INSYS 59.8(59.45)4110562
HCLTECH 900.05(893.1)1746146
HDFC 1725.2(1703.2)2302884
HDFCBANK 1863.6(1859.9)717717
HDFCBANK 1865(1880)75000
HDIL 63.95(62.15)24187288
HEIDELBERG 168.65(164.65)1318710
HEROMOTOCO 3744.65(3738.9)234199
HEXAWARE 358.7(352)1180162
HFCL 33.1(33.9)11968476
HIMATSEIDE 398.45(394.35)201376
HINDALCO 276.4(279.8)7084973
HINDCOPPER 99.5(99.9)4228939
HINDPETRO 415(418.85)3595907
HINDUNILVR 1356.55(1352.25)568451
HINDZINC 313.8(317.85)1255238
HMT 41.95(43)5437
HMVL 250.7(255.9)35336
HONAUT 18772.45(18821.3)1061
HOTELEELA 22.55(23.4)1383161
HSIL 493.8(495.1)37243
HTMEDIA 108.1(103.4)6243461
IBREALEST 221.25(219.25)4868931
IBULHSGFIN 1198.95(1183.95)1208082
ICICIBANK 312.9(314.7)6366054
ICRA 3932.05(3886.6)1925
IDBI 63.8(64.4)5704149
IDEA 115.8(104.55)79361220
IDFC 64.45(61.7)10466801
IFBIND 1432.65(1423.45)34522
IFCI 30.6(29.2)37744897
IGARASHI 847.2(849.9)17556
IIFL 694.1(670.45)146306
IL&FSTRANS 94.35(94.2)1153993

INDHOTEL 132.8(125.9)3416479
INDIACEM 199.05(190.35)11848536
INDIANB 379.25(380.15)750983
INDOCO 276.7(278.85)37729
INDUSINDBK 1698.2(1646.6)1134406
INEOSSTYRO 1078.3(1066.05)18138
INFRATEL 372.6(379.05)1576172
INFY 1012(1015.4)5512988
INGERRAND 888.6(873.6)54867
INOXLEISUR 287.85(281.75)71346
INOXWIND 144.5(143.55)184498
INTELLECT 172.25(174.9)501231
IOB 24.15(23.05)5906944
IOC 383.85(387.3)3073155
IPAPPM 347.3(330.85)550938
IPCALAB 583.55(580.15)119346
IRB 243.6(236.75)2671591
ITC 262.9(261.55)9211954
J&KBANK 81.65(81.55)326451
JAGRAN 180.5(177.65)1612094
JAICORPLTD 205.2(202.75)6864179
JBCHEPHARM 329.1(331.75)50065
JBFIND 228.55(228.65)153521
JCHAC 2691.15(2673.05)5571
JETAIRWAYS 870.55(865.2)3235147
JINDALPOLY 414.35(419.05)80427
JINDALSTEL 239.05(244.55)22890636
JISLJALEQS 134.85(136.25)13697522
JKCEMENT 1134.65(1123.95)31172
JKIL 317.95(314.35)67457
JKLAKSHMI 447.6(447.9)120445
JKTYRE 154.9(150.6)3239153
JMFINANCIL 157.35(157.35)675327
JPASSOCIAT 25.1(24.4)67847289
JPINFRATEC 23.25(23.1)5620207
JPPOWER 8.25(8.15)9119559
JSWENERGY 91.6(91.05)5196211
JSWHL 1784.35(1778.7)10834
JUBILANT 770.3(787.15)227074
JUBLFOOD 1904.35(1838.75)1270276
JUSTDIAL 551.25(516.05)7161243
JYOTHYLAB 385.15(380.45)292691
KALPATPOWR 488.95(486.15)156948
KANSAINER 566.95(563.9)41126
KEC 373.5(372.75)382564
KESORAMIND 158.7(143.05)8705793
KIRLOSENG 387.55(386.85)20066
KITEX 312.95(306.05)222025
KOLTEPATIL 372.7(357.5)757601
KOTAKBANK 1003.05(1000.4)2147402
KPIT 202.25(203.8)2096910
KRBL 623.55(611.85)221350
KSCL 538.8(534.4)377986
KSK 16.25(15.5)1039775

KTKBANK 157.7(155.45)5646084
KWALITY 116.8(112.95)2393829
L&TFH 175.15(172.4)4094056
LAKSHVILAS 148.6(148.2)593215
LAOPALA 630.15(635.4)6272
LAXMIMACH 6508.25(5951.95)59217
LICHSGFIN 571.25(567.6)1746240
LITL 1.6(1.55)1125603
LT 1314.9(1315.7)2418902
LUPIN 900.15(878.15)2694063
M&M 756.35(756)1255982
M&MFIN 484.3(478.75)2175919
MAGMA 172.25(170.45)57540
MAHINDCIE 253.85(255.2)361044
MAHLIFE 459.6(453.85)128792
MANAPPURAM 120(119.8)4135304
MANPASAND 485.75(475.05)243669
MARICO 326.95(323.35)1392301
MARKSANS 41.75(40.25)8634924
MARUTI 9433.85(9386.25)732512
MAYURUNIQ 525.35(505.75)66293
MCDOWELL-N 3953.25(3688.85)1226707
MCLEODRUSS 191.2(195.95)559269
MERCK 1346.45(1361)51392
MHRIL 359.05(341.15)257798
MINDACORP 213.85(213.3)621673
MINDTREE 602.3(599.9)908732
MMTC 70.85(71.2)2201857
MOIL 245.4(242.35)970113
MONSANTO 2499.85(2493.55)4611
MOTHERSUMI 381(375.35)3591700
MOTILALOFS 1576.15(1495)366282
MPHASIS 714(715.85)107123
MRF 72905.9(71219.85)9189
MRPL 128.55(128.2)1124339
MTNL 28.95(29.35)3800327
MUTHOOTFIN 471.65(461.95)508207
NATCOPHARM 998.8(975.7)409314
NATIONALUM 87.35(88.05)7996016
NAUKRI 1414.5(1377.3)201861
NAVKARCORP 205.35(205.95)1146015
NCC 132.05(132.65)4058801
NETWORK18 60.6(60.25)5203993
NHPC 33.55(33.75)8775202
NIITTECH 669.5(653.15)424659
NITINFIRE 9.05(8.25)1006643
NLCINDIA 111.55(110.9)2324252
NMDC 158.55(154.75)6408793
NTPC 177.5(177.1)10359225
OBEROIRLTY 489.7(487.45)552213
OFSS 4101.65(4060.75)68647
OIL 380.5(381.55)577285
OMAXE 228.8(228.3)577441
ONGC 198.45(199.5)6812787

ORIENTBANK 124.3(124)2225337
ORIENTCEM 175.65(168.8)882669
ORISSAMINE 2044.5(2056.25)8899
PAGEIND 24454.85(24595.7)16188
PARSVNATH 29(29.65)424715
PCJEWELLER 492(486.6)2945382
PEL 2853.5(2819.3)103510
PERSISTENT 719.6(708.5)382387
PETRONET 252.15(252.7)1632589
PFC 125.05(125.3)3271513
PFIZER 2049.5(2040.75)14299
PFS 38.15(37.85)2067622
PGHH 9326.25(9309.9)5368
PHOENIXLTD 575.1(580.6)339513
PIDILITIND 910.2(905.6)416415
PIIND 981.3(983.8)74244
PNB 176(176.45)15500426
POLARIS 394.85(385.7)177535
POWERGRID 201.25(200.35)2769503
PRAJIND 122.85(120.15)8619699
PRESTIGE 335.05(338.6)112158
PRISMCEM 134.9(120.85)4453504
PTC 119.75(120.4)1171852
PUNJLLOYD 26.5(26.15)4640057
PURVA 163.05(163.9)347098
PVR 1419(1399)305612
RADICO 319.1(308)4396180
RAIN 421.1(432.75)3463199
RAJESHEXPO 820.55(847.75)784342
RALLIS 274.65(274.55)620881
RAMCOCEM 800.25(801.35)248081
RAMCOSYS 541(558.35)91046
RATNAMANI 1088.2(1104.05)49947
RAYMOND 1109.5(1097.3)632508
RCF 103.45(103.7)5272376
RCOM 34(33.3)423033249
RECLTD 161.45(161.95)4050226
REDINGTON 183(183)225725
RELAXO 679.55(680.4)25489
RELCAPITAL 600.8(596.35)6704346
RELIANCE 923.25(920.3)3401905
RELINFRA 578.15(565.55)4467467
RENUKA 16.9(17.1)2968594
REPCOHOME 715.2(696.45)288143
RIIL 638.15(620.85)2107320
RKFORGE 864.35(859.85)62850
RNAVAL 57.2(57.65)17732072
ROLTA 78.9(77.65)7087331
RPOWER 58.7(58.45)28059455
RTNPOWER 7.6(7.75)22788187
RUCHISOYA 18.9(19)2697649
SADBHAV 413.8(414.7)194467
SADBHIN 140.4(142.35)155162
SAIL 97.4(97.9)19505394

SANOFI 4648.35(4671.55)2161
SBIN 306.35(308.5)14580575
SCHAEFFLER 5799.45(5806.35)1085
SCHNEIDER 129.35(129.45)255413
SCI 96.25(96.5)1719588
SHARDACROP 467.3(469.05)25262
SHILPAMED 606.8(621.7)66102
SHK 291.55(289.55)124363
SHOPERSTOP 536.8(531.95)153601
SHREECEM 18964.5(17978.35)26615
SHRIRAMCIT 2124.6(2135.8)6325
SIEMENS 1286.7(1277.05)178651
SIMPLEXINF 585.25(591.4)158337
SINTEX 27(26.6)6580426
SITINET 25.45(25.4)127384
SJVN 38.15(38.5)8676113
SKFINDIA 1884.15(1882.3)6454
SMLISUZU 927.95(915.55)58793
SNOWMAN 60.15(60.8)5411019
SOBHA 605.55(610)279488
SOMANYCERA 942.3(953.1)35699
SONATSOFTW 277.75(268.3)339289
SOUTHBANK 32.9(31.3)26131714
SPARC 508.15(509.6)227451
SREINFRA 98(99.8)5327175
SRF 1954.65(1934.4)191711
SRTRANSFIN 1480.05(1468.85)699800
STAR 819.35(822.05)337230
STCINDIA 179.1(182.4)21691
SUNDARMFIN 1868.55(1855.4)17325
SUNDRMFAST 566.05(569.2)127650
SUNPHARMA 578.75(581.2)4600683
SUNTV 1037.95(1028.2)1065076
SUPREMEIND 1351.45(1293.05)65816
SUVEN 216(215.25)934476
SUZLON 15.55(15.8)40521579
SWANENERGY 193.55(194.35)1037322
SYMPHONY 1960.5(1728.15)122305
SYNDIBANK 79.5(80.65)2862032
SYNGENE 573.2(570.65)99552
TAKE 169.8(170.1)1255012
TATACHEM 757.6(754.4)844578
TATACOFFEE 167.7(166)1379031
TATACOMM 672.2(674.7)447487
TATAELXSI 1005.85(998.35)699783
TATAGLOBAL 312.95(312.25)1896601
TATAMOTORS 431.6(429.95)7021611
TATAMTRDVR 253.7(255)2139946
TATAPOWER 99.55(99.6)11646646
TATASPONGE 1015.2(1010)203261
TATASTEEL 770.7(760.25)7136203
TBZ 122.95(121.9)350862
TCS 2689.2(2657.1)576853
TECHM 525.45(522.55)1756809

TECHNO 420.15(395.55)604024
TEXRAIL 114.1(113.4)882112
THERMAX 1236.75(1237.45)42328
THOMASCOOK 249.5(249.45)315823
TIDEWATER 7545.35(7613.05)8286
TIMKEN 923.55(886.65)94127
TITAN 909.7(892.9)4036882
TNPL 480(462.5)368458
TORNTPHARM 1420.75(1393.9)271607
TORNTPOWER 280.45(280.6)1060647
TREEHOUSE 15.05(15.1)53729
TRIDENT 90.25(89.7)1242908
TRITURBINE 132.4(130.5)160919
TTKPRESTIG 8042.4(7718.45)18475
TTML 7(7)1283136
TV18BRDCST 63.6(60)14813244
TVSMOTOR 766.95(766.55)472957
TVSSRICHAK 3824.9(3806.3)8656
TVTODAY 429.55(429)78760
UBL 1151.35(1078.85)1422783
UCOBANK 32.8(33.3)1980612
UFLEX 488.65(479.25)177400
ULTRACEMCO 4395.8(4345.5)165179
UNICHEMLAB 351.3(347.35)735299
UNIONBANK 145.3(147.5)3766980
UNITECH 9.95(9.5)189709284
UPL 774.2(781.65)887317
VAIBHAVGBL 708.95(717.1)24182
VAKRANGEE 404.55(411.75)2832564
VEDL 339.55(339.1)9693755
VIDEOIND 24.85(23.7)16903765
VIJAYABANK 68(67.95)2094100
VINATIORGA 998.75(998.45)9519
VIPIND 352.05(360.75)992091
VOLTAS 646.35(645.7)1027065
VRLLOG 428.85(435.45)87299
VSTIND 3205.2(3155.85)643
VTL 1426.7(1448.25)36038
WABAG 630.75(633.5)52522
WABCOINDIA 7485.45(7461.75)2124
WELCORP 152.2(144.8)1655604
WELSPUNIND 71.15(70.95)4210698
WHIRLPOOL 1569.75(1544.05)14239
WIPRO 309.55(311.65)1613205
WOCKPHARMA 937(926.7)1246677
WONDERLA 391.55(364.05)283950
ZEEL 586.85(580)1568108
ZEELEARN 45.15(45.75)314549
ZENSARTECH 868.4(863)3910
ZYDUSWELL 1033.95(1003.05)13712

కొత్త బొగ్గు గనులు

ప్రారంభించాలి



» సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్

హైదరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కొత్త గనుల ప్రారంభానికి సిద్ధంగా ఉండాలని, సంబంధిత పనులను నిర్ణీత కాలవ్యవధిలోపు పూర్తిచేయాలని సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశించారు. శుక్రవారం సింగరేణి భవన్‌లో 11 ఏరియా జనరల్ మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఆయన.. సింగరేణి థర్మల్ కేంద్రానికి కోల్ లింకేజీ ఇచ్చిన ఒడిషా లోని నైనీ బొగ్గు గని ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న 3 నెలల కాలంలో లక్ష్యాల మేర బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి సన్నద్ధం కావాలన్నారు. రానున్న మూడేళ్లలో ప్రారంభించాల్సిన కొత్త గనులపై కూడా సమీక్ష చేశారు. మూడు నెలల్లో రోజుకి 2.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిపి నిర్దేశిత వార్షిక లక్ష్యాలను సాధించాలన్నారు. డిసెంబరుతో ముగిసిన 9 నెలల్లో 420 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశామని, మార్చి నాటికి 200 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలని ఆయన నిర్దేశించారు. అలాగే డిసెంబరు చివరి నాటికి గత ఏడాది కన్నా 9 శాతం వృద్ధితో 467 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశామనీ, ఇంకా మిగిలిన మూడు నెలల కాలంలో ఇంకా 193 లక్షల టన్నుల రవాణా జరపడానికి ప్రణాళికలు అమలు జరపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు బి.భాస్కర్‌రావు, ఎస్.చంద్రశేఖర్, ఎస్.శంకర్‌లు తదితరులు పాల్గొన్నారు.

తండ్రి మందలించాడని

కూతురు ఆత్మహత్య

» టీచర్ల వేధింపులతో విద్యార్థి ఆత్మహత్యాయత్నం

» సారు కొట్టాడని పారిపోయిన స్టూడెంట్

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

చిన్నపాటి మందలింపులే.. కానీ, వారి మనసులను తీవ్రంగా గాయపరిచాయి. ఆ మనస్తాపాలే వారి పాలిట ఆత్మహత్యల శాపాలుగా మారాయి. తండ్రి తిట్టాడని, టీచర్లు కొడుతున్నారని బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. కొందరు ఇల్లు వదిలి పారిపోతున్నారు. తాజాగా, తండ్రి మందలించాడని ఓ కూతురు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ముల్కలపల్లిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బానోతు స్వప్న(16) ఇంట్లోని బీరువాకు తన ఫొటోను అతికించుకుంది. దాన్ని ఆమె తమ్ముడు చించేశాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. తమ్ముడిని ఎందుకు తిట్టావని స్వప్నను తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురై గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. టీచర్లు చెప్పిన పని చేయకపోతే చితకబాదుతున్నారని, వంట పాత్రలు, వేడి నీళ్ల తీసుకురావాలని వెట్టి చాకిరి చేయిస్తున్నారని కరీంనగర్‌లోని సెయింట్‌పాల్స్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థి తంగెళ్లి సూర్య(15) హాస్టల్‌లో హెయిర్‌డై తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ విషయం తెలిసినా స్కూల్ యాజమాన్యం పట్టించుకోలేదు. దీంతో తోటి విద్యార్థులే ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ఇక, ప్రధానోపాధ్యాయుడు కొట్టాడని నల్లగొండ జిల్లా అనుముల మండలం చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పిల్లి భరత్ గురువారం సాయంత్రం నుంచి కనిపించకుండా పోయాడు. అతడి తల్లిదండ్రులు తోటి విద్యార్థులను ఆరా తీయగా.. ప్రధానోపాధ్యాయుడు కొట్టాడని చెప్పారు. ఆగ్రహంతో ఊగిపోయిన బంధువులు శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సోమయ్యను నిలదీసి హాలియా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై సోమయ్యను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. అల్లరి చేస్తే మందలిచానని, కొట్టలేదని చెప్పారు.

నేరెళ్లకు నేడు వామపక్షాల పాదయాత్ర

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): నేరెళ్ల ఘటనపై న్యాయ విచారణ చేపట్టడంతోపాటు ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టాలన్న డిమాండ్‌తో సిద్దిపేట నుంచి నేరెళ్ల వరకు శనివారం పాదయాత్ర చేపట్టాలని వామపక్షాలు, ప్రజాసంఘాలు నిర్ణయించాయి. సికింద్రాబాద్‌లో క్లాక్‌టవర్ వద్ద అమరులకు నివాళులర్పించిన తర్వాత సిద్దిపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని, అక్కడి నుంచి నేరెళ్ల వరకు పాదయాత్ర నిర్వహిస్తామని సీపీఐ, సీపీఎం నేతలు చాడ వెంకటరెడ్డి, తమ్మినేని వీరభద్రం తెలిపారు.

తెలంగాణలో ప్రతి లక్ష మందికి

59 కళాశాలలు

» రాష్ట్రంలో మొత్తం 2370 కాలేజీలు

» ఏఐఎస్‌హెచ్‌ఈ సర్వే విడుదల

న్యూఢిల్లీ, జనవరి5(ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్యకు సంబంధించి అఖిలభారత సర్వే 2016-17 నివేదికను కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జావడేకర్ విడుదల చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో సర్వే ఫలితాలు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్నత విద్య అందిస్తున్న యూనివర్సిటీలు, కళాశాలలు, విద్యాసంస్థల వివరాలు క్రోడీకరించి నివేదికను సిద్ధం చేసినట్లు ప్రకటించారు. మొత్తం 864 యూనివర్సిటీలు, 40,026 కళాశాలలు, 11669 స్టాండ్ ఎలోన్ ఇనిస్టిట్యూట్లలోని వివరాలు పొందుపరిచారు. ఈ నివేదిక ప్రకారం తెలంగాణలో ప్రతి లక్షమందికి 59 కళాశాలలు అందుబాటులో ఉన్నాయి. ఈ సర్వేకు తెలంగాణ నుంచి డా.ఎన్.శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ మన్మోహన్ సాదిక్ నాయక్ సహకరించారు.

నివేదికలోని ముఖ్యాంశాలు

తెలంగాణలో మొత్తం 2,370 కళాశాలలు ఉన్నాయి. ప్రతి లక్ష మందికి 59 కాలేజీలు అందుబాటులో ఉన్నాయి. కళాశాలల సగటు విద్యార్థుల చేరిక 483గా ఉంది. ఉన్నత విద్యలో మొత్తం 14,38,737 మంది చదువుతున్నారు. 3,461 మంది విదేశీ విద్యార్థులు చదువుతున్నారు. వారిలో అమ్మాయిలు 876 మంది, అబ్బాయిలు 2,585 మంది ఉన్నారు. ఐఐటీ హైదరాబాద్, నిమ్స్, పశు వైద్య యూనివర్సిటీ, ఉద్యాన వర్సిటీ, హెచ్‌సీయూ సర్వేలో పాల్గొనలేదు. ఇదిలావుండగా, ఏపీ విషయానికి వస్తే... ఆ రాష్ట్రంలో మొత్తం 2,663 కళాశాలలు ఉన్నాయి. కళాశాలల సగటు విద్యార్థుల చేరిక 469గా నమోదయ్యింది. ఉన్నత విద్యలో మొత్తం 17,99,433మంది చదువుతున్నారు. 2341 మంది విదేశీ విద్యార్థులు చదువుతున్నారు. వారిలో అమ్మాయిలు 352 మంది, అబ్బాయిలు 1989 మంది ఉన్నారు. ఈ సర్వేలో ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీ, శ్రీ వెంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ, కర్నూల్ ట్రిపుల్ ఐటీ పాల్గొనలేదు.



పెన్‌గంగ జాతరకు

పోటెత్తిన భక్తజనం

తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దున గల ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలో జరుగుతున్న పెన్‌గంగ జాతరకు శుక్రవారం భక్తజనం పోటెత్తింది. రెండు రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భక్తులు పెన్‌గంగా నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. గంగమ్మ తల్లికి పిండి వంటలతో చేసిన నైవేద్యాన్ని సమర్పించారు. నది ఒడ్డున రామనంద్ మహారాజ్, మాదవ్‌రావ్ మహారాజ్ పుణ్య సమాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు. -జైనథ్

బడ్జెట్.. గజిబిజీఎస్టీ!



» పన్ను రాబడిపై అంతుచిక్కని అంచనా

» మల్లగుల్లాలు పడుతున్న ఆర్థిక అధికారులు

హైదరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బడ్జెట్‌కు ప్రాణం పన్నులు! ఆ పన్నుల్లో కీలకం వాణిజ్య పన్నులు (వ్యాట్)! వాటి ఆధారంగానే సాధారణంగా బడ్జెట్ తయారవుతుంది. కానీ, ఈ ఏడాది బడ్జెట్ రూపకల్పన రాష్ట్ర ప్రభుత్వానికి చిక్కుప్రశ్నలా మారింది. ఇందుకు కారణం జీఎస్టీ! అమలుకు ముందు.. అమలు తర్వాత కూడా స్పష్టత కరువై రాష్ట్రాలను సందిగ్ధంలో పడేసిన జీఎస్టీ.. ఇప్పుడు బడ్జెట్ తయారీ సందర్భంగానూ అస్పష్ట చిత్రాన్నే ఆవిష్కరిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కసరత్తును ఇప్పటికే మొదలుపెట్టింది. ఈనెల 8లోపు ప్రతిపాదనలు పంపించాలంటూ అన్ని శాఖలకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో అవన్నీ ప్రతిపాదనల తయారీలో నిమగ్నమయ్యాయి. అనంతరం, ఆర్థిక శాఖ సమీక్షల తర్వాత సీఎం కేసీఆర్ అంచనా కేటాయింపులను పరిశీలించి ఆమోదముద్ర వేస్తారు. ఈసారి రూ.1.70 లక్షల కోట్లకుపైగా బడ్జెట్‌ను ప్రతిపాదించే అవకాశాలున్నట్లు ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. గత బడ్జెట్ కంటే ఈసారి 15% మేర పెంపు ఉండవచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. గత నాలుగేళ్ల తరహాలోనే ఈసారీ వాస్తవ వ్యయాలను పక్కన పెట్టి బడ్జెట్ పెంపు చేపట్టవచ్చంటున్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, బడ్జెట్ రూపకల్పనకు రాబడి అంచనాలపై స్పష్టత ఉండాలి కదా అని ఆర్థిక శాఖ అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈసారి జీఎస్టీ బ్యాక్ డ్రాప్‌లో బడ్జెట్ తయారు చేయాలని, కానీ, దానిపై పూర్తి అంచనాల్లేవని అంటున్నారు. గత ఏడాది జూలై నుంచి జీఎస్టీ ప్రారంభమైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 1న కేంద్రం బడ్జెట్ ప్రవేశపెడుతోంది. అంటే, 9 నెలలకే అంచనాలు తీసుకోవాల్సి వస్తోంది. బడ్జెట్ రూపకల్పనకు ఇది కూడా సవాలేనని అంటున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు నుంచి నవంబరు వరకు 4 నెలలకు వ్యాట్ ద్వారా రూ.11,111 కోట్ల ఆదాయం వస్తే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అవే 4 నెలలకు వ్యాట్, జీఎస్టీ కలిపి రూ.13,120 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఒక్క ప్రాతిపదిక ప్రకారమే వచ్చే బడ్జెట్‌ను రూపకల్పన చేయాల్సిన పరిస్థితి ఆర్థిక శాఖ అధికారులకు వచ్చింది. దాంతో, నెలకు సరాసరిన రూ.3100 కోట్ల వరకూ ఆదాయం ఉండవచ్చని వారు అంచనా వేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 9 నెలల్లో సుమారు రూ.30 వేల కోట్ల వరకూ జీఎస్టీ ఆదాయం వచ్చే అవకాశం ఉందని ఆర్థిక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక, అంతకు ముందు నెలకు 2700 కోట్ల చొప్పున మూడు నెలలకూ (ఏప్రిల్, మే, జూన్) సుమారు రూ.8100 కోట్ల వ్యాట్ ఆదాయం వచ్చిందని అంచనా. అంటే, మొత్త మ్మీద ఈ ఏడాది వాణిజ్య పన్నుల శాఖ ఆదాయం రూ.38 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నా రు. ఇప్పటి ఆదాయంతోపాటు వచ్చే ఏడాది పెరగనున్న రిజిస్ట్రేషన్ల ఆధారంగా జీఎస్టీ ఆదాయమూ పెరుగుతుందని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో నెలకు రూ.4000 కోట్ల చొప్పున దాదాపు రూ.50 వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. నిజానికి, ఏటా వాణిజ్య పన్నుల శాఖ నుంచి దాదాపు రూ.40 వేల కోట్ల వరకూ ఆదాయం వచ్చేది. ఈ ఏడాది కూడా ఇది తగ్గే అవకాశం లేదని, వచ్చే ఏడాది మరింత పెరగవచ్చని భావిస్తున్నారు. కాకపోతే, ఇవన్నీ పూర్తిగా అంచనాలు మాత్రమే. ఇక, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం కూడా ఆశించినంతగా లేదని చెబుతున్నారు. పెద్ద నోట్ల రద్దు ప్రభావంతో స్టాంపులు రిజిస్ట్రేషన్ల రాబడి లక్ష్యానికి మించి రాకపోవచ్చని అంటున్నారు. 2017-18లో రూ.3000 కోట్ల రాబడిని అంచనా వేస్తే... అక్టోబరు వరకు రూ.2070 కోట్లు వచ్చాయి. పన్నేతర ఆదాయంపై పెద్దగా ఆశలు లేవు. దీని కింద రూ.6601.37 కోట్లు అంచనా వేస్తే అక్టోబరునాటికి రూ.2666.27 కోట్లే వచ్చాయి. కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు కూడా ఆశాజనకంగా లేవు. ఈసారి పన్నుల ఆదాయం కింద ప్రభుత్వం రూ.1,13,083.04 కోట్లు అంచనా వేయగా.. అక్టోబరునాటికి రూ.45,369.73 కోట్లు వచ్చినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. మరో రూ.19,890.96 కోట్ల మేర రుణాలు తీసుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో భవిష్యత్తు బడ్జెట్‌కు జీఎస్టీయే చుక్కాని. కానీ.. దానిపై ఇప్పటికీ స్పష్టత రావడం లేదు.

పెట్టుబడి సాయంతో సాగుకు ప్రత్యేకం

రాష్ట్ర ప్రభుత్వం ఈసారి వరాల బడ్జెట్ ప్రవేశపెట్టబోతోంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టే పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే కావడంతో అన్ని వర్గాలను ఆకర్షించేలా కేటాయింపులు ఉండాలని భావిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర వర్గాలను సంతృప్తిపర్చేలా తీర్చిదిద్దాలని యోచిస్తోంది. ఈసారి వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టాలన్న ఆలోచనలో ఉంది. పెట్టుబడి వ్యయం కింద రూ.8000 కోట్లను కేటాయించనుంది. తద్వారా, ఒక్క వ్యవసాయ శాఖకే రూ.10 వేల కోట్లకు పైగా కేటాయింపులు జరిపే అవకాశాలున్నాయి.

బీసీ సబ్‌ప్లాన్‌కు భారీ బడ్జెట్

బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. 2018-19 బడ్జెట్లో బీసీ సబ్ ప్లాన్ లేదా బీసీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌కు రూ.25 వేల కోట్లకు తగ్గకుండా నిధులు కేటాయించనున్నట్లు సమాచారం. బీసీలు, ఎంబీసీల సంక్షేమంపై మంత్రి ఈటల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమి టీ కూడా సబ్‌ప్లాన్ ఏర్పాటును సిఫారసు చేసిం ది. కాగా, ప్రభుత్వ సూచన మేరకు ఉన్నతాధికారులు సబ్ ప్లాన్ ముసాయిదా చట్టాన్ని రూపొందిస్తున్నారు. వీటితోపాటు ఎస్సీ, ఎస్టీల్లాగే బీసీ నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక పారిశ్రామిక పాలసీ తీసుకురావాలని, బీసీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం బిక్కీ ఏర్పాటు చేయాలని, మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు.

విద్యార్థినుల పట్ల అధ్యాపకుడి అసభ్య ప్రవర్తన

అదుపులోకి తీసుకున్న పోలీసులు

జహీరాబాద్, జనవరి 5: విద్యాబుద్ధులు నేర్పాల్సిన అధ్యాపకుడే విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు గురువారం కళాశాల ల్యాబ్‌లో ప్రయోగాలు చేస్తున్న సమయంలో రసాయనశాస్త్రం బోధిస్తున్న అధ్యాపకుడు శ్రీనివాస్ వారితో అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో అదే రోజు సాయంత్రం విద్యార్థినులు అధ్యాపకుడిపై చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పోలీసులు శ్రీనివాస్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.



నాకూ చలేస్తోంది!

మనుషులకే కాదు.. మాకూ చలేస్తున్నది. మీరు రగ్గులు, దుప్పట్లు, స్వెట్టర్లతో వెచ్చదనాన్ని పొందుతారు. కానీ మాకు ఆ అవకాశం లేదుగా.. అందుకే ఇలా దొరికిన ఓ పాత సూట్‌కేసులో దూరి వెచ్చదనాన్ని పొందుతున్నాను అని కుక్క అంటున్నట్లు కనిపిస్తున్న ఈ దృశ్యం శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో కనిపించింది. -మహబూబ్‌నగర్

పాశం శ్రీను అనుచరులమంటూ

ఫోన్‌కాల్ బెదిరింపు

» 2 కోట్లు డిమాండ్ చేసిన ముఠా.. ఫోన్‌కాల్ డేటా ఆధారంగా నిందితుల అరెస్టు

మాడ్గులపల్లి, జనవరి 5: నయీం ముఠాలోని పాశం శ్రీను అనుచరులమంటూ ఏడుగురు యువకులు ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని బెదిరించి రూ. 2 కోట్లు డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితులను శుక్రవారం అరెస్టు చేశారు. విలేకరుల సమావేశంలో డీఎస్పీ పి.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన తూనం రవి హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారిగా స్థిరపడ్డాడు. చర్లపల్లి జైలులో శిక్ష అనుభవిస్తున్న నయీం ముఖ్య అనుచరుడైన పాశం శ్రీను అనుచరులమంటూ ఏగుడురు వ్యక్తులు రవికి ఫోన్‌చేసి బెదిరించి రూ.2కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో భయపడ్డ సదరు వ్యాపారి పోలీసులను ఆశ్రయించాడు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. రవికి వచ్చిన ఫోన్‌కాల్ డేటా ఆధారంగా నిందితులను గుర్తించారు. మాడ్గులపల్లి గ్రామానికి చెందిన కట్టా ప్రమోద, సూదిరెడ్డి కోటిరెడ్డి, పందిరి నాగయ్య, సోమవారిగూడెం గ్రామానికి చెందిన నకిరకంటి రాజు, చింత సుధాకర్, ఇందుగులకు చెందిన పందిరి సైదులు, నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన జిల్లా వెంకన్నలను ప్రధాన నిందితులుగా గుర్తించి అరెస్టు చేశారు.

అంచనాల్లేవని

పన్ను వేయలేదు

» నేటికీ గుర్తించని వేలాది ఆస్తుల వివరాలు

» మున్సిపల్ అధికారుల తీరుపై సర్కారు ఆగ్రహం

» 24 లోపు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశం

హైదరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): నిర్మాణాలు ఉన్నాయి. కానీ, వాటికి సంబంధించిన ఆస్తి పన్నులు మాత్రం రావడం లేదు. ఒకటీ రెండూ కాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి నిర్మాణాలు ఎన్నో! కొన్ని నిర్మాణాల నుంచి అయితే ఒక్క రూపాయి పన్ను కూడా వసూలు చేయడం లేదు. ఫలితంగా కోట్ల రూపాయల్లోనే ప్రభుత్వ ఖజానాకు గండిపడుతోంది. ఇపుడు ఇటువంటి నిర్మాణాలన్నిటిపైనా సర్కారు కన్నేసింది. వాటి వివరాలతో ఈనెల 24 లోపు నివేదిక ఇవ్వాలని మున్సిపల్ శాఖను ఆదేశించింది. దీంతో మేలుకున్న అధికారులు సమగ్ర సర్వేకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని 72 మునిసిపాలిటీల పరిధిలో 11.79 లక్షలకు పైగా ఆస్తులు (నిర్మాణాలు) ఉన్నాయి. వీటితోపాటు కొత్తగా వచ్చే నిర్మాణాలపై మునిసిపల్ అధికారులు ఎప్పటికప్పుడు అంచనాలు వేసి డిమాండ్ నోటీసు జారీ చేసి పన్ను వసూలు చేస్తుంటారు. మునిసిపాలిటీల్లో ఈ-సువిధ (సాఫ్ట్‌వేర్) నెట్ వర్క్‌తో పన్ను వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారు. కానీ, వేలాది ఆస్తులకు సంబంధించిన వివరాలు సమగ్రంగా లేవని మునిసిపల్ శాఖ ఇటీవల గుర్తించింది. రాష్ట్రంలోని 43 మునిసిపాలిటీల పరిధిలో 1,394 ఆస్తులకు సంబంధించి 'సున్నా' పన్ను విధిస్తుండగా, 63 మునిసిపాలిటీల పరిధిలో 13,113 ఆస్తులకు సంబంధించిన అంచనాలు అసలు లేవని సమాచారం. పట్టణ ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లకు సంబంధించిన ఆస్తులు వేల సంఖ్యలో ఉన్నాయి. ఇంతకీ ఈ ఆస్తులు ఎవరి పేరిట ఉన్నాయి? వాటి యజమాని ఎవరు? వాటిపై ఆస్తి పన్ను డిమాండ్ ఎంత? బకాయిలు ఎంత? పన్ను ఎంత వసూలు కావాల్సి ఉంది? అన్న దానిపై కూడా స్పష్టత లేదు. విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం.. జనవరి 24 లోగా ఇందుకు సంబంధించిన నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. దీంతో రెవెన్యూ అధికారుల సహకారంతో సమాచారాన్ని సేకరించే పనిలో మునిసిపల్ శాఖ నిమగ్నమైంది.

బకాయిలు 80% ఓకే

పన్నులను వసూలు చేయడంలో మాత్రం మునిసిపల్ శాఖ ముందుంది. ఆస్తి, నీటి పన్నులను ముక్కుపిండి వసూలు చేస్తోంది. బకాయిలను సైతం రాబట్టుకుంటోంది. గడిచిన రెండు ఆర్థిక సంవత్సరాల్లో 86 శాతం పన్నులను బకాయిలతో సహా వసూలు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2016-17 ఆర్థిక సంవత్సరంలో పన్ను డిమాండ్ రూ.262.84 కోట్లు, బకాయిలు రూ.67.92 కోట్లతో కలిపి మొత్తం రూ.330.77 కోట్లు వసూలు కావాల్సి ఉండగా.. రూ.284.73 కోట్లు వసూలయ్యాయి. ఇందులో బకాయిలు రూ.51.95 కోట్లు ఉన్నాయి. ఇక 2015-16లో డిమాండ్ రూ.229.75 కోట్లు, బకాయిలు రూ.52.98 కోట్లతో కలిపి మొత్తం రూ.282.73 కోట్లు వసూలు కావాల్సి ఉండగా.. ఇందులో రూ.243.04 కోట్లు వసూలయ్యాయి.

2016-17లో మునిసిపాలిటీల్లో పన్నుల వసూళ్లు

- వంద శాతం పన్నులు వసూలైనవి: బోడుప్పల్, మెట్‌పల్లి, పెద్దపల్లి, పీర్జాదిగూడ, శంషాబాద్ (న్యాక్), సిద్దిపేట.
- 95%పైగా: ఆర్మూర్, షాద్‌నగర్, నారాయణపేట, భువనగిరి, జల్‌పల్లి, పెద్ద అంబర్‌పేట, సదాశివపేట, మణుగూరు, జనగాం, గజ్వేల్, భైంసా, బెల్లంపల్లి, కల్వకుర్తి, రామగుండం, దుబ్బాక.
- 90 నుంచి 95 శాతం: సిరిసిల్ల, మేడ్చల్, మధిర, హుజూరాబాద్, బాదేపల్లి, కొత్తగూడెం, సూర్యాపేట, కోరుట్ల, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, బోధన్, మిర్యాలగూడ, మందమర్రి, మీర్‌పేట, నాగర్‌కర్నూలు, కామారెడ్డి, ఇల్లందు, కరీంనగర్, తాండూరు, గద్వాల, నిర్మల్.
- 85 నుంచి 90 శాతం: అచ్చంపేట, వరంగల్, ఖమ్మం, బడంగ్‌పేట, జగిత్యాల, దేవరకొండ, హుజూర్‌నగర్, మెదక్, జిల్లెలగూడ, కోదాడ.
- 70 నుంచి 85 శాతం: ఆదిలాబాద్, ఐజ, జమ్మికుంట, జహీరాబాద్, పరకాల, నిజామాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, వేములవాడ, హుస్నాబాద్, నర్సంపేట, సత్తుపల్లి, కొల్లాపూర్, కాగజ్‌నగర్, మంచిర్యాల, ఆంధోల్-జోగిపేట.
- 60-70 శాతం: ఇబ్రహీంపట్నం, నల్లగొండ, పాల్వంచ.
- 60 శాతానికి లోపు: వనపర్తి, భూపాలపల్లి.

రేషన్ బియ్యం.. సర్కారుకే విక్రయం!

» రీసైక్లింగ్ చేసి అమ్ముతున్న రైస్ మిల్లర్లు

» నాగర్ కర్నూల్ జిల్లాలో 1080 బస్తాల పట్టివేత

» తీవ్రంగా పరిగణించిన కమిషనర్ సీవీ ఆనంద్

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]


హైదరాబాద్/నాగర్ కర్నూల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పేదలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సరఫరా చేసిన రేషన్ బియ్యం.. తిరిగి ప్రభుత్వానికే చేరుతున్నాయి. ఆ బియ్యాన్ని రేషన్ డీలర్ల నుంచి అక్రమంగా కొనుగోలు చేయడంతోపాటు.. వాటిని రీసైక్లింగ్ చేసి సన్నబియ్యం బస్తాల్లో కలుపుతున్నారు కొందరు రైస్ మిల్లర్లు. వీరికి పౌరసరఫరాల శాఖలోని కొందరు ఉద్యోగులు చేతులు కలుపుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో విజిలెన్స్ అధికారులు జరిపిన తనిఖీల్లో ఈ మోసం బయటపడింది. జిల్లాలో రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న అంశంపై 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన వరుస కథనాల నేపథ్యంలో పౌరసరఫరాలశాఖ కమిషనర్ సీవీ ఆనంద్.. నిఘా బృందాన్ని ఏర్పాటు చేసి తనిఖీలు చేయిస్తున్నారు. ఈ బృందాలు సాంకేతిక సిబ్బందితో కలిసి గోదాములలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా.. నాగర్ కర్నూల్‌తోపాటు సిరిసిల్ల జిల్లాలోనూ అక్రమాలు వెలుగు చూశాయి. నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం వెల్టూరులోని శ్రీరాములుకు చెందిన శ్రీనివాస రైస్‌మిల్, వంగూరు మండలం తిప్పరెడ్డిపల్లిలో మల్లేష్‌కు చెందిన సాయి వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్.. రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి అమ్మినట్లుగా గుర్తించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కోసం మిల్లర్ల నుంచి సర్కారు సన్న బియ్యాన్ని కొనుగోలు చేస్తుండగా.. ఈ మిల్లర్లు సన్నబియ్యం బస్తాల మధ్య రీసైక్లింగ్ చేసిన రేషన్ బియ్యాన్ని కలిపి సరఫరా చేస్తున్నట్లు తేల్చారు. ఈ రెండు రైస్ మిల్లుల్లో 50 కేజీల బియ్యం బస్తాలు 1080 ఉన్నట్టు గుర్తించారు. ఒక్కో లారీలో 130 నుంచి 160 బస్తాల వరకు వీటిని కలుపుతున్నట్లు తేల్చారు. ఇక సిరిసిల్ల జిల్లాలో నాణ్యత లేని సన్నబియ్యాన్ని సర్కారుకు ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇది కూడా తనిఖీల్లో వెలుగుచూసింది. ఈ ఘటనల్ని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సీవీ ఆనంద్ తీవ్రంగా పరిగణించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మోసానికి పాల్పడ్డ రైస్ మిల్లర్ల నుంచి బియ్యం కొనుగోలును నిలిపివేశారు. మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ రైస్ మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టారు. అంతేకాదు.. నాగర్ కర్నూల్ జిల్లా మొత్తం మిల్లర్ల నుంచి సన్న, దొడ్డు బియ్యం కొనుగోలును నిలిపివేయించారు. గోదాం ఇన్‌చార్జీలపై కూడా వేటు వేశారు. ఆయా మిల్లర్లకు రేషన్ బియ్యం ఎక్కడినుంచి వచ్చాయన్న దానిపై పూర్తి స్థాయిలో విచారణకు ఆదేశించామని తెలిపారు. బియ్యం నాణ్యత విషయంలో మోసాలకు పాల్పడితే రైస్ మిల్లర్లను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు.

కన్నతల్లిని బంగళా పైనుంచి తోసేశాడు

- గుజరాత్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ అమానుషం
- ఆమె అనారోగ్యంతో విసుగు చెంది దారుణం
- ఆత్మహత్యగా చిత్రీకరణ..

3 నెలలకు బయటపడిన ఘోరం

రాజ్‌కోట్, జనవరి 5: స్వచ్ఛమైన ప్రేమకు ప్రతిరూపం అమ్మ.. తన గోరుముద్దలతో ఆకలి తీర్చే అమృతం అమ్మ.. అందుకే.. అమృతాన్ని తాను తీసుకున్నా కూడా అంతకన్నా మధురమైన ప్రేమను పంచే అమ్మను మనకిచ్చాడు ఆ దేవుడు! అంతటి అమ్మ... వృద్ధాప్య సమస్యలతో బాధపడుతుంటే ఆమెకు అన్ని విధాలా సేవ చేయడం కుమారుడి ధర్మం!! ఆ కుమారుడికి మాత్రం కన్నతల్లే భారమైంది. మాతృమూర్తి అనారోగ్య సమస్యలు అతడికి విసుగు తెప్పించాయి. నవ మాసాలు మోసి, కనీపెంచి, విద్యాబుద్ధులు చెప్పించి జీవితంలో స్థిరపడేలా చేసిందనే ఇంగితం మరిచి తన మాతృమూర్తినే దారుణంగా హత్యచేశాడు! తానుంటున్న ఫ్లాట్‌లోనే తల్లిని టెర్రస్‌పైకి తీసుకెళ్లి, అక్కడి నుంచి ఆమెను కిందకు తోసేశాడు. తన తల్లి ఆత్మహత్య చేసుకుందని అందరినీ నమ్మించాడు. అయితే, అతడి పాపం దాగలేదు. మూడు నెలల తర్వాత ఆమెది హత్యగా తేలడంతో ఇప్పుడు కటకటాలు లెక్కపెడుతున్నాడా కొడుకు. గుజరాత్‌లో ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దిగ్భ్రాంతి కలిగించే విషయం ఏమిటంటే.. ఈ ఘాతుకానికి పాల్పడింది విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం నేర్పాల్సిన బాధ్యతలో ఉన్న ఓ అధ్యాపకుడు!! ఈ మేరకు రాజ్‌కోట్‌కు చెందిన సందీప్ నత్వానీ (36) అనే నిందితుడిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. సందీప్ స్థానికంగా ఓ ఫార్మసీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్. అతడి తల్లి జయశ్రీ బెన్ వినోద్‌భాయి నత్వానీ(64) చాన్నాళ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. సహాయకులు లేకుండా నడవలేని స్థితి. ఆమె విషయంలో సందీప్‌కు, అతడి భార్యకు మధ్య ఎన్నోసార్లు గొడవలు జరిగాయి. అమ్మను అడ్డుతొలగించుకుంటే.. ఇంట్లో ప్రశాంతంగా ఉండొచ్చని సందీప్ భావించాడు. నిరుడు సెప్టెంబరు 29న తానుంటున్న అపార్ట్‌మెంట్ టెర్రస్ పైకి తల్లిని తీసుకెళ్లి అక్కడ నుంచి తోసి ఏమీ తెలియనట్టు ఇంట్లోకి వచ్చాడు. కొద్దిసేపటికి ఓ వ్యక్తి వచ్చి.. రక్తపు మడుగులో తల్లి పడివుందంటూ చెప్పడంతో లేని ఏడుపు నటిస్తూ పరుగు పరుగున అక్కడికి వెళ్లాడు. తీవ్ర అనారోగ్య సమస్యలతో తాను ఇంటికి భారమవుతున్నానని తన తల్లి బాధపడేదని, అందుకే ఆత్మహత్య చేసుకుందని పోలీసులకు చెప్పాడు. అయితే, జయశ్రీ బెన్ మృతిపై అనుమానాలు వ్యక్తం చేసిన ఆమె బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసును మళ్లీ తెరిచారు. ఆమె చనిపోయిన రోజునాటి అపార్ట్‌మెంట్ సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. అందులో సందీప్ స్వయంగా తల్లిని టెర్రస్‌పైకి తోడ్కొని వెళుతున్నట్టు కనిపించింది. సందీప్‌ను పోలీసులు మరోసారి విచారించారు. అయితే, తనకేమీ తెలియదని అతడు బుకాయించాడు. ఎండలోకి తీ సుకెళ్లేందుకే తాను ఆమెను ఆ రోజు టెర్రస్‌పైకి తీసుకెళ్లినట్టు చెప్పాడు. తర్వాత పోలీసులు ఆమె మెడికల్ రికార్డులను పరిశీలించారు. కనీసం నడవలేని స్థితిలో కూడా లేని వృద్ధురాలు టెర్రస్‌పై 2.5 ఫీట్ల రెయిలింగ్ మీద నుంచి దూకడం ఎలా సాధ్యమైందని సందీప్‌ను ప్రశ్నించారు. ఇలా పలు కోణాల్లో పోలీసులు తమదైన శైలిలో విచారించేసరికి సందీప్ నేరాన్ని అంగీకరించాడు. తల్లి తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడంతో విసుగు చెందే ఆమెను హత్య చేసినట్టు ఒప్పుకొన్నాడు.



తల్లిని సందీప్ టెర్రస్‌పైకి తీసుకెళుతున్నట్టుగా సీసీ ఫుటేజీలో రికార్డయిన దృశ్యాలు


బోస్టన్‌లో ఓ వీధిలో గుట్టలా పేరుకుపోయిన మంచుపై నడిచి వెళ్తున్న పాదచారి

ఈశాన్య అమెరికా నెత్తిన ‘బాంబు’

వణికిస్తున్న మంచు తుఫాను.. అంధకారంలో 80వేల ఇళ్లు

- ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రభుత్వం

న్యూయార్క్, జనవరి 5: భీకరమైన మంచు తుఫానుతో ఈశాన్య అమెరికా, ఆగ్నేయ అమెరికా గజగజ వణికిపోతున్నాయి. తుఫాను దెబ్బకు న్యూయార్క్, వర్జీనియా, బోస్టన్ తదితర ప్రాంతాల్లో 80 వేల ఇళ్లలో అంధకారం నెలకొంది. దట్టమైన మంచు పేరుకుపోయి రైల్వే, రోడ్డు రవాణా వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోయాయి. దాదాపు 5వేల విమానాలు రద్దయ్యాయి. మియామీ నుంచి న్యూయార్క్‌కు 300 మంది ప్రయాణికులతో వస్తున్న రైలు సవన్నా సమీపంలో పట్టాలు తప్పింది. ఇక, హైవేలపై మంచు కారణంగా ప్రమాదాలు జరిగి నలుగురు చనిపోగా, తుఫాను కారణంగా 14 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. కరెంటు లేక, రాకపోకలు సాగించే అవకాశాలు మృగ్యమై జనజీవనం అస్తవ్యస్తంగా మారడంతో ప్రభుత్వం ‘అత్యవసర పరిస్థితి’ ప్రకటించింది. సహాయక చర్యల కోసం 500 బృందాలను ఏర్పాటు చేసింది. కాగా, వాతావరణ శాఖ ఈ తుఫానుకు ‘బాంబ్ సైక్లోన్’ అని పేరు పెట్టింది.

ట్రంప్ మెంటల్

అమెరికాలో దుమారం రేపుతున్న పుస్తకం.. ట్రంప్‌ను తిట్టిపోస్తున్న మాజీ సహాయకులు, మీడియా



వాషింగ్టన్, జనవరి 5: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మానసిక స్థితి సరిగా లేదా? ఆయన అధ్యక్ష పదవికి పూర్తిగా అనర్హుడా? ...అనే అంటోంది ఓ పుస్తకం. ఆయన జీవితాన్ని, వ్యవహార సరళిని చాలా దగ్గర నుంచి పరిశీలించి రాసిన ఆ పుస్తకం పేరు “ఫైర్ అండ్ ఫ్యూరీ: ఇన్‌సైడ్ ది ట్రంప్ వైట్ హౌస్” ఇపుడు అమెరికాలో ప్రకంపనలు రేపుతోంది. దీని రచయిత మైఖేల్ వోల్ఫ్. ఈ పుస్తకం నిండా అబద్ధాలు, అభూత కల్పనలు ఉన్నాయని, అవేవీ నిజం కాదని, వోల్ఫ్‌కు తానెన్నడూ ఇంటర్వ్యూ ఇవ్వలేదని, శ్వేతసౌధంలో ప్రవేశించడానికి అనుమతి కూడా ఇవ్వలేదని ట్రంప్ కొట్టిపారేశారు. కానీ వోల్ఫ్ మాత్రం తాను రాసిన దానికి కట్టుబడి ఉన్నానని, రాసినదంతా ముమ్మాటికీ నిజమని చెబుతున్నారు. ఆయన రాజీనామా చెయ్యాలన్న వాదనలు ఇపుడిపుడే మొదలయ్యాయి. ట్రంప్‌కు వ్యూహకర్తగా పనిచేసిన స్టీవ్ బానన్ సహకారంతో వైట్‌హౌస్‌లో ఏం జరుగుతోందో వోల్ఫ్ తెలుసుకోగలిగారు. వోల్ఫ్ 30సార్లు రిక్వెస్ట్ పంపినా అతనికి అనుమతి దొరకకపోవడంతో బానన్ ద్వారా అన్నీ కూపీ లాగాడు. బానన్‌ను కొన్ని నెలల కిందటే ట్రంప్ డిస్మిస్ చేశారు.

ఇంతకీ ఆ పుస్తకంలో ఏముంది? వోల్ఫ్ పుస్తకంలో రాసిన అంశాలేంటేంటి?... ఇదీ ఇప్పుడు ఆసక్తికరం.

- ట్రంప్ అధ్యక్షపదవికి అనర్హుడు. ఎందుకంటే ఏ అంశం పైనా, విధాన నిర్ణయంపైనా ఆయన పట్టుమని పదినిమిషాలు కూడా దృష్టి నిలపలేకపోతున్నారు.
- ఆయనకు అత్యంత సన్నిహితులు చెబుతున్న మాట ప్రకారం ఆయనది పూర్తిగా ఓ చిన్న పిల్లాడి మనస్తత్వం. ఎందుకంటే పిల్లల దృష్టి ఒకేదానిపై స్థిరంగా ఉండదు.
- గతంలో ఒకే విషయాన్ని అరగంటలో పదిసార్లు చెప్పేవారు.. ఇపుడు పదినిమిషాల్లో పదిమార్లు చెబుతున్నారు.
- ఆయనకు కీలక వ్యక్తులు కూడా గుర్తుండడం లేదు. ఫాక్స్ న్యూస్ చీఫ్ రోజర్, ప్రతినిధుల సభ మాజీ స్పీకర్ జాన్ బొయినర్‌లను ఆయన గుర్తుపట్టలేకపోయారు.
- 2016 జూన్‌లో రష్యా లాయర్‌తో జూనియర్ ట్రంప్ సమావేశం దేశద్రోహంగా భావించవచ్చు అని డొనాల్డ్ ట్రంప్‌కు వ్యూహకర్తగా వ్యవహరించిన స్టీవ్ బానన్ చెప్పారు. ఆ తరువాత జేర్డ్ కుష్నర్, పాల్ మనఫోర్ట్ లాంటి ప్రచార విభాగ అధికారులు కూడా రష్యన్లతో సమావేశమయ్యారు. చివరకు ట్రంప్ కూడా రష్యా అధికారులను, రష్యా న్యాయవాదిని కలిశారు. ఆఖరికి ట్రంప్ ప్రైవేట్ లీగల్ టీమ్ ప్రతినిధి మార్క్ కొరాలో కూడా న్యాయపరమైన దర్యాప్తు జరక్కుండా ట్రంప్ అడ్డుపడుతున్నారని వ్యాఖ్యానించారు.
- రాజ్యాంగంలోని కీలక అంశాలను విడమర్చి చెప్పినా ఆయన అర్థం చేసుకోలేదు. మొదటి డిబేట్‌కు ముందు 8రోజుల పాటు ఆయనకు శామ్ నన్‌బెర్గ్ అనే నిపుణుడి చేత అన్నీ చెప్పించారు.
- స్నేహితుడి పెళ్ళాన్ని పక్కలో పిలిపించుకోవడమనేది గొప్ప అనుభూతి.. జీవితం సార్థకమవుతుంది.. అని ఆయన అంటూండేవాడు. ఓ స్నేహితుడి భార్యను అలాగే రప్పించుకోడానికి ప్రయత్నించాడు కూడా! నువ్వు కోరుకునే సౌఖ్యం నీ మొగుడి దగ్గరలేదు.. అని ఆమెతో ట్రంప్ అన్నాడు.
- అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే రోజున ట్రంప్ తన భార్య మెలానియాతో తీవ్రంగా గొడవపడ్డారు. ఆమె కళ్ళ నీళ్ళ పర్యంతమయ్యేట్లు చేశారు.
- ఇవాంకా తన తండ్రి జుట్టు రంగును వెక్కిరించేది. ఆ జుట్టులో ఆయన బఫూన్ లా ఉన్నాడని అనేది. ఇవాంకాకు తానే తొలి మహిళా అధ్యక్షురాలినై చరిత్ర సృష్టించాలనీ ఓ ఆరాటం, కల ఉన్నాయి. ఆమె అత్యాశ ఉన్న ఓ మహిళ.
- మీడియా కింగ్ రూపర్ట్ మర్డాక్‌తో ట్రంప్ నిత్యం ఫోన్లో చాలా సేపు మాట్లాడతారు. దాదాపు ఆయన అమెరికా అధ్యక్ష వ్యవహారాల్లో ఓ భాగమైపోయారు. హెచ్1బీ వీసాల విషయంలో మర్డాక్- ట్రంప్‌ను విమర్శించినట్లు వార్తలొచ్చాయి.

ట్రంప్ నిర్ణయం రాక్షసం

హెచ్ 1బీపై అమెరికా కాంగ్రెస్ సభ్యుల నిరసన

వాషింగ్టన్, జనవరి 5: హెచ్1బీ వీసాల వ్యవహారంలో ట్రంప్ సర్కారు అనుసరిస్తున్న వైఖరిని పలువురు కాంగ్రెస్ సభ్యులు తప్పుబడుతున్నారు. “గడువు ముగిసిన వీసాలు పొడిగించరాదన్న నిర్ణయం రాక్షసం.. దీని వల్ల అనేక కుటుంబాలు చెల్లాచెదురవుతాయి. నిపుణులు మన దేశం నుంచి వెళ్ళిపోతారు. భారత్‌లాంటి దేశంతో సంబంధాలు దెబ్బతింటాయి” అని విమర్శించారు కాంగ్రెస్ సభ్యురాలు తులసీ గబార్డ్. ఆమెకు కాంగ్రెస్‌లో ప్రభావాన్విత వ్యక్తి. “దేశీయంగా నైపుణ్యాభివృద్ధి జరగాల్సిందే. అయితే వీసాల పొడిగింపు నిరాకరణ వల్ల కంపెనీలు మరింతగా విదేశాలపై దృష్టిపెడతాయి. ఇక్కడ పెట్టుబడులు తగ్గిపోతాయి. అది అమెరికా ఆర్థికవ్యవస్థ ఎదగడానికి మోకాలడ్డినట్లే” అన్నారు మరో సభ్యుడు రాజా కృష్ణమూర్తి. హోంల్యాండ్ సెక్యూరిటీ పరిధిలో ఉన్న వీసాల పొడిగింపు నిరాకరణ ప్రతిపాదన ‘ఇమిగ్రేషన్-వ్యతిరేకం’ అని వ్యాఖ్యానించారు ఇంకొక సభ్యుడు రో ఖన్నా. “వలస వచ్చినవారికి, వారి పిల్లలకు అమెరికాలో చోటు లేదు అని ట్రంప్ అనడం తప్పు మాత్రమే కాదు, మూర్ఖత్వం కూడా” అన్నారు.

పాక్‌పై అమెరికా కొరడా


- 12 వేల కోట్ల సైనిక సాయం కట్
- మిలిటరీ సరఫరాలూ నిలిపివేత
- భారత్-అమెరికా మిలాఖత్: పాక్

వాషింగ్టన్/ఇస్లామాబాద్, జనవరి 5: అమెరికా మాటనిలబెట్టుకుంది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకోకుండా వారికి ఆశ్రయమిస్తున్న పాకిస్థాన్‌పై కొరడా ఝుళిపించింది. 12,663 కోట్ల రూపాయల విలువ చేసే సైనిక సాయం మొత్తాన్నీ ఒక్కసారిగా నిలిపివేసి షాకిచ్చింది. ఉగ్రవాదంపై పోరులో సహకారం ముసుగులో ఇప్పటిదాకా రూ. 2.10 లక్షల కోట్లకు పైగా సాయం కింద తీసుకున్న పాక్.. అఫ్ఘనిస్థాన్‌లో అమెరికన్ సైనికులను చంపుతున్న తాలిబాన్, హకానీ నెట్‌వర్క్ ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సంవత్సరం రోజున మండిపడిన సంగతి తెలిసిందే. దానికి అనుగుణంగా శుక్రవారం అన్ని రకాల సైనిక సాయాలనూ నిలిపేస్తున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది. కాగా, అమెరికా సైనిక సాయాన్ని ఆపేయడంతో కంగుతిన్న పాకిస్థాన్ తన ఉక్రోషాన్ని భారత్‌పై వెళ్లగక్కింది. భారత్ అబద్ధాలకోరు, మోసకారి అని పాక్ విదేశాంగ మంత్రి ఖ్వాజా అసిఫ్ ఆరోపించారు. భారత్, అమెరికా మిలాఖత్ అయ్యాయన్నారు. ఉగ్రవాదంపై పోరులో సహకరించినందుకు అమెరికా తమకు 900 కోట్ల డాలర్లు ఇవ్వాల్సి ఉందని చెప్పారు. మరోవైపు, పాక్‌లోని సింధ్ రాష్ట్రంలో ఇద్దరు హిందూ వ్యాపారులను శుక్రవారం గుర్తుతెలియని దుండగులు కాల్చిచంపారు. సోదరులైన దిలీప్‌కుమార్, చందర్ మహేశ్వరి తమ దుకాణంలో ఉండగా దుండగులు కాల్చి చంపారు.


ఆర్థికసాయం నిలిపివేతపై ఆగ్రహిస్తూ లాహోర్‌లో ట్రంప్ పోస్టర్‌ను తగలబెడుతున్న పాక్ ఆందోళనకారులు

పాస్‌పోర్టు దరఖాస్తుల్లో వెసులుబాటు

- తల్లిదండ్రుల్లో ఒక్కరి పేరుచాలన్న కేంద్రం
- సాధుసన్యాసులకు ఇష్టదైవం చాలు..



హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పాస్‌పోర్ట్ కోసం చేసుకునే దరఖాస్తుల్లో... ఇకపై తల్లి, లేదా తండ్రి ఒక్కరి పేరును పేర్కొంటే చాలని పాస్‌పోర్ట్ కార్యాలయం పేర్కొంది. సాధువులు, సన్యాసులు అయితే.. తమ దైవం పేరునే సంబంధిత కాలమ్‌లో పేర్కొనవచ్చని తెలిపింది. దరఖాస్తుతో పాటు జతపరచాల్సిన ప్రతుల(అనెక్షర్స్) సంఖ్యను కూడా 15 నుంచి 2 కి తగ్గించినట్లు వివరించింది. గతంలో ప్రతీ అనెక్షర్‌లో నోటరీ ఇవ్వాల్సి ఉండేది. కానీ.. ప్రస్తుతం వాటి స్థానంలో సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని పేర్కొంది. ఇక అభ్యర్థులు వివాహ ధ్రువీకరణ పత్రం, జీవిత భాగస్వామి పేరును పేర్కొనాల్సిన అవసరం లేదని తెలిపింది. ఎప్పటికప్పుడు మారుతున్న సామాజిక సమీకరణాల నేపథ్యంలో కేంద్ర విదేశాంగ శాఖ ఈ వెసులుబాట్లను కల్పించినట్లు పేర్కొంది. అయితే పాన్ కార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఎన్నికల ఫొటో గుర్తింపు కార్డు, పబ్లిక్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు జారీ చేసే పాలసీ బాండ్లు, ఉద్యోగులైతే సర్వీస్ రికార్డు, విశ్రాంత ఉద్యోగులైతే... పే పెన్షన్ ఆర్డర్ వివరాలను తప్పనిసరిగా అందించాల్సి ఉంటుంది.

24 ఏళ్ల తర్వాత నిందితుడి అరెస్టు!

- చెన్నై ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంపై దాడి కేసు..

చెన్నై, జనవరి 5(ఆంధ్రజ్యోతి): చెన్నై ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంపై బాంబు దాడికేసులో దాదాపు 24 ఏళ్ల తర్వాత ప్రధాన నిందితుడిని సీబీఐ శుక్రవారం అరెస్టు చేసింది. 1993, ఆగస్టు 8న చెట్‌పెట్‌లోని ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంపై బాంబు దాడి జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసులో 11 మందిని కుట్రదారులుగా పేర్కొన్న కోర్టు వారిలో ముగ్గురికి యావజ్జీవ కారాగారం విధించింది. నలుగురిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకడైన ముస్తాక్ అహ్మద్(55) 24 ఏళ్లుగా సీబీఐకి చిక్కకుండా అజ్ఞాతంలో ఉన్నాడు. అతని ఆచూకీ తెలిపిన వారికి సీబీఐ రూ.10 లక్షల నజరానా ప్రకటించింది. అప్పటి నుంచి అతని ఆచూకీకోసం జల్లెడ పడుతున్న సీబీఐ వర్గాలకు ముస్తాక్ అహ్మద్ శుక్రవారం చెన్నై శివారులో చిక్కడంతో అరెస్ట్ చేశారు.

సొంత నగరాన్ని పేల్చేసుకున్న ఉత్తర కొరియా!

లండన్, జనవరి 5: వరుస క్షిపణి ప్రయోగాలతో బెంబేలెత్తిస్తున్న ఉత్తర కొరియాకు చేదు అనుభవం ఎదురైంది. ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగం విఫలం కావడంతో.. అది తమ సొంత నగరాన్నే ధ్వంసం చేసింది. హ్వాసంగ్-12 అనే మధ్యతరహా బాలిస్టిక్ క్షిపణిని గత ఏడాది ఏప్రిల్ 28న ప్రయోగించినపుడు ఈ ప్రమాదం జరిగిందని అమెరికా నిఘావర్గాలు వెల్లడించాయి. ప్యాంగ్‌యంగ్ నుంచి ప్రయోగించిన క్షిపణిలో తొలిదశ ఇంజన్ విఫలం కావడంతో సమీపంలోని టోక్చోన్ నగరంపైకి దూసుకెళ్లింది. తాజా ఉపగ్రహ ఛాయా చిత్రాలు, గూగుల్ మ్యాప్స్‌ను పరిశీలించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందని అమెరికా నిఘావర్గాలు తెలిపాయి.

మోదీ ఫొటో పెట్టం: ఉత్తరాఖండ్ మదర్సాలు

డెహ్రాడూన్, జనవరి 5: ఉత్తరాఖండ్‌లోని మదర్సాలు తమ గదిలో ప్రధాని మోదీ ఫొటో పెట్టేందుకు నిరాకరించాయి. ప్రధాని మోదీ ఫొటోను లోపల పెట్టి, 2022నాటికి ఆయన ప్రణాళికను అమలుపరుస్తామని మదర్సా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించాలని నిరుడు స్వాతంత్ర్య దినోత్సవం తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు ఆదేశాలిచ్చారు. దీనిపై ఉత్తరాఖండ్‌లోని మదర్సా ఆఫీస్‌బేరర్లు చర్చించుకుని, మతపరమైన కారణాలపై ఈ ఉత్తర్వును అమలుచేయరాదని నిర్ణయించుకున్నారు.

లాలూకు శిక్ష మళ్లీ వాయిదా.. నేడు ఖరారు

రాంచీ, జనవరి 5: దాణా కేసులో దోషిగా ఉన్న ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్, మరో 10 మందికి శిక్ష ఖరారును సీబీఐ ప్రత్యేక కోర్టు మరోసారి వాయిదా వేసింది. ఇప్పటివరకూ తీర్పు ప్రకటించకుండా వాయిదా వేయడం బుధవారం నుంచి ఇది మూడోసారి. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు దోషులకు శిక్ష ఖరారు చేస్తానని న్యాయమూర్తి ప్రకటించారు.

అంబేడ్కర్ చెబితే శిలాశాసనం కాదు

- కమ్యూనిస్టులు మనకు సహజ మిత్రులు
- కాన్షీరాం రాజకీయాల వల్లే కష్టాలు: జిగ్నేశ్



న్యూఢిల్లీ, జనవరి 5: అంబేడ్కర్ వ్యాఖ్యలు దళితులకు శిలా శాసనాలేవీ కాదని గుజరాత్ దళిత నేత జిగ్నేశ్ మేవానీ గత ఆగస్టులో చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్నాయి. “కుల రహిత, దోపిడీ రహిత సమాజాన్ని నిర్మించాలని తపిస్తున్న కమ్యూనిస్టులు దళితులకు సహజ మిత్రులు” అని చెబుతూ ఆయనీ వ్యాఖ్యలు చేశారు. “కమ్యూనిస్టుల విషయంలో బాబా సాహెబ్ అంబేడ్కర్ భిన్నమైన వైఖరి తీసుకుంటే దాన్ని మీరు శిలాశాసనంగా తీసుకోవాల్సిన అవసరం లేదు. కారల్ మార్క్స్ మాటలను గానీ, తన మాటలను గానీ శిలాశాసనంగా తీసుకోనక్కరలేదని స్వయంగా అంబేడ్కరే చెప్పారు” అని మేవానీ ప్రస్తావించారు. కాన్షీరాం, మాయావతిలు పాతికేళ్లపాటు దళిత ఐడెంటిటీ రాజకీయాలు చేయడం వల్లే ఈ దుస్థితిలో ఉన్నామని వ్యాఖ్యానించారు. దీనిపై అంబేడ్కర్ మనుమడు ప్రకాశ్ అంబేడ్కర్ స్పందిస్తూ, అసలు జిగ్నేష్ ఎవరని ప్రశ్నించారు. దళిత ప్రముఖులను ఈ విధంగా అవమానించడం ఆయనకు తగదన్నారు. కాగా, దళితులను రెచ్చగొట్టేలా డిసెంబరు 31న పుణెలో ప్రసంగం చేశారని గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేశ్ మేవానీ, జేఎన్‌యూ విద్యార్థి నాయకుడు ఉమర్ ఖలీద్‌పై గురువారం కేసు నమోదైంది.

ఇలాంటివి ఆపకపోతే హిందువుల్లో హాఫీజ్‌లు పుట్టుకొస్తారు

- దళిత నేత ప్రకాశ్ అంబేడ్కర్ వ్యాఖ్య

భోపాల్, జనవరి 5: మత రాజకీయాలను ఆపకపోతే హిందువుల్లో ‘ఎంతోమంది హాఫీజ్ సయీద్‌లు’ తయారవుతారని దళిత నాయకుడు ప్రకాశ్ అంబేడ్కర్ వ్యాఖ్యానించారు. పట్టించుకోకపోతే మత రాజకీయాలు నియంత్రించలేని విధంగా మారతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాద సంస్థ లష్కరే తాయిబా సహ వ్యవస్థాపకుడు హాఫీజ్ పేరును ఉటంకించారు. మతం పేరిట మనుగడలోకి వస్తున్న కొత్త వ్యవస్థ హిట్లర్ పాలనను తలపిస్తోందని ప్రకాశ్ విమర్శించారు. కోరెగావ్‌లో హిందుత్వ సంస్థల వారే దళితులపై దాడికి దిగారని ఆరోపించారు.

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్

- ముగిసిన శీతాకాల సమరం
- 29 నుంచి బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ, జనవరి 5: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. కీలకమైన తలాక్ బిల్లును లోక్‌సభ ఆమోదించినా, విపక్షాలు అడ్డుకోవడంతో రాజ్యసభలో పెండింగ్‌లో పడింది. దీంతో వచ్చే బడ్జెట్ సమావేశాల్లో బిల్లు భవితవ్యం తేలనుంది. మరోవైపు, రాజ్యసభ చివరి రోజు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. సభను నిరవధికంగా వాయిదా వేసిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ విపక్ష సభ్యులు కూర్చున్న ప్రదేశానికి వెళ్లారు. అక్కడ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను పలకరించారు. కరచాలనం చేసి కుశలప్రశ్నలు అడిగారు. గుజరాత్ ఎన్నికల సమయంలో మన్మోహన్‌పై మోదీ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఆ వివాదం తర్వాత మాజీ ప్రధానితో మోదీ మాట్లాడటం ఇది రెండోసారి. అక్కడే ఉన్న డిప్యూటీ ఛైర్మన్ కురియన్, త్వరలో రిటైర్ అవుతున్న ఎంపీ కరణ్‌సింగ్‌ను ప్రధాని పలకరించారు. కాగా, ఈ సమావేశాల్లో లోక్‌సభ 12 బిల్లులను ఆమోదించినట్లు స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు. పెద్దల సభలో 9 బిల్లులకు ఆమోదం లభించిందని రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు తెలిపారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 29 నుంచి మొదలు కానున్నాయి.

తప్పుదోవ పట్టిస్తే 50 లక్షల జరిమానా

లోక్‌సభకు వినియోగదారుల రక్షణ బిల్లు

న్యూఢిల్లీ, జనవరి 5: సెలెబ్రిటీలకు ఓ హెచ్చరిక! వాణిజ్య ప్రకటనల్లో ప్రజలను తప్పుదోవ పట్టిస్తే జైలు పాలు కావడమే కాదు... రూ.50 లక్షల జరిమానా కట్టాల్సి ఉంటుంది. మూడేళ్ల వరకు వారిపై నిషేధం విధించొచ్చు. వినియోదారుల రక్షణ బిల్లు-2018 పార్లమెంటు ఆమోదం పొంది చట్టంగా రూపొందితే ఈ కఠిన నిబంధనలు, శిక్షలు అమలులోకి వస్తాయి. అంతే కాదు... 31 ఏళ్ల నాటి పాత చట్టం తెరమరుగు అవుతుంది. ఈ బిల్లును కేంద్ర మంత్రి రామ్ విలాస్ పాశ్వాన్ శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

పెద్దల సభలో సమయస్ఫూర్తి

- మెప్పించి ఒప్పించిన వెంకయ్య



న్యూఢిల్లీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు సారథ్యంలో రాజ్యసభ సమావేశాలు ఫలప్రదంగా ముగిశాయి. ఛైర్మన్‌గా వెంకయ్య తొలి పూర్తిస్థాయి సమావేశాలు ఇవే. సహనంతో, సమయస్ఫూర్తితో, వ్యవహరించి క్లిష్టమైన అంశాలను సైతం పరిష్కరించి సభ సజావుగా జరగడానికి కృషి చేసి అందరి మన్ననలు పొందారు. సంఖ్యా బలంతో సంబంధం లేకుండా అన్ని పార్టీల ఎంపీలకు మాట్లాడే అవకాశం ఇవ్వడానికి ప్రాధాన్యం ఇచ్చారు. శుక్రవారం సమావేశాలు ముగిసిన సందర్భంగా డిప్యూటీ ఛైర్మన్ పీజే కురియన్ విలేకరులతో మాట్లాడుతూ...‘వెంకయ్య వచ్చాకా చాలా మారింది. సమస్యలు పరిష్కరిస్తున్నారు. ఆయన సారథ్యంలో గతానికి భిన్నంగా సభ సజావుగా జరుగుతుంది’ అని వ్యాఖ్యానించారు.




కశ్మీర్‌ను స్వతంత్ర దేశంగా, అరుణాచల్‌ప్రదేశ్‌ను చైనా భూభాగంగా చూపిస్తున్న ఈ తప్పుడు గ్లోబ్ చైనాలో తయారైంది. ఈ గ్లోబ్‌లను కెనడాలోని కాస్ట్‌కో స్టోర్స్‌లో విక్రయిస్తున్నారంటూ సోషల్‌మీడియాలో అక్కడ నివసిస్తున్న భారతీయులు పోస్ట్ చేశారు. దీనిపై ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్‌కు కొన్ని రోజులుగా ట్వీట్ల ద్వారా తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలోని కొన్ని స్టోర్లలోనూ వీటిని విక్రయిస్తున్నట్టు తెలుస్తోంది.

ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్
చెన్నై స్మాషర్స్ x అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్
రా. 7.20 నుంచి

న్యూజిలాండ్ x పాకిస్థాన్
తొలి వన్డే
తెల్లవారుజామున 03.30 నుంచి
స్టార్‌స్పోర్ట్స్ సెలెక్ట్‌-1లో...

మధ్యాహ్నం 2 గంటల నుంచి
SONY TEN 1-3

సీన్ రివర్స్ అంటే ఇదే.. సిరీస్‌కు ముందు బౌన్సీ పిచ్‌పై భారత బ్యాట్స్‌మెన్‌కు చుక్కలు కనిపిస్తాయేమో అని అంతా భావించారు. కానీ, అదే బౌన్స్‌తో ప్రత్యర్థి దిమ్మ తిరిగేలా సమాధానమిచ్చేందుకు టీమిండియా బౌలర్లు కూడా కసితో ఉన్నారని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. బహుశా.. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ కూడా వారిని ఎదుర్కోవడంలో కసరత్తు చేసినట్టు కనిపించలేదు. కానీ న్యూలాండ్స్ పిచ్‌పై తన స్వింగ్ పవర్ ఏమిటో సఫారీలకు రుచి చూపించాడు పేసర్ భువనేశ్వర్. అతడి నిప్పులు చెరిగే బంతులకు ఆతిథ్య జట్టు 12 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి బిక్కమొహం వేసింది. అయితే డు ప్లెసిస్, డివిల్లీర్స్ పుణ్యమా అని కోలుకున్న సఫారీ జట్టు ఓ వైపు వికెట్లు పడుతున్నా పరుగుల వేటను మాత్రం ధాటిగా కొనసాగించింది. మిడిలార్డర్, టెయిలెండర్లు తలా ఓ చేయి వేయడంతో సీమింగ్ ట్రాక్‌పై కూడా మెరుగైన స్కోరే సాధించగలిగింది.
ఆ తర్వాత తమ తొలి ఇన్నింగ్స్‌లో భారత టాప్ ఆర్డర్ మాత్రం దారుణంగా చతికిలపడింది. ఓపిగ్గా ఆడాల్సిన చోట చెత్త షాట్లకు పోయి తగిన మూల్యం చెల్లించుకుని 28 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది.
దీంతో ఓవరాల్‌గా మొదటిరోజే 13 వికెట్లు నేలకూలాయి.



తొలి రోజు ఇద్దరిదీ..



భువనేశ్వర్ (4/87)

• పేసర్ల హవా • దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ 286
• భువనేశ్వర్‌కు నాలుగు వికెట్లు • భారత్ 28/3

కేప్‌టౌన్: తొలి టెస్టులో భాగంగా ఇరుజట్ల పేసర్లు మొదటి రోజే పండగ చేసుకున్నారు. ముందుగా పేసర్ భువనేశ్వర్ (4/87) తడాఖా చూపడంతో దక్షిణాఫ్రికా ఓ మాదిరి స్కోరుకే పరిమితమైనా.. భారత బ్యాట్స్‌మెన్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో తడబడుతున్నారు. శుక్రవారం ఆట ముగిసేసరికి సఫారీ పేస్ త్రయం ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో 11 ఓవర్లలో మూడు వికెట్లకు 28 పరుగులు చేసింది. విజయ్ (1), ధవన్ (16), కోహ్లీ (5) నిరాశపరిచారు. క్రీజులో పుజారా (5), రోహిత్ (0) ఉన్నారు. ఫిలాండర్, స్టెయిన్, మోర్కెల్ తలా ఓ వికెట్ తీశారు. అంతకుముందు టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన ఆతిథ్యజట్టు తొలి ఇన్నింగ్స్‌లో 73.1 ఓవర్లలో 286 పరుగులకు ఆలౌట్ అయ్యింది. డివిల్లీర్స్ (84 బంతుల్లో 11 ఫోర్లతో 65), కెప్టెన్ డు ప్లెసిస్ (104 బంతుల్లో 12 ఫోర్లతో 62) అర్ధ సెంచరీలు సాధించారు. డి కాక్ (40 బంతుల్లో 7 ఫోర్లతో 43) పర్వాలేదనిపించాడు. స్పిన్నర్ అశ్విన్‌కు రెండు వికెట్లు దక్కాయి. బుమ్రా టెస్టుల్లో అరంగేట్రం చేశాడు.

వణికించిన భువీ.. ఆదుకున్న డు ప్లెసిస్, డివిల్లీర్స్
టాస్ ఓడి ఫీల్డింగ్‌కు దిగిన భారత్‌కు పేసర్ భువనేశ్వర్ అదిరిపోయే ఆరంభాన్నిచ్చాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్ మూడో బంతికే డీన్ ఎల్గర్‌ను డకౌట్ చేయగా ఆ తర్వాతి ఓవర్‌లోనే మర్‌క్రామ్‌ను ఎల్బీగా పంపాడు. ఇక తన మూడో ఓవర్‌లో ఆమ్లా ఓ పేలవషాట్ ఆడడంతో కీపర్ సాహ క్యాచ్ తీసుకున్నాడు. దీంతో ప్రొటీస్ 12 రన్స్‌కే 3వికెట్లు కోల్పోయింది. ఈ దశలో సీనియర్ బ్యాట్స్‌మెన్ డు ప్లెసిస్, డివిల్లీర్స్ జట్టును ఆదుకున్నారు. ఈ ఇద్దరు కాసేపు భారత బౌలింగ్ దూకుడుకు ఎదురొడ్డి నిలిచారు. అటు డివిల్లీర్స్ తన సహజశైలిలో చెలరేగాడు. భువీ వేసిన తొమ్మిదో ఓవర్‌లో ఐదు బంతుల్లో నాలుగు ఫోర్లు బాదడంతో 17 రన్స్ వచ్చాయి. ఆ తర్వాత షమి బౌలింగ్ లోనే వరుస బౌండరీలతో జోరు చూపిన డివిల్లీర్స్ 55 బంతుల్లోనే అర్ధసెంచరీ అందుకున్నాడు. ఆ తర్వాత లంచ్ సెషన్ చివరి అర్ధగంటలో డివిల్లీర్స్, డు ప్లెసిస్ వేగంగా ఆడడంతో ఓవర్‌కు నాలుగు రన్‌రేట్‌తో స్కోరు సాగింది. అలాగే మొత్తంగా 19 బౌండరీలు నమోదు కావడం విశేషం.

చెలరేగిన బౌలర్లు: లంచ్ బ్రేక్ తర్వాత భారత్ మరోసారి విరుచుకుపడింది. ముందుగా డివిల్లీర్స్‌ను బుమ్రా ఓ అద్భుత బంతితో పెవిలియన్‌కు చేర్చి తొలి వికెట్‌ను సాధించాడు. దీంతో నాలుగో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత డు ప్లెసిస్ 98 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్న మరుసటి ఓవర్‌లోనే పాండ్యా బౌలింగ్‌లో అవుటయ్యాడు. కానీ ఆ తర్వాత డి కాక్.. బుమ్రా బౌలింగ్‌లో వరుసగా మూడు ఫోర్లు బాది స్కోరు తగ్గకుండా చూశాడు. ఇతడికి ఫిలాండర్ సహకారం అందించాడు. కానీ 45వ ఓవర్‌లో భువీ బౌలింగ్‌లో అవుట్‌సైడ్ ఎడ్జ్ తీసుకున్న బంతి సాహ చేతుల్లో పడడంతో డి కాక్ అవుటయ్యాడు. కేశవ్ (47 బంతుల్లో 3 ఫోర్లు, ఓ సిక్స్‌తో 35) ఖాతా తెరవకముందు ఇచ్చిన తేలికైన క్యాచ్‌ను మూడో స్లిప్‌లో ధవన్ విఫలం చేశాడు. ఆ తర్వాత తను షమి బౌలింగ్‌లో వరుసగా రెండు ఫోర్లు, అశ్విన్ బౌలింగ్‌లో ఓ సిక్స్‌తో సత్తా చూపుతూ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. ఫిలాండర్ (23) వికెట్‌తో జట్టు టీ బ్రేక్‌కు వెళ్లింది. ఇక చివరి సెషన్‌లో 20 ఓవర్లపాటు ముగ్గురు టెయిలెండర్లు భారత బౌలర్లను విసిగించారు. 59వ ఓవర్‌లో రబడా (66 బంతుల్లో 1 సిక్స్‌తో 26) ఓ సిక్స్ బాదగా 63వ ఓవర్‌లో కేశవ్ రనౌట్‌గా వెనుదిరిగాడు. అటు రబాడ మాత్రం భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నా.. 70వ ఓవర్ లో అశ్విన్ బౌలింగ్‌లో సాహకు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఆ తర్వాత మరో రెండు ఓవర్లకే చివరి వికెట్ పడడంతో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ ముగిసింది.

భారత్ తడబాటు: ప్రత్యర్థిని తొలిరోజే కట్టడి చేశామన్న ఆనందంలో మొదటి ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ కూడా ఆరంభంలోనే తడబాటుకు గురైంది. తొలి ఓవర్‌లో ధవన్ రెండు ఫోర్లు బాదాడు. అయితే ఐదో ఓవర్‌లో విజయ్ (1) గల్లీలో క్యాచ్ ఇవ్వగా ఆరో ఓవర్‌లో ధవన్ (13 బంతుల్లో 3 ఫోర్లతో 16) నిర్లక్ష్యపు షాట్ ఆడడంతో స్టెయిన్ రిటర్న్ క్యాచ్ అందుకున్నాడు. ఆ తర్వాత మోర్కెల్ తన ఓవర్ తొలి బంతికే కెప్టెన్ కోహ్లీ (5)ని అవుట్ చేయడంతో 27 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. అవుట్‌సైడ్‌కు ఆవల బంతిని ఎదుర్కోవడంతో కోహ్లీ వైఫల్యం మరోసారి బయటపడింది.

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: ఎల్గర్ (సి) సాహ (బి) భువనేశ్వర్ 0; మర్‌క్రామ్ (ఎల్బీ) భువనేశ్వర్ 5; ఆమ్లా (సి) సాహ (బి) భువనేశ్వర్ 3; డివిల్లీర్స్ (బి) బుమ్రా 65; డు ప్లెసిస్ (సి) సాహ (బి) పాండ్యా 62; డి కాక్ (సి) సాహ (బి) భువనేశ్వర్ 43; ఫిలాండర్ (బి) షమీ 23; కేశవ్ (రనౌట్) 35; రబాడ (సి) సాహ (బి) అశ్విన్ 26; స్టెయిన్ నాటౌట్ 16; మోర్కెల్ (ఎల్బీ) అశ్విన్ 2; **ఎక్స్‌ట్రాలు 6; మొత్తం: 73.1 ఓవర్లలో 286 పరుగులకు ఆలౌట్. వికెట్ల పతనం:** 1-0, 2-7, 3-12, 4-126, 5-142, 6-202, 7-221, 8-258, 9-280, 10-286.**బౌలింగ్:** భువనేశ్వర్ 19-4-87-4; షమి 16 -6-47-1; బుమ్రా 19-1-73-1; పాండ్యా 12-1-53-1; అశ్విన్ 7..1-1-21-2.

భారత్ తొలి ఇన్నింగ్స్: విజయ్ (సి) ఎల్గర్ (బి) ఫిలాండర్ 1; ధవన్ (సి అండ్ బి) స్టెయిన్ 16; పుజారా బ్యాటింగ్ 5; కోహ్లీ (సి) డి కాక్ (బి) మోర్కెల్ 5; రోహిత్ బ్యాటింగ్ 0; **ఎక్స్‌ట్రాలు 1; మొత్తం: 11 ఓవర్లలో మూడు వికెట్లకు 28. వికెట్ల పతనం:** 1-16, 2-18, 3-27. **బౌలింగ్:** ఫిలాండర్ 4-1-13-1; స్టెయిన్ 4-1-13-1; మోర్కెల్ 2-2-0-1; రబాడ 1-0-1-0.

రెజ్లింగ్‌లో చిరంజీవి రెడ్డికి కాంస్యం



పీలేరు: జాతీయస్థాయి అండర్ -19 స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ లో ఆంధ్రప్రదేశ్ యువ రెజ్లర్ చిరంజీవి రెడ్డి మెరిశాడు. మూడ్రోజుల క్రితం మొదలైన ఈ టోర్నీలో గ్రీకో-రోమన్ 42కిలోల విభాగంలో చిరంజీవిరెడ్డి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ప్రకాశం జిల్లా దర్శికి చెందిన చిరంజీవి ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. చిరంజీవిని స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షాజహాన్, ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురుషోత్తం అభినందించారు.

జాతీయ సైక్లింగ్‌లో తనిష్క్‌కు కాంస్యం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): న్యూఢిల్లీలో జరుగుతున్న 47వ జాతీయ సీనియర్, జూనియర్ ట్రాక్ సైక్లింగ్ చాంపియన్ షిప్‌లో తెలంగాణ కుర్రాడు తనిష్క్ పతకంతో సత్తాచాటాడు. సబ్ జూనియర్ 5 కిలోమీటర్ల స్క్రాచ్‌రేస్ విభాగంలో తనిష్క్ మూడోస్థానంలో నిలిచి కాంస్య పతకం అందుకున్నాడు.



చెస్ ఒలింపియాడ్‌కు సిద్ధం

చెన్నై: ఈ ఏడాది సెప్టెంబరులో జార్జియాలో జరిగే చెస్ ఒలింపియాడ్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించేందుకు విశ్వనాథన్ ఆనంద్ సంసిద్ధత వ్యక్తం జేశాడు. ఇటీవల ప్రపంచ ర్యాపిడ్ చెస్ టైటిల్ గెలుపొందిన ఆనంద్‌ను ఆలిండియా చెస్ ఫెడరేషన్, తమిళనాడు చెస్ అసోసియేషన్ శుక్రవారం ఇక్కడ సన్మానించాయి. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ, ఒలింపియాడ్‌కు సిద్ధమన్నాడు.

సుశీల్‌కు నోటీసు



న్యూఢిల్లీ: కామన్వెల్త్ క్రీడల ఎంపిక పోటీల సందర్భంగా గతనెల 29న జరిగిన గొడవకు సంబంధించి రెజ్లర్ సుశీల్ కుమార్‌కు రెజ్లింగ్ సమాఖ్య శుక్రవారం నోటీసు జారీ చేసింది. ఈ పోటీల సందర్భంగా సుశీల్ మద్దతుదారులు తనపై, తన సోదరుడు నవీన్‌పై దాడి చేశారని మరో రెజ్లర్ ప్రవీణ్ రాణా రెజ్లింగ్ సమాఖ్యకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఈ ఉదంతంపై విచారణ ప్రారంభించిన రెజ్లింగ్ సమాఖ్య..ప్రవీణ్ ఆరోపణలపై మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని సుశీల్‌ను ఆ నోటీసులో ఆదేశించింది.



మిస్టర్ తెలంగాణ పోటీలు షురూ

భువనగిరి టౌన్: మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఈ టోర్నీని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, సినీ నటుడు సుమన్ ప్రారంభించారు. మొత్తం 10 కేటగిరీల్లో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 141 మంది బిల్డర్లు పాల్గొంటున్నారు. ఈ టోర్నీలో రాణించిన క్రీడాకారులను ఈ ఏడాది మార్చి 24 నుంచి మహారాష్ట్రలోని పుణెలో జరిగే జాతీయ చాంపియన్‌షిప్‌కు ఎంపికచేస్తారు.

బెంగళూరుకు వారియర్స్ షాక్

చెన్నై: ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ (పీబీఎల్)లో వరుస విజయాలతో జోరుమీదున్న బెంగళూరు బ్లాస్టర్స్‌కు షాక్ తగిలింది. శుక్రవారం పోరులో నార్త్ ఈస్టర్న్ వారియర్స్ జట్టు 3-2 ఆధిక్యంతో బెంగళూరు బ్లాస్టర్స్‌పై గెలిచింది. తొలుత పురుషుల డబుల్స్ మ్యాచ్ బెంగళూరు సొంతమైంది. తర్వాత జరిగిన బెంగళూరు ట్రంప్ మ్యాచ్ పురుషుల సింగిల్స్‌లో వారియర్స్ ఆటగాడు జయరామ్ నెగ్గాడు. మహిళల సింగిల్స్ (వారియర్స్ ట్రంప్ మ్యాచ్)లో మిచెల్లీ నెగ్గి వారియర్స్ ఆధిక్యాన్ని 3-0కు పెంచింది. తర్వాత పురుషుల సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్ బెంగళూరు గెలిచినా ఫలితం లేకపోయింది. అప్పటికే ట్రంప్ మ్యాచ్ కోల్పోయిన కారణంగా బెంగళూరు 2 పాయింట్లకే పరిమితమైంది.

మేరీకోమ్‌కు గాయం



రోహ్‌తక్: ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ మేరీకోమ్ జాతీయ మహిళా బాక్సింగ్ పోటీలకు గాయం కారణంగా దూరమైంది. వారంపాటు జరిగే ఈ చాంపియన్‌షిప్‌ను కామన్వెల్త్, ఆసియా క్రీడలకు సెలక్షన్ ట్రయల్స్‌గా భావిస్తున్నారు. సరితాదేవి, సర్జుబాలా సహా మొత్తం 300 మందికిపైగా ఈ పోటీల్లో పాల్గొంటున్నారు.



పురుషుల విజేత మహారాష్ట్ర

విజేతలు మహారాష్ట్ర, హిమాచల్

• జాతీయ సీనియర్ కబడ్డీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్ విజేతలుగా నిలిచాయి. గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం జరిగిన పురుషుల ఫైనల్లో మహారాష్ట్ర డిఫెండింగ్ చాంపియన్ సర్వీసెస్‌ను 34-29 తేడాతో ఓడించింది. అంతకుముందు జరిగిన మహిళల ఫైనల్లో హిమాచల్ ప్రదేశ్ 38-25 పాయింట్లతో ఇండియన్ రైల్వేస్‌ను చిత్తుచేసింది. ఈ విభాగం సెమీస్‌లో ఓడిన పంజాబ్, హర్యానా జట్లు మూడోస్థానంలో నిలిచాయి. సెమీస్‌లో రైల్వేస్ 30-23తో పంజాబ్‌పై, హిమాచల్ 30-26తో హర్యానాపై గెలుపొందాయి. అంతకుముందు జరిగిన పురుషుల సెమీస్‌లో మహారాష్ట్ర 35-34తో కర్ణాటకపై ఉత్కంఠ విజయం సాధించింది. మరో సెమీస్‌లో సర్వీసెస్ 32-28తో గతేడాది రన్నరప్ హరియాణాను ఓడించింది. ఫస్టాఫ్‌లో 20-12తో ఆధిక్యంలో నిలిచిన సర్వీసెస్ సెకండాఫ్‌లో ప్రత్యర్థి కాస్త పోటీ ఇచ్చినా ఏ మాత్రం పట్టువిడవకుండా పోరాడి గెలిచింది. డిఫెండర్ సుర్జీత్ 5 టాకిల్ పాయింట్లతో సర్వీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.

ఆసీస్ దీటుగా..

సోనీ సిక్స్‌లో- ఉ.5 నుంచి

సిడ్నీ: యాషెస్ ఐదో, చివరి టెస్ట్‌లో ఇంగ్లండ్‌కు ఆసీస్ దీటైన జవాబిస్తోంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 346 స్కోరుకు బదులుగా శుక్రవారం, రెండోరోజు ఆట ముగిసే సరికి కంగారూలు మొదటి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లకు 193 పరుగులు చేశారు. ఉస్మాన్ ఖవాజా (91 బ్యాటింగ్), కెప్టెన్ స్మిత్ (44 బ్యాటింగ్) క్రీజులో నిలిచారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు అభేద్యంగా 107 పరుగులు జోడించారు. ప్రత్యర్థి తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఆస్ట్రేలియా ఇంకా 153 పరుగులు వెనుకంజలో నిలిచింది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 233/5తో మొదటి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్..మరో 113 పరుగులు జోడించి మిగిలిన ఐదు వికెట్లు కోల్పోయింది. డేవిడ్ మలాన్ (62) తన ఓవర్‌నైట్ స్కోరుకు మరో ఏడు పరుగులే జోడించి నిష్క్రమించాడు.

స్మిత్ మరో ఘనత: స్మిత్ కొత్త సంవత్సరంలో మరో అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యంత వేగంగా ఆరు వేల పరుగులు సాధించిన రెండో బ్యాట్స్‌మన్‌గా రికార్డుల కెక్కాడు. 111 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయి చేరుకున్న అతడు..లెజెండరీ డాన్ బ్రాడ్‌మన్ తర్వాతి స్థానంలో నిలవడం విశేషం. లెగ్‌స్పిన్నర్ క్రేన్ బౌలింగ్‌లో సింగిల్ సాధించి 26 పరుగులకు చేరుకున్నప్పుడు స్మిత్ ఈ రికార్డు నెలకొల్పాడు.

సంక్షిప్తస్కోర్లు : ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 346 (రూట్ 83, మలాన్ 62, కమిన్స్ 4/80, హాజెల్‌వుడ్ 2/65), ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ (వార్నర్ 56, ఖవాజా 91*, స్మిత్ 44*).

ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు సెరెనా దూరం

మెల్‌బోర్న్: సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆరంభానికి ముందే కళ తప్పుతోంది. ఇప్పటికే ఆండీ మర్రే, కీ నిషికొరిలాంటి స్టార్ ఆటగాళ్లంతా టోర్నీకి దూరమవగా.. తాజాగా మహిళల డిఫెండింగ్ చాంపియన్ సెరెనా విలియమ్స్ కూడా తప్పుకొంది. గతేడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ నెగ్గాక మరే టోర్నీ ఆడని సెరెనా.. ఆ తర్వాత ఓ పాపకు జన్మనివ్వడంతో ఆ సీజన్ మొత్తం ఆటకు దూరంగా ఉంది. ఈ ఏడాది అబుదాబి ఈవెంట్‌తో పునరాగమనం చేసిన సెరెనా.. ఆ టోర్నీలో అనూహ్యంగా ఆరంభంలోనే ఓటమిపాలైంది. దీంతో తనలోని అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించేందుకు పూర్తిగా సన్నద్ధమవ్వలేదన్న కారణంతో ఆస్ట్రేలియన్ ఓపెన్ నుంచి వైదొలుగుతున్నట్టు 36ఏళ్ల సెరెనా శుక్రవారం ప్రకటించింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ ఈనెల 15న మొదలవనుంది.



ఫైనల్లో సిమోన్ x కెవిన్

పుణె: టాటా ఓపెన్ మహారాష్ట్ర ఏటీపీ ఈవెంట్‌లో ఫ్రాన్స్‌కు చెందిన అన్‌సీడెడ్ ఆటగాడు గిలెస్ సిమోన్ అదరగొట్టాడు. టోర్నీ టాప్‌సీడ్, టైటిల్ ఫేవరెట్ అయిన మారిన్ సిలిచ్‌కు షాకిచ్చి సింగిల్స్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. శుక్రవారం హోరాహోరీగా సాగిన సెమీఫైనల్లో సిమోన్ 1-6, 6-3, 6-2తో ప్రపంచ ఆరో ర్యాంకరైన క్రొయేషియా స్టార్ సిలిచ్‌ను చిత్తుచేశాడు. మాజీ టాప్‌టెన్ ఆటగాడైన సిమోన్.. ఏటీపీ వరల్డ్ టూర్ ఈవెంట్‌లో ఫైనల్ చేరడం రెండేళ్లలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఫైనల్లో కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా)తో సిమోన్ తలపడతాడు. మరో సెమీస్‌లో కెవిన్ 6-7 (6), 7-6(2), 6-1తో బెనోయిట్ పెయిరె (ఫ్రాన్స్)పై గెలిచాడు.



శేష్ నారాయణ్ సస్పెన్షన్

హెచ్‌సీఏ కార్యదర్శి తొలగింపు • ప్రకటించిన అధ్యక్షుడు వివేక్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) కార్యదర్శి శేష్ నారాయణ్‌పై సస్పెన్షన్ వేటు పడింది. శేష్‌ను పదవి నుంచి తప్పిస్తూ అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుందని హెచ్‌సీఏ అధ్యక్షుడు జి. వివేకానంద్ శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. జట్ల ఎంపికలో విపరీత జోక్యంతో పాటు అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాలకు వ్యతిరేకంగా పని చేస్తున్న శేష్‌ను వెంటనే తొలగించాలని క్లబ్ సెక్రెటరీలు డిమాండ్ చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. వాస్తవానికి శేష్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని అంబుడ్స్‌మన్‌కు నివేదించినప్పుడే వేటు పడడం ఖాయమని అర్థమైంది. అయితే, ఆదివారం జరిగే ఎస్‌జీఎమ్‌లో ఆ పని చేస్తారని భావించినా.. రెండు రోజుల ముందుగానే సస్పెండ్ చేయడం విశేషం. 'శేష్‌పై ఎలాంటి ఆరోపణలున్నాయో అందరికీ తెలుసు. వాటిపై విచారణ చేపట్టాలని అంబుడ్స్‌మన్‌కు నివేదించాం. దీనికి అంబుడ్స్‌మన్‌కు ఆరు నెలల సమయం ఉంటుంది. అయితే, శేష్‌పై తీవ్రమైన ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి. సెక్రెటరీలు అందరూ భయపడుతున్నారు. ఆయన తమను తీవ్రంగా అవమానిస్తున్నారని చెప్పారు. అసలు మా ప్యానెల్ గెలిచిందే సెక్రెటరీల గౌరవాన్ని కాపాడడానికి. కానీ, శేష్ తమకు ఏ మాత్రం గౌరవం ఇవ్వడం లేదని అంతా వాపోతున్నారు. సస్పెండ్ చేస్తే బాగుంటుందని చెప్పారు. ఎలాగూ విచారణ ఉంది కాబట్టి సస్పెండ్ చేయాలని అపెక్స్ కౌన్సిల్ కూడా నిర్ణయించింది. ఇప్పుడు లోధా సిఫారసుల ప్రకారం హెచ్‌సీఏ రోజువారీ కార్యక్రమాలు చూసుకునేందుకు ఒక సీఈవోను నియమించాల్సి ఉంటుంది. అప్పటివరకూ క్రికెట్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు మిగతా కార్యవర్గ సభ్యులు కృషి చేస్తార'ని వివేక్ వివరించారు. ఇక, హెచ్‌సీఏ టీ-20 లీగ్ సమర్థవంతంగా జరుగుతుందన్న వివేక్.. హైదరాబాద్‌లో ఇన్‌స్టిట్యూషన్స్ మధ్య మ్యాచ్‌లు శనివారం నుంచి జరగనున్నాయని ప్రకటించారు. అలాగే, ఆదివారం జరిగే ఎస్‌జీఎమ్‌లో లోధా కమిటీ సిఫారసులను యథాతథంగా అమలు చేయాలని తీర్మానించి బీసీసీఐకి నివేదిస్తామని చెప్పారు.



'డబుల్' ఇళ్ల కోసం రైతుల భూ విరాళం

డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం రూ.10లక్షలు విలువ చేసే పట్టాభూమిని విరాళం ఇచ్చి దాతృత్వాన్ని చాటుకున్నారు ఇద్దరు రైతులు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మెల్లూరు గ్రామానికి చెందిన మల్లారెడ్డి, నర్సమ్మలకు గ్రామ సమీపంలో 421 సర్వే నెంబర్‌లో అర ఎకరం పట్టాభూమి ఉంది. ప్రభుత్వం మెల్లూరు గ్రామానికి మంజూరు చేసిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు స్థలం లేకపోవడంతో రైతులు తమ పట్టాభూమిని విరాళంగా ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ రాజేశ్వర్ రావుకు లిఖితపూర్వక పత్రం అందజేశారు.

- వెల్దుర్తి



పక్షుల ఆకలి తీర్చే 'గుడి'

గుడిలో వేదమంత్రాలు, గంటల చప్పుళ్లు వినిపిస్తాయి. కానీ తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం పల్లపువీధి రామాలయంలో కోయిల రాగాలు, పిచ్చుకల కిచకిచలు, గోడపిట్టల అరుపులు, ఉడత కూతలు, రామచిలుకల పలుకులు వినిపిస్తాయి. ఎందుకంటారా.. పక్షుల ఆకలి తీర్చేందుకు ఆ ఊరి గ్రామస్థులు తాము పండించిన వరికంకులను గుడి చుట్టూ కుచ్చెల్లా వేలాడదీసి ఉంచుతారు. ఇలా 50 ఏళ్లుగా పక్షులు తమ ఆకలిని తీర్చుకుంటున్నాయి.

-ప్రత్తిపాడు, తూర్పుగోదావరి జిల్లా

గజల్ శ్రీనివాస్‌కు బెయిల్ తిరస్కృతి



హైదరాబాద్ సిటీ/హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): లైంగిక వేధింపుల కేసులో జైలుపాలైన గజల్ శ్రీనివాస్‌కు బెయిల్ మంజూరు చేయడానికి నాంపల్లి కోర్టు తిరస్కరించింది. నాంపల్లి 14వ అదనపు మెట్రోపాలిటన్ కోర్టులో గజల్ బెయిల్ గురించి సుదీర్ఘంగా వాదనలు జరిగినప్పటికీ.. బెయిల్ మాత్రం మంజూ రు కాలేదు. బెయిల్ కోసం శ్రీనివాస్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. స్టింగ్ ఆపరేషన్ జరిపి కుట్రపూరిత కేసులు ఎలా పెడతారని.. ఆధారాల సేకరణ పూర్తవడంతో పాటు శ్రీనివాస్‌కు సెక్షన్ 354 వర్తించదని... అందుచేత వెంటనే బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఈ వాదనకు సంబంధించి పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయమూర్తి కోరగా.. పబ్లిక్ ప్రాసిక్యూటర్(పీపీ) రేపటి వరకు గడువు కోరారు. అరగంట మాత్రమే కేటాయిస్తామని న్యాయమూర్తి స్పష్టం చేశారు. శ్రీనివాస్‌కు బెయిలిస్తే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశమున్నందున బెయిల్ ఇవ్వరాదని పీపీ గట్టి వాదనలు చేశారు. ప్రస్తుతం ఫిర్యాదు చేసిన బాధితురాలితో పాటు ఇంకా బాధితుల సంఖ్య పెరిగే ఇరువురి వాదనలు విన్న కోర్టు శ్రీనివాస్‌కు బెయిల్ తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది.

కౌన్సెలింగ్‌కు హాజరుకాని ప్రదీప్

రాకుంటే చర్యలు తప్పవు : ట్రాఫిక్ డీసీపీ



హైదరాబాద్ సిటీ/బేగంపేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): డ్రంకెన్ డ్రైవ్‌లో పోలీసులకు చిక్కిన టీవీ యాంకర్ ప్రదీప్ శుక్రవారం కూడా కౌన్సెలింగ్‌కు హాజరు కాలేదు. మందు తాగి పోలీసులకు చిక్కిన ప్రదీప్‌కు కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్నందువల్ల కౌన్సెలింగ్‌కు రావడానికి ప్రదీప్ కుటుంబ సభ్యులు గడువు కోరినట్లు ట్రాఫిక్ అదనపు డీసీపీ అమర్‌కాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కౌన్సెలింగ్‌కు ప్రదీప్ రాకుంటే కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేస్తామన్నారు.

కౌన్సెలింగ్ హాజరవుతానంటూ సెల్ఫీ వీడియో..

షూటింగ్ పనుల వల్ల కాస్త బిజీగా ఉన్నానని.. త్వరలోనే కౌన్సెలింగ్‌కు హాజరు కావడంతో పాటు పోలీసులు ఇచ్చే సూచనలను పాటిస్తానని సెల్ఫీ వీడియో ద్వారా ప్రదీప్ స్పష్టం చేశాడు. మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని ప్రచారం చేసిన తానే ఆ తప్పు చేయడం బాధ కల్గిస్తోందని పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు.

అల్జీమర్స్‌కు చెక్ పెట్టండిలా

ఐఏఎస్ అధికారిగా నాలుగు దశాబ్దాలపాటు ప్రజలకు సేవలందించిన జన్నత్ హుస్సేన్.. కేంద్ర మాజీమంత్రి జార్జ్ ఫెర్నాండెజ్.. ఇటీవలికాలంలో ఇలా అల్జీమర్స్ బారిన పడుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. మనిషి జ్ఞాపకాలను మాయం చేసి, మెదడు పనితీరును దారుణంగా దెబ్బతీసే వ్యాధి ఇది. ఇప్పటి దాకా అందుబాటులో ఉన్న అధ్యయనాల ప్రకారం- ఒక శాతం కేసుల్లో మాత్రమే అల్జీమర్స్ జన్యుపరంగా సంక్రమిస్తుంది. మిగిలిన 99 శాతం కేసుల్లో మెదడులో వచ్చిన మార్పుల వల్ల ఈ వ్యాధి వస్తుంది. అయితే అల్జీమర్స్ ఒక్కసారిగా వచ్చి మీద పడిపోదు. క్రమేపీ మెదడు పనితీరు దెబ్బతింటూ ఉంటుంది. ఈ క్రమంలో కనిపించే లక్షణాలను చాలామంది పట్టించుకోరు. వృద్ధాప్యం వల్ల వచ్చే మతిమరపు అనుకుని నిర్లక్ష్యం చేస్తారు. బీపీ, మెదడువాపు వ్యాధి వంటివి వచ్చినప్పుడు సరైన చికిత్స తీసుకోకపోతే వారికి వృద్ధాప్యంలో అల్జీమర్స్ ముప్పు ఉంటుందని ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ ప్రసాదరావు పేర్కొన్నారు. అల్జీమర్స్ తగ్గటానికి మందులు అందుబాటులో లేవని, లక్షణాలను మేనేజ్ చేయటానికి మాత్రమే మందులు ఉపయోగిస్తామని ఆయన వివరించారు.

- స్పెషల్ డెస్క్, హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

నిర్ధరణ ఇలా...

ఎంఆర్ఐ, పెట్ స్కానింగ్ ద్వారా దీనిని గుర్తిస్తారు. రక్త పరీక్షలు చేసి కూడా నిర్ధారిస్తారు

పండ్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్

పండ్లు ఎక్కువగా తినేవారికి అల్జీమర్స్ ముప్పు తక్కువని అమెరికాలో ఇటీవల చేసిన ఒక అధ్యయనంలో తేలింది. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా తీసుకుంటే అల్జీమర్స్ వచ్చే అవకాశాలు తక్కువ ఉంటాయని నిపుణుల అభి ప్రాయం. చేపలు, తృణధాన్యాలు తరచుగా తీసుకుంటే మంచిది.



మిరప.. మిరియాలు.. బెస్ట్

ఇప్పటి దాకా జరిగిన అధ్యయనాల్లో శీతల దేశాల్లో తినే ఆహారం కన్నా.. సమశీతోష్ణస్థితి ఉన్న దేశాల్లో తినే ఆహారం వల్ల అల్జీమర్స్ వచ్చే అవకాశం తక్కువ అని తేలింది. మిరప, మిరియాలు వంటివి ఎక్కువ తినటం వల్ల అల్జీమర్స్ వచ్చే అవకాశాలు తక్కువని అధ్యయనాలు చెబుతున్నాయి.

బీపీతో జర భద్రం

కొందరికి బీపీ ఎక్కువగా ఉంటుంది. అది మనుషుల మెదడుపై తీవ్రప్రభావం చూపుతుంది. ఎక్కువ కాలం సరైన చికిత్స చేయించుకోకపోతే.. మెదడులోని రసాయనాల కూర్పులో మార్పులతో అల్జీమర్స్ వచ్చే అవకాశం ఉంది.

-ప్రసాదరావు, న్యూరాలజిస్టు

లక్షణాలు ఇవీ..

- జ్ఞాపకశక్తి నశిస్తుంది. కానీ.. బాగా పాత ఘటనలు, జ్ఞాపకాలు మాత్రం గుర్తుంటాయి.
- మాటల్లో తేడా, తడబాటు వస్తాయి. అనర్గళంగా మాట్లాడలేరు.
- ఒక పదానికి బదులు మరో పదం వాడతారు.
- ఇప్పుడే జరిగిన ఘటనలను వెంటనే మరిచిపోతారు
- బయటకు వెళ్లిన సమయంలో ఇంటి దారి మరిచి, మరో మార్గంలో వెళ్తారు.
- ఏకాగ్రత లోపిస్తోంది. తెలియకుండా మూత్ర విసర్జన అయిపోతుంది.

» మెదడుకు పదును.. కంటికి నిద్ర.. బోర్డు గేములు ఆడటం, సుడోకు, పజిల్స్ వంటివాటిని పూర్తిచేయడం ద్వారా మెదడును చురుకుగా ఉంచుకోవాలి. దీనివల్ల జ్ఞాపక శక్తికి సంబంధించిన నరాలు నిర్వీర్యం కాకుండా ఉంటాయి. » ఇష్టమైన పుస్తకాలు చదవాలి. మానసికంగా, శారీరకంగా చురుగ్గా ఉండాలి. » మద్యం, పొగతాగడం మానివేయాలి. పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలి. » విటమిన్ బి12 ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. క్యారెట్లు, ఆకుకూరలు, కూరగాయలు విరివిగా తీసుకోవాలి. » రాత్రి సమయంలో తప్పని సరిగ్గా 8 గంటలు నిద్ర పోవాలి. » వ్యాయమం, ధ్యానం, యోగా వంటివి నిత్యం చేయాలి. » ఉదయం పూట వాకింగ్ చేయడం మంచిది. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపాలి. » బీపీ, షుగర్, థైరాయిడ్, బి-12 లోపం వంటి సమస్యలుంటే వాటిని నియంత్రణలో పెట్టుకోవాలి.

- మోహన్‌రావు, న్యూరాలజిస్టు, అపోలో ఆస్పత్రి

ప్రధాని భార్యకు భద్రత తొలగించాలి

ఆరు రోజులుగా డాక్టర్ సుశీల నిరాహారదీక్ష



మియాపూర్/హైదరాబాద్, జనవరి 5: 'ప్రధాని మోదీ భార్య యశోదబెన్‌కు జెడ్ కేటగిరీ భద్రతను తొలగించి ఆమెకు స్వేచ్ఛనివ్వాలి. లేకుంటే ఆమెను భార్యగా అంగీకరించాలి' అని డిమాండ్ చేస్తూ అఖండ భారత ఉద్యమ వ్యవస్థాపకురాలు డాక్టర్ పాలెపు సుశీల ఆరు రోజులుగా నిరాహార దీక్ష చేపట్టారు. మియాపూర్‌లోని న్యూహఫీజ్‌పేటలో క్లినిక్ నడుపుతున్న ఈమె మీడియాతో మాట్లాడుతూ యశోదబెన్‌తో తన పెళ్లి చెల్లదని మోదీ అన్నపుడు.. ఆమెకు జెడ్ కేటగిరీ భద్రత ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈ విషయమై మోదీ స్పందించాలని డిమాండ్ చేశారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.

వంటిల్లు



జామజా!

జామకాయ కొరుక్కుని తినడంలో ఎంత మజా ఉంటుందో...దాంతో తయారు చేసిన వంటకాలు కూడా అంతే మజాగా ఉంటాయి. జామతో హాట్, స్వీట్, ఐస్‌క్రీమ్, జ్యూస్... ఇలా ఎన్నో చేయొచ్చు. ఈ సీజన్‌లో విరివిగా దొరికే జామకాయలతో కొన్ని వెరైటీలు మీకోసం...

జామ చీజ్

కావలసినవి: మిగల పండిన జామపళ్లు - ఐదు (రెండు ముక్కలుగా తరగాలి), చక్కెర- రెండు కప్పులు, నెయ్యి, నిమ్మరసం- ఒక్కోటి ఒక్కో టేబుల్‌స్పూను చొప్పున.

తయారీ:

- ప్రెషర్‌కుక్కర్‌లో ఒక కప్పు నీళ్లు, తరిగిపెట్టుకున్న జాంపండు ముక్కలను వేసి ఒక విజిల్ వచ్చేవరకూ స్టవ్ మీద ఉంచాలి.
- ప్రెషర్ వచ్చేశాక కుక్కర్‌లోంచి ముక్కలు తీసి చల్లార్చాలి.
- ఉడికిన జాంపండు ముక్కలను మిక్సీలో వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. దాన్ని ఫిల్టర్‌లో వడగట్టి గుజ్జును విడిగా పెట్టాలి.
- గుజ్జు ఎంత ఉందో అంతే నిష్పత్తిలో చక్కెర ఉండాలి.
- పెద్ద నాన్‌స్టిక్ పాన్‌లో గుజ్జు, చక్కెర, నిమ్మరసం, నెయ్యి వేసి బాగా కలిపి సన్నని మంటపై ఉంచి అడుగంటకుండా గరిటెతో కలుపుతూ 22 నిమిషాలు ఉడికించాలి.
- మిశ్రమం చిక్కబడిన తర్వాత నెయ్యి రాసిన అల్యూమినియం ట్రేలోకి మార్చి రెండు గంటలు అలాగే ఉంచాలి. తర్వాత ఆ మిశ్రమాన్ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేయాలి. జామ పండు చీజ్ రెడీ.

తెప్లా

కావలసినవి: గోధుమపిండి- ఒక కప్పు, జామకాయ తురుము- ముప్పావు కప్పు, ధనియాలపొడి- రెండు టీస్పూన్లు, పసుపు, కారం- ఒక్కోటి ఒక్కో టీస్పూను చొప్పున, ఉప్పు-తగినంత, నూనె, కొత్తిమీర తరుగు- ఒక్కోటి ఒక్కో టేబుల్‌స్పూను చొప్పున, నిమ్మరసం- ఒక టీస్పూను, చక్కెర (మెత్తటి పొడిలా చేసి)- రెండు టీస్పూన్లు, అల్లం తరుగు, పచ్చిమిర్చి తరుగు - ఒక్కో టీస్పూను చొప్పున, మెంతి ఆకుల తరుగు - రెండు టేబుల్‌స్పూన్లు, నూనె-తగినంత.

తయారీ:

- లోతైన గిన్నెలో పైన చెప్పిన పదార్థాలన్నింటినీ వేసి మెత్తటి పిండిముద్దలా చేసి పది నిమిషాలు నానబెట్టాలి.
- తరువాత పిండిని పెద్ద ఉండలుగా చేసి పరాటా లేదా చపాతీల్లా వత్తాలి.



- చపాతీల్లా వత్తిన ఒక్కో తెప్లాను వేడి తవా మీద వేయాలి. చుట్టూరా నూనె చల్లి బంగారు రంగు వచ్చే వరకు రెండు వైపులా కాల్చాలి. వేడివేడిగా తింటే టేస్టీగా ఉంటాయి.

ఐస్‌క్రీమ్

కావలసినవి: చిక్కటిపాలు- ఒక కప్పు, మీగడ- రెండుంబావు కప్పులు, పండిన జామపళ్లు-మూడు (మీడియం సైజు), చక్కెర- ముప్పావు కప్పు, వెనీలా ఎసెన్స్-అర టీస్పూను, చక్కెర (జామపళ్ల గుజ్జు కోసం)- రెండు టేబుల్‌స్పూన్లు, టాపింగ్ కోసం... కారం- అర టీస్పూను, ఉప్పు-ముప్పావు టీస్పూను.

తయారీ:

- జామ ఐస్ క్రీమ్ తయారుచేయడానికి ఒకరోజు ముందే ఐస్‌క్రీమ్ కంటైనర్‌ని బాగా చల్లబర్చాలి.
- జామకాయ పైన ఉన్న తొక్క తీసి, గుజ్జులోని గింజల్ని కూడా తీసేయాలి. తరువాత జామపండును చిన్నముక్కలుగా తరగాలి.
- ఈ ముక్కల్ని మిక్సీలో వేసి చక్కెర వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి.
- ఐస్‌క్రీమ్ మేకర్‌లో పాలు, మీగడ, వెనిల్లా ఎసెన్స్, కొద్దిగా ఉప్పు, సిద్ధం చేసుకున్న జామపండు గుజ్జులను అందులో పోయాలి. అది బాగా కలిసిపోయి గడ్డలా తయారయ్యే వరకు మేకర్‌లోనే ఉంచాలి.
- మెత్తగా అయిన ఐస్‌క్రీమును ఫ్రీజర్ కంటైనర్ నుంచి తీసి పది గంటలు ఫ్రిజ్‌లో ఉంచాలి. తినేముందు ఉప్పు, కారం కలిపి ఐస్‌క్రీమ్ మీద కొద్దిగా చల్లుకుని తింటే స్పైసీగా, వెరైటీ రుచితో ఉంటుంది.



ఊరగాయ



కావలసినవి: జామకాయ ముక్కలు- ఒక కప్పు, ఆవాలు, జీలకర్ర,- ఒక్కోటి ఒక్కో టీస్పూను చొప్పున, మెంతులు- అర టీస్పూను, వేరుశెనగ నూనె-తగినంత, ఎండుమిర్చి-మూడు, కరివేపాకు- కొద్దిగా, ఇంగువ-చిటికెడు, చింతపండు గుజ్జు- అర కప్పు, పచ్చిమిర్చి (తరుగు)- మూడు, చక్కెర, పసుపు - ఒక్కో టీస్పూను చొప్పున, ఉప్పు- తగినంత, కారం- ఒక టేబుల్‌స్పూను, నిమ్మకాయ- ఒకటి (ముక్కలు తరిగి).

తయారీ:


- ఆవాలు, జీలకర్ర, మెంతులను రెండు నిమిషాలపాటు కళాయిలో నూనె లేకుండా వేగించాలి. ఇవి చల్లారాక మిక్సీలో గ్రైండ్ చేయాలి.
- ఒక పాన్‌లో వేరుశెనగనూనె పోసి అది వేడెక్కాక ఎండుమిర్చి, కరివేపాకు, జామకాయముక్కలు, ఇంగువ వేసి వేగించాలి. ఆ తర్వాత అందులోనే చింతపండు గుజ్జు, పచ్చిమిర్చి తరుగు, నిమ్మముక్కలు వేసి ఐదు నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత అందులో చక్కెర, పసుపు, ఉప్పు, కారాలు కూడా కలిపి మరికొంతసేపు ఉడికించాలి. చివరిగా మిక్సీ పట్టిన పొడిని వేసి మరికొద్దిసేపు (మూడునిమిషాలు) ఉడికించాలి. అంతే...నోరూరించే జామ ఊరగాయ రెడీ...

చట్నీ

కావలసినవి: జామ కాయలు- పావు కిలో, ఉప్పు-సరిపడా, నిమ్మరసం- ఒక టేబుల్‌స్పూను, పచ్చిమిర్చి ముక్కలు- రెండు టేబుల్‌స్పూన్లు, అల్లం- ఒక టేబుల్ స్పూను (సన్నగా తరిగి), కారం- ఒక టీస్పూను, సన్నగా తరిగిన కొత్తిమీర-రెండు టేబుల్ స్పూన్లు.

తయారీ:


- జామ కాయ ముక్కలు, నిమ్మరసం, అల్లం, పచ్చిమిర్చి ముక్కలు, ఉప్పు, కారం, కొత్తిమీర తరుగులని మిక్సీలో గ్రైండ్ చేయాలి. జామ చట్నీ రెడీ.



జామ కూర

కావలసినవి: మిగల పండిన జామపండ్లు (తొక్కతీయకుండా)- ఆరు, క్యాప్సికం - ఒక కప్పు (పెద్ద ముక్కలు), నూనె- రెండు టీస్పూన్లు, ఆవాలు- ఒక టీస్పూను, ఇంగువ-పావు టీస్పూను, పసుపు- అర టీస్పూను, టొమాటో ముక్కలు- ఒక కప్పు (పెద్ద ముక్కలు), ధనియాల పొడి- ఒక టేబుల్‌స్పూను, కారం- రెండు టీస్పూన్లు, ఆమ్‌చూర్ పొడి- ఒకటేబుల్ స్పూను, చక్కెర- రెండు టీస్పూన్లు, ఉప్పు-తగినంత, కూరపై చల్లడానికి- కొత్తిమీర తరుగు- రెండు టేబుల్‌స్పూన్లు.

తయారీ:




- జామపండ్లను పెద్ద ముక్కలుగా తరగాలి.
- జామపళ్ల మధ్యలో ఉండే గుజ్జు తీసి ఆ ముక్కలతో పాటు అరకప్పు నీళ్లు మిక్సీలో పోసి మెత్తటి పేస్టు చేయాలి. ఆ పేస్టును వడగట్టి గుజ్జును విడిగా తీయాలి.
- నాన్‌స్టిక్ పాన్‌లో నూనె వేసి చిన్నమంటపై ఆవాలను వేగించాలి.
- అందులోనే ఇంగువ, పసుపు, జామపండు ముక్కలు, క్యాప్సికం ముక్కలు వేసి మూడు నిమిషాలు వేగించాలి.
- తర్వాత రెడీగా పెట్టుకున్న జామపండు గుజ్జు పేస్టు, టొమాటో ముక్కలు, ధనియాలపొడి, కారం, ఆమ్‌చూర్, చక్కెర, ఉప్పు, అరకప్పు నీళ్లు అందులో వేసి సన్నని మంటపై నాలుగు నిమిషాలు ఉడికించాలి. కూర అడుగంటకుండా మధ్య మధ్యలో కలపాలి.
- కూర చిక్కబడిన తర్వాత స్టవ్ మీద నుంచి దింపేయాలి. ఆలు,మేతి లేదా పచ్చి బటానీ- కేరట్‌లతో చేసిన పరాటాలతో తింటే రుచిగా ఉంటుంది.

గుడ్‌ఫుడ్

శెనగలు శ్రేయస్కరం!

శెనగలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మొలకల రూపంలో తీసుకున్నా, ఉడికించి తీసుకున్నా మంచిదే. అందుకే వీటిని రోజూ ఏదో ఒక రూపంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుంది అంటున్నారు పోషకాహార నిపుణులు.



- వందగ్రాముల శెనగల్లో పిండి పదార్థం, కొవ్వు, మాంసకృత్తులు, క్యాల్షియం, ఇనుము, పొటాషియం, పీచు సమృద్ధిగా లభిస్తాయి. వీటిలోని మాంగనీస్, మెగ్నీషియం శరీరానికి కావాల్సిన శక్తిని అందించడంలో సహాయపడతాయి. రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. చిన్నారులకు ప్రతిరోజూ వీటితో చేసిన స్నాక్స్‌గా ఇవ్వడం మంచిది.
- మధుమేహం ఉన్న వారికి శెనగలు శ్రేయస్కరం. ఇవి రక్తంలోని గ్లూకోజ్ స్థాయుల్ని అదుపు చేస్తాయి. వీటిల్లోని పీచు పదార్థం.. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. మలబద్ధకం, అజీర్తి వంటివి బాధించవు. సాధారణంగా మహిళలు ఎదుర్కొనే సమస్యల్లో రక్తహీనత ఒకటి, శెనగల్లో ఇనుము శాతం ఎక్కువగా ఉంటుంది. రోజూ వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి సరిపడా ఇనుము అందుతుంది. ఎర్రరక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తహీనత దూరమవుతుంది. రక్తపోటుతో బాధపడే వారికి కూడా వీటివల్ల మేలు జరుగుతుంది. వీటితో కూర, పులుసు వంటివి చేసుకుని రుచిగా తినొచ్చు.
- శెనగల్ని నిత్యం తీసుకుంటే గుండెకు రక్తం సరఫరా మెరుగ్గా జరుగుతుంది. వీటిలో ఉండే పోషకాలు గుండెకు బలాన్ని ఇస్తాయి. వయసు పెరుగుతున్న కొద్దీ శెనగల్ని ఏదో ఒక రూపంలో తీసుకుంటే మంచిది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి సరైన ఆహారమే. వీటికి కొవ్వును కరిగించే శక్తి ఉంది. శెనగల్లో ఉండే ఫొలేట్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.
- ఫిలిప్పీన్స్‌లో శెనగలను సిరప్‌లో నిల్వ చేసి, స్వీట్‌గా తింటారు. డిసర్ట్స్‌లో కూడా వాడతారు.

కిచెన్‌వేర్

ఎగ్ వైట్ సెపరేటర్



చాలా ఇళ్లల్లో గుడ్డు వాడకం కామన్. కొందరు పచ్చసొన మాత్రమే ఇష్టపడతారు. ఇంకొందరు గుడ్డులోని తెల్లసొనను మాత్రమే వాడతారు. ఇలాంటి సమయాల్లో ఇక్కడ కనిపిస్తున్న 'ఎగ్ వైట్ సెపరేటర్' బెటర్. దీంతో క్షణాల్లో తెల్లసొన, పచ్చసొనలను విడదీయొచ్చు. ఫ్యాట్ ఫ్రీ వంటకాలకు కూడా ఎంతో ఉపయోగకరం. అన్ని సైజు మగ్గులు లేదా బౌల్స్‌కూ ఈ ఎగ్ వైట్ సెపరేటర్ క్లిప్ చక్కగా అమరుతుంది. ఇది ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్ మెటీరియల్‌తో చేసింది. పైగా డిష్‌వాషర్ ఫ్రెండ్లీ. ఆన్‌లైన్లో దీని ధర 189 రూపాయలు.

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

- నర్తకి 70 - ఖమ్మం
- సాయికృష్ణ - కరీంనగర్
- లలిత - నిజామాబాద్
- సినీ మ్యాక్స్ - జహీరాబాద్
- శాంతి 70 - పాల్వంచ
- పూర్ణ - కొత్తగూడెం
- భవాని - కొత్తకోట
- గోపాలకృష్ణ - భద్రాచలం
- రంగ 70 - వనపర్తి
- వెంకటేశ్వర - నల్గొండ
- తిరుమల - సూర్యాపేట
- నటరాజ్ - సిరిసిల్లా
- కృష్ణప్రియా ఎ/సి - కోదాడ

Cine Planet ఎ/సి - 10.40,4.40 | ASIAN ఎ/సి -ఉప్పల్ 4.50PM

హిందీ వెర్షన్

- సంతోష్ 70 - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
- మెట్రో 70 - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
- యాకుత్ మహల్ - యాకుత్‌పుర 12.00,3.00,6.30,9.30
- సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్ 12.00,3.00,7.00,10.00
- సాయిరాజా 70 ఎ/సి - ముషీరాబాద్ 6.00,9.00PM
- PVR - కూకట్‌పల్లి 10.40PM
- PVR - పంజాగుట్ట 4.15PM
- ASIAN - అత్తాపూర్ 10.45,10.15
- INOX - కాచిగూడ 4.55PM
- దిల్‌సుఖ్‌నగర్ 4.15PM
- TIVOLI - సికింద్రాబాద్ 11.00AM
- Cinetown - మియాపూర్ 2.15PM
- Cinépolis - అత్తాపూర్ 2.25PM

E4 ENTERTAINMENT THROUGH KFC ENTERTERTAINMENTS

నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

- SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15 AM
- స్వప్న 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30AM
- శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.15AM
- గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00AM
- రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15AM
- లక్ష్మీకళ - మూసాపేట్ 11.30AM
- ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50AM
- MULTIPLEX BVK L.B.NAGAR విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్బీనగర్ 5.30PM
- పరమేశ్వర్ ఎ/సి - షాద్‌నగర్
- తిరుమల ఎ/సి - నిర్మల్
- వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల
- నర్తకి 70 ఎ/సి - ఖమ్మం
- కృష్ణకళ ఎ/సి - జనగాం
- శ్రీకృష్ణ టాకీస్ - సత్తుపల్లి
- శివశక్తి టాకీస్ - తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

- SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
- SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
- SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

- PRASADS 10.15,1.00,3.45,6.30,8.30,11.00
- PVR 10.45,1.50,7.35,10.40
- PVR బంజారాహిల్స్ 10.45,7.45,11.00
- PVR 10.35,4.25,7.45,10.50
- PVR 10.05,1.10,4.50,7.55,11.00
- INOX కాచిగూడ - 1.15,4.15,7.20
- INOX బంజారాహిల్స్-4.25,7.15,10.30
- Cinemax అమీర్‌పేట్ - 1.30,7.45,10.45
- Cinemax శామీర్‌పేట్ - 10.00,4.15,10.30
- Cine Planet కొంపల్లి - 1.25,7.25,10.10
- Cinépolis 10.15,1.15,7.10,10.10
- Cinépolis 10.15,1.15,7.15,10.15
- Cinépolis అత్తాపూర్ - 10.00,1.00,9.30
- TIVOLI సికింద్రాబాద్ 4.00,7.30
- దిల్‌సుఖ్‌నగర్- 1.15,8.00,10.45
- ఎ/సి - 11.00,6.00,9.15
- ASIAN - 10.40,1.40,7.20,10.30
- ASIAN - 10.30,4.40,7.20,10.30
- - 11.30,2.30,6.30,9.30
- ASIAN అత్తాపూర్ - 10.40,4.50,7.20
- ASIAN RADHIKA 10.30,1.40,7.20,10.30
- ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 11.15,6.15
- Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15
- MULTIPLEX BVK ఎల్.బినగర్ - 1.50,7.30,10.20
- ASIAN చింతల్ - 11.15,6.15
- ASIAN హన్మకొండ 1.25,7.05,10.15
- GEETHA ASIAN నిజామాబాద్ 1.20,4.20,7.15,10.10
- ఎస్2 సినిమాస్ - వరంగల్

- మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
- విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
- భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
- మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
- శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
- శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
- SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
- భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
- గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
- శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
- శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
- శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
- శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
- సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
- గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
- సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
- SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
- స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
- గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
- వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
- వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
- కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
- సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
- కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
- విమల్ 70 - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
- శ్రీదేవి 70 - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
- అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
- శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
- రాధిక ఎ/సి - వరంగల్
- అశోక - హన్మకొండ
- సన్ సినిమా - కమలాపురం

ప్రారంభ చిత్రం

- లక్ష్మి - మహబూబాబాద్
- భవాని - ఖాజిపేట్
- జయశ్రీ - నర్సంపేట్
- ఊర్వశి - భూపాల్‌పల్లి
- జయ డీలక్స్ - పరకాల
- రామకృష్ణ - తొర్రూర్
- లక్ష్మి - మర్రిపెడ
- తిరుమల - పాలకుర్తి
- మోహన్ - కేసముద్రం

ఖమ్మం
- వినోద - ఖమ్మం
- దుర్గా - కొత్తగూడెం
- ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
- సాయి బాలాజీ - సత్తుపల్లి
- వెంకటేశ్వర - పాల్వంచ
- సీతారామా - మణుగూరు
- కళాంజలి - ఇల్లందు
- శాంతి - మధిర
- సాయిసుమన్ - అశ్వారావుపేట
- రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
- శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
- జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
- తిరందాజ్ - కరీంనగర్
- న్యూఅశోక - గోదావరిఖని
- బాలాజీ - జగిత్యాల
- విమల్ - సిరిసిల్లా
- శ్రీనివాస - పెద్దపల్లి
- లక్ష్మి - మెట్‌పల్లి
- లక్ష్మి ఎ/సి - కోరుట్ల
- అన్నపూర్ణ - హుజూరాబాద్
- మురళి డీలక్స్ - జమ్మికుంట
- శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
- వెంకటేశ్వర - హుస్నాబాద్
- వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
- విజయ - నిజామాబాద్
- ప్రియా - కామారెడ్డి
- వెంకటేశ్వర - బోధన్
- మహేశ్వరి - బాన్సువాడ
- వెంకటేశ్వర - ఆర్మూర్
- మహేశ్వరి - బాన్సువాడ
- మెహరంగా - పసర

మహబూబ్‌నగర్
- తిరుమల - మహబూబ్‌నగర్
- శ్రీనివాస - వనపర్తి
- శ్రీనివాస - గద్వాల్
- బాబా - నారాయణ్‌పేట్
- శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
- శ్రీసాయిరాం - అచ్చంపేట్
- రవి - నాగర్‌కర్నూల్
- పరమేశ్వరి - కొత్తకోట
- నేషనల్ - కల్వకుర్తి
- శివసాయి - ఐజా
- వెంకటేశ్వర - కొల్లాపూర్
- వెంకటరమణ - మక్తాల్
- లక్ష్మి ఎ/సి - కోస్గి
- రాఘవేంద్ర - దేవరకద్ర

నల్గొండ
- వెంకటేశ్వర - మిర్యాలగూడ

2K Projectionతో ప్రారంభం

- కిషోర్ - సూర్యాపేట్
- వెంకటేశ్వర - కోదాడ
- భద్రాద్రి - భువనగిరి
- వెంకటేశ్వర - నకిరేకల్
- శ్రీనివాస - హుజూర్‌నగర్
- మనోజ్ - దేవరకొండ
- శ్రీనివాస - చౌటుప్పల్
- మల్లీశ్వరి - తిరుమలగిరి
- లక్ష్మి - యాదగిరిగుట్ట


ఆదిలాబాద్
- మహేశ్వరి - ఆదిలాబాద్
- శ్రీనివాస - మంచిర్యాల
- నారాయణ - నిర్మల్
- బాలాజీ - బెల్లంపల్లి
- తిరుమల - సిసి నస్పూర్

మెదక్
- సినీమ్యాక్స్ - మెదక్
- సీతారామా - సిద్దిపేట
- రుక్మిణి - సంగారెడ్డి
- మల్లేశ్వరి -జహీరాబాద్
- సంతోష్ - గజ్వేల్
- సాయి డీలక్స్ - నర్సాపూర్
- సాయిరాం - రామాయంపేట్
- సువర్ణ - నారాయణ్‌ఖేడ్
- శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
- సినిమ్యాక్స్ - వికారాబాద్
- చంద్ర ఎ/సి - తాండూర్
- శారదా ఎ/సి - పరిగి
- వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
- పద్మనాభ - రాయచూర్
- కనకదుర్గా - గంగావతి
- కూడలిసంఘమేశ్వర - సింధనూర్
- అపర్ణ 70 ఎ/సి - మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో... ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

- సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 రోజులు మాత్రమే)
- దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
- శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ

- SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
- SVC సంగీత 70 ఎంఎం - ఆర్సీపురం
- SVC ఈశ్వర్ 70 ఎ/సి - అత్తాపూర్

- PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- INOX ఎం.పి మాల్ - కాచిగూడ
- Cinemax AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
- Cinemax SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్
- Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
- Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
- TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
- ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
- MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్

- తారకరామ ఎ/సి - కాచిగూడ
- వెంకటరామా ఎ/సి - కాచిగూడ
- పద్మావతి 70 ఎ/సి - కాచిగూడ
- సాయిరాజా ఎ/సి - ముషీరాబాద్
- మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్
- మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి
- భ్రమరాంభ 70 ఎ/సి - కూకట్‌పల్లి
- శివపార్వతి 70 ఎ/సి - కూకట్‌పల్లి
- అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి
- రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
- రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
- కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
- వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
- శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
- శ్రీసాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
- SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా
- శారదా 70 ఎ/సి - కాప్రా
- భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల
- రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
- గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ
- శ్రీలక్ష్మి 70 ఎ/సి - కర్మన్‌ఘాట్
- నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్
- ఇంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్
- శ్రీలత 70 ఎ/సి - ఆర్.సి.పురం
- జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం
- శ్రీదేవి 70 ఎ/సి - ఆర్.సి.పురం
- శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
- శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
- రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
- నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
- లక్ష్మి కళామందిర్ ఎ/సి - అల్వాల్
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
- సెన్సేషన్ ఇన్‌సోమ్నియా - ఖైరతాబాద్
- శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్
- శ్రీరమణ 35 ఎ/సి - అంబర్‌పేట్
- సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం
- సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
- విష్ణు 70 ఎ/సి - వనస్థలిపురం
- గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి
- వైజయంతి 70 ఎ/సి - నాచారం
- సాయిరంగ ఎ/సి - మియాపూర్
- అంబ 70 ఎ/సి - మెహిదీపట్నం
- అలంకార్ ప్రతాప్ - లంగర్‌హౌజ్
- విజేత 70 ఎ/సి - బోరబండ
- సత్యం 70 ఎ/సి - అమీర్‌పేట్
- BR హైటెక్ ఎ/సి - మాదాపూర్
- సూపర్ ఎ/సి - బాలాపూర్
- ఆరాధన 70 ఎ/సి - తార్నాక
- విమల్ 70 ఎ/సి - బాలానగర్
- కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి
- రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్
- యాకుత్ మహల్ - యాకుత్‌పుర
- SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు
- రుక్మిణి 70 ఎంఎం - పటాన్‌చెరు
- శ్రీరామా 70 ఎ/సి - బహదూర్‌పుర
- యాదగిరి 70 - సంతోష్‌నగర్
- శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
- ప్రియ 70 ఎ/సి - మల్లేపల్లి
- శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
- కృష్ణ సినిమా ఎ/సి - నాగారం
- స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
- స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
- సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
- జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
- జ్యోతి ఎ/సి - ఐడిఎబొల్లారం
- సెలెక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం
- కృష్ణ సినిమా ఎ/సి - అలియాబాద్
- విజయలక్ష్మి ఎ/సి - మహేశ్వరం
- వెంకటసాయి ఎ/సి - కీసర
- గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
- లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్
- వెంకటేశ్వర ఎ/సి - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

రకుల్ వర్సెస్ సాయి పల్లవి!

ఇద్దరూ ఇద్దరే! ఇద్దరికీ తెలుగు, తమిళ భాషల్లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఒకరు గ్లామర్‌తో పేరు తెచ్చుకుంటే... మరొకరు యాక్టింగ్‌తో పేరు తెచ్చుకున్నారు. వారే... రకుల్‌ప్రీత్ సింగ్, సాయి పల్లవి. ఇప్పుడీ ఇద్దరూ ఒకే చిత్రంలో నటిస్తున్నారు. అదే... సూర్య హీరోగా '7/జి బృందావన్ కాలనీ', 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే' ఫేమ్ సెల్వ రాఘవన్ దర్శకత్వంలో రూపొందనున్న సినిమా. దాంతో హీరోయిన్లు ఇద్దరిలో ఎవరి క్యారెక్టర్‌కి ఎక్కువ ఇంపార్టెన్స్ ఉంటుంది? ఎవరికి ఎక్కువ పేరొస్తుంది? అనే డిస్కషన్ అభిమానుల్లో మొదలైంది. సూర్య ప్రతి సినిమా తెలుగులో డబ్బింగ్ అవుతుంటుంది. అందువల్ల రెండు భాషల్లో పేరున్న హీరోయిన్ల కోసం చూశారు. అభిమానుల డిస్కషన్ పుణ్యమా అంటూ పేరుతో పాటు మంచి ప్రచారమూ లభిస్తోంది. త్వరలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమా సంగతి పక్కన పెడితే... విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో సూర్య, కీర్తీ సురేశ్ జంటగా నటించిన 'గ్యాంగ్' పాటలు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లో విడుదలయ్యాయి.


సూర్య


సాయి పల్లవి


రకుల్

మనీషా.. నర్గిస్‌లా!





బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ జీవితకథ సినిమాగా రూపుదిద్దుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ బయోపిక్‌లో సంజయ్‌దత్ పాత్రను రణబీర్ కపూర్ పోషిస్తున్నాడు. సంజయ్ తల్లి నర్గిస్‌దత్ పాత్ర మనీషా కొయిరాలా చేస్తోంది. ఆ గెటప్‌లో మనీషా ఎలా ఉంటుందో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న వాళ్లకి శుక్రవారం సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫొటో ఆనందాన్నీ, ఆశ్చర్యాన్నీ కలిగించాయి. వెంటనే ఆమె లుక్ బాగుందనీ, అచ్చం నర్గిస్‌లా ఉన్నావంటే కామెంట్స్ మొదలయ్యాయి. గత నెలలో మనీషా వర్క్ పూర్తయింది. షూటింగ్ స్పాట్‌లో దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీతో కలసి దిగిన ఫొటోలు కూడా మనీషా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. సంజు'లో సంజయ్‌దత్ తండ్రి సునీల్‌దత్ పాత్రను పరేశ్ రావెల్, సంజయ్ భార్య మాన్యతాదత్ పాత్రను దియా మీర్జా పోషిస్తున్నారు. అనుష్క శర్మ, సోనమ్ కపూర్ కూడా ఈ బయోపిక్‌లో నటిస్తున్నారు. మరో అసక్తికరమైన విషయమేమిటంటే ఆమీర్‌ఖాన్ కూడా ఇందులో ఓ ప్రత్యేక పాత్ర పోషించడం. అయితే ఈ విషయాన్ని చిత్రనిర్మాతలు ధ్రువీకరించడం లేదు. ఈ సినిమా షూటింగ్ మొదలుపెట్టి ఇప్పటికి సంవత్సరమైంది. ఇంకా దర్శకుడు చెక్కుతూనే ఉన్నాడు. టైటిల్ కూడా ఇంకా నిర్ణయించలేదు. 'సంజయ్‌దత్' అనే పేరు పరిశీలనలో ఉంది. చిత్రనిర్మాణ కార్యక్రమాలు ఓ కొలిక్కి రావడంతో తాజా జూన్ 29న సినిమాను విడుదల చేస్తామని దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.

ప్రభుదేవా స్టెప్పులు... 'ధూమ్' జోడీ రిహార్సలు!

ఎన్నాళ్లైందో... ప్రభుదేవా స్టెప్పులను సిల్వర్‌స్క్రీన్‌పై చూసి! దర్శకుడిగా మారిన తర్వాత కొరియోగ్రఫీ చేయడం బాగా తగ్గించేశారాయన. అప్పుడప్పుడూ హీరోగా నటిస్తున్నా... ఆయా సినిమాల్లో పాటలకు వేరే కొరియోగ్రాఫర్ల చేత స్టెప్పులు కంపోజ్ చేయిస్తున్నారు. అటువంటిది కొంత విరామం తర్వాత ఓ హిందీ సినిమాలో రెండు పాటలకు ప్రభుదేవా స్టెప్పులందిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, ఆమిర్ ఖాన్ హీరోలుగా నటిస్తున్న హిందీ సినిమా 'థగ్స్ ఆఫ్ హిందుస్తాన్'. ఆల్రెడీ ఇందులో అమితాబ్‌పై చిత్రీకరించిన ఒక పాటను ప్రభుదేవా కొరియోగ్రఫీ చేశారు. ఆమిర్, అతనికి జోడీగా నటిస్తున్న కత్రీనా కైఫ్‌లపై చిత్రీకరించనున్న మరో పాటకూ ఈ స్టార్ కొరియోగ్రాఫర్ వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం ముంబయ్‌లోని యశ్‌రాజ్ స్టూడియోలో ప్రభుదేవా కంపోజ్ చేసిన స్టెప్పులను ఆమిర్, కత్రీనలు ప్రాక్టీస్ చేస్తున్నారు. 'ధూమ్-4'లో కత్రీన వేసిన స్టెప్పులు, ఆమిర్-కత్రీనల కెమిస్ట్రీకి హిందీ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. 'థగ్స్ ఆఫ్ హిందుస్తాన్'లో ప్రభుదేవా కొరియోగ్రఫీలో పాట అనగానే సంథింగ్ డిఫరెంట్‌గా ఉంటుందని ఆశిస్తున్నారు.


ఆమీర్ ఖాన్


ప్రభుదేవ


కత్రీన కైఫ్


సి.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ (ప్రై.) లిమిటెడ్
జనవరి
12
విడుదల
సంక్రాంతి కి
సందడి
జై సింహా
సి. కళ్యాణ్ కె.యస్. రవికుమార్
సి. వెంకటేశ్వరరావు - పత్స నాగరాజా చిరంతన్ భట్
యం.రత్నం సి.రాంప్రసాద్ రామ్-లక్ష్మణ్ ప్రవీణ్ ఆంథోని అన్‌బరివు వెంకట్ నారాయణరెడ్డి వంశీ శేఖర్
TO CHECK SHOW TIMINGS & BOOK MOVIE TICKETS, SCAN THIS QR CODE IN YOUR Paytm APP
USE CODE: SIMHA & GET UPTO Rs 100* CASHBACK
*T&C Apply. Min. 2 tickets. 50% Cashback. New users only.
ADITYA MUSIC
U/A

ప్రముఖుల మాట

కేవలం డబ్బుంటే సరిపోదు. మంచి వ్యక్తిత్వం ఉంటేనే సమాజం గౌరవిస్తుంది.

- మోక్షగుండం విశ్వేశ్వరయ్య

భళి..భళిరా పులి


భారత జాతీయ జంతువు పెద్దపులి (రాయల్ బెంగాల్ టైగర్). 1973 ఏప్రిల్‌లో దీన్ని జాతీయ జంతువుగా గుర్తించారు. అంతకు ముందు 'నేషనల్ యానిమల్'గా సింహం ఉండేది. దేశంలో కనుమరుగు అవుతున్న పులులను పరిరక్షించేందుకు ప్రభుత్వం 1973లో 'ప్రాజెక్ట్ టైగర్' పథకాన్ని ప్రారంభించింది. వాయువ్య భారతదేశంలో తప్ప మిగిలిన అన్ని ప్రాంతాల్లోనూ ఇది కనిపిస్తుంది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌లలో కూడా పెద్దపులులను చూడొచ్చు.



భారతీయ గూఢచారి

చదవండి

హాలీవుడ్ సినిమాలు చూస్తారా? అయితే మీకు షెర్లాక్ హోమ్స్ గురించి తెలిసే ఉండాలి. ఎన్నో అంతుచిక్కని రహస్యాలను, వాటి వెనక కారణాలను ఛేదించే డిటెక్టివ్‌గా అందరికీ పరిచయమైన వ్యక్తి. వెండితెర మీద మెరిసిన ఈ షెర్లాక్ హోమ్స్ పాత్ర సృష్టికర్త పేరు సర్ ఆర్థర్ కానన్ డోయల్. అడుగడుగునా ఉత్కంఠ రేకెత్తించేలా ఉండే ఈ కథలు థ్రిల్లర్ జానర్‌కి చిరునామాగా మారిపోయాయి. బెంగాలీ దర్శకుడు సత్యజిత్ రే కూడా ఈ షెర్లాక్‌హోమ్స్ క్యారెక్టర్ అంటే మహా ఇష్టం. ఇంతకీ ఈయన ఎవరనుకుంటున్నారా? భారతీయ సినిమా రంగం గర్వించదగ్గ దర్శకుడు సత్యజిత్ రే. తనదైన రచనలతో సాహితీరంగంలో కూడా ముద్ర వేశారు. చిన్నతనంలో తాను చదివిన 'షెర్లాక్ హోమ్స్' పుస్తకాలతో ఆయన ఓ డిటెక్టివ్ పాత్రను సృష్టించారు. దాని పేరు 'ఫెలూదా'. అసలు పేరు ప్రదోష్ చంద్ర మిత్ర. ఈ క్యారెక్టర్‌ను ఇండియన్ షెర్లాక్‌హోమ్స్ అనొచ్చు. ఈ క్యారెక్టర్ ఆధారంగా పలు కథలు రాశారాయన. వాటి సంకలనమే 'కంప్లీట్ ఎడ్వెంచర్స్ ఆఫ్ ఫెలూదా (వాల్యూమ్-1)', 'కంప్లీట్ ఎడ్వెంచర్స్ ఆఫ్ ఫెలూదా (వాల్యూమ్-2)'. మిస్టరీ, థ్రిల్లర్లను ఆస్వాదించాలంటే ఈ పుస్తకాలను చదివితీరాల్సిందే!



తేట తెలుగు

తనయుడు	కొడుకు, పుత్రుడు
అనలము	అగ్ని, జ్వలనము
తరువు	వృక్షము, చెట్టు
అంకురార్పణ	ఆరంభము, ప్రారంభము
జలధి	కడలి, సాగరము

బెలూన్ ఫౌంటెన్!

కిడ్ సైంటిస్ట్!



అవసరమైన వస్తువులు

- చిన్న వాటర్ బాటిల్
- వెనిగర్ - 1/2 కప్పు
- చిన్న బెలూన్
- బేకింగ్ సోడా
- గరాటు

ప్రయోగం చేసే విధానం

- వెనిగర్‌ను జాగ్రత్తగా బాటిల్‌లో పోయండి.
- బెలూన్ మూతిని వదులుగా చేసి అందులో గరాటును ఉంచి బేకింగ్‌సోడాను పోయండి.
- బేకింగ్ సోడా బయటకు రాకుండా బెలూన్ మూతిని, బాటిల్ మూతికి తొడగండి.
- ఇప్పుడు బెలూన్ మూతిని వదిలితే బేకింగ్ సోడా సీసాలోని వెనిగర్‌లో పడుతుంది.
- బేకింగ్ సోడా, వెనిగర్‌ల రసాయనిక చర్య వల్ల జివ్వుమని ఫౌంటెన్‌లా పైకి ఎగజిమ్ముతుంది. దీంతో సీసాపైన బిగించిన బెలూన్ కూడా ఉబ్బి ఆశ్చర్యపరుస్తుంది.

పొదుపు ఎందుకంటే..

నీతి కథ

సుబ్బయ్యశెట్టి ఆస్తిపరుడు. పిసినిగొట్టుకాడు కాని, పొదుపరి. ఒక రోజు అతని వద్దకు సూరయ్య అనే రైతు వచ్చి, పెద్ద పండుగ వస్తున్నదనీ, పాతిక రూపాయలు చేబదులు ఇవ్వమనీ అడిగాడు. సుబ్బయ్య ఇచ్చాడు. ఆ సాయంకాలమే సుబ్బయ్య పండగకు తన భార్యకు చీరె కొందామని బట్టల దుకాణానికి వెళ్లాడు. అక్కడ సూరయ్య పాతిక రూపాయల వెల గల చీరె ఒకటి కొంటున్నాడు. సుబ్బయ్య దుకాణం వాణ్ణి పది, పన్నెండు రూపాయల ధరలో చీరెలు చూపమన్నాడు.



సూర్యయ్య అది చూసి,'ఏమండీ, శెట్టిగారూ? డబ్బు గలవారు మీరు కూడా అంత చౌకలో చీరె కొంటున్నారేమిటి? రెట్టింపు ధర పెడితే ఎంతో మంచి చీరెలున్నాయి గదా?" అని కాస్త హేళనగా అన్నాడు.

పొదుపు అవసరం, సూరయ్య. లేకపోతే ఎవరన్నా వచ్చి ఓ పాతిక రూపాయలు చేబదులు అడిగితే ఎక్కణ్ణుంచి తేగలను?" అన్నాడు సుబ్బయ్య.

- వసుంధర

కాగితంతో నక్క

పేపర్ కళ





1. చతురస్రాకారంలో ఉన్న కాగితాన్ని సగానికి మడవండి
2. కాగితాన్ని పై చిత్రంలో చూపించిన విధంగా ఫోల్డ్ చేయండి
3. కాగితాన్ని వేరే వైపునకు తిప్పండి
4. మళ్లీ కాగితాన్ని సగానికి మడవండి
5. ఎడమవైపు ఉన్న కాగితాన్ని పై చిత్రంలో ఉన్న విధంగా ఫోల్డ్ చేయండి
6. అప్పుడు ఎడమవైపు రెండు మడతలు ఏర్పడతాయి. పై భాగాన్ని నక్క తల ఆకారంలోకి రావడానికి కిందకు ఫోల్డ్ చేసి, కళ్లు గీయండి.

చైనా కొత్త సంవత్సరం.. ప్రత్యేకతల సమాహారం!



ప్రపంచమంతా ఆంగ్ల సంవత్సరాదిని తమ సొంత కొత్త సంవత్సరంగా జరుపుకుంటున్నా చైనా మాత్రం దీనికి భిన్నం. తన మూలాలలను మరచిపోకుండా సంప్రదాయాన్ని అనుసరించి తమ కొత్త ఏడాదిని చైనీయులు ఘనంగా జరుపుకుంటారు. సంబరాలు అంబరాన్నంటటం అంటే ఏంటో కళ్లకు కట్టినట్టు చూపుతారు.

చైనా ప్రజలు చాంద్రమానాన్ని అనుసరించి కొత్త సంవత్సరాన్ని జరుపుకుంటారు. ఈ ఏడాది ఫిబ్రవరి 16న చైనీయులు నూతన సంవత్సరం వస్తుంది. సాధారణంగా ఇది ఏటా జనవరి 21 నుంచి ఫిబ్రవరి 20 మధ్యలో వస్తుంది.


ఏడాదికో చిహ్నం...

చైనీయుల నూతన సంవత్సరానికి అనేక ప్రత్యేకతలున్నాయి. ప్రతి సంవత్సరానికి గుర్తుగా ఒక జంతువు ఉంటుంది. 12 ఏళ్ల రాశిచక్రం ఉంటుంది.

కుందేలు, ఎద్దు, పులి, ఎలుక, డ్రాగన్, పాము, గుర్రం, గొర్రె, కోడిపుంజు, కుక్క, పందిలాంటి 12 జంతువులు పన్నెండు సంవత్సరాలకు చిహ్నాలుగా ఉంటాయి. చైనీయులు ఏడాదంతా డ్రాగన్‌లను కొలుస్తారు. దాంతో పాటు ఆ ఏడాది గుర్తుగా ఇలా ప్రతి కొత్త సంవత్సరం నాడు ఒక్కో జంతువును కొలుస్తారు. తరువాత మళ్లీ తిరిగి ఈ రాశి ఈ చక్రం ప్రారంభమవుతుంది. గడచిన ఏడాది కోడిపుంజు. ఈ ఏడాది జంతువు కుక్క.


కొత్త సంవత్సరంతో కోలాహలం!

కొత్త సంవత్సరం వేడుకలను అక్కడి ప్రజలు చాలా ఉల్లాసంగా జరుపుకుంటారు. కొత్త సంవత్సరం చిహ్నంగా భావించే జంతువుల బొమ్మలను ఏర్పాటు చేస్తారు. ఆ ఏడాది గుర్తుగా ఉన్న జంతువులతో పలు రకాల ఆటల పోటీలు నిర్వహిస్తారు. గెలిచిన వాటికి బహుమతులను ఇస్తారు. రంగురంగుల విద్యుద్దీపాలతో ఇళ్లు, దేవాలయాలు, వీధులను అలంకరిస్తారు. డ్రాగన్ బొమ్మలను వీధుల్లో ఊరేగిస్తారు. కళాకారులు వాటి ముందు సంప్రదాయ నృత్యాలు చేస్తారు. పెద్దఎత్తున బాణాసంచా కాలుస్తారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్‌లో కళ్లు మిరుమిట్లు కొలిపే బాణాసంచా ప్రదర్శనను ఏర్పాటు చేస్తారు. ఫైర్ డ్రాగన్ డాన్స్‌లో యువకులు ఉత్సాహంగా పాల్గొంటారు. తావోయిజాన్ని అనుసరించే పూజారులు



దేవాలయాల్లో పూజలు చేస్తారు. యువతులు సంప్రదాయ దుస్తులను ధరించి నృత్యాలు చేస్తారు. ఈ ఏడాది చైనా కొత్త సంవత్సరాన్ని ప్రపంచం అంతటా ఘనంగా జరుపుకోవటానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా లండన్‌లో భారీ ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నారు.

చుక్కలు కలిపేయండి!



తేడాలు గుర్తించండి



మేడిపండుతో లాభాలెన్నో..

మీకు మీరే డాక్టర్



- మేడి పండ్లను నీడన ఎండించి చేసిన చూర్ణానికి సమానంగా చక్కెర కలిపి, 10 గ్రాముల చొప్పున ప్రతి రోజూ సేవిస్తూ ఉంటే, రక్తదోషాలు తొలగిపోతాయి. రక్తశుద్ధి, రక్త వృద్ధి కలిగి చర్మం కాంతివంతమవుతుంది.
- మేడిపండ్ల చూర్ణాన్ని ప్రతి రాత్రి పడుకునే ముందు రెండు స్పూనులు సేవిస్తే మలబద్ధత తొలగిపోతుంది. లేదా తరుచూ మేడిపండ్లను తింటూ ఉన్నా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు.
- 60 గ్రాముల మేడి బెరడును నలగగొట్టి, 2 గ్లాసుల నీటిలో వేసి మరిగించాలి. ఆ తర్వాత వడబోసి అందులో ఒక స్పూను తేనె కలిపి ప్రతిరోజూ పరగడుపున సేవిస్తూ ఉంటే మధుమేహం అదుపులో ఉంటుంది
- 60 మి. లీ మేడి పండ్ల రసంలో అరస్పూను కరక్కాయ పొడి కలిపి ప్రతి రోజూ రెండు పూటలా సేవిస్తూ ఉంటే నడుము నొప్పి తగ్గుతుంది.
- మేడిచెట్టు బెరడు చూర్ణానికి సమంగా పటిక బెల్లం కలిపి, తులం మోతాదులో రోజుకు రెండు పూటలా సేవిస్తూ ఉంటే, తెల్లబట్ట సమస్య పోవడంతో పాటు పలురకాల గర్భాశయ వ్యాధులు నయమవుతాయి.
- 50 - 60 మి. లీ మేడిపండ్ల రసంలో కొద్దిగా తేనె చేర్చి సేవిస్తూ, పాల అన్నం మాత్రమే తింటూ ఉంటే అధిక రక్తస్రావ సమస్య తొలగిపోతుంది.
- 10 గ్రాముల మేడి పండ్ల రసాన్ని గానీ, 60 మి. లీ బెరడు కషాయాన్ని గానీ, 40 రోజుల పాటు క్రమం తప్పకుండా సేవిస్తే, అతి మూత్ర వ్యాధితో పాటు, మూత్రంలో రక్తం పడటం కూడా తగ్గుతుంది.
- మేడి చెట్టు జిగురుకు నాలుగు రెట్లు చక్కెర కలిపి 5 గ్రాముల మోతాదులో రెండు పూటలా సేవిస్తూ ఉంటే అధిక వేడి తగ్గుతుంది.
- 250 మి. లీ చెక్క కషాయంలో 3 గ్రాముల పొంగించిన పటిక చూర్ణం కలిపి రోజుకు మూడు పూటలా పుక్కిలిస్తూ ఉంటే నోటి అల్సర్లు మానిపోతాయి.

జోక్



కొడుకు : అమ్మా! నీ అనుమతి లేకుండా నా స్నేహితులతో బయటకు వెళ్లి ఎంజాయ్ చేయాలంటే ఎంత వయసు రావాలి?

తల్లి : బుజ్జి కన్నా! ఇంకా మీ నాన్నకే అంత వయసు రాలేదు.

డైలీ సుడోకు - 70

					2		9	8
9		4	1		6		2	
6							7	
5			2					
4				3				9
					1			7
	9							2
	5		4		8	3		6
3	4		6					

ఎలా పూరించాలి?


ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 69 సమాధానం

ముత్యాల ముగ్గు



గిఫ్ట్ హ్యాంపర్ విజేత

కె. విజయలక్ష్మి
జి. కొత్తపల్లి
అనంతపురం

27 చుక్కలు
9 వరసలు
9 వచ్చే వరకు
సరిచుక్క

ప్రతిరోజూ విజేతలకు టాటా-జెమినీ టీ వారి నుంచి గిఫ్ట్ హ్యాంపర్ అందుతుంది.

మా చిరునామా: నవ్య, ముత్యాలముగ్గు, ఆంధ్రజ్యోతి కార్యాలయం, రోడ్ నెంబర్ 70, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033.
navya@andhrajyothy.com



25 చుక్కలు
1 వచ్చేవరకు

ఎ. లావణ్య
చంద్రాపూర్
మహారాష్ట్ర



17 చుక్కలు
సరిచుక్క
1 వచ్చే వరకు

డి. శ్వేత
హైదరాబాద్



27 చుక్కలు
13 వరుసలు, 13 వచ్చే వరకు

యం. సోని
గాంధీనగర్,
శ్రీకాకుళం టౌన్



21 చుక్కలు,
3 వరుసలు
3 వచ్చేవరకు
సరిచుక్క

వై. కల్యాణి
సూళ్లూరు పేట,
నెల్లూరు.

అక్కినేని ఫౌండేషన్ వేరు... ఏఎఫ్ఏ వేరు!



తోటకూర ప్రసాద్

"అక్కినేని నాగేశ్వరరావుగారు చాలా రోజుల క్రితం ఇండియాలో 'అక్కినేని ఫౌండేషన్' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. అది కుటుంబానికి చెందింది. అక్కినేని మరణానంతరం ఆయన ఎన్నారై అభిమానులు అమెరికాలో 'అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా' (ఏఎఫ్ఏ) స్థాపించారు. రెండింటికీ సంబంధం లేదు" అని ఏఎఫ్ఏ వ్యవస్థాపకులు డా.ప్రసాద్ తోటకూర ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం గుర్తింపు రద్దు చేసిన స్వచ్ఛంద సంస్థల్లో ఏఎఫ్ఏ కూడా ఉందని పేర్కొంటూ కొన్ని ప్రసార మాధ్యమాల్లో సంస్థ లోగోను ఇవ్వడంతో ఆయన వివరణ ఇచ్చారు. అమెరికాలో తాము నెలకొల్పిన ఏఎఫ్ఏకు భారత ప్రభుత్వ నిబంధనలు వర్తించవని కూడా ప్రసాద్ తోటకూర తెలిపారు. మరిన్ని వివరాలకు "www.akkinenifoundationofamerica.org ' ను సందర్శించవచ్చు.

మాస్ సెల్ఫీతో షురూ!

'మాస్' అంటే మీనింగ్ ఏంటి? ఎక్కువ మంది ఓ చోట గుంపుగా చేరడం! మరి, సినిమా లాంగ్వేజ్‌లో 'మాస్' అంటే?బి, సి సెంటర్ ప్రేక్షకులు. ఓ రకంగా నేల టికెట్ బ్యాచ్ అనుకోండి! ఇప్పుడీ సెల్ఫీలో గుంపుగా ఉన్నారు చూశారూ... వాళ్లంతా 'నేల టికెట్'కి నిఖార్సైన నిర్వచనం ఇచ్చే పనిలో పడ్డారని టాక్. రవితేజ హీరోగా కల్యాణ్‌కృష్ణ దర్శకత్వంలో ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామ్ తుళ్ళూరి ఓ సినిమా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. శుక్రవారం ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్‌లో మొదలైంది. ఈ సందర్భంగా రవితేజ "ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణంలో దర్శకుడు కల్యాణ్‌కృష్ణతో చేస్తున్న సినిమా ఫస్ట్‌డే షూటింగులో..." అంటూ ఈ సెల్ఫీ ట్వీట్ చేశారు. అన్నట్టు... ఈ చిత్రానికి 'నేల టికెట్' టైటిల్ పరిశీలనలో ఉందట!



మాళవికా శర్మ కథానాయికగా, ప్రవీణ్, ప్రియదర్శి తదితరులు ముఖ్యతారలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ముకేశ్.

దేనికీ పోటీ కాదు!



"ప్రతి ఏడాది సంక్రాంతికి మూడు నాలుగు చిత్రాలు విడుదలవుతున్నాయి. అన్నీ హిట్టవుతున్నాయి. గతేడాది కూడా పండక్కి విడుదలైన పెద్ద చిత్రాలతో పాటు ఓ చిన్న చిత్రమూ మంచి హిట్టయ్యింది. అందువల్ల, మా చిత్రం దేనికీ పోటీ అనుకోవడం లేదు" అన్నారు రాజ్ తరుణ్. ఆయన హీరోగా శ్రీరంజని దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన చిత్రం 'రంగులరాట్నం'. సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భగా రాజ్ తరుణ్ మాట్లాడుతూ "అన్నపూర్ణ సంస్థలో 'ఉయ్యాల జంపాలా' తర్వాత చేసిన చిత్రమిది. చాలా సంతోషంగా ఉంది. అందరూ కొత్తవాళ్లు అయినా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చిత్రాన్ని నిర్మించారు. సెల్వ రాఘవన్ శిష్యురాలు శ్రీరంజని అమ్మాయి అయినా అబ్బాయిల మనస్తత్వాలను అర్థం చేసుకుని కథ రాశారు. తల్లి సెంటిమెంట్ నేపథ్యంలో నడిచే ప్రేమకథా చిత్రమిది. నేను మిడిల్ క్లాస్ అబ్బాయి పాత్రలో నటించా. ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలతో పోలిస్తే విభిన్నమైన పాత్ర. ప్రేమికుల మధ్య వచ్చే సీన్లు కొత్తగా ఉంటాయి. సితారగారు తల్లిగా, చిత్ర శుక్లా ప్రేయసిగా, ప్రియదర్శి స్నేహితుడిగా నటించారు. కుటుంబంతో కలసి హాయిగా నవ్వుకుంటూ చూసేలా ఉంటుంది" అన్నారు.

- రాజ్‌తరుణ్

అలా ఎలా...? చంపేస్తుంది!

ఎలా ఉంటుంది? ఎవరినైనా కత్తితో గొంతు కోసి చంపబోయే ముందు ఓ వ్యక్తి మానసిక స్థితి! లేదా అటువంటి సన్నివేశాల్లో నటించాల్సి వచ్చినప్పుడు నటీనటులు ఎలా ఫీలవుతారు? ఈసారి సమంత మనకు కనిపించినప్పుడు ఓ మాట అడగాల్సిందే. ఎందుకంటే... తమిళ 'సూపర్ డీలక్స్'లో ఇటువంటి పాత్ర చేస్తున్నారామె. 'పిజ్జా' ఫేమ్ విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సమంత పాత్రను పరిచయం చేస్తూ బుధవారం ఓ టీజర్‌ను విడుదల చేశారు. అందులో సమంత చంపబోతుంటే



సమంత

పక్కన ఎవరో వ్యక్తి గమనిస్తున్నట్టుంది. అతనెవరో మరి? టీజర్ చూస్తుంటే... సమంత ఇప్పటివరకూ నటించిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్రను 'సూపర్ డీలక్స్'లో చేసినట్టు అర్థమవుతోంది. ఈ చిత్రం కాకుండా తెలుగులో 'రంగస్థలం', తమిళంలో 'ఇరుంబు తిరై', శివ కార్తికేయన్‌కి జోడీగా ఓ చిత్రం, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రూపొందుతోన్న 'మహానటి'లో సమంత నటిస్తున్నారు.

అనుష్కలాగా...



రశీకాదత్

మిస్ రాజస్థాన్ కాంపిటీషన్‌లో రన్నరప్‌గా నిలిచిన కన్నడభామ రషీకాదత్ 'నీవేనా నను పిలిచినది' చిత్రంతో తెలుగు తెరకు పరిచయంకానుంది. రొమాంటిక్ హారర్ కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రమిది. శనివారం పుట్టినరోజు జరుపుకుంటున్న ఆమె మాట్లాడుతూ "ముంబై థియేటర్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నా. 'ట్విస్ట్ వాలా లవ్' హిందీ సీరియల్‌లో మంచి గుర్తింపు వచ్చింది. తెలుగు సినిమాతో కెరీర్ మలుచుకోవాలనీ, నటిగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలనీ నా ఆశ. క్యారెక్టర్ డిమాండ్ చేస్తే గ్లామర్ పాత్రలూ చేస్తా. అనుషశెట్టి అంటే నాకు చాలా ఇష్టం. ఆమెలాగా మంచి నటి అన్న ఇమేజ్ తెచ్చుకోవాలనుకుంటున్నా. తెలుగులో ఓ సినిమా కోసం చర్చలు జరుగుతున్నాయి" అని అన్నారు.